ఆంధ్రజ్యోతి
16
తూర్పుగోదావరి
ఆదివారం 27 ఆగస్టు 2017
east godavari



బెట్టింగ్ ముఠాలు.. భూకబ్జా రాయుళ్లకు

ఓట్లేయవద్దు!

కాకినాడను పులివెందుల చేస్తామంటున్నారు

రూ.50 కోట్ల భూబాగోతంపై చర్యలు

టీడీపీకి కాకినాడ గెలుపు నల్లేరుపై నడకే

రెబల్స్ తప్పుకోకపోతే పార్టీలో చేర్చుకోం

బీసీలకు ఇబ్బందిలేకుండా కాపులకు రిజర్వేషన్లు

టీడీపీ అధినేత,
సీఎం చంద్రబాబు నాయుడు

- 15లో

భానుగుడి వద్ద శనివారం రాత్రి సీఎం ఎన్నికల ప్రచార సభ






ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతున్న సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు (మరిన్ని చిత్రాలు 9లో)

సక్సెస్

చంద్రబాబు సభలకు అనూహ్య స్పందన

నూతనోత్సాహంలో టీడీపీ శ్రేణులు

నేడు చంద్రబాబు రోడ్ షో, జగన్నాథపురంలో ఎన్నికల సభ



- 15లో

నేటితో ఆఖరు

ప్రచార పర్వానికి ఇదే చివరి రోజు

నేడు సీఎం చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్, పీసీసీ అధ్యక్షుడు రఘువీరా పర్యటనలు

వామపక్షాల అగ్ర నేతలూ ప్రచార బరిలోనే

ఐక్యత దిశగా మత్స్యకారుల వర్గాలు

పోర్టు సిటీ/కాకినాడ : కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారానికి ఆదివారం తెరపడనుంది. గత వారం రోజులుగా నగరంలో హోరెత్తుతున్న మైకులు మూగ పోనున్నాయి. ఎన్నికల సమయంలో ఆఖరు రెండు రోజులు ప్రధాన పార్టీలు తెలుగుదేశం, వైసీపీ హోరాహోరీన ప్రచార భేరి మోగించాయి. శనివారం నాటి సీఎం చంద్రబాబు ప్రచారంతో ఎన్నికల వేడి తారస్థాయికి చేరింది. ఆదివారం కూడా సీఎం పలు సమావేశాలతోపాటు, జగన్నాథపురంలో ప్రచార సభ నిర్వహించనున్నారు. ఇక వైసీపీ అధినేత జగన్, పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం చేస్తారు. దీంతో చివరి రోజు కాకినాడ ఒక స్థాయిలో కాక ఎక్కనుంది. మరోపక్క అభ్యర్థులు ఇప్పటికే ఇంటింటి ప్రచారం పూర్తి చేసుకున్నారు. ఓపక్క టీడీపీ, వైసీపీ అధినేతలు కాకినాడలో మకాంవేసి ఎన్నికల్లో - మిగతా 11లో



వినాయక చతుర్థశి సందర్భంగా శుక్రవారం పూజలందుకున్న అయినవిల్లి వినాయకుడు -16లో

రూ.78 కోట్లు

లేఅవుట్ అక్రమాల్లో తేలిన లెక్కలు

ఇక రికవరీయే లేటు

223 మంది లేఅవుట్ యజమానులకు నోటీసులు

నాలుగు మండలాల్లో విజిలెన్స్ తేల్చిన అక్రమ బాగోతమిది

(ఆంధ్రజ్యోతి - రాజమహేంద్రవరం)

చట్టాన్ని అమలు చేసేవాళ్ళుంటే ఎవరూ ధిక్కరించలేరు. చట్టం కళ్ళుకప్పలేరు. ఏవిధంగానూ తప్పించుకోలేరు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో పలు గ్రామాల్లో 1979 నుంచి 2007వరకూ జరిగిన వివిధ లేఅవుట్ అక్రమాల లెక్క తేలింది. విజిలెన్స్ అధికారులు తేర్చిన ఈ లెక్కప్రకారం నాలుగు మండలాల పరిధిలోని 17 పంచాయితీలలో రూ.79కోట్ల 27లక్షల 40వేల 21ని రికవరీ చేయడానికి అధికారులు సిద్ధమౌతున్నారు. ఈ నేపథ్యంలో జూన్ నెల నుంచి ఇప్పటి వరకూ 223 లేఅవుట్ యజమానులకు ఇప్పటికే నోటీసులు ఇచ్చారు. దీనిని వివిధ లేఅవుట్ - మిగతా 15లో



మినీ లోకం





అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో శుక్రవారం 1859 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.15లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.లక్షా94వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	14
ఓల్డ్‌సీసీ	47	8
న్యూసీసీ	47	18
ప్రకాశ్‌సదన్	86	10
ఎస్‌జీహెచ్	59	15
హరిహరసదన్	140	40
సత్యనికేతన్	60	28
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి శుక్రవారం 1544మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.95739 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.44542 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	84
రిటైల్	99
విత్‌స్కిన్	139
స్కిన్‌లెస్	163

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.59
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.59

జాతీయస్థాయిలో..

జిల్లా ఓడీఎఫ్ ర్యాంకు సాధించాలి

కలెక్టర్ కార్తికేయ మిశ్రా

ఆంధ్రజ్యోతి, కాకినాడ: జిల్లాను బహిరంగ మలసర్జన లేనిదిగా రూపొందించి జాతీయస్థాయిలో మంచి ర్యాంకు సంపాదించాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి డివిజన్‌స్థాయి అధికారులతో శనివారం నిర్వహించిన వీడియో సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న 671 జిల్లాల్లో ప్రస్తుతం జిల్లా 266 స్థానంలో ఉందన్నారు. జిల్లాల ప్రగతిపై ర్యాంకింగ్‌ను వచ్చే అక్టోబర్ 2న జాతీయస్థాయిలో ప్రకటిస్తారని, ఈ ర్యాంకింగ్‌లో జిల్లా ఉత్తమస్థానంలో ఉండాలని సూచించారు. జిల్లాలో ఇంకా 509 గ్రామాలు బహిరంగ మలవిసర్జన లేని గ్రామాలుగా ప్రకటించాలని, ఆగస్టు నెలకు 73 గ్రామాలు లక్ష్యంగా నిర్ణయించామని, ఈ లక్ష్యాలు సాధించడంతోపాటు సెప్టెంబర్ నెలలో 436 గ్రామాలు ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించి సెప్టెంబర్ నెలాఖరునాటికి బహిరంగ మలవిసర్జన లేని జిల్లాగా ప్రకటించాలని అన్నారు. ఈ మేరకు సెప్టెంబర్ నెలలో ప్రతివారం లక్ష్యాలను నిర్ణయించుకుని, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. జిల్లాలో 70వేల మరుగుదొడ్ల నిర్మాణం ద్వారా ఈ లక్ష్యసాధన పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ లక్ష్యాలను సాధించేందుకు ఇప్పటికే ఓడీఎఫ్ ప్రకటించిన గ్రామాలనుంచి దత్తత అధికారులను ఇతర ప్రాంతాలకు పంపించి, అక్కడ మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో చేపడుతున్న వ్యక్తిగత మరుగుదొడ్లపై అవసరమైన సాంకేతిక సహాయాన్ని అందించడానికి, జిల్లా పరిషత్‌లో ప్రత్యేక విభాగాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. అడ్డతీగల, రంపచోడవరం, చింతూరు, కె.గంగవరం, రామచంద్రపురం, పెద్దాపురం, కోటనందూరు, రౌతులపూడి తదితర గ్రామ పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. పెద్దాపురం డివిజన్‌లో ఆర్డీవోలు ప్రత్యేకశ్రద్ధ పెట్టి పూర్తిచేయాలన్నారు.సెప్టెంబర్‌లో లబ్ధిదారులవారీగా, జీపీలవారీగామరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్న వివరాలు పంపించాలని ఎంపీడీవోలను ఆదేశించారు.

● ఎంపికైన లబ్ధిదారుల వివరాలు బ్యాంకులకు పంపండి

జిల్లాలో ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా వివిధ పథకాలు అమలు చేయడం కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలో ఎంపికైన లబ్ధిదారుల వివరాలు వెంటనే సంబంధిత బ్యాంకులకు పంపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వివరాలను ఓబీఎమ్ఎస్‌లో కూడా అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలో 3, 5, 8వ తరగతుల్లోని విద్యార్థుల సామర్థ్యం పరిశీలన కోసం జాతీయ సాధన సర్వే నిర్వహణకు నవంబర్ నెలలో ప్రత్యేక పరీక్షలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. ఈ మేరకు ప్రతి మండలంలో మూడు పాఠశాలలను ఎంపిక చేసి 3,5,8 తరగతుల విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలుగల ఉపాధ్యాయులతో తర్ఫీదునిచ్చి ఈ పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సర్వే ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి చర్యలు చేపట్టాలన్నారు. నవంబర్‌లో జరిగే పరీక్షలలో వీరి సామర్థ్యాలను రాష్ట్ర, జాతీయస్థాయిల్లో సరి చూసి, విద్యా ప్రమాణాల పెంపుదలకు అవసరమైన చర్యలు చేపడతారని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాజమహేంద్రవరం నుంచి ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్ వి.విజయరామరాజు, రంపచోడవరం, చింతూరుల నుంచి దినేష్‌కుమార్, చినబాబు పాల్గొనగా కాకినాడ నుంచి ట్రైనీ కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి, జడ్పీ సీఈవో కె.పద్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ ఎం.రాజేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ ఎస్.మల్లిబాబు, డీపీవో టీవీఎస్‌జీ కుమార్, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ ఈడీలు డేవిడ్‌రాజు, ఎం.జ్యోతి, ఆర్డీవోలు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.


మార్కెట్‌లోకి విడుదలైన వెర్నా కారు

మార్కెట్‌లోకి నెక్స్ట్ జనరేషన్ వెర్నా

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం లక్ష్మీ హ్యుండాయ్ కార్ షోరూమ్‌లో శనివారం నెక్స్ట్ జనరేషన్ వెర్నా కారును పారిశ్రామికవేత్త సూరవరపు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ జనరల్ మేనేజర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఈ కొత్త వెర్నాలో అత్యాధునిక ఫీచర్స్ ఉన్నాయన్నారు. దీనిలో సన్‌రూఫ్, ఆరు ఎయిర్ బ్యాగ్స్, టచ్ స్క్రీన్, వాయిస్ కమాండర్, ప్రొజెక్టర్ హెండ్ ల్యాంప్స్, మూడేళ్ల అన్‌లిమిటెడ్ కిలోమీటర్ల వారంటీతో హ్యుండాయ్ ఆటోప్లే సిస్టమ్ కూడా ఉందని చెప్పారు. ఈకారు పెట్రోల్ వెర్షన్ ధర రూ.7.99 లక్షలనుంచి డీజిల్ ధర రూ.9.19 లక్షల వరకు ఉందని, ఆరు మోడల్స్‌లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. సేల్స్ మేనేజర్ శ్రీకర్, వర్మ, సర్వీస్ మేనేజర్ దివాకర్, గోపి పాల్గొన్నారు.

చంద్రబాబు వల్లే కాపులకు న్యాయం: కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనం

ఆంధ్రజ్యోతి, రాజమహేంద్రవరం: సీఎం చంద్రబాబు వల్లే కాపులకు న్యాయం జరుగుతోందని కాపునాడు రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడు, ఉద్యానవన విశ్వవిద్యాలయం డైరెక్టర్ బోనం నాగేశ్వరరావు తెలిపారు. కాపునాడు నాయకుడు పురంశెట్టి మంగారావుతో కలిసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాపులను బీసీ జాబితాలో చేరుస్తానని టీడీపీ చెప్పిందని, చేర్చేప్రక్రియను మొదలు పెట్టిందని, చివరకు చేర్చేది చంద్రబాబేనని అన్నారు. రాష్ట్రంలో మెజార్టీ కాపుసంఘాలు ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నాయని తెలిపారు.

నేడో, రేపో 'పురుషోత్తపట్నం' నీటి విడుదల

లీకులున్నచోట వెల్డింగ్ పనులు

సీతానగరం: ఎట్టకేలకు పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పనులు సానుకూల దిశగా పయనిస్తున్నాయి. పంపుల ట్రైల్ విజయవంతం కావడంతో నీటి విడుదలకు మార్గం సుగమమైంది. శుక్రవారం పంపులు రన్ కావడంతో నీరు పారింది. పైప్‌లైన్‌లో లీకులు రావడంతో వెంటనే పంపులు కట్టివేశారు. చిన్న చిన్న లీకులు కనిపించడంతో లీకులు ఉన్నచోట వెల్డింగ్ వర్క్ చేస్తున్నారు. ఈ విషయమై డీఈ వెంకట్రావును వివరణ కోరగా పంపులు పనిచేస్తున్నాయని, చిన్న చిన్న లీకులు పైప్‌లైన్‌లో కనిపించడంవల్ల పంపులు ఆపి వెల్డింగ్ వర్క్ చేస్తున్నామని, ఆది, సోమవారాల్లో నీరు విడుదల చేస్తామని ఆయన తెలిపారు.


పైప్‌లైన్‌ల వద్ద మరమ్మతులు చేస్తున్న దృశ్యం

బీజేపీ,టీడీపీలను గెలిపించండి

మాజీ కేంద్రమంత్రి పురందేశ్వరి

కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ అభ్యర్థులను గెలిపించి నరేంద్రమోదీ, చంద్రబాబు పాలనకు మద్దతు తెలిపాలని బీజేపీ నేత, మాజీ కేంద్రమంత్రి దగ్గుపాటి పురందేశ్వరి నగర ప్రజలకు కోరారు. శుక్ర, శనివారం బీజేపీ, టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా కాకినాడలో ప్రచారం చేశారు. 25న 5,41,47 ఇతర డివిజన్లలలో ప్రచారం చేయగా శనివారం 4,9,29 డివిజన్లలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కూడా ఎంతో సహకారం అందిస్తుందన్నారు. అందులో భాగంగా దేశ వ్యాప్తంగా 20 స్మార్ట్ సిటీలు ఎంపిక చేస్తే అందులో కాకినాడ ఒకటని నగర ప్రజలు మర్చిపోకూడదన్నారు.అమృత పథకం ద్వారా రూ. 200కే కుళాయి పథకానికి , డ్రైన్ నిర్మాణం కోసం రూ. 90 కోట్లు కాకినాడ నగరానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలని ఒక్క కాకినాడ నగరానికి రూ.10,000 ఇళ్ళు మంజూరు చేశారన్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో నగరంలో రోడ్ల విస్తరణ చేస్తున్నారన్నారు. కాకినాడ నుంచి కత్తిపూడి జాతీయ రహదారి నాలుగు లైన్ల రోడ్‌గా విస్తరిస్తున్నారన్నారు. ఇంకా అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు అమలు చేసే కాకినాడను విశ్వ నగరంగా చూడాలన్నదీ బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. ఆమెతో పాటుపోటీలో ఉన్న అభ్యర్థులు, కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ సోమువీర్రాజు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భానుగుడి (కాకినాడ)


ప్రచారం చేస్తున్న మాజీ కేంద్రమంత్రి పురందేశ్వరి

స్మార్ట్ సిటీ అంతా బూటకం

రాష్ట్ర వైసీపీ నాయకురాలు సినీ నటి రోజా

స్మార్ట్‌సిటీ అంటూ కాకినాడ పట్టణానికి కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహ ఆ పార్టీ నాయకులు ప్రజలను మోసగించారని సినీ హీరోయిన్ , రాష్ట్ర వైసీపీ నాయకురాలు రోజా విమర్శించారు. ఉభయగోదావరి జిల్లాల అభివృద్ధికి నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో జరిగిన అభివృద్ధి మినహా ఇప్పటి వరకు మరేమి లేదని రోజా ఆరోపించారు. కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైసీపీ డివిజన్ అభ్యర్థుల గెలుపు కోరుతూ శనివారం నగరంలో పలు డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి ఆమె ప్రసంగించారు. స్మార్ట్ సిటీ అభివృద్ధి పేరుతో ఆ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. జగన్ సారథ్యంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించనందున కాకినాడ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. ఇప్పటివరకు ఒక్క విజయసాయి రెడ్డి తప్ప పేరున్న రాష్ట్రస్థాయి నేతలెవరూ కాకినాడ లో పర్యటించ లేదు. తెలుగుదేశం నుంచి ఆరుగురు మంత్రులు, సీఎంతో సహా వచ్చారు. దీంతో సినీ నటి రోజా వెనుక ఆయా డివిజన్లలోని పోటీ చేసే అభ్యర్థులుతో పాటు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నాగమల్లితోట జంక్షన్, కాకినాడ


ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న రోజా

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ (ప్రతి రోజు)

ANDHRA JYOTHI AJC CLASSIFIEDS

BABU PACKERS & MOVERS

★ **The profnl** household packers in India, 1000 Branches, IBA Appr, Govt. Regd, ISO 9001:2008 Ph: 9848142466, 9396967656, 2346285, KKD www.babupackersandmovers.com

అద్దెకు ఇవ్వబడును

సర్పవరం జంక్షన్ దగ్గర ట్రస్ట్ హాస్పటల్ ప్రక్క వీధిలో డో.నెం: 3-26, డబుల్ బెడ్ రూమ్స్ ప్లాట్స్ అద్దెకు కలవు. తూర్పుఫేసింగ్, సెల్: 9848916036, 9490373400

ఇల్లు అమ్మబడును

రాజమండ్రి: రాజా థియేటర్ వద్ద, వీవర్స్ కాలనీ, కోరుకొండ రోడ్‌లో ఆనుకుని వున్న 340 గజాల స్థలంలో రెండు ఇండివిద్యుల్ బిల్డింగ్స్ E/N ఫేసింగ్‌తో అమ్మబడును. సెల్: 9912589540, 8555811257

FOOD HOME DELIVERY

City nightout Restaurent. మటన్ ధమ్‌బిర్యాని, చికెన్ ధమ్‌బిర్యాని, చికెన్‌ఫ్రై బిర్యాని, వెజ్ బిర్యాని, పనీర్ బిర్యాని, మషుర్ బిర్యాని, లాలిఫప్స్, వింగ్‌లెట్స్, చికెన్ చిల్లీ For Home Delivery. RJY. Cell: 8885633304, 8885733305

ఫ్రీ సర్వీస్

కాపు పెళ్లి సంబంధాలు మాత్రమే. సంప్రదించండి. సత్తిబాబు - 8008746082. కాకినాడ

R.R.PACKERS & MOVERS

House Hold articles Packing, Loading, Unloading & Transportation R.R.Pakers & Movers, KKD, Rjy. Cell: 9247670999, 9966460122

PLOT FOR SALE

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : **92464 60822**

AJB-425

సినిమాఛాన్స్

● 6 చిత్రాలు నిర్మించిన మా సంస్థ 7వ చిత్రం కొరకు నూతన నటీనటులు, క్యారక్టర్, ఆర్టిస్టులు, హీరో, హీరోయిన్, ఫ్రెండ్స్ కావలెను. ఇంట్రస్ట్ ఉన్నవారే కాల్ చేయండి ఫోన్: 7032399111 AJH-11871

4 Lines CLASSIFIED Rs. 200/- Only

రాఘవేంద్ర పేకర్స్ & మూవర్స్

HOUSE Hold Goods & Office Shiftings, Govt Regd. All over India. Cell: 7842211999, 8500882905, Email raghavendrapackersandmovers@gmail.com

WANTED

కేంద్రప్రభుత్వ పథకం - గ్రామాల వారిగా 14 సం॥ నుండి 60 సం॥ మధ్యవయస్సు కల్గిన స్త్రీ/పు లకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి/ లాప్‌టాప్ వున్న స్త్రీ/పు కావలెను. నెలకు 25,000/- సెల్: 7995194284, 8520980199

పొలిటికల్ రౌండప్

కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేయుచున్న అభ్యర్థులందరికి శుభవార్త. PoliticalRoundup.org అనే Website నందు అతి తక్కువ ఖర్చులో ప్రచార నిమిత్తం మీ కోసం లాంచ్ చేయబడినది. ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరు. భానుగుడి, కాకినాడ. సెల్: 9032028215, 7416663888

PLOTS FOR SALE

RJY పరిధిలో దివాన్ చెరువు, BVC కాలేజి ఎదురుగా, రాజానగరంలో గల మా DTCP ప్లాట్లు 40 మరియు 33 అ॥ల తారు రోడ్డు, 100% లోన్ సౌకర్యం, Spot రిజిస్ట్రేషన్‌కు కలవు. సెల్: 9866861196

లోన్ సర్వీసు

హౌసింగ్, తనఖా, పర్సనల్, బిజినెస్, అగ్రికల్చరల్, రొయ్యల, చేపల చెఱువులు, IT రిటన్స్, SME మొదలగు వాటికి లోన్స్ సర్వీసు చేయబడును. సెల్: 9603219323

BUSINESS OFFER

☞ **Wanted Town Wise Distributors in** Andhra for FONICS LED LIGHTS with investment 25,000/- with good returns. **Ph : 91334 93344**

AJB-398659

WANTED

☞ **BKMN AQUA GROUP** కు వ్యవసాయం, రొయ్యల చెరువుల ఉత్పత్తులు అమ్మకాలు చేయుటకు కమిషన్ ఏజెంటులుగా పనిచేయుటకు చురుకైన యువతీ, యువకులు కావలెను. సంప్ర. సెల్ : **90105 88555**

AJB-375900

WANTED

☞ **BKMN AQUA GROUP**, కు వుండవల్లి, ఈతముక్కల హేచరిలకు కమీషన్ ఏజెంటు లు గా పని చేయుటకు వనామిరొయ్యల అవగాహన కలిగిన చురుకైన యువతీ, యువకులు కావలెను. సంప్ర. **91333 39365**

AJB-375899

అక్కౌంటెంట్ శిక్షణ కొరకు

అక్కౌంటెంట్‌గా స్థిరపడాలని అనుకుంటున్నారా? పూర్తి స్థాయి శిక్షణ కొరకు సంప్రదించండి. సెల్: **9010694655, 9515423345, రాజమహేంద్రవరం**

స్లాబ్ లీకేజ్ వర్క్స్

స్లాబ్, బాత్రూమ్ లీకేజ్, వాటర్ ట్యాంక్, గోడ చెమ్మలు, పగుళ్ళు మొ॥ వాటిని గ్రౌటింగ్ పద్ధతి & పాలిథిన్ & పాలీమర్ కెమికల్స్‌తో గ్యారంటీగా అరికట్టబడును. BVT గ్రౌటింగ్స్, KKD & RJY. సెల్: 95534 16516

గుమస్తా కావలెను

రాజమండ్రి మెయిన్ రోడ్, నూనె కొట్ల సందులో గల మా కిరాణా షాపులో పట్టీలు వ్రాయుటకు, మంచి తెలుగు దస్తూరీ కలిగిన గుమస్తా కావలెను. కాంటాక్ట్, రామానుజం గారు: **9848253710**

స్థలం అమ్మకం

చ॥గ॥ రూ.6,100 లకే కాకినాడ దగ్గర పెనుమర్తిలో 202 చ॥గ॥ ఇంటి స్థలం అమ్మకమునకు కలదు. (నో బ్రోకర్స్) సంప్ర॥ సెల్: 9494923495, 9059431089

అమ్మకం

కాకినాడ-5 ఏరియాలలో ఉన్న 50 చ॥గ నుండి 900 చ॥గ వరకు ఉన్న స్థలములు సైజుల వారీగా అమ్మకానికి కలవు కావలసినవారు నేరుగా సంప్ర. ✆ 9848049875 శ్రీ మాతా కన్సల్టింగ్స్ (రి.జి) కాకినాడ-5

సంప్రదించండి

కాకినాడ-5 ఏరియాలలో ఉన్న మీ స్థిరాస్తులను అమ్మిపెట్టబడును & మీకు కావలసిన కొనిపెట్టబడును. అమ్మే/కొనేవార్కి ఆసక్తి ఉంటే నేరుగా సంప్ర. ✆ 9848049875 శ్రీ మాతా కన్సల్టింగ్స్ (రి.జి) కాకినాడ-5

శ్రీ మాతా మ్యారేజ్ లైన్స్(రిజి)

అన్ని కులముల వార్కి మీకు తగిన పెండ్లి సంబంధములు చూడబడును. వరులు ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగస్తులు/ వ్యాపారస్తులై ఉండవలెను. వధూ, వరులకు ఆసక్తి ఉంటే మీ బయోడేటాను మా వాట్సాప్‌కి పంపండి. సంప్ర॥ 9493782649 వాట్సాప్ కాకినాడ-5. రిజి॥ ఫీజు ఫ్రీ

DIET-2016-18 Batch

Qua: ఇంటర్ 35% Any Category, Fee: 15000/- Per year, Kadapa, A.P. Cont. : 7673998888, 8008458245

AJC-397285

మూడు సంఘటనలు...ముగ్గురి మృతి

● పాశర్లపూడి బ్రిడ్జిపై నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య
● అంతర్వేది, రామచంద్రపురం రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు

రాజోలు: జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన సంఘటనల్లో ముగ్గురు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. రాజోలు మండలం కడలి గ్రామానికి చెందిన అప్పారి దుర్గాభవానీ(19) కుటుంబ కలహాల నేపథ్యంలో పాశర్లపూడి బ్రిడ్జి నుంచి గోదావరిలోకి దూకి శనివారం ఆత్మహత్య చేసుకుందని రాజోలు ఎస్‌ఐ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. కడలి వాసంశెట్టివారిపాలెంకు చెందిన అప్పారి వీర వెంకటసత్యనారాయణ కుమార్తె దుర్గాభవానీ మామిడికుదురులో డిగ్రీ చదువుతోంది. వీరవెంకట సత్యనారాయణ గల్ఫ్ వెళ్లి ఇటీవలే గ్రామానికి వచ్చి తాపీమేస్త్రీగా పనులు చేసుకుంటున్నాడు. శనివారం ఉదయం దుర్గాభవానీ ఇంటి నుంచి కాలేజీకి వెళుతున్నానని చెప్పి వెళ్లిందన్నారు. పాశర్లపూడి బ్రిడ్జి వద్ద కాలేజీ బ్యాగ్, ఐడెంటిటీ కార్డు ఉంచి గోదావరిలోకి దూకేసిందన్నారు. దీంతో అటుగా వెళ్తున్న ప్రయాణికులు గుర్తింపు కార్డుచూసి బంధువులకు సమాచారం అందించారన్నారు. దీంతో పోలీసులు, కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టగా మృతదేహం లభ్యమైందని, రాజోలు ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ లక్ష్మణరావు తెలిపారు.



దుర్గాభవానీ



రామచంద్రపరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి..

అంతర్వేది: సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో పాటి వెంకటేశ్వర్లు సైకిల్‌పై వెళుతుండగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో వెంకటేశ్వరరావు తలకు బలమైన గాయాలయ్యాయి. దీంతో స్థానికులు, గ్రామస్తులు రాజోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం అమలాపురం ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా వెంకటేశ్వరరావు మృతి చెందాడు. ఈ ప్రమాదంపై బంధువు చెల్లుబోయిన వెంకటరమణ సఖినేటిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని ఎస్‌ఐ పవన్‌కుమార్ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

రోడ్డుపై నడిచి వెళుతూ...


రామచంద్రపురంలో: ద్రాక్షారామ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వెల్ల గ్రామానికి చెందిన మీసాల సత్తిబాబు(35) మృతి చెందాడు. శనివారం రాత్రి మెయిన్ రోడ్డుపై నడిచి వెళుతుండగా లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై పీ.నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాతా శిశు సంక్షరణకు గుర్తు తెలియని శిశువు తరలింపు

గంగవరం: మండలంలోని కొత్తాడ పంచాయతీ యర్రంపాలెం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో లభ్యమైన శిశువును మాతాశిశు సంరక్షణకు తరలించారు. శనివారం ఉదయం పాఠశాల విద్యార్థులు మొక్కల వద్దకు వెళ్లగా శిశువు ఏడుపు వినిపించడంతో వారు ఆయాకు తెలిపారు. దీంతో గ్రామస్థుల సహకారంతో తుప్పల్లో వెతకగా ఆడ శిశువు కనిపించింది. వారు చేరదీసి ఈ విషయాన్ని సర్పంచ్ కారం పరమేశుదొరకు చెప్పడంతో ఆయన పరిశీలించి అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో వైద్య సిబ్బంది శిశువును తీసుకుని గంగవరం పీహెచ్‌సీకి తరలించగా డాక్టర్ భవానీ సేవలందించారు. అనంతరం శిశువును తహసీల్దార్ చిన్నారావు, డాక్టర్ భవానీ, ఎస్‌ఐ రామలింగేశ్వరరావు, మాతా శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు ఆఫీసర్ ఉషాకు అందించారు. ఈ శిశువును ప్రాజెక్టు డైరెక్టర్‌కు అప్పగిస్తామని ఆమె తెలిపారు. శిశువును కాపాడిన ఉపసర్పంచ్ రాజ్యలక్ష్మి, వరలక్ష్మి, సారపు బుచ్చియ్యమ్మను పలువురు అభినందించారు. గోకవరం- గంగవరం ప్రధాన రహదారిలో దొరమామిడి జంక్షన్ నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ సంఘటన చోటు చేసుకుంది.



ఐసీడీఎస్ సీడీపీవోకు శిశువును అప్పగిస్తున్న అధికారులు



గ్రామస్థులు హతమార్చిన కొండచిలువ

కొండ చిలువ హతం

గండేపల్లి: మండలంలోని తాళ్ళూరు గ్రామంలో పదడుగుల కొండ చిలువ హల్‌చల్ చేసింది. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. కొంత మంది సాహసించి దాన్ని హతమార్చారు. వర్షాల కారణంగా గ్రామంలోకి ఇది ప్రవేశించినట్లు స్థానికులు తెలుపుతున్నారు.

శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామి వారి దేవస్థానం

అన్నవరం-533406, తూ॥గో॥జిల్లా(ఆం.ప్ర)ఇండియా

ఇ.ప్రొక్యూర్‌మెంట్/టెండరు కమ్ బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం.సి1/1705/2017 **తేది.24.08.2017**

శ్రీ స్వామి వారి దేవస్థానము కొండపైన గల షాపులకు మరియు ఇతర వ్యాపారములు నిర్వహించుకొనుటకు లైసెన్సు హక్కులు జారీ చేయు నిమిత్తం ది.4-9-2017 న ఉదయం 11.00 గం.లకు టెండరు కమ్ బహిరంగ వేలం నిర్వహించబడును.

వ.నె.	వివరములు	కాలపరిమితి	ప్రథమ ధరావత్తు
1	శ్రీ స్వామివారి కొండపై సంచార కేంటిన్ దేవస్థానం వారు నిర్దేశించిన ప్రదేశములలో నిర్వహించుకొను లైసెన్సు హక్కు (8వ పర్యాయము)	రెండు సంవత్సరములు	రూ.2,00,000/-లు
2	సెల్ ఫోన్స్ మరియు కెమెరాలు భద్రపరుచుకొను లైసెన్సు హక్కు (6వ పర్యాయము)	ఒక సంవత్సరం	రూ.2,00,000/-లు
3	నిర్దేశించిన ప్రదేశములలో బైకులకు, కార్లకు పార్కింగ్ రుసుము వసూలు చేసుకొను లైసెన్సు హక్కు (3వ పర్యాయము)	ఒక సంవత్సరం	రూ.2,00,000/-లు
4	సత్యదేవ అతిథి గృహము వద్దగల రామకృష్ణ బుక్‌స్టాల్ ప్రక్కన కాఫీ టీ స్టాలు లైసెన్సు హక్కు (3వ పర్యాయము)	రెండు సంవత్సరములు	రూ.50,000/-లు
5	పేపరు మిల్లు పార్కు వద్ద కాఫీ టీ స్టాలు లైసెన్సు హక్కు (3వ పర్యాయము)	రెండు సంవత్సరములు	రూ.50,000/-లు
6	భూతాది వెనుక భాగమున కాఫీ టీ స్టాలు లైసెన్సు హక్కు(3వ పర్యాయము)	రెండు సంవత్సరములు	రూ.50,000/-లు
7	సత్యనికేతన్ షాపింగ్ కాంప్లెక్సు నందలి షాపు నెం.1,5,6 యందు వ్యాపారం చేసుకొను లైసెన్సుహక్కు (3వ పర్యాయము)	రెండు సంవత్సరములు	రూ.1,00,000/-లు (విడివిడిగా ఒక్కొక్క షాపునకు)
	సత్యనికేతన్ షాపింగ్ కాంప్లెక్సు నందలి షాపు నెం.11 & 12 (ఒకే షాపుగా) యందు వ్యాపారం చేసుకొను లైసెన్సు హక్కు		

ఇ-ప్రొక్యూర్‌మెంట్/టెండరు కమ్ బహిరంగ వేలం నందు పాల్గొను వారు హిందూ సాంప్రదాయం పాటించువారై వుండవలెను. టెండరు కమ్ బహిరంగ వేలమునకు నిర్ణయించిన ప్రథమ ధరావత్తులు కార్యనిర్వహణాధికారి, శ్రీ వీరవేంకటసత్యనారాయణ స్వామి దేవస్థానం, అన్నవరం, తూ.గో.జిల్లా వారు పేరున ఏదైనా జాతీయ బ్యాంక్ నందు తీసిన డిమాండ్ డ్రాఫ్టు మాత్రమే అనుమతించబడును. టెండరు కమ్ బహిరంగ వేలం ది.04.09.2017న నిర్వహించబడును. షెడ్యూల్ కొరకు ది.01.09.2017 నుండి ది.03.09.2017 వరకు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు కార్యాలయ పనిచేయు వేళల యందు పొందవచ్చును. పూర్తి వివరముల కొరకు ఫోన్ నెం. 9491249989, 9951953286 ద్వారా లేదా కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించవచ్చును. పై ఐటమ్స్‌నకు సంబంధించి www.eprocurement.gov.in లో apendowmentsmarketing నందు తెలుసుకొనవచ్చును.

సం/- ఇ.వి.జగన్నాధరావు, కార్యనిర్వహణాధికారి

రసాయన ఎరువులను ప్రభుత్వ ధరలకే విక్రయించాలి

రాజవొమ్మంగి: వివిధ షాపులలో విక్రయించే రసాయన ఎరువులను ప్రభుత్వ ధరలకే అమ్మకాలు చేయాలని వ్యవసాయధికారి పి.గాంధీ సూచించారు. ఈ మేరకు శనివారం పురుగు మందుల దుకాణాలను ఆకస్మికంగా తనఖీ చేశారు. ఎరువులు, పురుగు మందులు సాగించే విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ దుకాణల వద్ద ధరల పట్టికను ఏర్పాటు చేయాలని, కొనుగోలు దారులకు బిల్లులు ఇవ్వాలన్నారు.

నిబంధనలను ఉల్లఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కత్తుల సోమిరెడ్డి, బీటీయం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరంలో వర్షం

వై.రామవరం: వై.రామవరంలో శుక్ర, శనివారాల్లో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు ఎండకాసిన ఆపై సాయంత్రం వరకు ఎడతెరిపిలేని వర్షం పడడంతో మండలంలోని వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. వరి పొలాల్లో ఇంతవరకు వేచిఉన్న రైతులు ఈ వర్షంతో దమ్ములుచేసి నాట్లు వేసుకున్నారు. ఈవర్షాలతో రైతుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షునిగా అంటోని రాజ్


పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం

మారేడుమిల్లి: మారేడుమిల్లి మండలం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షునిగా దేవ అంటోనిరాజ్ ఎన్నికయ్యారు.శనివారం స్థానిక ఎప్‌సీఎస్ కార్యాలయంలో జరిగిన మండల పాస్టర్స్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా పల్లాల ప్రకాష్‌రెడ్డి, కార్యదర్శి ఇన్నా ఆనందబాబు, కోశాధికారి జాకోబ్, జాయింట్ సెక్రెటరీగా వి.సర్నాల్‌రాజ్, జాయింట్ కోశాధికారి పి.ప్రసాద్, సభ్యులు ఎల్.పాల్‌బుజ్జి, పాల్‌రెడ్డి, యేసేపు రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జి.అనిల్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

మాజీ జెడ్పీటీసీ ముప్పన వీర్రాజు ఆకస్మిక మృతి


ముప్పన వీర్రాజు(ఫైల్ ఫొటో)

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి మండలంలో సుదీర్ఘ కాలం రాజకీయంగా ఎదుగుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసిన మాజీ జెడ్పీటీసీ మప్పన వీర్రాజు శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. తల కు చెందిన రుగ్మతతో వీర్రాజు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కాంగ్రెస్ పార్టీలో ఎన్నోఏళ్లుగా పని చేస్తూ వైసీపీలో మండల నేతగా పనిచేస్తున్నారు. ఈయన మృతితో వైసీపీ మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేశ్‌రాజు, చీడిపల్లి అప్పారావు, సర్పంచ్‌లు చీడిపల్లి సుభద్రమ్మ, కొంగర మురళీకృష్ణ మృత దేహంవద్ద తమ సంతాపాన్ని తెలిపి వారి కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

రంపచోడవరం: సిరిగిందలపాడులోని రామకృష్ణమిషన్ గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి స్వామి కపాలీశానంద తెలిపారు. ఈ శిబిరంలో రాజానగరం జీఎస్ఎల్ మెడికల్ కాలేజ్ నుండి ఎముకలు, కీళ్ళు, చర్మవ్యాధుల వైద్య నిపుణులు వ్యైద సేవలందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ఏజెన్సీ వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఊరు వాడా నీవేనయ్యా...!

● మన్యంలో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు


రాజవొమ్మంగిలో పూజలు చేస్తున్న సీఐ త్రినాద్ దంపతులు


మారేడుమిల్లిలో పూజలు చేస్తున్న భక్తులు


చింతూరు ప్రధాన ఆలయంలో వినాయకుడు


వై.రామవరంలో తొమ్మిదడుగుల లంబోదరుడు


వీఆర్‌పురంలో విఘ్నేశ్వర స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

ఎటపాక: ఏజెన్సీ మండలాల్లో శుక్రవారం భక్తి శ్రద్ధలతో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ఊరు వాడా నీవేనయ్యా బొజ్జ గణపయ్య అన్నట్లుగా ప్రతి వాడలో గణపతి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండలంలో కొన్నిచోట్ల మట్టి గణపయ్యను ఏర్పాటు చేశారు. మండలంలో గన్నవరం,సీతాపురం, నెల్లిపాక, గౌరిదేవిపేట, తోటపల్లి, నందిగామ, కృష్ణవరం, ఎటపాక ,కన్నాయిగూడెం, మురుమూరు తదితర గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేసి, తమ విఘ్నాలు తొలగించి, చల్లంగా చూడయ్యా అంటూ వినాయకుడిని వేడుకున్నారు.

ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

రాజవొమ్మంగి: వినాయక చవితి సందర్భంగా మన్యంలోని గిరిజన గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాజవొమ్మంగిలోని పోలీసుల ఆధ్వర్యంలో ప్రధాన రహదారికి దగ్గరలో 12అడుగుల వినాయకుడి విగ్రహన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్ త్రినాద్ దంపతులు శాస్త్రోక్తంగా పూజలను చేశారు. 99 ఉద్యోగుల కాలనీ రహదారివద్ద గణేశ్ యూత్ ఆధ్వర్యంలో 7అడుగుల విగ్రహన్ని ఏర్పాటుచేశారు. శ్రీ వెంకటేశ్వర థియేటర్‌వద్ద, ఎంపీపీ పాఠశాల ఎదురుగా, గాంధీబొమ్మ సెంటర్, నూకాలమ్మ గుడి వీధిలోను విగ్రహలను ఏర్పాటుచేశారు. మండలంలోని 64 రెవెన్యూ గ్రామాలు, 16 శివారు గ్రామాల్లో వినాయక ప్రతిమలను ఏర్పాటుచేసి తొమ్మిదిరోజుల పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఆయా ఆలయకమిటీలు సన్నాహలు చేశారు.

వరరామచంద్రపురంలో..

వరరామచంద్రాపురం:వినాయక చవితి సందర్భంగా శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో పిల్లలు, పెద్దలు వినాయక చవితి పండుగరోజున ప్రతి గ్రామంలో విద్యుత్ దీపాలతో అందంగా మండపాలను ఏర్పాటుచేసి వాటిలో ఉత్సవ గణనాధుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. మండలంలో వీఆర్‌పురం ఇందిరా సెంటర్, వడ్డిగూడెం, వడ్డి గూడెంకాలనీ, వీఆర్‌పురం రామాలయంవీధిలో, వీఆర్‌పురం బీసీ కాలనీలో, రేఖపల్లి, రేఖపల్లిలోని గొల్లగూడెం కాలనీ, దర్మతాళ్ళగూడెం, అన్నవరం, పెద్దమట్టపల్లి, చింతరేవుపల్లి, రామవరం, శ్రీరామగిరి, తదితర గామాలలో ఉత్సవ గణనాధుల విగ్రహాలను ప్రతిష్ఠించారు.

ఊరారా ఘననాధుని వేడుకలు

చింతూరు: మండలంలోని ఊరూరా సిద్ధి వినాయకుని నవరాత్రుల వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పల్లెల్లో ప్రత్యేకంగా పందిర్లు ఏర్పాటుచేసి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. చింతూరులోని గణపతి ప్రధాన ఆలయంలో వైభవంగా నవరాత్రుల వేడుకలు ప్రారంభించారు.

మారేడుమిల్లిలో..

మారేడుమిల్లి: వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక వినాయక ఆలయంలో కుంచె బలరామ్, దుర్గాదేవి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగాలమ్మ గుడివీధిలో యూత్ సభ్యుల అధ్వర్యంలోను, మండలంలోని ఆకుమామిడి కోట గ్రామంలో వారపుసంత వర్తకులు ఆధ్వర్యంలోను ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

గణనాధులకు ఘనమైన పూజలు

వై.రామవరం: మండలంలో గణేష్ నవరాత్రులను పురస్కరించుకుని పలుచోట్ల వినాయకుడి విగ్రహాలు కొలువుదీరాయి. ప్రత్యేక మందిరాల్లో గణపతి విగ్రహాలు నెలకొల్పుకున్న గ్రామస్థులు చవితి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. రెండోరోజు ఆయా చోట్ల గణనాధులకు పూజలు చేశారు. వై.రామవరం బస్ సెంటర్, పాఠశాలల విద్యార్థులు అంగన్‌వాడీ సెంటర్ రోడ్డుమార్గాన విగ్రహాలు నెలకొల్పి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మండలంలో పి.యర్రగొండ, పనసలపాలెం, చవిటిదిబ్బలు, దాలిపాడు గ్రామాల్లోను బొజ్జగణపయ్యకు ఘనంగా పూజలు జరుపు కున్నారు.

కూనవరంలో ప్రత్యేక పూజలు

కూనవరం: కూనవరం మండలంలో వినాయకచవితి పర్వదినం సందర్భంగా పలు చోట్ల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కూనవరం, టేకులబోరు, భీమవరం జగ్గవరం, కాచవరం, గొమ్ముగూడెం, పల్లూరు, నర్సింగపేట, కాచవరం పోచవరం, పొట్లవాయిగూడెం, కొండ్రాజుపేట, పేదార్కూరు, చినార్కూరు శబరి కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మోతుగూడెంలో చవితి సంబరాలు

మోతుగూడెం: చింతూరు మండలం మోతుగూడెంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల్లో వినాయకచవితి పండుగ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ప్రేత్యక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెన్‌కో సీఈ ఎల్ మోహనరావు, శ్రీరామచంద్రమూర్తి, సూరిశెట్టి నారాయణమూర్తి, రత్నాకర్, చంద్రశేఖర్, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: వినాయకచవితి వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి.మండలంలోని జడేరు, మొహనాపురం, యండపల్లి, రామవరం, గంగవరం, కొత్తాడ, నెల్లిపూడి, పిడతమామిడి, మొల్లేరు, జగ్గంపాలెం తదితర గ్రామాల్లో గ్రామస్థులు భారీ గణనాధులను ఏర్పాటుచేసి విశేష పూజలు నిర్వహించారు. ఆయా వినాయకచవితి పందిళ్ల వద్ద గణనాధులను ఎంపీపీ తీగల ప్రభ, ఎంపీటీసీ బుల్లమ్మ, టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాఘవరెడ్డి దర్శించుకున్నారు.

డొంకరాయిలో గణేష్ నవరాత్రులు

డొంకరాయి: డొంకరాయిలో 35వ శ్రీగణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మార్కెట్‌లోని లక్ష్మీగణపతి ఆలయంవద్ద 10 అడుగు ఉత్సవ వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేసి ఉత్సవాలను ప్రారంభించారు. మరో వైపు ఆటో యూనియన్ ఆద్వర్యంలో డొంకరాయి బస్‌షెల్టర్‌వద్ద, శివాలయం వద్ద గణేష్ ఉత్సవ విగ్రహాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు నీలాపు సత్యనారాయణ, గంగిరెడ్డ గురుమూర్తి, బుట్టే శ్రీనివాసరావులు తెలిపారు.


భీమవరంలో ఏర్పాటు చేసిన భారీ మట్టి విగ్రహం


ఎటపాకలో మట్టి గణపయ్యకు పూజలు


జడేరులో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం


డొంకరాయి మార్కెట్ వీధిలో కొలువుదీరిన గణేషుడు


అడ్డతీగలలో గణపతి ఉత్సవాలు జరుపుతున్న యువత

అడ్డతీగలలో..

అడ్డతీగల: ఏజెన్సీ ప్రాంతమైన అడ్డతీగలలో గణపతి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అడ్డతీగల లక్ష్మీగణపతి మోటారుయూనియన్ ఆధ్వర్యంలో పవనగిరి ఎదురుగా ఉన్న గణపతి ఆలయంలో తోట శ్రీను దంపతులు కలశ స్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో, సూపర్‌బజారు ఎదురుగా గణపతి యూత్ ప్రత్యేక విగ్రహాలను ఏర్పాటు చేసి గణపతి నవరాత్రులు నిర్వహించారు.

శ్రీవరి సాగుతో అధిక దిగుబడులు

రాజవొమ్మంగి: మన్యంలోని వాతావరణ పరిస్థితులను ఎదుర్కొని అధిక దిగుబడి సాధించి రైతాంగం ఆర్థికాభివృద్ధి సాధించేందుకు శ్రీవరి సాగు దోహదపడుతుందని ఆత్మాకమిటీ ఛైర్మన్ బొడ్డు రాంబాబు అన్నారు. మండలంలోని లబ్బర్తి పంచాయతీ నెల్లిమెట్లలో గిరిజన రైతులు పూసం సన్యాసిరావు, ఈకా చిట్టిబాబులు సాగు చేస్తున్న శ్రీవరిసాగును ఆత్మాకమిటీ ఛైర్మన్ బొడ్డు రాంబాబు, మండల వ్యవసాయ అధికారి పి.గాంధీ, ఆత్మా బ్లాక్ సాంకేతిక అధికారి ఈ శ్రీవరి క్షేత్రాన్ని పరిశీలించారు. 30రోజుల క్రితం వేసిన ఈ పంటకు ప్రస్తుతం ఏ విధమైన చీడ,పీడలు లేకపోవడాన్ని గమనించారు. దీనికి దూరం దూరంగా విత్తనాలను నాటడమే అన్నారు. సాధారణంగా ఎకరాకు 25బస్తాల దిగుబడి రాగా శ్రీవరి సాగులోని ఈ విధానంతో 30బస్తాలు దాటి అధిక దిగుబడి వస్తుందని అంచనా వేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.


నెల్లిమెట్లలో శ్రీవరి సాగు క్షేత్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు



పారాలీగల్ వలంటీర్లకు శిక్షణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న మేజిస్ట్రేట్ బాబూనాయక్

రంపచోడవరం: గ్రామీణ ప్రజలు సత్వర న్యాయం పొందేందుకు మండల న్యాయ సేవా కార్యకర్తలు వారధుల్లా పనిచేయాలని రంపచోడవరం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ బి.బాబూనాయక్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో పారాలీగ్ వలంటీర్లకు రెండురోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 16, 19గురించి, గృహహింస, వరకట్న నిషేధం, బాలలు, కార్మికచట్టాలు, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాది యాళ్ళ శ్రీనివాసరావు, సోషల్ వర్కర్ మహమద్ గౌస్ మోహిద్దీన్, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది కొమ్మర కమలరత్నం, జి.పి.మహాలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్టీ శాసనభ కమిటీ దృష్టికి సమస్యలు తీసుకురండి

రంపచోడవరం: ఈనెల 28న రంపచోడవరం పర్యటించనున్న రాష్ట్ర ఎస్టీ శాసన సభా కమిటీ దృష్టికి ఆదివాసీ సమస్యలను విన్నవించాలని ఆదివాసీ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బోండ్ల వరప్రసాదరావు కోరారు. దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై గ్రామస్థాయి నుంచి ఆదివాసీలు రాత పూర్వకంగా వినతి పత్రాలను కమిటీకి సమర్పించాలని తెలిపారు.

'తెలుగు భాష ప్రాధికార కమిషన్ నివేదికను అమలు చేయాలి'

రంపచోడవరం: రాష్ట్ర ప్రభుత్వం నియమించిన తెలుగు భాష ప్రాధికార కమిషన్ నివేదికను ఆమోదించి, అమలు చేయాలని పీడీఎస్‌యూ, తెలుగు భాషోద్యమ సమాఖ్యలు డిమాండ్ చేశాయి. శనివారం స్థానిక మార్క్స్ ఏంగిల్స్ భవన్‌లో తెలుగు భాష అభివృద్ధి వారోత్సవాలను పురస్కరించుకొని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా పూర్వ అధ్యక్షుడు ఐ.రమణ మాట్లాడుతూ ఈనెల 29న వ్యవహారిక భాషా నిర్మాత గిడుగు రామ్మూర్తి పంతులు 169వ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. ఈనెల 29లోగా చంద్రబాబు ప్రభుత్వం మండలి బుద్ద ప్రసాద్ కమిషన్ నివేదికను అమలు పరచాలని తెలుగుభాష వేత్తలు, కవులు, బోధకులు, భాషాభిమానులు, విద్యార్థి సంఘాలు కోరుతున్నాయన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు ఎస్.ప్రకాష్, పీడీఎస్‌యూ విద్యార్థి సభ్యులు చంద్ర, విశ్వనాధ్‌రెడ్డి, జోసెఫ్, గురువర్ధన్ పాల్గొన్నారు.

ఎస్టీ శాసనసభా కమిటీ ఏజెన్సీ పర్యటన విజయవంతం చేయాలి

● ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న పీవో దినేష్‌కుమార్

రంపచోడవరం: ఈనెల 28న సోమవారం జరిగే రాష్ట్ర ఎస్టీ శాసనసభా కమిటీ ఏజెన్సీ పర్యటనను విజయవంతం చేయాలని ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఐటీడీఏ సమావేశపుహాలులో సమావేశం నిర్వహించి సెక్టోరియల్ అధికారులకు కమిటీ పర్యటనకు సంబంధించి విధులు కేటాయించారు. కమిటీ ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు నేతృత్వంలోని సభ్యులైన ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, బి.చిరంజీవులు, కె.సూర్యనాగసన్యాసిరావు(బా బు), జి.వీరాంజనేయులు, బి.ప్రసాద్, కె.అప్పలనాయుడు, జి.ఈశ్వరి, పి.పుష్పశ్రీవాణి, ఎమ్మె ల్సీలు విటపు బాలసుబ్రహ్మణ్యం, టి.రత్నాబాయి ఈపర్యటనలో పాల్గొంటారని తెలిపారు. అధికారులు తమ కార్యాలయాల్లో అమలు చేస్తున్న రూల్ ఆఫ్ రిజర్వేషన్, గిరిజన ఉప ప్రణాళిక అమలుపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ క్లిప్పింగులు, నివేదికలు ముందుగా సమర్పించాలని ఆదేశించారు. కమిటీ సందర్శనకు అనువుగా నాలుగు ఆశ్రమ, గురుకుల, డీఎడ్ కళాశాల, వైటీసీలకు రూట్ మ్యాపులు సిద్ధం చేయాలని ఆదేశించారు. మెమెంటోలు, సన్మాన కార్యక్రమాల ఏర్పాట్లు, ప్రోటోకాల్ ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలన్నారు. ప్రతి సోమవారం ఐటీడీఏ పీవో నిర్వహించే మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలు 28వ తేదీ సోమవారం రద్దు చేశారు. గిరిజనులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈఈ పి.కె.నాగేశ్వరరావు, డీఎం కె.జోగేశ్వరరావు, డీడీ ఎం.సరస్వతి, ఏపీవో నాయుడు, ఏవో డి.వి.రమణ, ఎంపీడీవోలు బి.సరస్వతి, సుభాషిణి, కె.ఆర్.విజయ, బాపన్నదొర, ఎంఎంవో బీఎస్ కుమార్, ఏపీడీ సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ శాసన సభాకమిటీ విలీన మండలాల్లో పర్యటించాలి

● రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజాశ్రీను



ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘ సమావేశంలో మాట్లాడుతున్న కుంజా శ్రీను

చింతూరు: ఎస్టీ శాసనసభా కమిటీ విలీన మండలాల్లో పర్యటించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజాశ్రీను పేర్కొన్నారు. ఈనెల 28న, ఎస్టీ శాసనా సభాకమిటీ రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో పర్యటించనున్న నేపథ్యంలో విలీన మండలాల ఆదివాసీల స్థితిగతులను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. శనివారం చింతూరులో ఏర్పాటుచేసిన సంఘ సమా వేశంలో కుంజాశ్రీను మాట్లాడారు. విభజన, విలీనం తర్వాత ముంపు మండలాల పరిస్థితి దయనీయంగా మారిందని ఆయన పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడేనన్న చందంగా మారిందని శ్రీను అన్నారు. చాపరాయి ఘటనలో వైద్యం సకాలంలో అందక గిరిజనులు మృతి చెందిన క్రమంలో పాలకులు, అధికారులు ఆ ఘటనను మసిపూసి మారేడు కాయగా మార్చారని ఆయన ఆరోపించా రు. చింతూరులో ఏర్పాటుచేసిన ఏరియా ఆసు పత్రికి పేరుకే పరిమితమైందన్నారు. మన్యం చట్టాలకు ఇక్కడ పనిచేస్తున్న అధికారులు తూట్లు పొడుస్తున్నారని కుంజా శ్రీను ఆరోపించారు. ఈ క్రమంలో ఎస్టీ శాసనా సభా కమిటీ విలీన మండలాల్లో పర్యటించి ఇక్కడి పరిస్థితులను అధ్యయనం చేయాల్సిందిగా శ్రీను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జల్లి నరేష్, చిలకంకన్నారావు, కారం చంద్రయ్య, మడకంవీరబాబు, రవి పాల్గొన్నారు.

నిర్ణీత కాలవ్యవధిలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

● అధికారుల సమావేశంలో ఐటీడీఏ పీవో

రంపచోడవరం: అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఐటీడీఏ పీవో దినేష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఐటీడీఏ సెక్టోరియల్ అధికారులతో సమావేశం నిర్వహించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో అమలులో పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మండల అధికారులు తమ పర్యటనలలో అంగన్‌వాడీ కేంద్ర భవనాల నిర్మాణం, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, సీసీ రోడ్ల తదితర నిర్మాణ పనులలో పురోగతిని పర్యవేక్షించి లోపాలున్నట్లయితే తమ దృష్టికి తేవాలని సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల ప్రతిగ్రామంలో పూర్తిస్థాయిలో నిర్మించి బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించేందుకు చర్యలు ముమ్మరం చేయాలన్నారు. నిర్ధేశిత కాల నిర్ణయ పట్టిక ప్రకారం అభివృద్ధి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జాప్యాలకు తావు లేకుండా గుత్తేదారులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని ఇంజనీర్లను ఆదేశించారు. ఉపాధి హామీ అను సంధానంతో చేపడుతున్న ఉద్యానసాగులో మొ క్కలు నాటి ఆ వివరాలు మూడు రోజుల్లో ఆన్‌లైన్‌లో నమోదుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ట్రైకార్ రుణాల కల్పనపై సమీక్షించి 2013-14, 2014-15, 2015-16ఆర్థిక సంవత్సరాలలో మంజూరైన ట్రైకార్ రుణాలలో గ్రౌండింగ్ కాని వాటి నిధులను వెంటనే ఐటీడీఏకు తిరిగి పంపాలన్నారు. 2016-17లో మంజూరైన రుణాలంన్నింటికీ ఆగస్టు నెలాఖరుకి గ్రౌండింగ్ పూర్తిచేయాలని ఎంపీడీ వోలు, ఏపీఎంలను ఆదేశించారు. పీవీటీజీ గృహ నిర్మాణాలు, ఎన్టీఆర్ రూరల్ గృహాలలో మంజూరు పొందిన వాటిని వెంటనే గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. సురక్షిత తాగునీటి పథకాల నిర్మాణాల ద్వారా గిరిజనులకు తాగునీటి కొరతను నిర్ధేశిత వ్యవధిలో తీర్చాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎం.రామ్మోహనరావు, ఈఈ నాగేశ్వరరావు, ఏడీఎం&హెచ్‌వో పవన్‌కుమార్, ఎఎంపవో కుమార్, సబ్‌డీఎఫ్‌వో శామ్యూల్, ఏపీవో నాయుడు, ఏవో డీవీ రమణ, ఏపీడీ సత్యంనాయుడు, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ టీవీ ఎస్ రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో హాజరు శాతం పెంచండి



భోజన పథకంలో వంటలను తనిఖీ చేస్తున్న ఎంఈవో

గంగవరం: పాఠశాలలో ప్రతిరోజూ పూర్తి స్థాయిలో విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలని హాజరుశాతాన్ని పెంచాలని ఎంఈవో వై.మల్లేశ్వరరావు సూచించారు. శనివారం ఆయన బైనపల్లి, చినగార్లపాడులో గల ప్రాథమిక పాఠశాలను గంగవరంలోను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా భోజన పథకంలోని వంటకాలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 118 మంది విద్యార్థులకుగాను 75మంది మాత్రమే హాజరుకావడంతో హాజరుశాతం పెంచాలని సూచించారు. పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద చూపాలని నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యాబోధన జరగాలని సూచించారు. ఆయన వెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు అప్పారావు, ప్రధానోపాధ్యాయులు వెంకన్న దొర, శ్రీనివాస్‌దొర తదితరులున్నారు.

అడవుల్లో వృక్షాల విశిష్టతపై అవగాహన

రాజవొమ్మంగి: రాజవొమ్మంగి అటవీశాఖ రేంజ్ పరిధిలోని శరభవరం, వణకరాయి గ్రామాల్లో ప్రకృతి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ప్రకృతి ఒడిలో ఒక రోజు అనే కార్యక్రమాన్ని అటవీశాఖ అధికారులు నిర్వహించారు. ఈ మేరకు శనివారం ఆయా గ్రామల పరిదిలోని పాఠశాల విద్యార్థులకు రిజర్వు ఫారెస్టుకు చెందిన అడవిలో ఉన్న వృక్షాలను చూపుతూ వాటి వివరాలు, విశిష్టతను వివరించారు. రేంజ్ ఆఫీసర్ టి.నాగేశ్వర్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ లోతా లక్ష్మణరావు, వైస్ సర్పంచ్ సరుగుడు సత్తిబాబు, పాఠశాలల హెచ్‌ఎంలు గుమ్మడి సూర్యనారాయణ, పోతుబంది శ్రీనివాస్, సెక్షన్ అధికారులు కె.ఎర్రయ్యదొర(రాజవొమ్మంగి), టి.సత్యనారాయణ(వయ్యాడ), ఎఫ్‌బీవో పి.శ్యామ్‌కుమార్, ఏబీవో కేవీ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మధర్ థెరిస్సా జయంతి

మారేడుమిల్లి: మదర్ థెరిస్సా 107వ జయంతి వేడుకలను మారేడుమిల్లి ఎంపీటీసీ జి.అనిల్‌ప్రసాద్ ఆధ్వర్యంలో యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మదర్ థెరీస్సా చిత్రపటానికి పూలమాలలువేసి, నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ మదర్ థెరిస్సా సేవలు చిరస్మరణీయమన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు గొర్లె నారాయణరావు, యూత్ సభ్యులు దూడ విలియమ్స్, దినేషన్, పల్లాల ప్రతాప్‌రెడ్డి, కత్తుల లింగారెడ్డి, జేమ్స్ తదతరులు పాల్గొన్నారు.



మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న యూత్ సభ్యులు

రామకృష్ణామిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



జడేరులో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

గంగవరం: మండలంలోని జడేరులో రామకృష్ణామిషన్ సంచార వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణామిషన్ కార్యదర్శి స్వామి కపాలీషానందాజీ తెలిపారు. ఈవైద్య శిబిరంలో వైద్య నిపుణులు డాక్టర్ పరాసర 147మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పలువురికి ఈసీజీ, రక్తపరీక్షలు నిర్వహించారు. పౌష్టికాహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామకృష్ణామిషన్ మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జడేరు ఉపసర్పంచ్ నాగిరెడ్డి, సంచార వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం మంట కలిపారు..

● రైలు నుంచి కాలు జారి పడిన యువకుడు ● స్పందించని రైల్వే అధికారులు

తుని: ప్రయాణికుల భద్రతకు బాధ్యత వహించాల్సిన రైల్వే అధికారులు మానవత్వాన్ని మరిచి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న యువకుడి ప్రతి సహాయం అందించక పోవడంతో ఆగ్రహించి తోటి ప్రయాణికులు ధర్నాకు దిగిన సంఘటన తునిలో జరిగింది. విశాఖపట్నం నుంచి కాకినాడకు తన స్నేహితుడిని కలిసేందుకు బొర్రా రాము కాకినాడ పాసింజరులో శుక్రవారం బయల్దేరాడు. రైలు తుని వచ్చేసరికి కిందకు దిగాడు. రైలు కదిలిపోవడంతో రైలు పరిగెత్తుకుని ఎక్కేందుకు ప్రయత్నించాడు. దురదృష్టవశాత్తు జారి రైలు కింద పడ్డాడు. దీంతో రైల్వే స్టేషన్‌లో ఉన్న ప్రయాణికులు స్టేషన్ సూపరింటెండెంట్ వద్దకు వెళ్లి చెప్పగా వెనక ఇంకో రైలు వస్తుందని గాయాలతో ఉన్న బాధితుడిని ప్లాట్‌ఫారంపైకి తీసుకురావాలని తిరిగి ప్రయాణికులకు చెప్పారు. మానవత్వం కలిగిన ప్రయాణికులు పట్టాలపై నుంచి క్షతగాత్రుడి రామును ఒడ్డున పెట్టారు. అప్పటికి కూడా రైల్వే అధికారులు సంఘటనా స్థలానికి రాకపోవడంతో 108కి ఫోన్ చేయగా రావడం సమయం పట్టింది. ఇంతలో కనీసం వీల్ చైర్ అయినా ఇవ్వమని రైల్వే అధికారులను అడిగినప్పటికి స్పందించలేదు. సుమారు 45 నిమిషాల పాటు ప్రాణాలతో పోరాడిన రాము(26) మృతి చెందాడు. దీంతో ప్రయాణికులు ఆగ్రహించి అధికారులతో వాగ్వివాదానికి దిగారు. మృతదేహంతో స్టేషన్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఎట్టకేలకు రైల్వే అధికారులు క్షమాపణ చెప్పడంతో వారు శాంతించారు. దీనిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.



మృతుడు బొర్రా రాము



విరాళం అందిస్తున్న దాత దోడియం మల్లారెడ్డి, పాపమ్మ దంపతులు

అన్నదాన పథకానికి రూ. 1,50,116 విరాళం

అన్నవరం: సత్యదేవ నిత్య అన్నదాన పథకానికి శనివారం ఓ దాత రూ.1,50,116 విరాళంగా అందజేశారు. అనంతపురానికి చెందిన దోడియం నారాయణరెడ్డి పేరున దోడియం మల్లారెడ్డి, పాపమ్మ దంపతులు ఈ మొత్తాన్ని అన్నదాన విభాగ ఏఈవో వైఎస్సార్ మూర్తికి అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ఏటా జ్యేష్ట బహుళ అమావాస్య రోజున అన్నదానం జరిపించాలని కోరారు.

మానోజి చెరువులో బయటపడిన విగ్రహం

పెద్దాపురం:స్థానిక మరిడమ్మ ఆలయం వద్ద ఉన్న మానోజి చెరువు నుంచి అతి పురాతన విగ్ర హం బయట పడిన విష యం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మానో జి చెరువులో సగభాగాన్ని అభివృద్ధి పరచడంలో భాగంగా వాకింగ్ ట్రాక్, పచ్చదనాన్ని పెంచడానికి తీసుకుంటున్న చర్యలలో చెరువు పూడిక ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జేసీబీతో మట్టి పూడిక తీస్తుండగా రాతి విగ్రహం బయటపడింది. రాతితో చెక్క బడిన విగ్రహంపై ముగ్గురి ప్రతిమలు చిత్రించబడి ఉ న్నాయి. వీటిని వేంకటేశ్వరావు, అలివేలు మంగ, బీబీ నాంచారమ్మగా భావిస్తున్నారు. విగ్రహాన్ని శనివారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని చెరువు గట్టు మీద ఉన్న రాతి చెట్టు కింద రహదారిని ఆనుకుని వినాయకుని విగ్రహం పక్కన ప్రతిష్ఠించి పూజలు చేస్తున్నారు. విషయం తెలుసుకుని పలువురు వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడానికి తరలి వ స్తున్నారు. విశిష్టత కలిగిన అతి పురాతనమైన విగ్రహంగా చెబుతు న్నారు. ఇది రాతి విగ్రహమని కొందరు, పాలరాతి విగ్రహమని మరికొందరు అంటున్నారు. ఆ ప్రాంత వాసులు ఇక్కడ రోడ్డు విస్తరణ పని పూర్తికాగానే ఆలయం నిర్మిస్తామని చెబుతున్నారు. కొందరు వేరే చోటికి తరలించి ఆలయం నిర్మించాలని యోచిస్తున్నారు. భక్తురాలు వెంకటలక్ష్మి మాట్లాడుతూ స్వామి ఆలయాన్ని అది దొరికిన చెరువుగట్టు వద్దనే నిర్మిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి

కశ్యప పథకానికి గడువు పెంపు

బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వేమూరి

కరప: నిరుపేద బ్రాహ్మణులకు పింఛన్ ఇచ్చేందుకు అమలుచేస్తున్న కశ్యప పథకానికి సెప్టెంబర్ 15 వరకు గడువు పెంచినట్టు రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్యశర్మ తెలిపారు. కరపలో శనివారం ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కుటుంబాల వినతిమేరకు ఈ నెలాఖరు వరకు ఉన్న గడువును పెంచామన్నారు. వివిధ కారణాలతో భర్తలకు దూరంగా ఉంటున్న మహిళలకు నెలకు రూ. వెయ్యి ఇవ్వాలని నిర్ణయించామన్నారు. వృద్ధాశ్రమంలో ఉంటూ ప్రభుత్వమిచ్చే పింఛన్ తీసుకునేవారికి నెలకు రూ. రెండు వేలు కశ్యప పథకంలో అందజేస్తామన్నారు. అర్హులైనవారందరూ ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో కార్పొరేషన్ డీసీలు కామేష్, రాణి శ్రీనివాసశర్మ, కాకినాడరూరల్ కో-ఆర్డినేటర్ డీహెచ్‌వీ సాంబశివరావు, శైలజ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఇద్దరు ఆత్మహత్య

కరప: భార్యభర్తల మధ్య విభేదాల కారణంగా ఇద్దరు పురుగులమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్టు కరప పోలీసులు తెలిపారు. సిరిపురం గ్రామానికి చెందిన రాంబంట్ల సతీష్(47) అనే రైతు భార్యతో గొడవపడి మనస్థాపంతో శుక్రవారం ఉదయం పురుగులమందు తాగి అపస్మారకస్థితికి చేరుకున్నాడు. కాకినాడ జీజీహెచ్‌కు బంధువులు తరలించగా చికిత్సపొందుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. కేసును రైటర్ ఎన్. వెంకటరమణ దర్యాప్తుచేస్తున్నారు. జడ్.బావారానికి చెందిన విత్తనాల సత్యనారాయణ(43) అనే వ్యవసాయ కూలీ మద్యం తాగుతూ భార్య, పిల్లలను పట్టించుకోవడం మానేశాడు. భర్త వేధింపులు తాళలేని భార్య లక్ష్మి సోదరుడి ఇంటికి వెళ్లిపోయింది. మనస్థాపానికి గురైన సత్యనారాయణ శనివారం ఉదయం పురుగులమందు తాగాడు. స్థానికులు అతన్ని కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. కరప ఎస్ఐ మెల్లం జానకిరామ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భర్తను వదిలి బావతో కాపురం

● పొసగని కాపురంతో మహిళ ఆత్మహత్య

తుని: స్థానిక రామకృష్ణా కాలనీలో ఉంటున్న బుర్రా వీరవెంకట సంతోషిణి (26) శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ధవళేశ్వరం గ్రామానికి చెందిన సంతోషిణికి హైదరాబాద్‌లో ఉంటున్న వాసుదేవతో ఆరేళ్ల క్రితం పెళ్లి జరిగింది. వీరికి ఓ పాపకూడ జన్మించింది. తునిలో ఉంటున్న ఆమె భావ కోట్ల రమణతో వివాహేతర సంబంధం కొనసాగించింది. క్రమేపి ఈ బంధం బలపడంతో భర్త వాసుదేవతో గొడవపడి బావ వద్దకు వచ్చేసింది. బావ రమణ స్థానిక రామకృష్ణా కాలనీ కాపురం ఉంచాడు. కొన్నాళ్లు బాగానే సాగిన వీరి కాపురంలో గొడవలు మొదలయ్యాయి. బావతో కాపురం పొసగక పోవడంతో ఆమె ఉరివేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ వి.శ్రీనివాస్ తెలిపారు. మృతదేహాన్ని స్థానిక ఏరియాసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

రేపు జిల్లాలో టెలిఫోన్ వినియోగదారుల సమావేశం

దేవీచౌక్(రాజమహేంద్రవరం): జిల్లాలో ప్రతి నెలా 4వ సోమవారం బీఎస్ఎన్ఎల్ నిర్వహించే వినియోగదారుల సమావేశాన్ని ఈ నెల 28న రాజమహేంద్రవరంలోని కోటగుమ్మం సమీపంలో టెలికాం జనరల్ మేనేజర్ కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్, కాకినాడ డీజీఎం ఆఫీస్, జిల్లాలో అన్ని డివిజనల్ ఇంజనీర్ల ప్రాంతీయ కార్యాలయాల్లో ఉదయం 11 నుంచి ఒంటిగంట వరకు నిర్వహిస్తున్నట్టు సేల్స్, మార్కెటింగ్ ఏజీఎం సీహెచ్. శివభాస్కర్ తెలిపారు. సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో వేర్వేరు చోట్ల జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. జాంపేట ఉప్పు వీధికి చెందిన ఫొటోగ్రాఫర్ చింత సాంబమూర్తి(చిన్ని)(50) తన ఇంట్లో వినాయక చవితి చేసుకుని శనివారం ఉదయం మట్టి విగ్రహాన్ని, పత్రిని గోదావరిలో నిమజ్జనం చేసేందుకు బైక్‌పై వెళ్లాడు. బ్రిడ్జిపై నుంచి నదిలో వేద్దామని రోడ్ కమ్ రైలు బ్రిడ్జి మీదకు వెళ్లేసరికి వెనక నుంచి ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. రోడ్డు పక్కగా వెళ్తున్న ఓ బైక్‌ను తప్పించే ప్రయత్నంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో సాంబమూర్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి భార్య, కుమారుడు ఉన్నారు. స్థానిక వీవర్స్ కాలనీకి చెందిన కంకర వ్యాపారి కాలెపు సూరిబాబు(55) సీటీఆర్ఐలోని ఆఫీసు నుంచి వీవర్స్ కాలనీలో ఉన్న ఇంటికి బైక్‌పై వస్తుండగా రాజా థియేటర్ సమీపంలో ఓ లారీ ఢీకొట్టి మీదనుంచి ఎక్కేసింది. ఈ ఘటనలో సూరిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ రెండు ఘటనా స్థలాలకు వన్‌టౌన్, త్రీ టౌన్ పోలీసులు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. సాంబమూర్తి మృతిపట్ల గోరక్షణపేట దేవాంగ సంఘం తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించింది.



మృతుడు సాంబమూర్తి



రైల్వే స్టేషన్‌లో పర్యటిస్తున్న వెంకటేశ్వర రావు

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

సౌత్‌సెంట్రల్ ఎంప్లాయిూస్ సంఘ్

విజయవాడ డివిజన్ సెక్రటరీ వెంకటేశ్వర రావు

తుని: రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని సౌత్‌సెంట్రల్ ఎంప్లాయిూస్ సంఘ్ విజయవాడ డివిజన్ సెక్రటరీ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం తుని బ్రాంచిలో పర్యటించారు. తుని నుంచి తాడి వరకు ఉన్న ఎల్‌సీ గేట్ల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకున్నారు. కార్మికులను ఏమైన సమస్యలుంటే ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. గుర్తించిన సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు సంఘం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో తుని బ్రాంచి సెక్రటరీ డీఎన్‌వీ రమణ, చైర్మన్ పీవీఎస్ ప్రసాద్, ఆఫీస్ బేరర్లు, సభ్యులు పాల్గొన్నారు.



వృద్ధుడిని బంధువులకు అప్పగిస్తున్న పోలీసులు

తప్పిపోయిన వృద్ధుడు బంధువులకు అప్పగింత

తుని: రైల్వేస్టేషన్‌లో ఈ నెల 7న శ్రీకాకుళం జిల్లా దుమ్ములూరు మండలానికి చెందిన ఎం.కృష్ణారావు తప్పిపోయినట్టు తన కుమారుడు మోహన్ స్థానిక రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జీఆర్‌పీ ఎస్ఐ రోహిణిపతి విచారణ చేపట్టి శనివారం విశాఖజిల్లా గోపాలపట్నంలో పట్టుకున్నారు. దీంతో బంధవులకు సమాచారం చేరవేసి కృష్ణారావును వారికి అప్పగించారు.

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌ను నియమించాలి

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

దేవీచౌక్(రాజమహేంద్రవరం): రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పదవిని వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఆర్.పృథ్వీ తెలిపారు. చైర్మన్ పదవిని భర్తీ చేయకపోవడం వల్ల నాలుగేళ్లుగా రాష్ట్రంలోని గ్రంథాలయాల్లో రచయితల నుంచి పుస్తకాల కొనుగోలు ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. ఎంతో వ్యయప్రయాసలకోర్చి ప్రచురించుకునే తమ రచనలు ప్రజలకు చేరువ కాకుండా వృథా అవుతున్నాయని ఆవేదన చెందారు. కోల్‌కతాలోని రాజారామ్‌మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ నుంచి రాష్ట్ర గ్రంథాలయ సంస్థకు విడుదల కావాల్సిన కోట్లాది రూపాయల నిధులు నిలిచిపోయాయని తెలిపారు. స్థానిక సంస్థలు పన్ను రూపంలో వసూలు చేస్తున్న గ్రంథాలయ సెస్ ఆయా గ్రంథాలయాలకు జమకాకపోవడంతో ప్రజల్ని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాల్సిన గ్రంథాలయాల పరిపాలన కుంటుపడుతోందన్నారు. బకాయిలను వెంటనే జమ చేసేలా చర్యలు చేపట్టి సమాజానికి దిశా నిర్ధేశం చేసే రచయితలకు చేయూతను అందించాల్సిందిగా స్థానిక సంస్థలను అభ్యర్థిస్తున్నామన్నారు.

భావితరాల భవిష్యత్తు కోసం పోరాడాల్సిందే

కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం

కిర్లంపూడి: భావితరాల భవిష్యత్తు కోసం కాపు జాతి పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం అన్నారు. ఉద్యమానికి వివిధ సామాజిక వర్గాలు మద్దతు తెలపడం ఆనందంగా ఉందన్నారు. చంద్రబాబుకు ఉద్యమ సెగ తగిలేదాకా పోరాటం ఆగకూడదన్నారు. రిజర్వేషన్ల సాధనకు చివరి దశ ఉద్యమం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రతిరోజు చలో కిర్లంపూడి నిర్వహించాలని, అలాగే అన్ని గ్రామాల్లో నిరసనలు కొనసాగించాలన్నారు. శ్రీకాకుళం జిల్లా రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు కిర్లంపూడి వచ్చి ముద్రగడకు మద్దతు తెలిపారు. కాపు జేఏసీ నేతలు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, ఆరేటి ప్రకాశ్, గౌతు స్వామి, సర్పంచ్ పెంటకోట నాగబాబు, గణేశుల రాంబాబు, వల్లా సత్యనారాయణ, గౌతు స్వామి, జి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు కాకినాడ పర్యటన నేపథ్యంలో రామచంద్రపురం కాపు నేత తుమ్మలపల్లి రమేష్‌ను కిర్లంపూడి పోలీసులు ఎస్ఐ బాలాజీ ఆధ్వర్యంలో హౌస్ అరెస్టు చేశారు.

పాదయాత్రను మళ్లీ అడ్డుకున్న పోలీసులు

కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం శనివారం మరోసారి పాదయాత్రకు ప్రయత్నించగా ఓఎస్డీ రవిశంకర్‌రెడ్డి, డీఎస్పీ చిలకా రామారావు, సీఐ పి.కాశీవిశ్వనాథం అడ్డుకున్నారు. గాంధేయ మార్గంలో పాదయాత్ర చేస్తామంటే అనుమతివ్వకపోవడం పట్ల ముద్రగడ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తిరిగి ముద్రగడ ఇంటి గేటు ముందు ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో కూర్చున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిరసన దీక్ష కొనసాగించారు. విజయనగరం, తూర్పు, పశ్చిమ, శ్రీకాకుళం నుంచి



శిబిరానికి వచ్చిన మహిళలకు అభివాదం చేస్తున్న ముద్రగడ

కాపులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. విజయనగరం జిల్లా సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర ముద్రగడను కలిసి మద్దతు తెలిపారు. రాజోలు నుంచి కార్ల ర్యాలీతో అధిక సంఖ్యలో కాపులు కిర్లంపూడి తరలివచ్చారు. కాకినాడ అడ్వకేట్ జేఏసీ నాయకులు ముద్రగడను కలిసి మద్దతు తెలిపారు. ప్రత్తిపాడు మండలం ఏలూరుకు చెందిన దళితులు దాడిశెట్టి సూకపతి ఆధ్వర్యంలో పాదయాత్రగా తరలివచ్చి మద్దతు ప్రకటించారు. కిర్లంపూడిలో మండపాక చలపతి, కరణం వెంకటేశ్వరావు, పల్లా సత్య, పెదిరెడ్డి సత్యవతి ఆధ్వర్యంలో కిర్లంపూడి ప్రధాన రహదారిపై పలువురు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. కురుమళ్ల చిన్ని, వెంకటరాముడు, దుర్గ, నున్న భూలక్ష్మి పాల్గొన్నారు.

140 కిలోల గంజాయి స్వాధీనం

ఇద్దరు బాలలతో సహా నలుగురి అరెస్టు



గంజాయి తరలిస్తున్న నిందితులతో పోలీసులు

రాజవొమ్మంగి: విశాఖ జిల్లా గూడెం ధారకొండ నుంచి రాజవొమ్మంగి మీదుగా కత్తిపూడికి గంజాయి తరలిస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 140 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.వారిలో ఇద్దరు బాలలు ఉన్నారు. రెండు వాహనాలు, మూడు సెల్‌ఫోన్లు, రూ.8 వేలు స్వాధీనం చేసుకున్నారు. సీఐ త్రినాథ్ తెలిపిన వివరాలు ప్రకారం.. ధారకొండ నుంచి గంజాయి తరలిస్తున్నారన్న సమాచారం రావడంతో పోలీసులు వాహనాల తనిఖీలను విస్తృతంగా చేపట్టారు. దీంట్లో భాగంగా తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామ శివారున యర్రంపాడు జంక్షన్ వద్ద ఒక వాహనాన్ని ఆపగా దాంట్లో 140 కిలోల గంజాయి ఉన్నట్టు గుర్తించారు. ఒడిషాలోని చిత్రకొండ వద్ద కురుమానులు గ్రామానికి చెందిన చెట్టి జగన్నాథం(33), కిల్లో రాము(21)ను అరెస్టు చేశారు. మరో ఇద్దరు బాలలు ఉన్నారు. ఏఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్, రమణ, కానిస్టేబుల్స్ శివ, ప్రసాద్, శ్రీనివాస్, మదన్ పాల్గొన్నారు.

హోంగార్డులే గంజాయి స్మగ్లర్లు...

రాజవొమ్మంగి మండలం యర్రంపాడు జంక్షన్ వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా పట్టుబడిన చెట్టి జగన్నాధం, కిల్లో రాములు గతంలో విశాఖ మన్యంలో మావోయిస్టులకు సానుభూతి పరులుగా ఉండేవారు. తర్వాత పోలీసులకు లొంగిపోవడంతో విశాఖ నగరంలో హోంగార్డులుగా నియమించారు. అయితే వారు నెల రోజుల నుంచి విధులకు హాజరుకావడం లేదని రాజవొమ్మంగి పోలీసుల విచారణలో తెలిసింది. .

గొల్లప్రోలులో డయేరియా

● 30 మందికి అస్వస్థత

● వివిధ ఆస్పత్రుల్లో చికిత్స

గొల్లప్రోలు: పట్టణంలో డయేరియా బాధితుల సంఖ్య పెరుగుతోంది. రెండు రోజులుగా వాంతులు, విరేచనాలతో బాధపడుతూ గొల్లప్రోలు పీహెచ్‌సీతో పాటు ప్రైవేటు ఆస్పత్రులకు వస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. 30 మందికి పైగా చికిత్స పొందుతున్నారు. శనివారం ఒక్కరోజే గొల్లప్రోలు పీహెచ్‌సీకి పది మంది వచ్చారు. వారికి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రావణి చికిత్స అందజేశారు. ఎస్సీ కాలనీ, మార్కండేయపురం ప్రాంతాల నుంచి బాధితులు ఎక్కువగా వస్తున్నారు.

డీఎంహెచ్‌వో సమీక్ష

పీహెచ్‌సీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ చంద్రయ్య పరిశీలించారు. క్లోరినేషన్ చేయించాలని గొల్లప్రోలు నగరపంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్ జయకర్‌కు సూచించారు. ఎక్కడా నీరు నిల్వ



గొల్లప్రోలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

ఉండకుండా చూడాలన్నారు. కాచి వడబోసిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఇన్‌చార్జి కమిషనర్ తదితరులు వార్డుల్లో పర్యటించారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న ఆటో

ఆటోలో ప్రయాణిస్తున్న మహిళ మృతి

మలికిపురం: గుడిమెళ్లంకలో ట్రాక్టర్‌ను ఆటో ఢీకొట్టడంతో తాడేపల్లిగూడానికి చెందిన మండవిల్లి అన్నపూర్ణ(67) మృతి చెందినట్టు మలికిపురం ఎస్ఐ కె.విజయబాబు తెలిపారు. "తాడేపల్లిగూడెం నుంచి అన్నపూర్ణ మలికిపురానికి ఆటోలో వస్తోంది. గుడిమెళ్లంక మర్రిపేట వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఆటో ఢీకొంది. దీంతో ఆటోలో ఉన్న అన్నపూర్ణ తీవ్రంగా గాయపడింది. ఆమెను రాజోలు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది" అని ఎస్ఐ తెలిపారు. మరో ఇద్దరు మహిళలకు కూడా గాయాలైనట్టు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు.



వాడపల్లి వెంకన్న ఆలయంలో తోపులాట

ఇద్దరు భక్తులకు అస్వస్థత

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అన్న ప్రసాదం క్యూలో తొక్కిసలాట జరిగింది. ఇద్దరు భక్తులు స్పృహ కోల్పోయారు. అన్నప్రసాదం అందించడంలో ఆలస్యం కావడంతో భక్తుల రద్దీ పెరిగిపోయింది. ఒకానొక దశలో తోపులాట జరగడంతో ఇద్దరు భక్తులు స్పృహ కోల్పోయి కింద పడిపోయారు. అమలాపురానికి చెందిన వెంకటేష్‌కు తక్షణమే సపర్యలు చేయడంతో కోలుకున్నాడు. భీమవరానికి చెందిన మరో భక్తుడు స్పృహ కోల్పోవడంతో ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. భక్తులు రాక ఎక్కువగా ఉండడంతో లొల్ల, వాడపల్లి సమీపంలో సుమారు గంటసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.



రద్దీగా ఉన్న అన్నప్రసాదం క్యూ

నేడు కాకినాడకు వైసీపీ అధినేత జగన్

కాకినాడ (ఆంధ్రజ్యోతి): కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో చివరి రోజు ప్రచారానికి వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి రానున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఆయన కాకినాడ వస్తారు. 10.30కు జగన్నాథపురం అన్నమ్మ ఘాటీ సెంటర్ వద్ద పార్టీ ప్రచారంలో పాల్గొంటారు. అనంతరం అక్కడ నుంచి జగన్నాథపురం వంతెన సమీపంలో చంద్రిక థియేటర్ వద్ద సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు సినిమా రోడ్ మీదుగా బయలుదేరి కల్పనా సెంటర్ మీదుగా డ్రైవ్ ఫాం సెంటర్ చేరుకుంటారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రచారంలో పాల్గొంటారు..

డ్రైనేజీలో పడి వ్యక్తి మృతి

కాకినాడక్రైం: రామకృష్ణారావు పేట నీలావు వారి వీధికి చెందిన బొల్లికల ఎర్రయ్యరెడ్డి (55) డ్రైనేజీలో పడి చనిపోయాడు. ఎర్రయ్య ప్లంబింగ్ పనులు చేస్తుంటాడు. శుక్రవారం రాత్రి 11 గంటలు సమయంలో ఇంటి



ఎర్రయ్యరెడ్డి(ఫైల్‌ఫోటో)

నుంచి బయటకు వచ్చాడు. ఆనందభారతి గ్రౌండ్ వెనుక మూత్ర విసర్జన చేస్తూ ప్రమాదవశాత్తూ డ్రైన్‌లో పడి మృతి చెందాడు. శనివారం ఉదయం స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం తెలియజేశారు.

ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా దుర్గావరప్రసాద్

రాజమహేంద్రవరంసిటీ: ఓబీసీ విద్యార్థి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడిగా రాజమహేంద్రవరానికి చెందిన మరుకుర్తి దుర్గావరప్రసాద్ యాదవ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నుంచి ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా దుర్గాయాదవ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలోను బీసీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అదే విధంగా బీసీ విద్యార్థి సంఘాన్ని ఆంధ్రా, తెలంగాణలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని దుర్గాయాదవ్ తెలిపారు. త్వరలోనే విద్యార్థి గర్జన సభ నిర్వహిస్తామని చెప్పారు. జాతీయ అధ్యక్షుడిగా దుర్గావరప్రసాద్ యాదవ్ ఎంపిక కావడం పట్ల బీసీ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి వాసంశెట్టి గంగాధరరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇమ్మంది కన్నారావు, రాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



నియామక పత్రం అందుకుంటున్న దుర్గా



తెలుగు తేజానికి ఘన స్వాగతం





ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్ర బాబు, గవర్నర్ నరసింహన్ లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ స్తంభించింది.



వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ



డప్పుమేళాలతో స్వాగతం



ర్యాలీలో హైలెట్ వినాయక వేషధారణ




థింసా నృత్యాలతో స్వాగతం



భారీ జెండాలతో అట్టహాసంగా...



కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు





అభివృద్ధి 'బాట'లో.. కాకినాడ


చేరువగా సీఎం..సెల్‌ఫొటోలతో..సంతోషం



ప్రజలకు అభివాదం చేస్తూ, నవ్వుతూ ముఖ్యమంత్రి


అలుపెరగని (ప్రయాణం) ప్రచారం
అమరావతిలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకి సన్మానం చేసి కాకినాడ వచ్చిన ముఖ్యమంత్రి


డైరీ ఫారమ్ సెంటర్‌లో ప్రసంగిస్తున్న సీఎం


బాలాజీ చెరువులో సెంటర్‌లో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి



మెయిన్ రోడ్డులో..
సినిమా చూడటం మానేసి,..సీఎం కోసం థియేటర్ నుంచి బయటకు వచ్చిన ప్రజలు


నగర వీధుల వెంట సాగిపోతున్న సీఎం రోడ్ షో


అడుగడుగునా నిఘా


సినీ ప్రముఖ హాస్యనటుడు వేణుమాధవ్


అపార్ట్‌మెంట్లపై నుంచి చూస్తున్న ప్రజలు


సీఎం కోసం దారి పొడవునా ప్రజలు, కార్యకర్తల ఎదురుచూపులు


డైరీఫారమ్‌సెంటర్‌లో ప్రసంగిస్తున్న సీఎం

కాకినాడను అన్ని విధాల తీర్చిదిద్దుతా!

రోడ్‌షోలో ముఖ్యమంత్రి చంద్రబాబు

కాకినాడ కార్పొరేషన్: ఛండీఘర్, పాండిచ్చేరి తర్వాత ప్లాన్డ్ సిటీ అయిన కాకినాడను అన్నివిధాల తీర్చి దిద్దుతానని రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. నగపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సాయంత్రం కాకినాడ డైరీఫారం సెంటర్‌లో ప ర్యటించారు. ప్రచారరథంపై నుంచి సీఎం ప్రజలకు అభివాదం చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖపట్నం, తిరుపతి, తర్వాత స్మార్ట్‌సిటీగా ఎంపికైన కాకినాడను రూ.1000 కోట్లతో అభివృద్ధి చేయనున్నామన్నారు. రోడ్లకు రూ.200 కోట్లు, డ్రైన్లకు రూ.460 కోట్లు, తాగునీటికి రూ. 250 కోట్లు ఖర్చు చేయనున్నామన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం 48 డివిజన్లలో టీడీపీ, బీజేపీ కూటమి గెలుస్తామని, ఆ దిశగా గెలిపించాలని ప్రజలకు మనవి చేశారు. డైరీఫారం ప్రాంతంలో మత్స్యకారులు ఎక్కువని వారికి సముద్రంపై వేట నిషేద సమయంలో రూ.4వేలతో పాటు సబ్సిడీపై డీజిల్ అందిస్తున్నామని తెలిపారు. కొండబాబు మీకు అండగా ఉంటారన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా కాకినాడ ఓడీ ఎఫ్‌గా ప్రకటించామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్‌గా మార్చామన్నారు.కేంద్ర, రాష్ట్ర సబ్సిడీలో రూ.3 లక్షలతో కూడిన ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు.డ్వాక్రా సంఘాల సభ్యులకు రూ.6వేలు ఇచ్చామని, మరో రూ.4వేలు త్వరలోనే బ్యాంకులో వేస్తామన్నారు. అరాచక శక్తులకు అవకాశం ఇవ్వకుండా అభివృద్ధికి పాటుపడే టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని ముఖ్యమంత్రి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం ఎంపీ హరిబాబు, ఎంపీ తోట నరసింహం, సిటీ ఎమ్మెల్యే కొండబాబు ప్రసంగించారు. పెద్దసంఖ్యలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.అనంతరం సీఎం అటు నుంచి కల్పన సెంటర్, మెయిన్‌రోడ్డు, బాలాజీ చెరువు మీదుగా భానుగుడి చేరుకున్నారు. ఆయన పర్యటించిన ప్రాంతాలన్నీ ప్రజలతో కిక్కిరిసిపోయాయి.పెద్దసంఖ్యలో మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. అత్యంత సమీపంలోకి వచ్చిన సీఎం ఫొటోలు తీసుకుంటూ యువత సంబరపడ్డారు. ఇంటి డాబాలపై నుంచి,అపార్ట్‌మెంట్ల నుంచి ప్రజలు బయటకు వచ్చి చేతులు ఊపుతూ సీఎంకు అభివాదం చేశారు. ఆయన విజయచిహ్నం చూపిస్తూ ముందుకు సాగిపోయారు. అలుపెరగకుండా తిరిగిన సీఎంను చూసి, విద్యార్థులు, నాయకులు అందరూ నేర్చుకోవల్సినది ఎంతో ఉందని పలువురు వ్యాఖ్యానించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జీఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, ఆరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్రాం దేబేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్స్‌లెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శతజయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని

ఫైబర్ సిమెంట్ బోర్డులు



రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లను టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)

పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

డ్రైనేజీ, తాగునీటి సమస్యలు లేకుండా చేస్తా

కుక్కలు, పందుల బెడదకు త్వరలో పరిష్కారం.. ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు

భానుగుడి(కాకినాడ): రాష్ట్రంలో ఇటీవల ఇసుకరీచ్‌ల్లో జరుగుతున్న అక్రమాలపై కొరడా ఝులిపిస్తానని సీఎం చంద్రబాబునాయుడు హెచ్చరించారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో భాగంగా ఆయన ఇక్కడ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రచారరథంపై భానుగుడి సెంటర్‌లో మాట్లాడారు. బెల్ట్‌షాపులు తీయకపోతే బెల్ట్ తీశామన్నారు. స్త్రీలపై అత్యాచారాలు చేస్తే సహించేది లేదని, అరాచక శక్తులను అణచివేస్తామని అన్నారు. కాపు వెనుకబడిన వర్గాలకు మాదిరిగానే ఆర్యవైశ్యులకు కూడా త్వరలో కార్పొరేషన్ ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నామన్నారు. కాకినాడ నగరంలో ముఖ్యంగా తాగునీటి సమస్య పరిష్కారం కోసం రూ.200కే కుళాయి కనెక్షన్ ఏర్పాటు చేశామన్నారు. డ్రైనేజీ మరమ్మతుల కోసం వేలకోట్లు వెచ్చించి పనులు చేయిస్తున్నామన్నారు. 2019 నాటికల్లా కాకినాడ నగరంలో డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా చేసే పూచీ తనదని చంద్రబాబు స్పష్టం చేశారు. నగరంలో ముఖ్యంగా పందులు, కుక్కలు సమస్య ఎక్కువగా ఉందని గుర్తించామన్నారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుందన్నారు. పందుల పెంపకంకోసం నగరం సమీపాన ఐదెకరాల భూమి కేటాయించామన్నారు. అక్కడే పందులు పెంచుకోవాలని సూచించారు. కాకినాడ వాసులు శాంతికాముకులని, ప్రశాంత జీవనం కోరుకుంటారని అన్నారు. ఇటువంటి నగరంలో రౌడీయిజాలకు చోటులేదన్నారు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో 48మంది అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రెబల్స్ బీజేపీ, టీడీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి కానీ.. పార్టీ ఆదేశాన్ని ధిక్కరించి పోటీలో ఉంటే వారిని పార్టీ నుంచి దూరం చేస్తామని స్పష్టం చేశారు.

సిత్రాలు సూడరో..



టీడీపీ.. మంత్రి గంటాతో కలిసి ప్రచారం చేస్తున్న ఎంపీ అవంతి శ్రీనివాస్



వైసీపీ.. మాకే ఓటేయండి.. అంటూ వైసీపీ నేత విజయసాయిరెడ్డి ప్రచారం



కాంగ్రెస్.. మీమద్దతు మాకు కావాలి భాయ్.. అంటున్న డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ

నేటితో ఆఖరు

(ఒకటవ పేజీ తరువాయి) గెలిచేందుకు సమీక్షలు, వ్యూహాలు చేపడుతుంటే మరోపక్క అభ్యర్థులు ఎవరికి వారు తమ భవితవ్యం కోసం అసంతృప్తులను బుజ్జగించే పనిలోఉన్నారు. నగరానికి ఆయువుపట్టైన జగన్నాథపురం, అందునా ఏటిమొగ, ముత్తానగర్ (ఎన్టీఆర్ నగర్) ప్రాంతాలపైనే అందరి దృష్టి పడింది. అర్బన్ ఎమ్మెల్యే కొండబాబుకు ప్రతిష్టాత్మకమైన ఈ ప్రాంతంలో వైసీసీ దృష్టి పెట్టింది. ఆ ప్రాంత రాజకీయాల్లో చీలికలు తెచ్చే ప్రయత్నం చేసింది. ఏటిమొగలోని 14, 15, 22 డివిజన్లలో గెలుపుకోసం వ్యూహంతోఉంది. నగరంలో రాజకీయ పరిణామాలు, స్థానిక పరిస్థితుల్లో రోజుకో పరిణామం చోటుచేసుకుంటున్న తరుణంలో తెలుగుదేశం ఇక్కడ పూర్తిగా దృష్టిపెట్టింది. స్థానిక నాయకులను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నాల్లో పట్టు సాధించింది. టీడీపీలో ఉత్సాహ వాతావరణం నెలకొంది. ముఖ్యంగా శుక్రవారం రాత్రి నుంచి జగన్నాథపుర ప్రాంత పరిధిలోని పలు డివిజన్లలో మార్పులు చోటుచేసుకోవడం వల్ల తమకు సానుకూలంగా ఉందని అధికారపక్ష నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్‌లతో పాటు వామపక్షాల నాయకులూ హోరెత్తించనున్నారు.

చరిత్ర సృష్టించడం ఖాయం

శ్రీకాకుళం ఎంపీ కింజరపు రామ్మోహన్‌నాయుడు
30వ డివిజన్‌లో మంత్రి రాఘవరావుతో ప్రచారం



సిద్దార్థ ఆస్పత్రిలో తన స్నేహితులైన వైద్యులను కలిసి బాదం బాలకృష్ణకు ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి

కాకినాడసిటీ: కాకినాడ నగర పాలక సంస్థకు జరిగే ఎన్నికల్లో టీడీపీ చరిత్ర సృష్టించడం ఖాయ మని శ్రీకాకుళం ఎంపీ కింజరపు రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. 30వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి బాదం బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం అటవీశాఖ మంత్రి రాఘవరావుతో పాటు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పదేళ్లుగా కాంగ్రెస్ నేతలు రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోను తిరోగమనంలోకి నెట్టివేశారని ఎంపీ రామ్మోహన్ నాయుడు విమర్శించారు. సీఎం చంద్రబాబు కాకినాడను అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు వీలుగా స్మార్ట్ సిటీగా ఎంపిక చేశారన్నారు. వైసీపీనేతలు ఈ ఎన్నికల్లో గందరగోళం సృష్టించి లబ్ధి పొందేందుకు వ్యూహరచనలు చేస్తున్నారని విమర్శించారు. సేవాగుణం ఉన్న బాదం బాలకృష్ణకు మద్దతు తెలుపుతూ ఆయన విజయానికి కృషి చేయాలని పలువురు వ్యాపార వర్గాలవద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి రాఘవరావు మాట్లాడుతూ కాకినాడలో విజయం టీడీపీదేనన్నారు. మెజార్టీ సీట్లతో మేయర్ పదవిని దక్కుంచుకుంటారన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, టీడీపీ నాయకులు గ్రంధిబాబ్జి, రొంగలి సూర్యారావు, బచ్చు శేఖర్ పాల్గొన్నారు.

మా గెలుపు ఏకపక్షం.. అందుకే జగన్‌కు జ్వరం

టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి బొండా ఉమ



విలేకరులతో మాట్లాడుతున్న బొండా ఉమ

కాకినాడ సిటీ: కాకినాడలో టీడీపీ గెలుపు ఏకపక్షమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే బొండా ఉమ స్పష్టంచేశారు. కాకినాడలో శనివారం ఆయన 34వ డివిజన్ టీడీపీ అభ్యర్థిని తహిరా ఖాతూన్ తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాకినాడలో జరుగుతున్న ఎన్నికలు అభివృద్ధికి, అవినీతికి మధ్య పోరన్నారు. నంద్యాల ఎన్నికల్లో వైసీపీ విజయవాకాశాలు దెబ్బతిన్నాయని, కాకినాడలో టీడీపీ విజయం ఖాయమన్న సమాచారంతో వైఎస్ జగన్ జ్వరం ఇంట్లో పడుకున్నాడని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబును జగన్ కాల్చి చంపాలని, ఉరితీయాలని చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై మండిపడ్డారు. 34వ డివిజన్‌లో ఖాతూన్ విజయం సాధిస్తారన్నారు. ఆయన కుటుంబం చేసిన సేవలు ఇందుకు నిదర్శనం అన్నారు. సమావేశంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెచ్చేటి చంద్రమౌళి, టీడీపీ నాయకులు రంజిత్, పాల్గొన్నారు.

నేడు కాకినాడలో రఘువీరారెడ్డి ప్రచారం

కార్పొరేషన్(కాకినాడ): నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి ఈనెల 27న కాకినాడలో ప్రచారం సాగించనున్నారు. ఆదివారం ఉదయం 9 గంటలకు జిల్లా కార్యాలయం నుంచి రఘువీరారెడ్డి ప్రచారం మొదలై కాంగ్రెస్ అభ్యర్థులు పోటీచేస్తున్న 17 డివిజన్ల మీదుగా సాగనుంది. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీ శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రచారంలో కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు, పీసీసీ ప్రధాన కార్యదర్శులు గిడుగు రుద్రరాజు, జంగా గౌతమ్, మార్టిన్ లూధర్, లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ సుందర రామయ్య, పీసీసీ ప్రతినిధులు, నియోజకర్గ ఇన్‌చార్జిలు పాల్గొంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో కాకినాడలో జరిగిన అభివృద్ధి, సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తున్నామని నానాజీ తెలిపారు.

ఏం అభివృద్ధి జరిగిందని టీడీపీకి ఓటు వేయాలి: ధర్మాన



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ధర్మాన ప్రసాదరావు

కాకినాడ(ఆంధ్రజ్యోతి): కాకినాడలో ఏం అభివృద్ధి జరిగిందని ఓటర్లు టీడీపీకి ఓటు వేయాలని వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. అధికారంలో ఉన్న టీడీపీ ఇంకా ఒకటిన్నర ఏడాది మాత్రమే అధికారంలో ఉంటుందని, తర్వాత తాము మూడున్నరేళ్లు అధికారంలో ఉంటామన్నారు. కాకినాడలోని వైసీపీ ఎన్నికల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 ఎన్నికల్లో టీడీపీ ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చాక నెరవేర్చలేకపోయిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాకినాడ యాంకరేజీ పోర్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని ఓట్లు తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే కార్మికుల సంక్షేమానికి రూపాయి ఖర్చు చేయలేకపోయారని ఆరోపించారు. సంక్షేమాన్ని గాలికొదిలేసి అభివృద్ధి జపం జపిస్తున్న టీడీపీకి నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఓటర్లు తగిన బుద్ధిచెప్పాలన్నారు.

రూ.100కోట్లతో ఓట్లు కొనేశారు: చెవిరెడ్డి భాస్కరరెడ్డి

అనంతరం చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో టీడీపీ తన అధికార దర్పం ప్రయోగిస్తోందన్నారు. నగరంలో ఉన్న అన్ని డివిజన్‌లలో రూ.100కోట్లు ఖర్చు చేసి ఓట్లు కొనేసిందన్నారు. ఎన్నికల ప్రచారానికి డ్వాక్రా సంఘాల నుంచి యానిమేటర్లు, అంగన్‌వాడీ కేంద్రాల నుంచి వర్కర్లు, ఆయాలను రంగంలోకి దించిందన్నారు. దీనికి సంబంధించి తమ వద్ద సాక్ష్యాలున్నాయని, వాటిని ఈసీకి పంపామన్నారు.

మా అభ్యర్థికి ఓటు ప్లీజ్..!

డివిజన్లలో అనకాపల్లి ఎంపీ , ఉంగుటూరి ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం



35వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్

కాకినాడ సిటీ: అనకాపల్లి ఎంపీ అవంతి శ్రీనివాస్ శనివారం కాకినాడలో టీడీపీ అభ్యర్థుల తరుపున ఇంటింటి ప్రచారం సాగించారు. 33వ డివిజన్ అభ్యర్థి గుజ్జు దుర్గ తరుపున ఓట్లు అభ్యర్థించారు. 35వ డివిజన్‌లో ఎమ్మెల్యే వనమాడి మద్దతుతో టీడీపీ రెబెల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి భవులూరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలోను ఓట్లు అభ్యర్థించారు. శాంతి కాముకులుగా ఉండి సేవా గుణంతో డివిజన్లను అభివృద్ధి చేసే విషయంలో చొరవ చూపుతున్న టీడీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఓటర్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సాయిబాబరాజు, 33వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్ గుజ్జు లక్ష్మణరావు పాల్గొన్నారు.

32వ డివిజన్‌లో ఉంగుటూరి ఎమ్మెల్యే జేవీ ప్రచారం

32వ డివిజన్ టీడీపీ అభ్యర్థి రిక్కా లక్ష్మికి మద్దతుగా పశ్చిమగోదావరి జిల్లా ఉంగుటూరు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శనివారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. 35ఏళ్లుగా టీడీపీలోనే ఉంటూ డివిజన్ సమస్యలు పరిష్కారానికి సేవాగుణంతో సాధారణ మహిళగా సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తున్న రిక్కా లక్ష్మి విజయానికి ఓటర్లు మద్దతు ఇవ్వాలని కోరారు. డీసీఎంఎస్ చైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

'నోటు'కు ఓటేయొద్దు..!

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

భానుగుడి: నోటుకు పవిత్రమైన ఓటును అమ్ముకోకూడదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సూచించారు. కార్పొరేషన్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన 8, 9 డివిజన్లలో సీపీఐ అభ్యర్థుల తరుపున శనివారం ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఓటును రూ.2000కు కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇలా డబ్బులు ఇచ్చి ఓట్లు కొనుకు న్న వారు రేపు డివిజన్ ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. డబ్బు తీసుకు ని ఓటేసిన వారు ఆ అభ్యర్థిని తమకు ఈ పని చేయలేదని ప్రశ్నించగలరా అ న్నారు. అదే ప్రజాసమస్యలై నిత్యం పోరాడే సీపీఐ అభ్యర్థులను ఎన్నుకంటే ప్రజాసమస్యలపై కార్పొరేషన్ సమావేశాల్లో గళమెత్తి ప్రశ్నిస్తారన్నారు. మం చి నాయకులైన ఇండిపెండెంట్ అభ్యర్థులను కూడా గెలిపించాలన్నారు. జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, అభ్యర్థులు పాల్గొన్నారు.

పవన్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

రౌతులపూడి: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆశయాలను యువత ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని కత్తిపూడి గ్రామానికి చెందిన జనసేన సేవాదళ్ సభ్యులు మేడిశెట్టి సూర్యకిరణ్(బాబి) కోరారు. శనివారం జనసేన కార్యకర్తలు ర్యాలీ నిర్వహించగా, ర్యాలీని ఆయన ప్రారంభించారు. ముందుగా ఎస్. పైడిపాల గ్రామంలో జనసేన జెండా ఆవిష్కరించారు. ఎస్.పైడిపాల నుంచి గుమ్మరేగుల, బలరామపురం, బంగారయ్యపేట, రౌతులపూడి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తోట దొరబాబు, పైల బద్రి, కోటిపల్లి దుర్గ, దార్లపూడి సాయి, యాగదాసు విజయరామరాజు తదితరులు పాల్గొన్నారు.


రౌతులపూడిలో అన్నదానం స్వీకరిస్తున్న భక్తులు


ఏలేశ్వరంలో మట్టి వినాయకుడిని దర్శించుకుంటున్న భక్తులు


ప్రత్తిపాడు ధర్మవరం సీతంపేట రామాలయం వద్ద వినాయక విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న మురళీ రాజు తదితరులు

ఘనంగా గణపతి నవరాత్రులు ప్రారంభం

రౌతులపూడి: మండలంలో శుక్రవారం గణపతి నవరాత్రులు ఘనంగా ప్రారంభ మయ్యాయి. తొమ్మిది రోజులపాటు సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రౌతులపూడిలో వెంకన్నబాబు గుడి వద్ద చవితిని పురస్కరించుకుని అన్నదానాన్ని నిర్వహించారు.

ఏలేశ్వరం: మండలంలో చవితి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంతో పాటు రూరల్, మండల గ్రామాల్లో గణనాథుల విగ్రహాలను నెలకొల్పి పూజలు నిర్వహించారు. పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్‌లో శ్రీలక్ష్మీగణపతి ఆలయం వద్ద ట్యాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నెలకొల్పిన గణనాథుని విగ్రహం, రెండో వార్డు తోటవీధిలో విద్యార్థి పండూరి శ్రీనివాస్ 300 కిలోల మట్టితో చేసిన వినాయక విగ్రహాలు ఆకట్టుకున్నాయి. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, పైలా సత్యనారాయణ, జ్యోతుల పెదబాబు, అలమండ చలమ్మయ్య, ఎస్‌జీవీ సుబ్బరాజు, గొల్లపల్లి బుజ్జి, ఎస్.రాజేశ్వరరావు, కొప్పాడ రమేష్ తదితర పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు ఉత్సవాల్లో పూజలు నిర్వహించారు.

ప్రత్తిపాడు: మండలంలో గణపతి నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. ధర్మవరం సీతంపేట రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముదునూరి కృష్ణంరాజు సందర్శించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కోనేటి రాజబాబు, పల్లా సత్తిబాబు, నానిపల్లి నూకరాజు, నాగిశెట్టి సత్తిబాబు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు. ప్రత్తిపాడు మార్కెట్ సెంటర్, గోవిందపురం కొండ సెంటర్, మున్సబు గారి రామాలయం సెంటర్, ప్రధాన రహదారి వెంబడి పలుచోట్ల గణపతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

ఆకట్టుకుంటున్న మైదాపిండి వినాయకుడు: ప్రత్తిపాడులో ఒక గృహిణి రూపొందించిన మైదాపిండి వినాయకుడు భక్తులను ఆకట్టుకుంటోంది. రామలింగేశ్వర ఫైనాన్స్ అధినేత శ్రీనివాసరెడ్డి సతీమణి కర్రి రమ మైదాపిండి, బీరఆకులు, బీరకాయ, క్యారెట్, దానిమ్మగింజలు, గుమ్మడికాయ సహాయంతో రూపొందించారు. పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న తన నివాసంలో ఏర్పాటు చేసిన ఈ వినాయకుడిని చూసేందుకు పలువురు కనబరుస్తున్నారు.


రోడ్డుపై ధర్నా నిర్వహిస్తున్న గ్రామస్థులు

భారీ వాహనాల రాకపోకలు నిషేధించాలి

శంఖవరం: గ్రామంలో భారీ లోడుతో రాకపోకలు సాగిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వాహనాల రాకపోకలను నిషేధించాలని శంఖవరం గ్రామస్థులు ధర్నా నిర్వహించి ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. శంఖవరం రోడ్లపై అధిక లోడుతో వాహనాలు వేగంగా ప్రయాణిస్తున్నాయని, వీటి వేగానికి గ్రామస్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని వారు ఆరోపించారు. శనివారం గ్రామానికి చెందిన ఒక యువకుడిని ఢీకొట్టడమే కాకుండా లారీని ఆపకుండా పరారైనట్లు తెలిపారు. ఇప్పటికే పలుమార్లు అధికారుల ద్వారా యాజమాన్యాలను హెచ్చరించామని అయినా, వారు పద్దతిని మార్చుకోలేదని వాపోయారు. వీరిపై కఠిన చర్యలు చేపట్టి భారీ వాహనాల రాకపోకలను నిలిపివేయాలని కోరారు. కార్యక్రమంలో బైరా రాంబాబు, మేకల కృష్ణ, బోనం ఫణి, పడాల సతీష్, ఆర్.సతీష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పోలవరం కాలువలోపడి వ్యక్తి మృతి



ఏలేశ్వరం: పోలవరం కాలువలో ప్రమాదవశాత్తు పడి ఒకవ్యక్తి మృతి చెందిన సంఘటన పెద్దనాపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్‌ఐ ఎం.అప్పలనాయుడు, బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్దనాపల్లికి చెందిన బీశెట్టి ఈశ్వరుడు(46) వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం గ్రామంలో చవితి ఉత్సవాల్లో పాల్గొన్న అనంతరం బహిర్భూమికి సైకిల్‌పై శివారునకు వెళ్లాడు. రాత్రి గడిచినా ఎంతకూ ఇంటికి రాకపోవడంతో అతడి తండ్రి రాజులు గ్రామస్తుల సహాయంతో ఆచూకీ కోసం ప్రయత్నించారు. ఈ క్రమంలో ఈశ్వరుడు సైకిల్, చెప్పులు గ్రామంలోని పోలవరం కాలువ గట్టుపై ఉండడాన్ని గుర్తించారు. ప్రమాదవశాత్తు కాలువలో పడి ఉండవచ్చున్న అనుమానంతో నీటిలో గాలింపు చేపట్టారు. శనివారం చిన్నింపేట గ్రామ రోడ్డు పోలవరం కాలువ వంతెన వద్ద మృతదేహం తేలియాడుతుండడాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ అప్పలనాయుడు సంఘటనా స్థలానికి విచ్చేసి మృతదేహాన్ని ప్రత్తిపాడు ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.


రౌతులపూడి శివారు ఏటికాలువపై వదిలివెళ్లిన మోటార్ సైకిల్

ఈ బైక్ ఎవరిదో?

రౌతులపూడి: రౌతులపూడి గ్రామ శివారు ఏటికాలువ గట్టుపై కొన్ని రోజులుగా ఏపీ05డీఆర్ 1050 నంబరు గల బైక్ పడి ఉంది. సుమారు 15 రోజుల నుంచి ఇక్కడ ఉన్నట్టు అటుగా వెళుతున్న రైతులు తెలుపుతున్నారు. ఆన్‌లైన్‌లో దీని వివరాలు పరిశీలించగా మండలంలోని సీతారామపురం గ్రామానికి చెందిన పోతుల నూకరాజుకు చెందినది తెలుస్తోంది. బైక్‌కు చెందిన వ్యకి ఏమై ఉంటాడనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.


నిరాహార దీక్షలో ప్రసంగిస్తున్న జిల్లా నాయకులు

శ్మశానవాటిక కోరుతూ నిరాహార దీక్ష

ఏలేశ్వరం: శ్మశానవాటిక నిర్మించాలని డిమాండ్ చేస్తూ శనివారం పట్టణంలో పలు సంఘాలు ఆందోళన చేపట్టాయి. గిరిజన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డి ఆనంద్‌పాల్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో దిబ్బలపాలెం, కుమ్మరిపేట, గొల్లలమెట్ట, అంబేద్కర్‌నగర్, క్వారీకాలనీ తదితర ప్రాంతాలకు శ్మశానవాటిక లేక ఎదురవుతున్న ఇబ్బందులపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గొల్లలమెట్ట క్వారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన శిబిరంలో ఆత్మఘోష నిరాహార దీక్ష చేపట్టారు. శ్మశానవాటిక లేక ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలంటూ సాయంత్రం వరకు ధర్నా, ప్రధాన రహదారిపై రాస్తారోకో, రిలే నిరాహార దీక్ష వంటి నిరసనలు చేపట్టారు. ఆమాద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ ఎండి అధికారి, ఎమ్మార్పీఎస్ నాయకులు కాకాడ నాగేశ్వరరావు, అనంతారపు రాజు, ముచ్చు అప్పలరాజు, ఎండగొండి నాగబాబు తదితర వివిధ రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి ఆందోళనలో పాల్గొన్నారు. కార్యక్రమం లో రెడ్డి ఆనంద్‌పాల్, వాసా రాజబ్బాయి, బంగారు గణపతిరావు, పలివెల నూకరాజు, దొండపాటి నాగేశ్వరరావు, కోలంక నూకరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

మదర్‌థెరిసా సేవలు చిరస్మరణీయం

ప్రత్తిపాడు: మదర్‌థెరిసా జయంతిని శనివారం ప్రత్తిపాడులో నిర్వహించారు. లయన్స్ కమ్యూనిటీ హాల్‌లో మదర్‌థెరిసా సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో మదర్‌థెరిసా చిత్రపటానికి ఆసంస్థ అధ్యక్షుడు పత్రి రమణ, తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు, ఎస్‌ఐ ఎం.అశోక్, సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు, సంఘ ఉపాధ్యక్షుడు లాయర్ మధుబాబు నివాళులర్పించారు. సెయింట్ జోసెఫ్ ఆసుపత్రి సిస్టర్ డేలా మదర్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో నరిసే సన్యాసిరావు, సూరిబాబు, జి.కృష్ణ, సలాది కృష్ణ, గిడుతూరి నాగరాజు, జంపన గణేష్, గానాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. మినర్వా విద్యా సంస్థల్లో మదర్‌థెరిసా జయంతిని పురస్కరించుకుని మినర్వా అధినేతలు డీవీఎస్ రాజు, అవినాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మదర్‌థెరిసా చిత్రపటానికి నివాళులర్పించారు.

ఏలేశ్వరం: మదర్‌థెరిసా జయంతిని శనివారం ఏలేశ్వరంలో ఎంఎన్ఎస్ చారిటబుల్ ట్రస్టు, స్నేహ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంఎన్ఎస్ ట్రస్టు చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ మూది నారాయణస్వామి, స్నేహట్రస్టు చైర్మన్ దాడిశెట్టి వీరబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ట్రస్టు ప్రతినిధులు, మండల వైద్యాధికారులు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో గల మదర్‌థెరిసా విగ్రహానికి నివాళులర్పించారు. ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో వైద్య సేవల ద్వారా రోగులను ఆదుకున్న మానవతామూర్తి మదర్‌థెరిసా అని కొనియాడారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ఏవీ రమణ, సీహెచ్ వినయ్‌మెహతా, అడపా దుర్గారావు, పాలూరి గణేష్, కోరాడ రాజు, బట్టా మల్లిబాబు, టి.వీరన్న, ఎస్‌వీ రమణ తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఆనందో బ్రహ్మ
జయశ్రీ	అర్జున్‌రెడ్డి

కత్తిపూడి:

సత్యనారాయణ	వివేకం, నేనే రాజు నేనే మంత్రి

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు



బాల్య వివాహాలను నివారించాలి

జడ్జి శ్రావణ్‌కుమార్

ప్రత్తిపాడు: బాల్య వివాహాలు నివారించాలని ప్రత్తిపాడు జడ్జి శ్రావణ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజుల పాటు జరిగే పారా లీగల్ వలంటీర్ల శిక్షణ సదస్సును శనివారం జడ్జి శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు. జడ్జి మాట్లాడుతూ బాలికల భవిష్యత్‌కు బాల్య వివాహాలు ఆటంకగా నిలుస్తాయన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా వీర్రాజు, న్యాయవాదులు బుగతా శివ, చెలంకూరి రామకృష్ణ, సి.పుల్లయ్య, ఆర్.వెంకట్రావు, ఆడారి సుగుణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలి

ప్రత్తిపాడు: కాపు ఉద్యమనేత ముద్రగడకు మద్దతుగా శనివారం ప్రత్తిపాడులో కాపు యువత, ముద్రగడ అభిమానులు కంచాల మోతతో నిరసన తెలియజేశారు. యువ నాయకులు గోపిశెట్టి శ్రీను, పత్రి వీరబాబు, కోన గోవిందు, అప్పికొండ అయ్యప్ప, ఆచంట అప్పన్న, మరో 80 మంది యువకులు అల్లూరి సీతారామరాజు సెంటర్ నుంచి కంచాలను వాయిస్తూ నిరసన తెలిపారు. అనంతరం వారు ర్యాలీగా కిర్లంపూడి వెళ్లి ముద్రగడకు మద్దతు తెలిపారు.


ముద్రగడకు మద్దతుగా కంచాలు మోగిస్తూ నిరసన తెలుపుతున్న కాపు యువత

ఉపాధి హామీ రికార్డుల తనిఖీ

గండేపల్లి: మండలంలో ఈ ఏడాది ఉపాధి హామీ ద్వారా నిర్వహించిన పనుల రికార్డులను స్థానిక ఉపాధి సిబ్బంది సరిచేసుకుంటున్నారు. కేంద్ర బృందం ఉపాధి పనుల రికార్డుల తనిఖీ నిర్వహణతో గండేపల్లి కార్యాలయంలో సిబ్బంది రికార్డుల పరిశీలనలో నిమగ్నమయ్యారు. ఏపీవో భ్రమరాంబ ఆధ్వర్యంలో పరిశీలన జరుగుతోంది.









జగ్గంపేట, గోకవరంలో కొలువుదీరిన గణనాథులు

మెట్టలో కొలువుదీరిన ఉండ్రాలయ్య

జగ్గంపేట/కిర్లంపూడి/గండేపల్లి/గోకవరం: మెట్ట గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వీధివీధిన గణపతి విగ్రహాలను నెల కొల్పడంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. జగ్గంపేటలో జయ నర్సింగ్ హోమ్, ఎస్సీపేట, మర్రిమొక్కవీధి, పద్మనాభనగర్, గెద్దపేట, కోనేటివీధి, శ్రీరామ్‌నగర్, జ్యోతుల కాలనీ, టాక్సీ, ఆటోస్టాండ్ల వద్ద భారీ పందిళ్లు, విద్యుద్దీపాలంకరణ, సౌండ్‌బాక్సులు ఏర్పాటుచేసి గణనాధులను ప్రతిష్టించారు. ఆయా గణనాధులను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, బండారు రాజా, మండపాక అప్పన్నదొర, ఇతర నాయకులు, ప్రముఖులు దర్శించుకున్నారు. శ్రీరామ్‌నగర్‌లోని విగ్రహానికి పీలా మణికంఠ, నక్కా సింహాద్రి, పీలా జగదీష్, శ్యామ్ ప్రసాద్ 50కిలోల భారీ లడ్డూ అందించారు. ఎస్సీపేటలోని గణనాధుడు ఆకట్టుకుంటున్నాడు. కిర్లంపూడి రమణయ్యపేటలో సిద్ధి వినాయక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోని విగ్రహాన్ని సర్పంచ్ పెంటకోట నాగబాబు ప్రతిష్టించారు. కిర్లంపూడి పీహెచ్‌సీ చైర్మన్ కుర్ల చిన బాబు, కాళ్ల దొంగబాబు, వార్డుమెంబర్ పాముల చంటి, పెంటకోట సాయి, మల్ల నాగు, గంటా రామకృష్ణ ఉన్నారు. జగపతినగరం కొండయ్యపేట రామాలయం వద్ద ఉన్న విగ్రహాన్ని టీడీపీ మండలాధ్యక్షుడు చదరం చంటిబాబు దర్శించుకున్నారు. ఎస్ఎస్ రామ్‌కుమార్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. గండేపల్లి, మల్లేపల్లి, తాళ్ళూరు, నీలాద్రిరావుపేట తదితర గ్రామాల్లో వేడుకలు జరిగాయి. గండేపల్లి బస్టాండ్ యూత్ ఆధ్వర్యంలో 101 శివలింగాల మధ్య గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. మురారిలో హౌసింగ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ కందుల కొండయ్యదొర గణనాధుడిని దర్శించుకున్నారు.





కిర్లంపూడిలో..

కాకినాడ ఎన్నికల ప్రచారంలో మెట్ట నాయకులు

గోకవరం/జగ్గంపేట: కాకినాడలో జరగనున్న కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో గోకవరం, జగ్గంపేట మండలంలోని వివిధ గ్రామాల టీడీపీ నాయకులు తరలివెళ్లారు. 24, 25 డివిజన్‌ల టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా వీరంతా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూతో కలిసి ప్రచారం చేశారు. ప్రచారంలో జడ్పీటీసీ పాలూరి బోస్, టీడీపీ మండలాధ్యక్షుడు దొడ్డా విజయ్, మాజీ సర్పంచ్ ఉంగరాల రాము, నాయకులు పప్పు రాఘవులు, సాలెపు నలమహరాజు ఉన్నారు. జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ ఆధ్వ ర్యంలో జగ్గంపేట టీడీపీ నాయకులు భారీ సంఖ్యలో శనివారం ప్రచారంలో పాల్గొన్నారు.

పంటలపై సర్వే

కిర్లంపూడి: ఏ ఏ సర్వే నెంబర్లలో ఏ ఏ పంటలు పండిస్తున్నారో శనివారం సిబ్బందితో పంటల నమోదు నిర్వహించినట్టు ఏవో జయరామలక్ష్మి తెలిపారు. ఏఏ సందర్భాల్లో పంటలు పండిస్తున్నారో ఈ ప్రక్రియ ద్వారా తెలుస్తుందన్నారు. ఎంపీఈవోలతో పంటల నమోదు చేస్తున్నామన్నారు. మండలంలోని 6016 హెక్టార్లలో వరి, చెరకు సాగు చేస్తున్నారని, ప్రస్తుతం వరి 3600 హెక్టార్లకు 3100 హెక్టార్లు, చెరకు 2222 హెక్టార్లకు 2150 హెక్టా ర్లు సర్వే చేశారు. బూరుగుపూడి, సోమవరం, కృష్ణవరం గ్రామాల్లో వరి ఆలస్యంగా వేయడంతో సర్వే చేపట్టాల్సి ఉందని ఏవో తెలిపారు.

ఆన్‌లైన్లో దరఖాస్తులు అప్‌లోడ్

జగ్గంపేట: ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ల దరఖాస్తులను శనివారం ఆయా కార్పొరేషన్లకు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశామని ఎంపీడీవో జి.వాసుదేవరావు తెలిపారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశాల మేరకు కాపులు 2447, బీసీలు 1800, ఎస్సీలు 567 దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించి అప్‌లోడ్ చేశామని ఎంపీడీవో వివరించారు.

ఆదిత్య వేద-2కె17 పోస్టర్ విడుదల



జగ్గంపేట/గండేపల్లి: గండేపల్లి మండలం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలు సంయుక్తంగా నిర్వహించే జాతీయ స్థాయి టెక్ ఫెస్ట్ వేద-2కె17 పోస్టర్‌ను శనివారం ఆ విద్యాసంస్థల వైస్‌చైర్మన్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, ప్రిన్సిపాళ్లు ప్రొఫెసర్ ఎం.శ్రీనివాస రెడ్డి, డాక్టర్ టికె రామకృష్ణారావు, ప్రొఫెసర్ ఆదిరెడ్డి రమేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదిత్య వైస్ చైర్మన్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయి టెక్‌ఫెస్ట్ వేద-2కె17ను అత్యంత ప్రతి ష్టాత్మకంగా సెప్టెంబర్ 15,16 తేదీల్లో నిర్వ హిస్తామన్నారు. కొన్ని సంవత్సరాలుగా ఈ టెక్‌ఫెస్ట్‌లు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందేనని, రాష్ట్ర నలుమూలల నుంచి ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతీ వింగ్‌ను సమర్థవంతంగా సక్రమంగా నిర్వహించుటకు కమిటీలను వేశామన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి మూడు స్థానాలు పొందిన వారికి నగదు పురస్కారంతోపాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందిస్తామన్నారు.

విధ్వంసం, హత్యలకు ప్రభుత్వాలదే బాధ్యత: కర్నాకుల



జగ్గంపేట రూరల్: గుర్మీత్‌సింగ్ రామ్‌రహీమ్‌బాబాకు న్యాయస్థానం శిక్ష విధించినందుకు వ్యతిరేకంగా స్వామీజీ అనుచరులు పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీలో విధ్వంసం సృష్టించారు. 32మంది హత్యకు, అనేకమంది ప్రాణాపాయంతో ఉండడానికి, ప్రభుత్వ ఆస్తుల వినాశనానికి ఆయా రాష్ట్ర ప్రభుతాలతో పాటు కేంద్రం బాధ్యత వహించాలని ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. శనివారం ఆయన రామవరం శివారు రంగవల్లినగర్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి దేశం లో హిందూ మతోన్మాదం పెచ్చరిల్లిందని విమర్శించారు. గోరక్షణ పేరిట అనేక మందిని చంపేసిన ఉదంతాలను గుర్తుచేశారు. మానభంగం, హత్య వంటి నేరాలకు పాల్పడిన గుర్మీత్‌సింగ్‌ను న్యాయస్థానం దోషిగా నిర్ధారిస్తే అల్లర్లకు పాల్పడడం అత్యంత హేయమైన విషయమని దుయ్యబట్టారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కర్నాకుల రామలింగేశ్వరరావు, కొండేపూడి మంగయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా జయంతి



జగ్గంపేట: విశ్వమాత, నోబెల్‌గ్రహీత మదర్‌థెరిస్సా జయంతి శనివారం జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు. అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక పెద్దాపురం డివి జన్ ఇన్‌చార్జి జిల్లా ఉపాధ్యక్షుడు బుదిరెడ్డి తాతారావు ఆధ్వర్యంలో శ్రీలక్ష్మిఫంక్షన్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. జాతీయప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల రత్నం విచ్చేసి లబ్ధి పొందిన 12మంది దివ్యాంగులకు మదర్ థెరిస్సా మెమోంటోలు అందించి సత్కరించారు. తొలుత మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బండారు దొరబాబు, ఆకుల రామ కృష్ణ, బొత్స ఏసు, వెంకన్నబాబు, పోకల వెంకట రమణ, కొండలరావు, వీరబాబు పాల్గొన్నారు. స్వామి వివేకానంద విద్యాసంస్థల్లో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూ కాలనీలో అమ్మ కేరింగ్ సొసైటీలో వృద్ధులకు కిర్లంపూడి మండలం బూరుగుపూడికి చెందిన మదర్‌థెరిస్సా సేవా సంఘం వారు అన్నదానం చేసి పండ్లు పంచిపెట్టారు. కార్య క్రమంలో పాస్టర్ పెనుమాక ప్రభాకర్, గడ్డి నాయుడు, సత్తిబాబు, బి.నాగబాబు, పి.రామకృష్ణ, కె.సత్తిబాబు, కె.త్రి మూర్తులు, ఎస్.శ్రీనివాసరావు, జె.శ్రీను, వీరబాబు, రాజు, ఎం.శ్రీను పాల్గొన్నారు.

ట్యాబ్ బహూకరణ

గోకవరం: గత పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రతిభా అవార్డు అందుకున్న విద్యార్థికి ప్రభుత్వం నుంచి వచ్చిన ట్యాబ్‌ను బహూకరించారు. గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 2016 సంవత్సరంలో పదో తరగతి చదివి అప్పటి పరీక్షా ఫలితాల్లో అత్యధిక గ్రేడు సాధించిన పొడియం నాగేంద్ర దొర అనే విద్యార్థికి ఈ ట్యాబ్‌ను అందజేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ట్యాబ్‌ను ప్రధానోపాధ్యాయుడు చిమ్మరాజుదొర నాగేంద్ర దొరకు అందజేశారు.



● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్-1	జయ జానకి నాయక
స్క్రీన్-2	వివేకం
రాజవేణి	వీఐపీ 2
కృష్ణవేణి	నేనే రాజు నేనే మంత్రి
వెంకటరత్నం	మన్మథయుద్ధం
శ్రీ నాగేశ్వరా	అర్జున్‌రెడ్డి

బ్లాక్‌స్పాట్‌ల గుర్తింపు

గండేపల్లి: రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణచర్యలు తీసుకునేందుకు జాతీయరహదారిపై బ్లాక్ స్పాట్ లు పరిశీలిస్తున్నట్టు మోటారువెహికల్ ఇన్‌స్పెక్టర్ పరం రెడ్డి తెలిపారు. శనివారం గండేపల్లి మండలం మురారి జాతీయరహదారిపై ఉన్న డివైడర్‌ను తనిఖీ చేశారు. రాజమహేంద్రవరం నుంచి తుని వరకు గుర్తించిన బ్లాక్ స్పాట్‌ల వద్ద పూర్తిస్థాయి నివారణ చర్యలు తీసుకునేం దుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఆయన వెంట ఏఎంఆర్‌వి బి.లక్ష్మి కిరణ్, సిబ్బంది ఉన్నారు.



సన్‌షేడ్ కూలి ఇద్దరికి గాయాలు

గోకవరం: నిర్మాణంలో ఉన్న భవనం సన్‌షేడ్ శ్లాబు కూలి ఇద్దరు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మండలంలోని తిరుమలాయపాలెం గ్రామంలో శనివారం ఉదయం నిర్మాణ దశలో ఉన్న నూతన భవనం శ్లాబు ప్రమాదవశాత్తు నేలకూలింది. ఈ ఘటనలో భవనం కింద ఉన్న మేస్త్రీ బి.అప్పలరాజు, యజమాని వి.గన్నెమ్మ తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▶ ....
2. BSTE ▶ ....
3. TYCI ▶ ....
4. KTEI ▶ ....

జంతర్‌మంతర్

1. స్వవంబా ▶ ....
2. నంపీడ ▶ ....
3. విర్ణంస్తీ ▶ ....
4. ర్లనిక్ష్యం ▶ ....

బొమ్మ గీయండి





పదకొండేళ్లకే నవలా రచన

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ట్ కార్డుపై నా పేరు చూసుకున్నపుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket, brook, cloak, cottage, grandma, hood, hungry, lunch, nightgown, wolf, woods, woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

జంతర్‌మంతర్ : 1. స్వభావం 2.పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం

చెప్పగలరా? : పాలన

అక్రమాల లెక్క.. రూ.78 కోట్లు

(ఒకటవ పేజీ తరువాయి)

యజమానులలో గుబుల్ మొదలైంది. అప్పుడు పనిచేసిన అధికారులు, పంచాయతీ పాలకవర్గాలు కూడా బాధ్యులేనని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇక రికవరీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

ఇదీ అవినీతి కథ

గ్రామ పంచాయతీలలో అధికారులు పాలక వర్గాలు కుమ్మక్కై అవినీతికి పాల్పడిన ఉదంతమిది. 1979 నుంచి 2012 వరకూ రాజమహేంద్రవరం డివిజినల్ పంచాయతీలోని రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం, కోరుకొండ, మండపేట మండలాల పరిధిలోని 17 పంచాయతీలలో సుమారు రూ.78.27 కోట్ల అక్రమాలు జరిగాయి. రియల్ ఎస్టేట్ పేరుతో వివిధ వర్గాలకు చెందిన వారు ఆయా పంచాయతీల పరిధిలో లేఅవుట్‌లు వేశారు. కానీ ఇక్కడ నిబంధనలు పాటించలేదు. నిబంధనల ప్రకారం లేఅవుట్ స్థలంలో 10 శాతం స్థలాన్ని కామన్ సైట్‌గా కేటాయించాలి. దీనిని పంచాయతీకి స్వాధీనం చేయాలి. రోడ్లు నిర్మించినప్పుడు, డ్రైయిన్‌లు నిర్మించినప్పుడు 14 శాతం పంచాయతీకి పన్ను కట్టాలి. ఇవేమి పట్టించుకోకుండా అధికారులు, ప్రజప్రతినిధులకు లంచాలు ఇచ్చి లేఅవుట్‌లు అమ్మేసుకున్నారు. దీనిపై విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి ఇక్కడ అక్రమాలను నిగ్గుతేల్చారు. 2001నుంచి 2017 వరకూ విచారణ జరిపి అనేక కేసులు నమోదు చేశారు.

అక్రమాల చిట్టా

కోరుకొండ మండలంలోని బూరుగుపూడిలో ఒక లేఅవుట్‌కు సంబంధించి 2.8ఎకరాల్లో లేఅవుట్ వేశారు. దీని నిమిత్తం పంచాయితీకి రూ.2లక్షల 16వేల 665రూపాయలు చెల్లించాలి. మదురపూడిలో 7 ఎకరాల్లో ఒక లేఅవుట్ వేసారు.పంచాయితీకిరూ. ఒక లక్షా 81వేల 11రూపాయలు ఇవ్వాల్సి ఉంది. గాడాలలో 25.99 ఎకరాలను 20 లేఅవుట్‌లు వేశారు. దాని నిమిత్తం రూ.21లక్షల 5వేల 85 చెల్లించాలి. భూపాలపట్నంలో 3.14 ఎకరాల్లో ఒక లేఅవుట్‌కు సంబంధించి 53వేల 879 చెల్లించాలి. రాజానగరం శివారు వెంకటాపురంలో 100.90 ఎకరాల్లో 25 లేఅవుట్‌లు వేశారు. దీని నిమిత్తం రూ.7కోట్ల 67లక్షల 53వేల 513 చెల్లించాలి. పాలచర్లలో 165. 49ఎకరాల్లో 12 లేఅవుట్‌లు వేశారు. దీని నిమిత్తం రూ.9కోట్ల 97లక్షల 71వేల 41 చెల్లించాలి. నామవరంలో 49.32ఎకరాల్లో 16 లేఅవుట్‌లు వేశారు. దీని నిమత్తం రూ.2కోట్ల 16లక్షల 32వేల 400 చెల్లించాలి. దివాన్‌చెరువులో 54.28 ఎకరాల్లో 17 లేఅవుట్‌లు వేశారు. దీని నిమిత్తం రూ.7కోట్ల 78లక్షల 14వేల 210 చెల్లించాలి. పల్లకడియంలో 20.55 ఎకరాల్లో 5లేఅవుట్‌లు వేశారు. వీటి నిమిత్తం రూ.50లక్షల 60వేల500 చెల్లించాలి. రాజమహేంద్రవరం రూరల్ మండలం పరిధిలోని హుకుంపేటలో 55.40 ఎకరాల్లో 30లు అవుట్‌లు వేశారు. 4కోట్ల 6లక్షల 68వేల 430 చెల్లించాలి. బొమ్మూరులో 109.44ఎకరాల్లో రెండు లేఅవుట్ వేశారు. దీనినిమిత్తం 15కోట్ల 60లక్షల 94వేల930 చెల్లించాలి. శాటిలైట్‌సిటీలో 4ఎకరాల్లో ఒక లేఅవుట్ వేశారు. దీని నిమిత్తం రూ.6లక్షల80వేల 235 చెల్లించాలి. రాజవోలులో 4.19ఎకరాల్లో ఒక లేఅవుట్ వేశారు. దీని నిమిత్తం రూ.99వేల 722చెల్లించాలి. ధవళేశ్వరంలో 20.75ఎకరాల్లో 2 లేఅవుట్‌లు వేశారు. వాటి నిమిత్తం రూ.23లక్షల 29వేల326 ఇవ్వాలి. పిడింగొయ్యిలో 62.53ఎకరాల్లో 56లేఅవుట్‌లు వేశారు. వీటిని మిత్తం రూ.29కోట్ల 53లక్షల5వేల 231 చెల్లించాలి. కోలమూరులో 66.64 ఎకరాల్లో 31లేఅవుట్‌లు వేశారు. దీని నిమిత్తం రూ.9లక్షల 55వేల951 చెల్లించాలి. మండపేట మండలం ద్వారాపూడిలో 7.04 ఎకరాల్లో రెండు లేఅవుట్‌లు వేశారు. దీని నిమిత్తం రూ.9లక్షల 55వేల 940 చెల్లించాలి. కాగా అనధికార లేఅవుట్‌లు వేసి చేతులు దులుపుకుపోయిన యజమానులకు అధికారులు నోటీసులు జారీ చేశారు. రాజానగరం, కోరుకొండ, రాజమహేంద్రవరం రూరల్, మండపేట మండలాల పరిధిలో 17గ్రామాలలో అనధికార లేఅవుట్లు వేసిన 223మంది లేఅవుట్ యజమానులకు జిల్లా పంచాయతీ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు.వీరి నుంచి సుమారు.78.5కోట్లు రికవరీ చేయవలసి ఉంది. ఇంతవరకూ ఒక్కరు మాత్రం సుమారు 22వేల వరకూ చెల్లించారు. ఈ నేపథ్యంలోనే సోమవారం పంచాయతీ అధికార్లతో విజిలెన్స్ అధికారులు సమావేశం కానున్నారు. మరి ఏమేరకు రికవరీ చేస్తారో చూడవలసిందే.

బెట్టింగ్ ముఠాలు, భూకబ్జా రాయుళ్లకు ఓట్లేయవద్దు!

ఎన్నికల ప్రచార సభలో సీఎం చంద్రబాబు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

గోదావరి జిల్లాలు అంటేనే ప్రశాంతకు మారుపేరు. అలాంటి చోట క్రికెట్ బెట్టింగులు, భూకబ్జాలు, ఏటీఎంలలో దొంగనోట్లు వంటి క్రిమినల్ యాక్టివిటీస్‌కి పాల్పడేవారికి ఓట్లెలా వేస్తారు. అరాచకాలు కావాలా? అభివృద్ధి, ప్రశాంతత కావాలా?' అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. పిల్లల భవిష్యత్తును పాడుచేసే బెట్టింగ్ సంస్కృతిని తెచ్చింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలేనని విమర్శించారు. కాకినాడలో కాంగ్రెస్ హయాంలో భూకబ్జాలకు పాల్పడడం, ఏటీఎంలలో నకిలీ నోట్ల మార్పిడి వంటి క్రిమినల్ పనులు చేసిన విషయాన్ని కాకినాడ ప్రజలు మర్చిపోకూడదని చంద్రబాబు గుర్తుచేశారు. ప్రశాంతతకు మారుపేరైన కాకినాడను పులివెందుల చేస్తామంటున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు గుణపాఠం చెప్పాలని డిమార్ట్ సెంటర్‌లో కార్యకర్తలు, ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు.

కాపులను బీసీలలో చేరుస్తా

2014 ఎన్నికల సందర్భంగా పిఠాపురంలో ఇచ్చిన హామీ ప్రకారం కాపులను బీసీలలో చేరుస్తామన్నారు. 2004, 2009లలో రాజశేఖర రెడ్డి కాపులను బీసీలలో చేరుస్తామని హామీ ఇచ్చి.. మోసగించినా మాట్లాడని వారు ఇపుడు తాను మేలు చేస్తున్నా విమర్శిస్తున్నారన్నారు. కాపు, తెలగ, బలిజ, ఒంటిరి కులాలను బీసీ జాబితాలో చేర్చలేదని గుర్తుచేశారు. విద్య, ఉద్యోగాలలో మాత్రమే రిజర్వేషన్లు కావాలని కాపు నాయకులు అడిగారని.. ఇది అమలు చేస్తామన్నారు. బీసీ రిజర్వేషన్లలో 0.001 కూడా నష్టం కలగకుండా కాపులకు అదనపు రిజర్వేషన్లు కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఎక్కిన చెట్టు నరుక్కున్న చందాన కాపులకు మేలు చేస్తుంటే అడ్డుపడుతున్నారని విమర్శించారు. చెప్పుడు మాటలు వినొద్దని విజ్ఞప్తి చేశారు.

టీడీపీ-బీజేపీ వస్తేనే అభివృద్ధి కొనసాగుతుంది

కాకినాడ స్మార్ట్‌సిటీలో ఇపుడు చేస్తున్న అభివృద్ధి కొనసాగాలంటే టీడీపీ, బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని చంద్రబాబు పలు సెంటర్లలో సభలలో విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ హయాంలో కాకినాడ అభివృద్ధి జరిగిందా..? టీడీపీ హయాంలో జరిగిందా? అన్న చంద్రబాబు ప్రశ్నకు.. టీడీపీ హయాంలోనే.. అంటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా కాకినాడ

కాకినాడలో ఇప్పటికే జేఎన్టీయూకే, రంగరాయ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల ఉన్నాయని, లాజిస్టిక్ యూనివర్సిటీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ సంస్థలను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఇంకా కొన్ని ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను తీసుకువస్తామన్నారు.

గెలుపు నల్లేరుపై నడకే..

కాకినాడ కార్పొరేషన్‌లో టీడీపీ, బీజేపీ అభ్యర్థుల గెలుపు నల్లేరుపై నడక అని సీఎం చంద్రబాబు భరోసాగా చెప్పారు. కాకినాడ ప్రజలు అరాచకవాదులను గెలిపించాలని అనుకోరని, నాలుగైదు చోట్ల ఇబ్బందులున్నా.. మిగిలిన చోట్ల గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీలో ఉన్న రెబల్స్ వెనక్కి తగ్గాలని చంద్రబాబు ఆదేశించారు. గెలుస్తాం.. తర్వాత వచ్చి టీడీపీకి మద్దతిస్తాం.. అనుకునేవాళ్లను మళ్లీ తీసుకోం. క్రమశిక్షణలేకపోతే కుదరదు. మీలాంటి వాళ్లను వేలాదిమంది నేతలను తయారు చేసుకోగలిగే శక్తి నాకుంది..' అంటూ చంద్రబాబు టీడీపీ రెబల్స్‌ని హెచ్చరించారు.

రూ.50 కోట్ల భూమార్పిడిపై చర్యలు..

డిమార్ట్ ఏరియాలో ఉన్న ఖరీదైన భూమిని తీసుకుని, రాగంపేట రైల్వే ట్రాక్‌పక్కన కారుచౌక భూమిని కట్టబెట్టిన మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి బంధువు వ్యవహారంపై సీఎం సీరియస్ అయ్యారు. భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలంటూ సిటీ ఎమ్మెల్యే కొండబాబు సభలోనే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన చంద్రబాబు.. రూ. 50 కోట్ల భూమార్పిడిపై త్వరలోనే చర్యలు తీసుకుంటాం.. అని హామీ ఇచ్చారు.

నేడు సీఎం చంద్రబాబు పర్యటన

జగన్నాథపురంలో ఎన్నికల సభ

మధ్యాహ్నం పార్టీ మహిళా నేతలతో సమావేశం

కాకినాడ: సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం కాకినాడలో ఎన్నికల పర్యటనలో బిజీగా గడపనున్నారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు అచ్చంపేట సమీపంలోని పరిణయ ఫంక్షన్‌హాలులో వివిధ సామాజిక వర్గాల నేతలతో సీఎం ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారు. అనంతరం కాకినాడ అంబేద్కర్ భవన్‌లో తెలుగు మహిళ సదస్సులో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి జగన్నాథపురంలో పలు డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. అనంతరం సినిమా రోడ్డు మీదుగా రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడ నుంచి ఎస్పీ కార్యాలయం వద్ద హెలిపాడ్‌కు చేరుకుని.. హెలికాప్టర్‌లో విజయవాడ వెళ్తారు.

సక్సెస్

చంద్రబాబు సభలకు అనూహ్య స్పందన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)

సీఎం చంద్రబాబు కాకినాడ ఎన్నికల సభలకు అనూహ్య స్పందన వచ్చింది. కాకినాడ స్మార్ట్‌సిటీ అభివృద్ధికి ఇంతకు ముందు చేపట్టిన పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే పనుల గురించి చంద్రబాబు ఎక్కడికక్కడ వివరించారు. అభివృద్ధికి-అరాచకానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని టీడీపీ ప్రధాన నినాదం తీసుకురావడంపై జనం నుంచి మంచి స్పందన వచ్చింది. గతంలో కాంగ్రెస్ హయాంలో ప్రస్తుత వైసీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు క్రికెట్ బెట్టింగులు, భూకబ్జాలు, అరాచకాలు, సెటిల్‌మెంట్లపై టీడీపీ అధినేత పాల్గొన్న ఐదు సభలలోనూ ప్రస్తావిస్తూ వచ్చారు. కాకినాడ శ్రీ విద్యకాలనీ డిమార్ట్ ఏరియాలో రూ. 50 కోట్ల భూకుంభకోణంపై అక్కడ జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఈ భూ అక్రమాలపై చర్యలు తీసుకుని,, వైసీపీ నేతలు కొట్టేసిన భూమిని పేదల ఇళ్లకు కేటాయిస్తానని చంద్రబాబు చేసిన ప్రకటనతో పేదవర్గాలలో అనూహ్య స్పందన వచ్చింది. మూడున్నర దశాబ్దాలుగా ఆదరిస్తున్న బీసీలు జన్మజన్మల రుణపడి ఉంటానని.. అన్యాయం జరగనీయబోనని చేసిన ప్రసంగం ఆలోచింపచేసింది. కాపులు ఇచ్చిన హామీ అమలుతో బీసీలకు ఇబ్బందిలేకుండానూ, రాజకీయ రిజర్వేషన్లులేకుండా, విద్య, ఉద్యోగాలలో మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడంతో ఇటు కాపులలో ఉన్న పేదవర్గాలు, బీసీలలో హర్షం వ్యక్తమైంది. మొత్తం మీద చంద్రబాబు టూర్ సక్సెస్ కావడంతో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. గత పదిహేను రోజులుగా ఎన్నికల ప్రచారంలో బిజీగా.. టెన్షన్‌గా ఉన్న టీడీపీ శ్రేణులకు బాబు సభ సక్సెస్‌తో మరింత ఉత్సాహంతో పనిచేయడానికి సమాయత్తమవుతున్నారు. టీడీపీ శ్రేణులతోపాటు.. చంద్రబాబు పదేపదే బీజేపీ ప్రస్తావన తీసుకురావడంతో అటు బీజేపీ కేడర్‌లోనూ ఉత్సాహం తీసుకువచ్చింది.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. వేడుకల్లో పాల్గొంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు, పొదుపు పథకాలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పెన్షన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ


పిఠాపురం : కూరగాయల మార్కెట్లో సీతాదేవి, హనుమంతుని చెంత వినాయకుడు


అనపర్తి : పెదపూడి మండలం రామేశ్వరంలో 1200 కొబ్బరికాయ లతో గణనాథుడు


రాజమహేంద్రవరం: దేవీచౌక్‌లో నెమలి పించాల విఘ్నేశ్వరుడు


మండపేట: కొండపల్లి వారి వీధిలో ఏర్పాటుచేసిన 20 అడుగుల విగ్రహం


రాజమహేంద్రవరం: కేవీఆర్ స్వామి రోడ్‌లో ఏర్పాటుచేసిన గణపతి

జైజై గణేశా..!

జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు

అయినవిల్లి సిద్ధివినాయక ఆలయానికి పోటెత్తిన భక్తులు

అయినవిల్లి: ప్రసిద్ధిచెందిన అయినవిల్లి సిద్ధివినాయక ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శుక్రవారం వినాయకచవితి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు. క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా కిలోమీటరు దూరంలో వాహనాలను నిలిపివేశారు. తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. వినాయక చవితి సందర్భంగా వినాయకునికి పండ్లరసాలతో రుద్రాభిషేకం, లక్షదూర్వార్చన, గణపతి కల్పం, శ్రీలక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. మానేపల్లి సత్యనారాయణచే శ్రీవినాయక వ్రతకథ నిర్వహించారు. భక్తులకు కథాక్షితలు పంపిణీ చేశారు. సిద్ధివినాయకునికి పంచహారతులు నిర్వహించారు. అమలాపురం చందనబ్రదర్స్ వారిచే చక్రపొంగళి, పుట్టి సావిత్రి అచ్చన్నలచే ఉండ్రాళ్లు వితరణ చేశారు. ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వివిధ దేవాలయాల నుంచి వచ్చిన సిబ్బంది సేవలందించారు. అయినవిల్లి ఎస్ఐ జానీబాషా ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకున్నారు.

ప్రముఖుల సందర్శన

వినాయకచవితి సందర్భంగా పి.గన్నవరం ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి, అమలాపురం ఆర్డీవో జి.గణేష్‌కుమార్, ద్వారకా తిరుమల దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికి శేషవస్త్రంతో సత్కరించారు.


బిక్కవోలు: లక్ష్మీగణపతిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి దంపతులు


పిఠాపురం: కోటగుమ్మం సెంటర్‌లో జైగణేష్ స్వామిని ఊరేగిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు


ధవళేశ్వరం : బ్రహ్మణగారి వీధిలో ఆకట్టుకుంటున్న భారీ గణపతి


యానం : లక్ష్మీగణపతి ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న మంత్రి మల్లాడి తదితరులు



గొల్లప్రోలు : కరణంగారితోటలో వినాయకుడిని దర్శించుకుంటున్న శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండా లక్ష్మీదేవి


రాజమహేంద్రవరం: కంబాలచెరువు సెంటర్లో స్టీల్ వినాయకుడు


ధవళేశ్వరం : రథం వీధి సెంటర్లో భారీ గణనాథుడు


ఆలమూరు: వినాయకుడి ఆలయంలో భారీ మట్టి గణపతి


ప్రత్తిపాడు : మైదాపిండి, ఫ్రూట్స్‌తో.. వినాయకుడు..


పిఠాపురం: పెద్దబజారులో ఏనుగులు ఆశీర్వదిస్తున్నట్లు ఏర్పాటుచేసిన అభయ గణపతి విగ్రహం

శ్రీరాములు మృతికి సంతాపం

అమలాపురంటౌన్: అమలాపురం తాలూకా రజక సంఘం గౌరవాధ్యక్షుడిగా పనిచేసిన కేశనకుర్తి శ్రీరాములు చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. సంఘం అధ్యక్షుడు అధికారపు వీరవెంకటసత్యనారాయణ అధ్యక్షతన సంఘం భవనంలో శనివారం సంతాప సభ నిర్వహించారు. రజకుల సంక్షేమానికి శ్రీరాములు చేసిన సేవలను వక్తలు కొనియాడారు. సంతాప సభలో సంఘం ప్రతినిధులు పేట వెంకటేశ్వరరావు, మాచవరపు కాశి, పేట వీరరాఘవులు, పేట వీర్రాజు, చెయ్యేటి కిరణ్, కమిడి అబ్బు, యు.శ్రీనివాసరావు, పేరూరి సర్వేశ్వరరావు తదితరులు పాల్గొని శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.

ఆర్టీసీ బస్సు ఆధ్వర్యంలోనే పార్శిల్ సర్వీసు

అమలాపురంటౌన్: ఏపీఎస్ఆర్టీసీలో పార్శిల్ రవాణా సర్వీసును అందిస్తున్న ఏఎన్ఎల్ వారి కాంట్రాక్టు గడువు ఈనెల 26వ తేదీతో ముగిసిందని, ఇకపై ఆర్టీసీ సంస్థే పార్శిల్ సర్వీసును నిర్వహిస్తుందని రీజనల్ మేనేజర్ చింతా రవికుమార్ ఆదేశాలు ఇచ్చినట్టు అమలాపురం డిపో మేనేజర్ టీవీఎస్ సుధాకర్ తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతానికైనా ఆర్టీసీ బస్సుల్లో 24 గంటలూ పార్శిల్, కొరియర్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయన్నారు. బుకింగ్ చేసుకున్న పార్శిల్‌కు బీమా ఉంటుందన్నారు. నిర్దేశించిన ప్రాంతాలకు డోర్ డెలివరీ సదుపాయం ఉందని, కూరగాయల రవాణా నిమిత్తం ప్రత్యేక తగ్గింపు ధర నిర్ణయించినట్టు సుధాకర్ తెలిపారు.

ఆంధ్రరత్నం పురస్కారానికి ఎంపిక



అమలాపురం టౌన్: విశాఖపట్నానికి చెందిన అర్పిత సాహిత్య సాంస్కృతిక స్వచ్ఛంద సేవాసంస్థ వార్షికోత్సవంలో భాగంగా అందించే ఆంధ్ర రత్నం పురస్కారానికి ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, మనోవిజ్ఞాన వేత్త శ్రీపాద రామకృష్ణ ఎంపికయ్యారు. విద్య, సామాజిక రంగాల్లో కృషికి ఆయనను ఎంపిక చేసినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జి.విజయ్‌కుమార్ లేఖ పంపించారు. అక్టోబరు 30వ తేదీన విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో పురస్కారాన్ని అందుకోనున్నారు. బీవీసీ విద్యా సంస్థల అధినేత బోనం కనకయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ డీఎస్‌వీ ప్రసాద్, డాక్టర్ జీవీఎస్ఎన్ సన్యాసిరాజు, డాక్టర్ చింతాశ్యాంకుమార్, తాడికొండ సోమరాజు, మోటుపల్లి శ్రీధర్‌బాబు తదితరులు రామకృష్ణను అభినందించారు.

రేపటి నుంచి 'గాలికుంటు' శిబిరాలు

ఉప్పలగుప్తం: 28వ తేదీ నుంచి భీమనపల్లి పశువైద్య కేంద్రం పరిధిలో పశువులకు గాలికుంటువ్యాధి నిరోధక టీకా మందులు ఇచ్చేందుకు శిబిరాలు నిర్వహిస్తున్నట్టు పశువైద్యాధికారి మేడిద నారాయణరావు తెలిపారు. ఈ నెల 28న విలసవిల్లి, 29న నంగవరం, 30న కిత్తనచెరువు గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబరు 1న గొల్లవిల్లి, 4న సన్నవిల్లి, 5న చినగాడవిల్లి, 6న పెదగాడవిల్లి, 7న మునిపల్లి గ్రామ పంచాయతీల వద్ద శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. 11న వానపల్లిపాలెం, 12,13 తేదీల్లో ఎన్.కొత్తపల్లి, 14న భట్నపాలెం, 15న సూదాపాలెం, 16న గంధంవారిపాలెంలో శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి	
స్క్రీన్-1	వివేకం
స్క్రీన్-2	వీఐపీ-2
గణపతి	ప్రేమించే పనిలో ఉన్నా..
రమా	నేనే రాజు నేనే మంత్రి
శేఖర్ స్క్రీన్-1	అర్జున్‌రెడ్డి
స్క్రీన్-2	దర్శకుడు
శ్రీలలిత	లై
వెంకటరామ	జయ జానకి నాయక
వెంకటరమణ	ఫిదా

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు

డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ

అమలాపురంటౌన్: విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా కఠినచర్యలు తప్పవని అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ అన్నారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. పోటీపరీక్షల్లో విజయం సాధించేందుకు అవసరమైన ప్రణాళికలు కళాశాల స్థాయిలోనే రూపొందించుకోవాలని వివరించారు. అమలాపురం శ్రీ వెంకటేశ్వర కళాశాలలో శనివారం యాంటీ ర్యాగింగ్‌పై ప్రిన్సిపాల్ కేవీఎస్‌వీఎన్ మనోహర్ అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు డీఎస్పీ ప్రసన్నకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకోసం పాటుపడాలి తప్ప అసాంఘిక కార్యకలాపాలు సాగించరాదని హితవు పలికారు. బంగారు భవిష్యత్తుకు విద్యార్థి దశలోనే పునాది వేసుకోవాలని సూచించారు. పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో సైన్స్ రంగాలకు మాత్రమే ప్రాధాన్యం ఉందనుకోవడం పొరపాటని, ఆర్ట్స్ సబ్జెక్టులతో ఉన్నత ఉద్యోగాలు ఏవిధంగా పొందవచ్చో వివరించారు. ఆర్ట్స్ విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలున్నాయన్నారు. కళాశాల కరస్పాండెంట్ కె.నరసింహారావు, పట్టణ ఎస్ఐ పి.వి జయ్‌కుమార్, ఏవో కరాటం ప్రవీణ్, సీనియర్ అధ్యాపకులు నరసింహారావు, వై.వరప్రసాద్, సీహెచ్ జాన్‌పాల్ పాల్గొన్నారు.

మదర్ థెరెసా జయంతి వేడుకలు



తాండవపల్లిలో నివాళులర్పిస్తున్న దృశ్యం

అమలాపురంరూరల్: తాండవపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కేకేవీ నాయుడు ఆధ్వర్యంలో మదర్‌థెరెసా జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మదర్‌థెరెసా సమాజానికి చేసిన సేవలను ఉపాధ్యాయులు వివరించారు. సేవాస్ఫూర్తిని పాఠశాల స్థాయినుంచే పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మదర్‌థెరెసా చిత్రపటానికి పలువురు విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా సాకుర్రు ప్రాథమిక పాఠశాలలో లయన్స్‌క్లబ్, సెంటినియల్ తేజోవైనతేయ క్లబ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. కాళ్లకూరి సత్యనారాయణమూర్తి(సత్తిపండు) 65మంది విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులను అందించగా సర్పంచ్ చొల్లంగి సత్యసాయిబాబా వాటిని అందజేశారు. ముందుగా మదర్‌థెరెసా చిత్రపటానికి జోన్ చైర్మన్ బెహరా వీరహనుమంతరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రీజనల్ కార్యదర్శి డాక్టర్ యర్రా నాగబాబు, కార్యదర్శి కూచిమంచి రాంబాబు, అధ్యక్షుడు సాపే బాలరవి, వైనతేయ కోశాధికారి సాధనాల వెంకన్నబాబు, అజ్జరపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మదర్‌థెరెసా స్ఫూర్తి ప్రదాత

పార్థించే పెదవుల కన్నా..సాయం చేసే చేతులు మిన్న అని మదర్‌థెరెసా ఇచ్చిన పిలుపు ఎందరిలోనో స్ఫూర్తిని నింపిందని శ్రీసర్వమంగళ రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ మాచిరాజు రవికుమార్ అన్నారు. మదర్‌థెరెసా జయంతిని అమలాపురం సావరం రోడ్డులోని మదర్‌థెరెసా ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి రవికుమార్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల అధినేత మంగళంపల్లి అంజిబాబు, డైరెక్టర్ ఎం.సాయిప్రదీప్, కరస్పాండెంట్ సత్యఅన్నపూర్ణ, సాయిషణ్ముకి, ప్రధానోపాధ్యాయుడు కేవీ రమణారావు, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

సిరిపల్లి-మునిపల్లి రహదారిపై రాకపోకలకు లైన్‌క్లియర్

బస్సు సర్వీసులు పునరుద్ధరించాలని వినతి

ఉప్పలగుప్తం: సిరిపల్లి-మునిపల్లి ఆర్అండ్‌బీ రహదారిపై మూడు నెలల అనంతరం వాహనాల రాకపోకలకు శనివారం లైన్‌క్లియర్ అయ్యింది. ఈ రహదారి పరిధిలో అనాతవరం నుంచి ఉప్పలగుప్తం మధ్యలో మూడు కల్వర్టుల నిర్మాణం జరిగింది. నిర్మాణ పనుల కారణంగా జూన్ నెల నుంచి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రధానంగా అమలాపురం-పెదగాడవిల్లి, అమలాపురం-రామవులపేట బస్సు సర్వీసులు నిలిచిపోయాయి. లారీలు, ఇతర భారీవాహనాలు వేరే మార్గాల్లో ఉప్పలగుప్తం చేరుతున్నాయి. ఆటోలు, చిన్నకార్లకు సైతం సరైన మార్గం లేకపోవడంతో మూడునెలలపాటు ఇబ్బందులు ఎదురయ్యాయి. కల్వర్టుల నిర్మాణ పనులు పూర్తయ్యాక శనివారం రహదారిని పూర్తిగా పరిశీలించిన అనంతరం ఆర్అండ్‌బీ అధికారులు భారీ వాహనాల రాకపోకలకు అనుమతించారు. వెంటనే ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కుమారుడి అదృశ్యంపై ఫిర్యాదు

అమలాపురంటౌన్: ఈనెల 21వ తేదీన బయటకు వెళ్లిన తన కుమారుడు ఇంతవరకు తిరిగి రాలేదని గుంటూరు జిల్లా పిడుగురాళ్ల మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన అల్లు కోటిరెడ్డి అమలాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా పిడుగురాళ్ళ మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన అల్లు సంజీవరెడ్డి(24) కొంతకాలంగా అమలాపురం పట్టణంలో నివాసముంటున్నాడు. ఎస్‌కేబీఆర్ కళాశాల రోడ్డులో అద్దె ఇంట్లో నివాసముంటున్న సంజీవరెడ్డి స్థానికంగా ఎరువుల దుకాణంలో పనిచేస్తున్నాడు. ఈనెల 21వ తేదీ సాయంత్రం 4 గంటలకు బయటకువెళ్లిన సంజీవరెడ్డి మళ్లీ తిరిగిరాలేదు. దాంతో సమాచారం తెలుసుకున్న తండ్రి కోటిరెడ్డి అమలాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

పారామెడికల్ శిక్షణకు పీఎంపీలు అర్హులే



మాట్లాడుతున్న బాబూరావు

ఉప్పలగుప్తం: పారామెడికల్ శిక్షణకు పీఎంపీలు అన్ని విధాలా అర్హులేనని పీఎంపీల సమావేశంలో పలువురు చెప్పారు. పీఎంపీ అసోసియేషన్ కోనసీమ అధ్యక్షుడు కె.బాబూరావు అధ్యక్షతన గొల్లవిల్లిలో శనివారం పీఎంపీల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో పీఎంపీలు, ఆర్ఎంపీలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 80 శాతం మంది పీఎంపీలు శిక్షణలో పాల్గొన్నారని అన్నారు. అయితే అనంతరం శిక్షణ కార్యక్రమాన్ని నిలిపివేయగా, ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పారామెడికల్ శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అయితే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పీఎంపీలు శిక్షణకు తగరని తెల్పిన వ్యాఖ్యలపై సమావేశం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. నిపుణులైన వైద్యుల వద్ద సుమారు పది సంవత్సరాలు పనిచేసి అనంతరం గ్రామాల్లో ప్రాథమిక చికిత్సలు అందిస్తున్న పీఎంపీ, ఆర్ఎంపీలు శిక్షణకు అన్ని అర్హతలు కలిగి ఉన్నారని పలువురు నాయకులు అన్నారు. అసోసియేషన్ కోనసీమ కార్యదర్శి మహమ్మద్ రఫీ, గౌరవాధ్యక్షుడు నిమ్మకాయల లక్ష్మణరావు, మండలశాఖ అధ్యక్షుడు అరిగెల సూరిబాబు, కార్యదర్శి షేక్‌వలీ, కోశాధికారి ఎన్‌వీ రెడ్డినాయుడు, గంజా సత్యనారాయణ, బద్రి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'పీఎం భార్గవ సేవలు చిరస్మరణీయం'




మాట్లాడుతున్న సుబ్రహ్మణ్యం

అమలాపురంటౌన్: ఆధునిక సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు పీఎం భార్గవ విశేషంగా కృషి చేశారని జనవిజ్ఞాన వేదిక జిల్లాశాఖ గౌరవాధ్యక్షుడు డాక్టర్ ఇఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. అమలాపురం మహాత్మాగాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బందా ఆర్.కామేశ్వరరావు అధ్యక్షతన శనివారం పీఎం భార్గవ సంస్మరణ సభ నిర్వహించారు. సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ(సీసీఎంబీ) వ్యవస్థాపక డైరెక్టర్‌గా భార్గవ అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించడంతో పాటు జనవిజ్ఞానవేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడిగా విశేష సేవలందించాలని కొనియాడారు. 'సంస్మరణ సభలో అధ్యాపకులు ఎం.వెంకటేశ్వరరావు, మట్టపర్తి సత్యనారాయణ, కె.మనసత్యనారాయణలు ప్రసంగించగా, జేవీవీ అమలాపురం శాఖ కార్యదర్శి జి.పుల్లయ్యశెట్టి, యూటీఎఫ్ నాయకుడు బీఎన్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన వినాయక నవరాత్రి ఉత్సవాలు



విద్యుత్ దీపాల సెట్టింగులు



అమలాపురంటౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాలు వాడవాడలా వైభవంగా ప్రారంభమయ్యాయి. అమలాపురం షరాబుల పందిరిలో ఆదిగణపతి వర్తకసంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భయ్యవరపు సత్యకృష్ణవర్మ దంపతులు కలశ స్థాపన, విగ్రహస్థాపనతో ప్రారంభించారు. కార్యక్రమంలో బులియన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బోనం సత్యవరప్రసాద్, గైక్వాడ్ దుర్గాప్రసాద్, గౌరవాధ్యక్షుడు రేకపల్లి సూరిబాబు, శేర్ అనీల్‌కుమార్, వాసిరెడ్డి ఈసు, చింతలపూడి సత్తిబాబు, కట్టోజు సన్నయ్యదాసు, సంగినీడి బాబులు పాల్గొన్నారు గడియార స్తంభం సెంటర్‌లోని శ్రీలక్ష్మీగణపతిస్వామి ఆలయంలో విశేష పూజాభిషేకాలు నిర్వహించారు. శ్రీలక్ష్మీగణపతికి విశేష అలంకరణ జరిపించగా, వందలాదిగా భక్తులు బారులుతీరి స్వామివారిని దర్శించుకున్నారు. కూరగాయల మార్కెట్ సెంటర్‌లో గణపతి కూరగాయల వర్తకసంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వీటితో పాటు పలు ప్రధాన కూడళ్లలో గణపతి నవరాత్రి ఉత్సవాలు వేడుకగా నిర్వహిస్తున్నారు. అబ్బిరెడ్డి రామదాసు కాలనీలో కోటిపల్లి ధర్మరాజు దంపతులు విగ్రహ ప్రతిష్ట నిర్వహించి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. చిక్కం సూరిబాబు, బి.వీరబాబు, నిమ్మకాయల సురేష్, బి.సత్తిబాబు, కె.రాజు పాల్గొన్నారు. కామాక్షి పీఠంలో పీఠాధిపతి కామేశమహర్షి శ్రీగణపతి శిలావిగ్రహానికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు.

బీసీ రిజర్వేషన్‌తోనే కాపుల పురోగతి

కాపు రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి



టీ అమ్ముతున్న నల్లా విష్ణుమూర్తి తదితరులు

అమలాపురం టౌన్: ఆర్థికంగా వెనుకబడిన కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించడం ద్వారానే పురోగతి సాధించగలుగుతారని కాపు రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి అన్నారు. ఎన్నికలకు ముందు కాపులకు ఇచ్చిన హామీమేరకు తక్షణం బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కాపు జేఏసీ నాయకులు వినూత్నరీతిలో శనివారం నిరసన తెలిపారు. ఎర్రవంతెన వద్ద జాతీయరహదారిని ఆనుకుని చిన్న షెడ్డులో టీ, కాఫీలు అమ్ముతూ నిరసన తెలిపారు. కాపులకు సుస్థిరమైన జీవనాధారం లేక రోడ్లపక్క దుకాణాలు, సంచార వ్యాపారాలతో జీవనాలు సాగిస్తున్నారని విష్ణుమూర్తి అన్నారు. కాపు కార్పొరేషన్ రుణాలు అర్హులైన పేదలకు కాకుండా టీడీపీ నాయకులకు మాత్రమే అందజేస్తున్నారని ఆరోపించారు. నిరసనలో మామిడిపల్లి రాము, గుర్రాల చందు, అయ్యల బాషా, సలాది నాగేశ్వరరావు, గుర్రాల వీరబాబు, మామిడిపల్లి శ్రీను, సుంకర స్వామినాయుడు పాల్గొన్నారు.

కాగడాలతో నిరసన



తాతాజీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన

కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాత్రి అమలాపురం మోబర్లీపేటలో కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో కాగడాలతో నిరసన తెలిపారు. కాపులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని నినదించారు. నిరసనలో నాయకులు యేడిద శ్రీను, అరల్లపల్లి ముత్యం, కల్వకొలను ఉమ, కల్వకొలను మూర్తి, సలాది చక్రి, కందుల శివ, సాధనాల మురళి, గండురాజు, చిక్కం కిట్టు, కల్వకొలను బాబి పాల్గొన్నారు.

గణాధిపతికి పట్టు పంచెలు



పట్టు పంచెలు సమర్పిస్తున్న దృశ్యం

అమలాపురం రూరల్: బండారులంక శ్రీ భువనేశ్వరి సమేత త్రయంబకేశ్వరస్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ విఘ్నేశ్వరస్వామికి గణపతి నవరాత్రులను పురస్కరించుకుని పట్టుపంచెలను అందజేశారు. స్వామివారికి తొమ్మిదిరోజులు అలంకరించేందుకు తొమ్మిది పట్టుపంచెలను జడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతా శంకరమూర్తి ఆలయ పురోహితుడు గుమ్మిడి సద్గురు సత్యనారాయణకు అందజేశారు. కార్యక్రమంలో గుమ్మిడి సత్యనారాయణ, బిళ్ల వెంకటేశ్వరరావు, కొండా వీరసూర్యసత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

విట్స్‌లో బ్లూకలర్ డే వేడుకలు



వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

అమలాపురంటౌన్: అమలాపురం విద్యానిధి విద్యాసంస్థల ప్రాంగణంలో శనివారం బ్లూకలర్‌డే వేడుకలు నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ ఏబీనాయుడు ఆధ్వర్యంలో విట్స్ ప్రాథమిక విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా బ్లూకలర్‌డే వేడుకలు నిర్వహించారు. బ్లూకలర్ ప్రాధాన్యాన్ని విద్యార్థులకు వివరించారు. బ్లూకలర్ దుస్తులు ధరించిన విద్యార్థులు బ్లూకలర్ బెలూన్లతో సందడి చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎ.శ్యామలామహాలక్ష్మి, ప్రిన్సిపాల్ టి.నాగమాధవి, ఉపాధ్యాయులు పాల్గొని బ్లూకలర్ కేక్‌ను కట్‌చేసి విద్యార్థులకు పంచారు.

కరాటేలో ధనుష్‌కు రజత పతకం



ధనుష్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

అమలాపురం టౌన్: రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో అమలాపురం భాష్యం స్కూల్ 6వ తరగతి విద్యార్థి సీహెచ్ ధనుష్ రజత పతకాన్ని సాధించాడు. విశాఖపట్నంలో జరిగిన పోటీల్లో కుముటే విభాగంలో ధనుష్ రజత పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్టు కరాటే కోచ్ చిక్కం నాగసురేష్ తెలిపారు. విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్‌చార్జి గోవిందరాజు, ప్రిన్సిపాల్ జవ్వాది వెంకటశ్రీనివాస్, చాంప్స్ ఇన్‌చార్జి నాగశ్రీ, ఉపాధ్యాయులు అభినందించారు.

నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



బెండమూర్లంక సెంటర్‌లో విగ్రహం

అల్లవరం: గణపతి నవరాత్రి ఉత్సవాలు మండలంలోని పలు గ్రామాల్లో వేడుకగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేక పందిళ్లలో ఏర్పాటు చేసిన భారీ గణనాథులకు పూజలు నిర్వహించారు. కొమరగిరిపట్నం, బెండమూర్లంక, మొగళ్లమూరి, గోడి, గోడిలంక, దేవగుప్తం, గూడాల తదితర గ్రామాల్లో వినాయకుని విగ్రహాలు ఏర్పాటుచేసి నిత్యపూజలు నిర్వహించారు.

భార్య కాపురానికి రాలేదని ఆత్మహత్యాయత్నం

అల్లవరం: భార్య కాపురానికి రాలేదని మనస్తాపం చెందిన ఎన్.రామేశ్వరం గ్రామానికి చెందిన పంతాడి సత్యనారాయణ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం సత్యనారాయణ అమలాపురంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

ఉపాధ్యాయులకు సత్కారం



ఉపాధ్యాయులను సత్కరించిన దృశ్యం

ఉప్పలగుప్తం: గొల్లవిల్లి ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇటీవల బదిలీ అయిన 14 మంది ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. గ్రామస్థులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సర్పంచ్ అరిగెల నానాజీ అధ్యక్షత వహించారు. సుదీర్ఘకాలం పాఠశాలలో పనిచేసి విద్యాభివృద్ధికి తోడ్పడిన ఉపాధ్యాయులు కేఎన్ శెట్టి, పి.ఉదయ్‌శంకర్, ఎం.శ్రీనివాసమ్మ, పి.వెంకటేశ్వరరావు, ఎం.సత్తిరాజు, సీహెచ్ రాజు, బడుగు సత్యనారాయణ, ఎస్.రాంబాబు, బి.శ్రీనివాసరావు, ఆర్.వెంకటేశ్వరరావు, ఎన్.అరుణ, ఎస్ఎస్ పల్లంరాజు, జి.బుజ్జి, పి.అర్జునరావులను నూతన వస్త్రాలతో సన్మానించారు.

ఎంపీటీసీ సభ్యురాలు మారిశెట్టి భాగ్యలక్ష్మి, సొసైటీ చైర్మన్ గొలకోటి సత్తిరాజు, ఎస్ఎంసీ చైర్మన్ పిల్లా నాగమణి, వైస్‌చైర్మన్ నందిక శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు గరిమెళ్ల స్వామిప్రసాద్, కడలి శ్రీనివాసరావు, పిల్లా బుజ్జి, యాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఓడలరేవు సముద్ర జలాల్లో యువకుడి గల్లంతు



గాలింపు చర్యలకు సిద్ధమవుతున్న పోలీసులు

అల్లవరం: ఓడలరేవు బీచ్‌లో శుక్రవారం ఓ యువకుడు గల్లంతయ్యాడు. గూడాల గ్రామానికి చెందిన గుంపు గంగయ్య పెదకుమారుడు రాము, అతని సోదరులు, మిత్రులు కలిసి స్నానం చేస్తుండగా రాము గల్లంతయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం ఈ సంఘటన జరగగా, అప్పటినుంచి అల్లవరం పోలీసులు, మెరైన్ పోలీసులు గాలిస్తున్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



ఘనంగా రుషి పంచమి వ్రతం

బిక్కవోలు: వినాయక చవితి ఉత్స వాలలో భాగంగా బిక్కవోలు లక్ష్మీగణ పతి ఆలయంలో శనివారం రుషి పంచమి వ్రతం ని ర్వహించారు. ఆలయ అర్చకుడు గొల్లపల్లి వెంకట రమణశర్మ మాట్లాడుతూ రజదోష పరిహారార్థం ఈ వ్రతం చేయించుకున్న మహిళలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.

వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు







బిక్కవోలులో లడ్డూను కానుకగా ఇస్తున్న ఎఫ్‌ఎం రేడియో అధినేతలు, అనపర్తిలో గణనాదుని బొమ్మల కొలువు, రంగంపేట పాతవీరంపాలెంలో వినాయకునికి తులాబారాలు ఇస్తున్న భక్తులు.

అనపర్తి :గణపతి నవరాత్రి ఉత్స వాలు శుక్రవారం అనపర్తి మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా గణనాదులు కొలువుదీరారు. అనపర్తిలోని మార్కం దేయపురంలో స్నేహ గణపతి, శేషగిరిరావు పేటలో శేష గణపతి, ధరణికోటలో బాల గణపతి, ధర ణికోట వినాయక ఆలయంలో సంపత్ వినాయకుడు, శ్రీనగర్‌లో లక్ష్మీగణపతులు కొలువుదీరారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చే శారు. అనపర్తి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి జగజ్జీవన్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చవితి పూజలలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పెట్రోలు బంకు కెనాల్ రోడ్డులోని గణపతి ఆలయంలో భక్తులు స్వామి వారి దర్శనం కోసం పోటెత్తారు.

● ఆకట్టుకున్న గణనాధుని బొమ్మల కొలువు

అనపర్తి : అనపర్తిలోని సనాతన ధర్మపరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు, వేద పండితుడు రెడ్డి సురేష్ శర్మ నివాసంలో ఏర్పాటు చేసిన గణనాధుని బొమ్మల కొలువు ఆకట్టుకుంది. ఈ కొలువులో శివుని ఆకారంలో ఉన్న గణనాధుడు, ముత్యపు చిప్పల గణపతి, మూషిక వాహనుడు, కొండపల్లి చెక్క గణపతి, మకర తోరణ గణపతి, పాలరాతి గణనాథుడి విగ్రహాలు ఆకట్టుకు న్నాయి. ఈ సందర్భంగా సురేష్ శర్మ మాట్లాడుతూ గణపతి నవరాత్రుల చివరి రోజు వరకు ఈ కొలువు ఉంటుందన్నారు.

● 1200 కొబ్బరికాయలతో వినాయకుడు

అనపర్తి(పెదపూడి) : పెదపూడి మండలం రామే శ్వరంలో 1200 కొబ్బరికాయలతో తయారు చేసిన గణ నాథుడు భక్తులను ఆకర్షిస్తున్నాడు. గ్రామ మాజీ సర్పంచ్ కొటికలపూడి చినబాబు ఈ గణనాథుడిని రూపొందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సుమారు 1200 ఒలిచిన కొబ్బరి కాయలను వి నియోగించినట్టు తెలిపారు.

● లక్ష్మీ గణపతికి లడ్డూల కానుకలు



బిక్కవోలులో స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు

బిక్కవోలు: వినాయక చవితి సందర్భంగా బిక్కవోలు లోని లక్ష్మీగణపతికి పలువురు లడ్డూలను కానుకగా సమర్పించినట్టు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చాగంటి సాయి బాబారెడ్డి తెలిపారు. రాజమహేంద్రవరానికి చెందిన ఎఫ్ ఎం రేడియో సిబ్బంది 25 కిలోలు, తాపే శ్వరం సురుచి ఫుడ్స్ 50 కిలోలు, గొల్లల మామిడా డకు చెందిన సబ్బెళ్ల సుబ్బారెడ్డి 30 కిలోలు, రామచంద్ర పురానికి చెందిన ఒక భక్తుడు 25కిలోల లడ్డూలను స్వామివారికి అందజేసినట్టు తెలిపారు.. ఈయన వెంట ఆలయ ఈవో కె.సుబ్రహ్మణ్యం ఉన్నారు.

● కొంకుదురులో ఘనంగా ఏకాహం

బిక్కవోలు: కొంకుదురు మార్కెట్ సెంటర్‌లో నిర్వహిస్తోన్న గణపతి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఏకా హన్ని ప్రారంభించారు. తొస్సిపూడికి చెందిన శ్రీసత్యసాయి భజన సమాజం సభ్యులు మల్లిడి ఈశ్వరరెడ్డి, కొవ్వూరి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.

● పటికి బెల్లం తులాభారాలు

రంగంపేట: పాత వీరంపాలెంలోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో భక్తులు శనివారం తమ పిల్లలకు పటికి బెల్లంతో తులాభారం వేశారు. వెలుగుబంటి చక్రరావు, మద్దా పండుబాబు, కోటిపల్లి వెంకటేష్ దంపతులు తమ పిల్లల ఎత్తున పటికి బెల్లాన్ని స్వామి వారికి తు లాభారంలో సమర్పించారు. ఆలయ అర్చ కుడు జట ప్రోలు వెంకటేశ్వర్లు తులాభారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు హాజరయ్యారు. మండ ల పరిధిలోని పలు గ్రామాలలో వినాయకుని విగ్రహా లకు పూజలు నిర్వహించారు.

● కిటకిటలాడిన బిక్కవోలు

బిక్కవోలు: వినాయక చవితి సందర్భంగా శుక్ర వారం బిక్కవోలు లక్ష్మీగణపతి ఆలయం భక్తులతో కిటకి టలాడింది. తెల్లవారుజాము నుంచి భక్తులు బారులు తీరి స్వామిని దర్శించుకున్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్ల మిల్లి రామకృష్ణారెడ్డి, మహాలక్ష్మి దంపతులు కలశ స్థాపన చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. గ్రామసర్పంచ్, ఉప సర్పంచ్‌లు మండపల్లి జ్యోతి, కొప్పిశెట్టి నాగప్రసాద్, ఎంపీపీ బేరా వేణమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు పల్లి వాసు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తొండాపు సురేష్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గొర్రెల త్రిమూర్తులు, కొప్పిశెట్టి పద్మావతి ఉన్నారు. స్వామివారిని లక్షమంది దర్శిం చుకున్నట్టు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చాగంటి సాయి బాబారెడ్డి తెలిపారు. ఈవో కె.సుబ్రహ్మ ణ్యం, తనిఖీ అధికారి వి.వెంకటేశ్వరరావు ఉన్నారు. గోలింగేశ్వరా ఫైర్‌వర్క్స్, కనకదుర్గా హస్సేనియా ఫైర్‌వర్క్స్ బా ణసంచా అలరించింది.

ఆలయంలో అన్నదానం

బిక్కవోలు: గ్రామంలోని ప్రాచీన లక్ష్మీగ ణపతి ఆలయంలో వచ్చే నెల 3వ తేదీ వ రకు నిర్వహించే ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమాలు శనివారం ప్రారం భమయ్యాయి. యానంకు చెందిన కంచర్ల వెంకట నాగేశ్వరరావు, అన్నపూర్ణ దం పతు లు అన్నదానం ప్రారంభించారు. మూడు వేల మంది అన్న ప్రసాదం స్వీకరించినట్టు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చాగంటి సాయి బాబారెడ్డి తెలిపారు. పదివేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.



● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ లై

సత్యగౌరి వివేకం

కబడ్డీలో క్రేజీ బ్రదర్స్‌కు ప్రథమస్థానం

బిక్కవోలు: వినాయక చవితి సందర్భంగా కొంకుదురులో శనివారం నిర్వహించిన మండలస్థాయి కబడ్డీ పోటీలలో క్రేజీబ్రదర్స్ ప్రథమ స్థానం పొందారు. స్నేహ యూత్‌కు ద్వితీయ స్థానం లభించింది. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు మల్లిడి కోదండం బ్రదర్స్ రూ. 5వేలు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చింతా శ్రీనివాస రెడ్డి రూ.3వేలు, షీల్డ్‌లు అందజేశారు. ఉపసర్పంచ్ కొవ్వూరి వేణుగోపాలరెడ్డి, పీఈటీలు విశ్వనాథం, ఎస్‌వీ సూర్యనా రాయణరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు


బిక్కవోలు: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా బిక్క వోలు ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు డి.వీర్రాఘ వరెడ్డి మాట్లాడుతూ విజేతలకు ఆగ స్టు 29న బహుమ తులు అందజేస్తామన్నారు. పీఈటీలు యువరాజారెడ్డి, నరేంద్ర, జగదీశ్వరరెడ్డి, పి సత్యనారాయణ పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న హెచ్‌ఎం వీర్రాఘవరెడ్డి

అసంపూర్తిగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు కేంద్రం

రంగంపేట: ప్రతీ గ్రామంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు కేంద్రాల ఏర్పాటుకు ఉపాధి హామీ పథ కంలో నిధులు కేటా యించినా, రంగంపేట మండలంలో ఈ పథకం ముం దుకు సాగటంలేదు. ముకుందవరంలో మూడు నెలలుగా నిర్మాణం పూర్తి అవకపోవడంతో సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంటు కేంద్రం ఎండకు వానకు తడుస్తోంది. వడిశలేరులో చెత్త సంపద కేంద్రం నిర్మించి మూడేళ్లు పూర్తయినా అక్కడ చెత్తను సేక రించిన దాఖలాలు లేవు. వడిశలేరులో సుమారు రూ 5లక్షల వరకు నిధులు ఖర్చు చేసినా సంపద సృష్టించలేకపోయారు. పంచాయతీ శ్రద్ధ చూపటం లేదని అధికారులు వాపోతు న్నారు. మేజర్ పంచాయతీ రంగంపేటలో షెడ్ నిర్మాణం పూ ర్తయినా చెత్త సేకరణ పూర్తి కాలేదు. మండలంలో అధికా రులు పలు సమావేశాలలో చెపుతూ, బూరుగుపూడి, అటు రాజమహేంద్రవరం పరిసరాల్లోని చెత్త సంపద కేంద్రాలు సందర్శించిన ఫలితం శూన్యం.



ముకుందవరంలో నిర్మాణంపూర్తికాని చెత్తసంపద కేంద్రం.

ఆకు ఎండు తెగులు
నివారణకు చర్యలు చేపట్టండి

అనపర్తి: వరిని ఆశిస్తున్న ఆకు ఎండు తెగులు, తాటాకు తెగుళ్ల నివారణకు చర్యలు చేపట్టాలని పెద్దా పురం రైతు శిక్షణా కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ వి.బోసుబాబు రైతు లకు సూచించారు. శనివారం అనపర్తి మండలంలోని కొ ప్పవరంలో చం ద్రన్న రైతు క్షేత్రం కార్యక్రమాన్ని సం ద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని వరి పంట లను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. వేప నూనె, వేప పిండి ఉప యోగాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ కాకి నాగేశ్వరరావు, ఏవో శ్రీలక్ష్మి, ఆత్మ ఏటీఎం మీనాక్షి, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

నల్లమిల్లి వీఆర్‌ఏ మృతి



రంగంపేట: నల్లమిల్లి గ్రామ వీఆర్‌ఏ ఇందుగుమిల్లి మునలి వెం కయ్య(55) శుక్రవారం మధ్యాహ్నం మరణించారు. ఇటీవల అనారోగ్యంగా ఉన్న ఆయన వి ధులు నిర్వహిస్తూనే మరణించారు. దహన సంస్కారాల నిమిత్తం ప్రభుత్వం ముసలి వెం కయ్య నుంచి రూ 10 వేలను తహసీల్దార్ కార్యా లయం నుంచి మృతుని భార్యకు అం దించారు. నల్లమిల్లి గ్రామ రెవెన్యూ అధికారి కెవీవీ సత్యనారాయణ, మరిపూడి వీఆర్‌వో జ్యోతి ప్రకాష్ నివాళులర్పించారు. వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు పి. సుదర్శనరావు, ఉపాధ్యక్షుడు వి.వెంక టావు, కార్యదర్శి డి.అబ్బులు, రంగంపేట వీఆర్‌ఏ బి.ఏస య్య తదితరులు పరామర్శించారు.

చంద్రన్న బీమాతో పేదలకు చేయూత



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి : అసంఘ టిత కార్మికులు, పేదలకు చేయూత అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృ ష్ణారెడ్డి అన్నారు. శని వారం మండలంలోని రామవరంలో ఆయన చంద్రన్న బీమా లబ్ధిదా రులకు రూ.10లక్షల చెక్కు లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఇటీవల మృతిచెందిన అనపర్తి పంచాయతీ కార్మికుడు దేవుడు కుటుంబానికి రూ.5 లక్షలు, ప్రమాదంలో మృతి చెందిన అనపర్తికి చెందిన కర్రి పాపారెడ్డి భార్య శేషాయమ్మకు రూ.5 లక్ష ల చెక్కును ఎమ్మెల్యే పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు వోగిరెడ్డి రాఘాకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యుడు చింతా ప్రకాశరెడ్డి, టీడీపీ నాయకులు నల్లమిల్లి శ్రీనివాస రెడ్డి, సురేష్‌రెడ్డి, బీమా మిత్ర ప్రసన్న పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రచారం

అనపర్తి : ఈనెల 29న జరుగనున్న కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం కోసం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శనివారం 38వ డివిజ న్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలే కార్పొరేషన్ ఎన్నికలలో విజ యం తెచ్చి పెడతాయని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు పెం డ్యాల నళినీకాంత్, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు సత్తి దేవ దానరెడ్డి, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు ద్వారం పూడి సూరారెడ్డి తదితరులున్నారు.

గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

బిక్కవోలు: బిక్కవోలులో శనివారం 260 పశువులకు గాలి కుంటు వ్యాధినిరోధక టీకాలను వేశారు. శిబిరాన్ని జిల్లా పశువ్యాధి నిర్ధారణ కేంద్ర సహాయ సంచాలకుడు డా. ఎంబివి రామ్‌ప్రసాద్ ప్రారంభించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి ఏ జయభారత్‌రెడ్డి, సిబ్బంది రమేష్, అప్పా రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు బిక్కవోలులో ఉద్యోగులకు వైద్యశిబిరం

బిక్కవోలు: బిక్కవోలు ఇంగ్లిషు మీడియం ప్రాథమిక పా ఠశాలలో ఆది వారం ఉద్యోగులకు మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు యూటీఎఫ్, ఎస్టీయూ నేతలు యు అంజనీకుమార్, వి.భామిరెడ్డి తెలి పారు.



వివిధ ఆకృతుల్లో ఆది దేవుడు



లక్ష్మీవారపుపేటలో పప్పు ధాన్యాలతో ఏర్పాటు చేసిన గణపతి

రాజమహేంద్రవరం సిటీ: ఆది దేవుడు మహాగణపతి వివిధ రకాల అలంకరణల్లో, ఆకృతుల్లో కొలువు తీరారు. రాజమహేంద్రవరంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం వేకువజామునుంచే గోదావరి బండ్ రోడ్‌లోని సిద్ధి వినాయక ఆలయం, గణేష్‌చౌక్ ఆలయంతోపాటు నగరంలోని వివిధ కూడళ్లలో ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పెద్దఎత్తున భక్తజనం ఆయా ఆలయాల్లోని మహాగణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అతి సూక్ష్మ గణపతి నుంచి 15అడుగుల విగ్రహాలవరకు రాజమహేంద్రవరంలో వివిధ ప్రాంతాల్లో కొలువు తీరాయి. భక్తులు వారి ఇళ్లలో గణపతి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించుకుని విద్యార్థుల పుస్తకాలు, పెన్నులు, వివిధ వృత్తులకు సంబంధించి అక్కౌంట్ బుక్‌లను పూజలో ఉంచి వినాయకచవితిని నిర్వహించారు.

నగరంలో ఘనంగా గణపతి ఉత్సవాలు

● ప్రత్యేక అలంకరణల్లో కొలువు తీరిన గణనాధులు

రాజమహేంద్రవరంలో ప్రతిఏడాది మాదిరిగానే ఈ గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక అలంకరణల్లో గణనాధులు కొలువు తీరారు. దేవీచౌక్‌లో నెమలి ఫించాలతో గణపతిని ప్రతిష్ఠించారు. లక్ష్మీవారపుపేటలో 21వేల ముత్యాలతో ఒక గణపతిని, 14 కిలోల పప్పు ధాన్యాల



లక్ష్మీవారపుపేటలో ముత్యాలతో...



పాత కూరగాయల మార్కెట్‌లో గోగునారతో...



పుష్కరాలరేవు వెలుపల కలశాలతో ఏర్పాటు చేసిన గణపతి



గుండువారి వీధిలో ఏర్పాటు చేసిన శివపార్వతుల విగ్రహాలు

మరొక గణపతిని ప్రతిష్ఠించారు. పాత కూరగాయల మార్కెట్‌లో 380 కిలోల గోగునారతో గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కంబాలచెరువు సెంటర్‌లో 13 కిలోల స్టీల్ గణపతిని ప్రతిష్ఠించారు. పుష్కరాలరేవులో కలశాలతో మహా గణపతిని ఏర్పాటు చేశారు. గుండువారిలో శివపార్వతులతో కూడా మహా గణపతిని, టీనగర్‌లో ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ ఆధ్వర్యంలో మహాగణపతిని, రివర్‌బేలో అతి సూక్ష్మగణపతిని, టౌన్ హాల్ వద్ద లాల్ బాగ్ గణపతిని, కేవీఆర్‌స్వామిరోడ్, ఆర్యాపురంల్లో, జాంపేట, రామచంద్రరావుపేట, పేపర్ మిల్లు రోడ్, కంబాలచెరువు, కోరుకొండ రోడ్, ఏవీఏ రోడ్, జెఎన్ రోడ్, స్టేడియం రోడ్, తాడితోట, ఆర్టీసీ కాంప్లెక్స్‌రోడ్, ఇన్నీస్‌పేట, రైల్వే స్టేషన్ రోడ్, ఐదు బళ్ల మార్కెట్ ఆల్కాట్ గార్డెన్స్ తదితర ప్రాంతాల్లో గణపతులు వివిధ రకాల ఆకృతుల్లో కనుల పండువగా కొలువుతీరారు.

మన్నించు మదర్..



పార్కులో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు

లోపల పిచ్చి మొక్కలు, బయట దుర్గంధం

నగరంలో చిరంజీవి పార్కు దుస్థితి

జయంతి రోజూ అదే పరిస్థితి

దేవీచౌక్(రాజమహేంద్రవరం): రోగుల దగ్గరికి వెళ్లాలంటేనే మనకి రోగం అంటుకుంటుదేమో అని భయపడతాం. అలాంటిది తన దేశం కాదు.. తన భాషా కాదు.. సరైన వైద్యసౌకర్యాలు లేక, ఆ వ్యాధి పేరు చెబితేనే వైద్యులు సైతం ఒకింత దూరంగా ఉండే ఆ రోజుల్లో.. కుష్ఠు వ్యాధిగ్రస్తులకు తన స్వహస్తాలతో సపర్యలు చేసిన అమృతమూర్తి, మానవాళి అంతా అమ్మగా ఆరాధించే మదర్‌థెరిసా. సేవను పోతపోస్తే ఆ రూపమే మదర్. అంతటి మహోన్నత కరుణామూర్తి విషయంలో కూడా బాధ్యతాయుతమైన పట్టింపు కొంత కనుమరుగు కావడం పలువురికి ఆవేదన కలిగిస్తోంది.

రాజమహేంద్రవరంలోని కంబాలచెరువు పార్కు సమీపంలో చిరంజీవి పార్కు అనే పేరుతో త్రిభుజాకార పార్కు ఉంది. దీనిలోని మదర్‌థెరిస్సా విగ్రహాన్ని 2003, జూలై 13న చిరంజీవి ఆవిష్కరించారు. ఆ తర్వాత దీనిలో మొక్కలను వేసి మదర్ విగ్రహానికి ఆచ్ఛాదనగా రేకులకప్పు వేశారు. అటుపై పార్కు నిర్వహణ గాలికి వదిలేశారు. పార్కులోని పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. ఆచ్ఛాదనగా ఏర్పాటు చేసిన రేకులు చెల్లాచెదురైపోయాయి. కనీసం మదర్‌థెరిస్సా జయంతి నాడైనా పార్కును కొంత శుభ్రపరిచి, రేకులు సరిచేయకపోవడం విస్మయానికి గురుచేస్తోంది. ఈ పార్కు ఎక్కడో సందులోనో, మూలల్లోనో, అంతగా కనిపించని ప్రాంతంలోనో లేదు. నగరం నడి బొడ్డున ప్రాధాన్యం కలిగిన ప్రదేశంలో రోజూ నాయకులు, అధికారులు తిరగే చోట ఉంది. అయినా సరే సరైన నిర్వహణ కొరవడింది. మదర్ పుట్టినరోజు పూట ఒక దండను వేసి కానిచ్చేశారని అక్కడి వారంటున్నారు.

● చుట్టూ దుర్గంధమే...

పార్కులోపల పరిస్థితి అలా ఉంటే.. వెలుపల పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఎదుట వైపు అటూ ఇటూ నూడిల్స్, బిర్యానీ, టిఫిన్ బండ్లతో నిండిపోయింది. వెనుక మరుగుదొడ్లు కట్టారు. ఆ పక్కనే చెత్త డంపర్ బిన్ ఉంటుంది. ఇక పార్కును ఆనుకుని ఉన్న కొంత ప్రదేశాన్ని బహిరంగ మూత్ర విసర్జనకు వినియోగిస్తున్నారు. దీంతో పార్కు చుట్టూ కంపు కామన్‌గా మారింది. పట్టించుకునే వారు లేకపోవడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మదర్‌థెరిస్సా జయంతి రోజు కూడా అలాగే వదిలేసిన తీరుపై ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు.

గణపతి నిమజ్జనానికి పకడ్బంధీ చర్యలు

పెండింగ్ కేసులకు సత్వర పరిష్కారం.. క్రైమ్ రివ్యూలో ఎస్పీ రాజకుమారి



క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎస్పీ రాజకుమారి

రాజమహేంద్రవరం సిటీ: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్న పోలీస్ యంత్రాంగం గణపతి నిమజ్జనంపై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఎస్పీ రాజకుమారి అన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 6 నెలలకు సంబంధించిన అర్బన్ జిల్లా క్రైమ్ రివ్యూ సమావేశాన్ని ఎస్పీ నిర్వహించారు. తొలుతగా సబ్ కలెక్టర్ విజయరామరాజుతో కలిసి గణపతి నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఆరు నెలల్లో నమోదైన కేసుల వివరాలపై ఆరా తీశారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, ఇళ్ల దోపిడీలు, నగరంలో జరుగుతున్న నేరాలు తదితర వాటిపై చర్చించారు. పోలీసులు అర్బన్ జిల్లాపై ప్రత్యేక నిఘాపెట్టి నేరాలను నియంత్రించాలని సూచించారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఉత్సవాల నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేసుకుని దాని అనుగుణంగా ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం ఏఆర్ ట్రైనింగ్ కానిస్టేబుల్స్‌కి సంబంధించి మేన్యూవల్‌ను ఆవిష్కరించారు. అనంతరం అర్బన్ జిల్లాలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన కానిస్టేబుల్స్‌కు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. సమావేశంలో ఏఎస్పీ రజనీకాంతరెడ్డి, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్‌కిషోర్, రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దిరాజు, ఎంవీఐ సాయినాథ్, పీపీఆర్ శ్రీనివాసరావు, ఏపీపీలు పి.శేషయ్య, ఎం.మల్లేశ్వరరావు, సీహెచ్ సుబ్బలక్ష్మి, పి.రఘువీర్, వి.శ్రీరాములు, సీహెచ్ పద్మావతి, బి.శిరీష, ఈ.శ్రీవిద్య పాల్గొన్నారు.

రూ.2.50లక్షల ఆభరణాలు చాకచక్యంగా రికవరీ

వేగంగా స్పందించిన జీఆర్‌పీ పోలీసులు

గంటల వ్యవధిలో బాధితురాలికి పర్స్ అప్పగింత

దేవీచౌక్(రాజమహేంద్రవరం): రైలు ప్రయాణికురాలు ఆదమరుపుగా పోగొట్టుకున్న ఆభరణాలను గంటల వ్యవధిలోనే బాధితురాలికి అప్పగించిన సంఘటన రాజమహేంద్రవరంలో చోటుచేసుకుంది. నగరానికి చెందిన ఉప్పలపాటి బాలా త్రిపుర సుందరి నాందేడ్ ఎక్స్‌ప్రెస్‌లోని ఏసీ బీ1 కోచ్‌లో సికింద్రాబాద్‌లో శనివారం బయలుదేరారు. భద్రతాపరంగా అప్రమత్తతలో భాగంగా తన వద్ద గల దాదాపు రూ.2.50లక్షల విలువచేసే బంగారు ఆభరణాలు, పాన్, బ్యాంక్ కార్డులు చిన్నపాటి హ్యాండ్ పర్స్ వంటి దానిలో ఉంచి పిల్లో (తలగడ) కవర్లో పెట్టారు. ఆపై దిగే స్టేషన్ వచ్చిందన్న హడావుడిలో పర్స్ మరచిపోయి రైలు దిగిపోయారు. తర్వాత పర్స్ లేకపోవడం గమనించిన ఆమె రైల్వేస్టేషన్‌లో ప్రభుత్వ రైల్వే పోలీసులకు(జీఆర్‌పీ) ఫిర్యాదు చేసింది. వేగంగా స్పందించిన జీఆర్‌పీ సీఐ టి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలోని ఎస్సై మావుళ్లు, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, వల్లీ, వీరబాబులు విశాఖపట్నం జీఆర్‌పీ పోలీసులను అప్రమత్తం చేసి పోగొట్టుకున్న పర్స్‌ను గుర్తించారు. దాన్ని రాజమహేంద్రవరం తీసుకువచ్చి బాధితురాలికి అందజేశారు. గంటల వ్యవధిలోనే చాకచక్యంగా ఆభరణాల పర్స్‌ను రికవరీ చేసి అప్పగించిన పోలీసులకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపింది. ప్రయాణికులు తమ ఆభరణాలు, లగేజీ, పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఆదమరపు కూడదని సీఐ శ్రీనివాసరావు సూచించారు.





ఆభరణాల పర్స్‌ను అందజేస్తున్న జీఆర్‌పీ ఎస్సై మావుళ్లు

'స్వచ్ఛ పాలిటిక్స్123' ఆధ్వర్యంలో ప్రచారం

కాకినాడ అర్బన్ (సామర్లకోట): స్వచ్ఛ సమాజం కోసం స్వచ్ఛ పాలిటిక్స్ అంటూ కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలలో ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా నిరభ్యంతరంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని స్వచ్ఛ పాలిటిక్స్ 123 స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శనివారం విస్తృత ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రజలకు అన్ని అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రశ్నించేందుకు మనం మంచి అభ్యర్థిని ఎన్నుకునేందుకు అయిదేళ్ల పాటు హక్కు కల్పించేదే మన ఓటు హక్కని, ప్రలోభాలకు గురికాకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు.

భద్రతా వలయంలో సీఎం పర్యటన

కాకినాడ క్రైం: మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నగర పర్యటనకు పటిష్టమైన భద్రత నిర్వహించారు. భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు రాజధాని అమరావతిలో పౌరసన్మానం కార్యక్రమం నిర్వహించడంతో ముఖ్యమంత్రి కాకినాడ నగరానికి రావడం కాస్త ఆలస్యమైంది. కాకినాడ పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లోఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు ప్రత్యేక హెలికాఫ్టర్‌లో చంద్రబాబు సాయంత్రం 4గంటలకు చేరుకున్నారు. అనంతరం చంద్రబాబు ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ బస్సు ఎక్కి కాసేపు సేద తీరారు. ఆ సమయంలో అప్పటికే ఆయన రాక కోసం హెలిప్యాడ్ వద్ద ఎదురుచూస్తున్నమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో చంద్రబాబు మాట్లాడారు. అనంతరం ప్రచార రథం ఎక్కి స్థానిక నాగమల్లితోట జంక్షన్, డీ మార్ట్ కూడలి, గొడారిగుంట, బాలాజీ చెరువు సెంటర్, తదితర ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారం సాగించారు. ముఖ్యమంత్రి వెంట ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఎంపీ తోట నరసింహం, రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కార్పొరేటర్లుగా పోటీ చేస్తున్న టీడీపీ అభ్యర్థులు ఉన్నారు.

ముఖ్యమంత్రి రాక కోసం ఎదురుచూస్తున్న నేతలు



జేఎన్టీయూకేలో జాతీయ స్థాయి వర్క్‌షాప్



జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జేఎన్టీయూకే రెక్టార్ ప్రభాకరరావు

జేఎన్టీయూకే: కాకినాడ జేఎన్టీయూ అలూమ్ని ఆడిటోరియంలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో అడ్వాన్సెస్ ఇన్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ అనే అంశంపై శనివారం జాతీయ వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు వర్శిటీ పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్‌సాయిబాబు తెలిపారు. ఈ వర్క్‌షాప్‌ను సీనియర్ ప్రొఫెసర్లు ప్రభాకరరావు, సత్యప్రసాద్ పదవీవిరమణ సందర్భంగా వారి గౌరవార్థం నిర్వహించామన్నారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వీవీ సుబ్బారావు, యుసీఈకే ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు తదితరులు పాల్గన్నారు. ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధకులు అధ్యాపకులు, నూతన పోకడలతో సాంకేతికతను ఉపయోగించి కొత్తపరిశోధనలకు నాంది పలకాలన్నారు. అనంతరం ఐఎస్టీ డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ వర్క్ షాప్‌లలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా వారిలో విషయపరిజ్ఞానం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ప్రోగ్రాం డైరెక్టర్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

పీస్ సేవాసంఘం ఆధ్వర్యంలో మదర్‌థెరిసా జయంతి



థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ దుర్గేష్

తూరంగి(ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్‌మండలం తూరంగిలోని పీస్ సేవాసంఘం ఆధ్వ ర్యంలో మదర్‌థెరిసా జయంతి సందర్భంగా సం ఘ చైర్మన్, డైరెక్టర్ మండవదైవసమాధానం అధ్య క్షతన నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 500 మంది పేదలకు ఉచితంగా దుస్తుల పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కందులదుర్గేష్, మాజీ ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, రౌతు సూర్యప్రకాశరావు, మోర్త ఉదయభాస్కరసూర్యనారాయణమూర్తి, బలగం ప్రసన్నకుమార్, డాక్టర్ కు మార్, ఫణేశ్వరరావు, అజయ్‌కుమార్, కె.శ్రీరామమూర్తి, రాజేష్ దత్తాత్రేయ్ పాటిల్, సహదేవుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్ళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ కందులదుర్గేష్ మాట్లాడుతూ పీస్ సేవాసంఘం ద్వారా పేదలకు సహాయపడుతున్న పాస్టర్ దైవసమాదానం అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని మద్యం షాపుల యాజమాన్యంపై కేసులు

నాగమల్లితోటజంక్షన్: కాకినాడ సౌత్ స్టేషన్ పరిధిలో ఆగస్టులో నిబంధనలు పాటించని రాయల్ వైన్స్, నానివైన్స్, మానస వైన్స్ మద్యం షాపులపై దాడులు చేసి నాలుగు కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ ఎస్‌హెచ్‌వో ఎవీ చలం శనివారం తెలిపారు. ఈ సందర్భంగా నిబంధనలు అతిక్రమించిన షాపులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. షాపుల యాజమాన్యం షాపుల షెడ్యూలు సమయం కంటే ముందుగా షాపులు తెరిచి వ్యాపారం చేస్తున్నందున కేసులు పెట్టి, అపరాధ రుసుమము విధించినట్లు తెలిపారు. అలాగే బెల్టుషాపులు నిర్వహిస్తున్న కొలగాని వీర వెంకట సత్యనారాయణ, ముద్రగళ్ళ వీరబాబు, కామన దుర్గారావు, కామాడి ఈశ్వరరావు, కర్రి నాగ సుబ్బారెడ్డి, షేక్ చిన్న ఫిరోజి అనే ఆరుగురిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. అలాగే 180 లీటర్ల 69మద్యం సీసాలు, స్కూటర్‌ను స్వాధీనం చేసుకున్నట్టు చెప్పారు. ఏటిమొగలో నాటు నారా అమ్ముతున్న కొప్పాడి సత్తిబాబు, కాటాడి కృపావతిల వద్ద 10లీటర్లు నాటుసారా స్వాధీనంచేసుకుని అరెస్టు చేశామన్నారు. అరెస్టు చేసిన ఎనిమిది మంది నిందితులను కాకినాడ ఎక్సైజ్ కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ వారికి రిమాండ్ విధించినట్లు తెలిపారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఆర్.సత్యనారాయణ, ఎక్సైజ్ సూపరింటిండెంట్ టాస్కఫోర్స్ ఎస్సై సీహెచ్ వెంకట్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్‌కు హార్డికర్ విశేష సేవలు

● కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ

కార్పొరేషన్: కాంగ్రెస్ సేవాదళ్‌కు హార్డికర్ విశేష సేవలు అందించారని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ పేర్కొన్నారు. కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకుడు నారాయణ సుబ్బారావు హార్డికర్ 42వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం స్థానిక డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గోలి రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు నానా.జీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ విభాగం ఎంతో కీలకమైందన్నారు. మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ హార్డికర్ కాంగ్రెస్ సేవాదళ్‌కు చేసిన సేవలను కొనియాడారు. హార్డికర్ ఆధ్వర్యంలోకాకినాడలో జరిగిన సేవాదళ్ సమావేశం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్‌సెల్ చైర్మన్ సుందర రామశర్మ, రాష్ట్రబీసీ సెల్ చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, పీసీసీ అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్, రాజమండ్రి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్‌వీ శ్రీనివాస్, పీసీసీ ప్రధాన కార్యదర్శి మార్టిన్‌లూధర్, పీసీసీ సంయుక్త కార్యదర్శి అబ్దుల్లా షరీఫ్, నలబాటి శ్యామ్, ఆకుల భాగ్యలక్ష్మి, పి.సుబ్బారెడ్డి, ఆకుల రమణ తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న డీసీసీ అధ్యక్షుడు నానాజీ

గుర్తు తెలియని వృద్ధురాలి మృతి



గుర్తు తెలియని వృద్ధురాలి మృత దేహం

కాకినాడ క్రైం: అనారోగ్యం పాలై అపస్మారక స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలిని జీఆర్‌పీ పోలీసులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. ఈ మేరకు టౌన్ జీఆర్‌పీ హెచ్‌సీ గోవిందరావు వివరాలు తెలిపారు. కాకినాడ పోర్టు యార్డ్‌కు వచ్చిన ఓ రైల్లోని భోగీలను ఈ నెల 24న పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేస్తుండగా సుమారు 60ఏళ్ల వృద్ధురాలు అపస్మారక స్థితిలో ఉండడాన్ని గమనించారు. అనంతరం జీఆర్‌పీ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హెచ్‌సీ గోవిందరావు సంఘటనాస్థలానికి చేరుకుని 108 వాహనంలో ఆమెను జీజీహెచ్‌కు తరలించారు. అనంతరం ఆమె చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. బంధువులు గుర్తించేందుకు గాను మృతదేహాన్ని జీజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు. మృతురాలి ఆచూకీ కోసం 83285 80990 ఫోన్‌నెంబర్లో సంప్రదించాలని హెచ్‌సీ గోవిందరావు కోరారు.

ఘనంగా వినాయకుడికి పూజలు

ప్రతాప్‌నగర్(రమణయ్యపేట): కాకినాడ కార్పొరేషన్ 2వ డివిజన్ వైసీపీ అభ్యర్థి సంగిశెట్టి జాహ్నవి భర్త అశోక్‌తో కలిసి వినాయక చవితి సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా మంచి మెజార్టీతో విజయం చేకూర్చాలని ఆమె పూజలు చేయించారు. 1, 2 3, 49, 50 వార్డుల్లో టీడీపీ, కాంగ్రెస్, వైసీపీలకు చెందిన కార్పొరేటర్ అభ్యర్థులు తమతమ విజయం కోరుతూ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



పూజలు చేస్తున్న కార్పొరేటర్ అభ్యర్థి జాహ్నవి దంపతులు

ముఖ్య నాయకుల రాకతో ఇబ్బందులు

కాకినాడ అర్బన్(సామర్లకోట): కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో శనివారం టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటు అధికార పార్టీకి మిత్ర పక్షమైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర దిగ్గజాలు ఒక్కసారిగా కాకినాడకు తరలిరావడంతో జన జీవనానికి అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో అందులో మంత్రులతో పాటు ఆయా సామాజిక వర్గాలకు చెందిన రాష్ట్ర ప్రముఖులు సైతం కాకినాడలోనే మొహరించి ఉండగా శనివారం మధ్యాహ్నానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేరుకోవడంతో రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్‌లు సైతం అందరూ కాకినాడ బాట పట్టారు. ఇదే రీతిలో ప్రతిపక్షానికి చెందిన వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, సినీ నటి రోజాలు శనివారంనాటికి చేరుకోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ద్వితీయ శ్రేణి నాయకులు పెద్ద సంఖ్యలో నగరానికి చేరుకున్నారు. మరో పక్క కాంగ్రెస్ పార్టీ నుంచి పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తదితర పార్టీ శ్రేణులు చేరుకున్నారు. అలాగే బీజేపీ తరుపున ఆ పార్టీ నేతలు ఇప్పటికే కాకినాడలో మకాం వేశారు. స్థానిక నాయకుల ప్రచార హోరుతో విసుగెత్తిఉన్న ప్రజలు శనివారం అన్ని పార్టీల దిగ్గజాలు కాకినాడకు చేరడం వాహనాల హారన్లు, కాన్వాయిల వరుసల జోరుతో దాదాపు ఏ రోడ్డు చూసినా ట్రాఫిక్ స్తంభించింది. దీంతో నగర ప్రజలు పలు ఇబ్బందులు పడ్డారు.

నోట్ల కోసం ఓటర్ల వెంపర్లాట

జగన్నాథపురం (పోర్టు సిటీ): ఎన్నికల్లో ఓటర్లకు చాప కిందనీరులా సొమ్ములు పంపిణీ అవుతుండడంతో పలు చోట్ల ఓటర్లజాబితాల్లో పేర్లు గల్లంతైనవారు విలవిల్లాడుతున్నారు. వారివద్దఉన్న ఓటరు, ఆధార్ కార్డులు చేతపట్టి అభ్యర్థుల ఇళ్ళచుట్టూ తిరుగుతున్నారు. ఓటు మాటున వారు పడుతున్న ఆతృత అంతా ఈ దఫా తమకు రావలసిన నోటుపైనే ఉండడం గమనార్హం. కాకినాడ ఎన్నికల వేళ ఇలాంటి సంఘటనలు దాదాపు అన్ని డివిజన్లలోనూ చోటు చేసుకుంటున్నాయి. ఒకవేళ ప్రక్క డివిజన్‌లో ఓటుంటే సరే సరి లేదంటే స్థానిక నాయకులపై శాపనార్థాలతో విరుచుకు పడుతున్నారు. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు, నాయకుల వారికి సర్ధిచెప్పలేక తలలు పట్టుకుంటున్నారు.



కోరమండల్ కర్మాగారంలో గణపతి పూజ చేస్తున్న యూనిట్ సభ్యులు



వెండి మకరతోరణాన్ని అందజేస్తున్న వైభవ్ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్రబాబు

ఘనంగా గణపతి ఉత్సవాలు

కోరమండల్ కర్మాగారంలో ..

నాగమల్లితోట జంక్షన్: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని కోరమండల్ కర్మాగారంలో యూనిట్ హెడ్ జ్ఞాన సుందరం పూజా కార్యక్రమాలతో మొదలుపెట్టారు. తొమ్మిది రోజులు నిర్వహించే గణపతి నవరాత్రుల ఉత్సవాలలో అందరూ భక్తిశ్రద్ధలతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ హెడ్ పద్మనాభం, హెచ్‌ఆర్ మేనేజర్ పీఎస్ఎన్‌మూర్తి, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి ఆలయానికి

వెండిమకర తోరణం

నాగమల్లితోట జంక్షన్: దేవాలయం వీధిలోని లక్ష్మీగణపతి ఆలయానికి వైభవ్ జ్యూయలర్స్ కాకినాడ శాఖ వినాయక చవితి సందర్భంగా వెండి మకర తోరణాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులకు బ్రాంచ్ మేనేజర్ బి.రాజేంద్ర బాబు అందజేశారు. 1.200గ్రాముల వెండిని మరక తోరణానికి అధిక నాణ్యత గల 92.5 స్టెర్లింగ్ సిల్వర్‌తో చెన్నైలోని హ్యాండీక్రాఫ్ట్ నిపుణులతో తయారు చేయించినట్లు తెలిపారు. ఇటీవల జిల్లాలోని 60ప్రభుత్వ పాఠశాలలకు సుమారు రూ.15లక్షల విలువ గల నోట్‌పుస్తకాలు, తదితర వస్తువులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైభవ్ జ్యూయలర్స్ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నిస్వార్థ నాయకులకే సీట్లు

● కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ



కొత్తపేట మసీద్ వద్ద ప్రచారం నిర్వహిస్తున్న నానాజీ

కార్పొరేషన్: ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన అభ్యర్థులకే టిక్కెట్లు ఇచ్చామని, కాంగ్రెస్ అభ్యర్థులను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ ఓటర్లను కోరారు. 32వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా శనివారం కొత్తపేట మసీదు, తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ హాయంలోనే నగరం అభివృద్ధి జరిగిందన్నారు. ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ హాయంలో అనేక పథకాలు ప్రవేశపెట్టారని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పీసీసీ అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు గిడుగు రుద్రరాజు, మార్టిన్‌లూథర్, నాయకులు ఎన్‌వీ శ్రీనివాస్, తూము కృష్ణచైతన్య, మచ్చా అప్పాజి, శిరంగు శ్రీనివాస్, రోకళ్ల సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

40వ డివిజన్‌లో ప్రచారం

కాకినాడ అర్బన్ (సామర్లకోట): సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, పట్టణాల నుంచి అన్ని పార్టీలకు చెందిన నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారు. శనివారం 40వ డివిజన్‌లో రామారావుపేట వెటర్నరీ కార్యాలయం రోడ్‌లో టీడీపీ ప్రచారంలో సామర్లకోట పట్టణ, మండల నాయకులు సైకిల్ తొక్కుతూ ప్రచారం చేశారు.

ఇండిపెండెంట్‌లతో గండి

కార్పొరేషన్: నగరపాలక సంస్థ ఎన్నికలలో భాగంగా పలుడివిజన్లలో బరిలోఉన్న ఇండిపెండెంట్‌ల వల్ల పార్టీ అభ్యర్థుల విజయానికి గండి పడనుంది. రెండు రోజుల్లో ప్రచారం ముగియనున్నందున ఆయా పార్టీల నేతలు ఇండిపెండెంట్‌లుగా ఉన్న రెబల్ అభ్యర్థులను బుజ్జగించే పనిలో పడ్డారు. 8, 9, 28, 29, 35, 35, 39, 47వ డివిజన్లలో ఇండిపెండెంట్‌ల ప్రచారం సాగుతోంది.

28వ డివిజన్‌లో ప్రచారం

కార్పొరేషన్: 28వ డివిజన్ టీడీపీ అభ్యర్థి సుంకర పావనికి మద్దతుగా శనివారం రామచంద్రపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ప్రచారం నిర్వహించారు. రంగయ్యానాయుడు వీధి, సూర్యనారాయణపురం, నెల్లి అప్పన్న సెంటర్‌లో ప్రసంగం సాగించారు. ఈ కార్యక్రమంలో సిటీ టీడీపీ అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

సీఎం పర్యటనలో అగ్రిగోల్డ్ బాధితుల ప్రదర్శన



చంద్రబాబుకు ప్రకార్డులు చూపిస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

నాగమల్లితోట జంక్షన్: అగ్రిగోల్డ్ యాజమాన్యం తమకు చూపిన ప్రయోజనాలకు ఆశపడి లక్షల్లో డిపాజిట్లు చేశామని, అసలు ఇవ్వకుండా యాజమాన్యం బోర్డు తిప్పేసిందని, తమకు న్యాయం చేయాలని శనివారం నగరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు నాయుడు ఎదుట కొందరు ప్లకార్డులు ప్రదర్శించారు. ఆయన పర్యటన స్థానిక నాగమల్లితోట జంక్షన్ వద్ద ప్రచార రథంతో ప్రారంభమైంది. చంద్రబాబు అక్కడకు వస్తున్నారని తెలుసుకున్న బాధితులు తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అక్కడ నుంచి ప్రచార రథం గొడారిగుంట డీ మార్ట్‌కి చేరుకుంది. అక్కడ సీఎం మాట్లాడుతూ ఎంతో ఖరీదైన ఈ ప్రాంత భూములను స్థానిక వైసీపీ నాయకులు కబ్జా చేశారని, అది వాస్తవం కాదా అన్ని ప్రశ్నించారు. తన ప్రసంగంలో క్రికెట్ గురించి ప్రస్తావిస్తూ క్రికెట్ ఆడితే మానసిక ఉల్లాసం, శరీర దృఢత్వం, ఉత్తేజం ఉంటుందన్నారు. కాని ఆట పేరుతో ఇక్కడ వైసీపీ నాయకులు బుకీలను రంగంలోకి దించుతున్నారని సభకు వచ్చిన యువతను ఉద్దేశించి మాట్లాడారు.

రోడ్లు తుడుస్తూ నిరసన



రోడ్లు తుడుస్తూ నిరసన తెలుపుతున్న దృశ్యం

కాకినాడ సిటీ: కాకినాడ నగర పాలక సంస్థకు జరిగే ఎన్నికల్లో వైసీపీని తుడిచేయాలని మాలమహానాడు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు ధనరాశి శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో కాకినాడ రేచర్లపేటలో శనివారం పలువురు నాయకులతో చీపుర్లను చేతపట్టి రోడ్లు తుడిచారు. ధనరాశి మాట్లాడుతూ ఆర్థిక నేరగాడు, ఉన్మాదిగా వ్యవహరిస్తున్న జగన్‌వైఖరి ప్రజలను భయపెడుతోందని విమర్శించారు. వైసీపీ పదవులు కేటాయింపుల్లో జగన్ ఒక పదవిని కూడా దళితులకు కేటాయించలేదని విమర్శించారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు అచ్చారావు, చక్రవర్తి, బాబా, దాసరి నాగేశ్వరవరావు, గొల్లపల్లి గోపి, నాగరాజు, చంటి పాల్గొన్నారు.

అనుచరుల లెక్కలు

సామర్లకోట(కాకినాడ అర్బన్): ఎన్నికల ప్రచారంలో ఎంత మంది పాల్గొన్నారు. ఎంత మందికి సదుపాయాలు కలుగుచేయాలని అనే అంశంపై ఆయా పార్టీల తరుపున పోటీలో ఉన్న కార్పొరేట్ అభ్యర్థుల ముఖ్య అనుచరులు దృష్టి కనబరుస్తున్నారు. ప్రచార సమయంలో వారికి శీతలపానీయాలు నుంచి పలావు, భోజనాలు, మద్యం, డబ్బుల పంపిణీ సక్రమంగా సద్వినియోగం అవ్వాలంటే ఆయా పార్టీ అభ్యర్థుల అనుచరులదే కీలకంగా ఉన్నారు. పలావు భోజనాల కిట్‌లతో పాటు మద్యం పంపిణీ చేసే కూపన్‌లు ముద్రించి అందిస్తుండడం గమనార్హం. ఆ కూపన్‌లకు సరిపడా మందు బాటిళ్ళను సరపరా చేస్తున్న మద్యం పంపిణీ దారులు పార్టీ అభ్యర్థుల నుంచి ఏ రోజుకోరోజు చెల్లింపులు జరుగుతున్నాయి. ఇటువంటి ప్రచార ఖర్చులు పారదర్శకంగా అమలు చేయుడానికి నమ్మకమైన సహచరులను మాత్రమే వినియోగిస్తుండడం విశేషం. వాళ్ళు తిరిగి కాకి లెక్కల చిట్టా రూపొందించి రోజువారీ ఖర్చు నామమాత్రంగా ఎన్నికలు న్యాయపరిశీలకులకు అందజేస్తున్నారు. దీంతో అభ్యర్థులు డివిజన్లలలో చేస్తున్న ప్రచారం రోజురోజుకు పెరుగుతున్నా నామమాత్రంగా ఖర్చును మాత్రమే చూపుతున్నారు. ఈ ప్రచార ఖర్చులపై ఎన్నికల కమిషన్ అధికారులు ఆదేశాల నిఘా కెమెరాలను ఏర్పాటు చేసినప్పటికీ ప్రచార వ్యయంపై స్పష్టత కనబర్చకపోవడం విచారకరమని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

చివరి దశలో ఇన్‌చార్జ్‌ల హల్‌చల్


● సమావేశాలు, సమీక్షలతో కుస్తీలు

జగన్నాథపురం(పోర్టుసిటీ): కాకినాడ నగర పాలక ఎన్నికల ప్రచార గడువు దగ్గరపడుతుండడంతో డివిజన్లలో ఆయా పార్టీల ఇన్‌చార్జ్‌ల హల్‌చల్ చేస్తున్నారు. ఒక్కరోజే ప్రచారానికి సమయం ఉండడంతో వారి ప్రచారాలతో పాటూ వ్యూహ ప్రతివ్యూహాలు, సమీక్షల్లో శనివారం మునిగితేలారు. డివిజన్ పరిధిలో వారికి అప్పగించిన విధులను అధినేతల నుంచి మాట రాకుండా విజయావకాశాలపై దృష్టి సారిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ఫలితాలు రెఫరెండంగా మారడంతో టీడీపీ, వైసీపీ నేతలు తమ బలాన్ని నిరూపించుకునేందుకు అన్నివిధాలా కృషిచేస్తున్నారు. పరిసర ఎమ్మెల్యేలతో పాటూ ఇతర జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేల్ని డివిజన్లవారీగా ఇన్ చార్జ్‌లుగా నియమించడంతో వారు స్థానికంగా మకాం వేసి తమ అనుచరగణంతో జల్లెడ పడుతున్నారు. కాకినాడలో టీడీపీ అధినేత చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్‌ల పర్యటనలు ఉన్నప్పటికీ వార్డుల్లో ఎవరి ప్రయత్నాల్లో వారు ముందుకు సాగుతున్నారు. కులాల వారీగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులూ ఎన్నికల ప్రచారాన్ని వేడెక్కిస్తున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు జననీరాజనం

● హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

ప్రతాప్‌నగర్(రమణయ్యపేట): కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం నిమిత్తం శనివారం కాకినాడ వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజలు నీరాజనం పలికారు. ఆయన సాయంత్రం 4గంటలకు ప్రత్యేక వాహనంలో నాగమల్లితోట జంక్షన్ చేరుకున్నారు. ఆయనకు మహిళలు, తెలుగుతమ్ముళ్ళు ఘనంగా స్వాగతం పలికారు. రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, సత్తిబాబు రూరల్ నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చంద్రబాబుకు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్పొరేషన్‌లో తెలుగుదేశం, బీజేపీ నుంచి పోటీ చేస్తున్న వారికి ఓట్లేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అదే విధంగా 1, 2, 3, 4డివిజన్లలలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం కార్పొరేటర్లయిన పేరాబత్తుల లోవబాబు, కేబీఎస్ సత్తిబాబు, గుత్తుల అచ్చియమ్మ, తోట నాగలక్ష్మిల పేర్లను చదివి, సైకిల్, కమలం గుర్తులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో హోం మంత్రి రాజప్ప, ఆర్థిక మంత్రులు యనమల రామకృష్ణుడు, కళావెంకట్రావు, నారాయణ, ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యేలు గోరంట్లబుచ్చియ్య చౌదరి, పెందుర్తి వెంకటేష్, గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చంద్రబాబు రాకకోసం ఎదురుచూస్తున్న 47,49,50 డివిజన్ల టీడీపీ కార్పొరేటర్లు, ఎమ్మెల్యే అనంతలక్ష్మి

● సినిమా గైడ్

ఆనంద్	లై
అంజని	నక్షత్రం
గీత్	టాయ్‌లెట్ (హిందీ)
సంగీత్	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్1	ఫిదా
దేవీస్క్రీన్2	నేనే రాజు నేనే మంత్రి
దేవీస్క్రీన్3	జబ్ హేరీ మెట్ సీజల్ (హిందీ)
శ్రీప్రియ	జయ జానకి నాయక
పద్మప్రియ	నేనే రాజు నేనే మంత్రి
సీ1	జయ జానకి నాయక
సీ2	జయ జానకి నాయక
మయూరి	లై
సత్యగౌరి	నిన్ను కోరి
తిరుమల	నేనే రాజు నేనే మంత్రి
వీర్‌కమల్	లై
లక్ష్మి	లై

వివాహిత మృతదేహం లభ్యం

యానాం : స్థానిక వంకాయల వారి వీధికి చెందిన బి.వీరవెంకట లక్ష్మణ్ భార్య బి.సత్యదుర్గ మల్లేశ్వరి అదృశ్యమై శవమై తేలినట్టు ఎస్‌ఐ కట్టా సుబ్బరాజు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం మానసిక దివ్యాంగుల పాఠశాలలో పేరా టీచర్‌గా పనిచేస్తున్న మల్లేశ్వరి కుటుంబ కలహాల నేపథ్యంలో సోమవారం అదృశ్యమైంది. శనివారం ఉదయం దరియాలతిప్ప ఐలాండ్ భూముల వద్ద మృతదేహం లభ్యమైనట్టు ఎస్‌ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించనున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.





గురజనాపల్లిలో గరిక గడ్డితో అలంకరించిన వినాయకుడు, నడకుదురులో కొలువుదీరిన వినాయకుడు, కరపలో కొలువుదీరిన వినాయకుడు

అంబరాన్నంటిన వినాయక చవితి వేడుకలు

కరప మండలంలోని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ ప్రధాన వీధుల్లో కమిటీ సభ్యులు పందిర్లు వేసి బాణసంచా కాల్పులు, ప్రత్యేక పూజలతో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించారు. వివిధ రూపాల్లో గణనాథుడు భక్తులకు దర్శనమివ్వగా పిల్లలు, పెద్దలు, మహిళలు భక్తితో స్వామివారికి పూజాధికాలు నిర్వహించారు. ఉండ్రాళ్లను నైవేద్యంగా సమర్పించారు. వేళంగి మార్కెట్ సెంటర్, నిత్యానందపురం సెంటర్‌లలో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. నడకుదురులో పంటకాలువపై రూ.2లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మండపంలో శివపార్వతుల సహిత వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు చేశారు. కరప గాజులవారి వీధిలో మరమరాలతో రూపొందించిన వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. స్థానిక కమ్మరశాల వద్ద పదమూడు అడుగుల భారీ విగ్రహం భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. గురజనాపల్లిలో గరికిగడ్డితో వినాయకుడిని అలంకరించి పూజాధికాలు నిర్వహించారు. మండలవ్యాప్తంగా సుమారు 250 వినాయక విగ్రహాలు పూజలు అందుకుంటున్నాయి. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా కరప పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు.



మదర్ థెరీస్సా జయంతి

కరప: మండలంలోని విజయరాయుడుపాలెంలో శనివారం మదర్ థెరీస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పీస్ సేవా సంఘం అధ్యక్షుడు యండా సమాధానం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా మదర్‌థెరీస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. పీస్ సేవాసంఘం సభ్యులు మాతా అప్పారావు, పింటపాటి జాషువామాస్టారు, యర్రంశెట్టి సత్యనారాయణ, కొరమాటి వెంకట్రావు, కనికెళ్ల అబ్బాయి, కాదా వెంకటేశ్వరరావు, మాతా అబ్బాయి, దోణం సుధీర్‌కుమార్, జైభీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

యానాం: యానాం శివారు కనకాలపేట జమ్ముబడవలో చోరీ పాల్పడిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఎస్‌ఐ కట్టా సుబ్బరాజు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం కనకాలపేటకు చెందిన పాత నిందితుడు విత్తనాల రాంబాబు శుక్రవారం మధ్యాహ్నం 11 గంటలకు జమ్ము బడవలోని పోలా వీరబాబు ఇంట్లో చైన్ దొంగిలిస్తూ పట్టుబడ్డాడు. కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించడంతో యానాం సబ్ జైల్‌కు తరలించారు.

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	లై
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	నేనే రాజు నేనే మంత్రి

పశువులకు గాలికుంటువ్యాధి
నివారణ టీకాలు



గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేస్తున్న పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ వెంకటేశ్వరరావు

కరప: ఎనిమిది లక్షల పశువులకు 24వ విడతగా గాలి కుంటువ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్టు పశుసంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.వెంకటేశ్వరరావు తెలిపారు. కరప పశువుల ఆసుపత్రిలో శనివారం ఆయన గాలికుంటువ్యాధి నివారణ టీకా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా ప్రకటించిందని, ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో ఈ వ్యాధిని నివారించడానికి ప్రభుత్వం నెలరోజులు శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. సెప్టెంబర్ 25వ తేదీ వరకు నిర్వహించే ఈ శిబిరాలను పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రం ప్రకటనతో పాలు, పాల ఉత్పత్తులు, మాంస ఉత్పత్తులకు విదేశాల్లో గిరాకీ పెరిగిందన్నారు. ఆన్‌లైన్ విధానంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు చేయిస్తున్నట్టు చెప్పారు. జిల్లాలో 560ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వచ్చే రెండు నెలల్లో పశుగ్రాస క్షేత్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం పలు పశువులకు ఆయన గాలికుంటు నిరోధక టీకాలు వేశారు. ఏడీ డాక్టర్ ఎస్.రూపకల, నడకుదురు, అరట్లకట్ట, వేళంగి పశువైద్యాధికారులు బి.శివప్రసాద్, బి.రంజిత్‌సింగ్, వి.ప్రియాంక, సిబ్బంది సీహెచ్.దుర్గాభవానీ, ఆర్‌వీవీ సత్యవతి, టి.కిశోర్, ఎం.మణికంఠ, అడపా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పలువురికి మధర్ థెరిస్సా అవార్డులు

యానాం : హెల్త్‌కేర్ ఇంటర్నేషనల్ సోషియో కల్చరల్ వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్ పీఎస్ తెలుగు యూనివర్శిటీలో అవార్డు ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. యానాంకు సంబంధించి ఈ అవార్డులకు పలువురిని ఎంపిక చేశారు. వీరిలో తుపాకుల ప్రసాదరావు, ప్రజాపన్నులశాఖ ఏఈ దారా సుబ్బరాజులు ఎంపికయ్యారు.



టి.ప్రసాదరావు

యానాం సమాచారం




లక్ష్మీగణపతి ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న మల్లాడి తదితరులు
రథంపై ఊరేగుతున్న పిళ్ళయార్‌స్వామి

ఘనంగా వినాయక చవితి వేడుకలు

యానాం: పిల్లారాయ వీధిలోని పిళ్ళయ్యార్ స్వామి (లక్ష్మీ గణపతి) ఆలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమా శంకర్ నేతృత్వంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, సతీమణి ఉదయలక్ష్మీ దంపతులు, ప్రాంతీయ పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరర్రావు దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్, ఉపాధ్యక్షుడు గంధం శంకర్రావు, కాదా వెంకటేశ్వరావు, ఆకుల నాగేశ్వరరావు, కొంకేపూడి గాంధీ పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం: యానాం: గణపతి నవరాత్రులు సందర్భంగా శుక్రవారం స్వామివారిని రథంపై ఊరేగించారు. యర్రా లక్ష్మణ రావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో స్వామివారిని యానాం పురవీధులలో ఊరేగించారు. శనివారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హంస వాహనంపై స్వామివారిని ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యర్రాలక్ష్మణరావు కుటుంబసభ్యులు, హంస వాహన కాపు ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమా శంకర్, ఉపాధ్యక్షుడు గంధం శంకర్రావు, కాదా వెంకటేశ్వరావు, ఆకుల నాగేశ్వరరావు, కొంకేపూడి గాంధీ, పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా ఆలయ పునర్నిర్మాణం



సమావేశంలో మాట్లాడుతున్న మల్లాడి

మంత్రి మల్లాడి కృష్ణారావు

యానాం : నియోజకవర్గంలో రెడ్డిరాజుల కాలం నాటి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం రాజకీయాలకతీతంగా జరుగుతుందని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు తెలిపారు. అన్ని వర్గాల నుంచి త్వరలో ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. శనివారం ఆలయాన్ని చెన్నై ప్రతినిధులు, ఆల య స్థపతిల బృందం సందర్శించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన బృందం మంత్రి మల్లాడితో కలిసి ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి మల్లాడి మాట్లాడారు. ఆలయ నిర్మాణానికి అన్ని రాజకీయ పార్టీలు, పూర్వపు ప్రతినిధులు, ఉత్సవదారులతో కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆలయాన్ని పునర్నిర్మించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. మెజారిటీ వర్గాల ప్రతినిధులు పునఃనిర్మాణాన్ని చేయాలని కోరడంతో పునఃనిర్మాణానికి తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మల్లాడి సత్తిబాబుకు మదర్ థెరిస్సా అవార్డు

యానాం: ఈ ఏడాది మధర్ థెరిస్సా నేషనల్ ఫెలోషిప్ అవార్డుకు దరియాలతిప్పకు చెందిన సామాజిక వేత్త మల్లాడి సత్యనారాయణ (సత్తిబాబు) ఎంపికయ్యారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో కమిటీ నిర్వాహకుల చేతుల మీదుగా ఆయన అవా ర్డును అందుకున్నారు ఆయనను పలువురు అభినందించారు.



అవార్డు అందుకుంటన్న మల్లాడి సత్యనారాయణ -



వెంకన్నకు వెండిగిన్నె బహూకరణ

ఆత్రేయపురం: ఆత్రేయపురం శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు స్వామివారికి విరాళాలను అందజేశారు. తాడిపూడి గ్రామానికి చెందిన వెత్సా సత్యనారాయణమూర్తి, అన్నపూర్ణ దంపతులు స్వామివారికి వెండిగిన్నె బహూకరించారు. ఆలయ నిర్వాహకులు దాతను అభినందించారు.

● మినీ ఇంటర్వ్యూ



ప్రభుత్వ పాఠశాలలో హాజరుశాతం పెంపు

పి.వరప్రసాదరావు, ఎంఈవో

● పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచేందుకు చర్యలు చేపడుతున్నారా?
ప్రభుత్వ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో హాజరుశాతం పెంపొందించాం. 1నుంచి 8వ తరగతి వరకు 3848మంది, 9నుంచి పదో తరగతివరకు 1179మంది, మొత్తం 5018మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యా భ్యాసం చేస్తున్నారు.

●హాజరు తగ్గిన పాఠశాలలను గుర్తించారా?
వాడపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ జరగలేదు. తాడిపూడి ప్రాథమిక పాఠశాలలో హాజరుశాతం తక్కువగా ఉంది. రెండు పాఠశాలలపై డీఈవోకు నివేదించాం.

●విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించారా?
13,800 పుస్తకాలు విద్యార్థులకు అందించాం. మరో 15వేల పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు అందించేందుకు చర్యలు చేపడుతున్నాం.

●విద్యార్థులకు యూనిఫాంలు అందించారా?
ప్రతి విద్యార్థికి రెండుజతల యూనిఫాంలు అందించేందుకు చర్యలు చేపట్టాం.





ముమ్మిడివరప్పాడులో వినాయకమండపం, ఆత్రేయపురంలో గణపతి నవరాత్రి వేడుకలు , ఆలమూరులో ఏర్పాటు చేసిన భారీ మట్టి ప్రతిమ

ఘనంగా గణపతి నవరాత్రులు

రావులపాలెం రూరల్: గణపతి నవరాత్రులు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారికి అష్టోత్తర సహస్రనామ పూజా కార్యక్రమాలు వైభవోపేతంగా జరిగాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

గణపతి నవరాత్రి పూజలు

ఆత్రేయపురం: వినాయక చవితి సందర్భంగా గ్రామాల్లో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. శనివారం రెండో రోజు వినాయకుని పందిళ్లలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లోని ముఖ్య కూడళ్ల వద్ద వినాయకుని ప్రతిష్ఠించి తొమ్మిదిరోజులు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

ఆకర్షిస్తున్న భారీ మట్టి ప్రతిమ

ఆలమూరు: ఈ ఏడాది ప్లాసర్‌పారీస్ ప్రతిమలకు స్వస్తి చెప్పి మట్టితో ప్రత్యేకంగా తయారు చేయించిన వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఆలమూరు మెయిన్‌రోడ్డు సమీపంలోని వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో జరుపుతున్నారు. ఆలమూరు మండలంలోని గ్రామాలలో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తులతో కళకళలాడుతున్న నవరాత్రి పందిళ్లు

కొత్త పేట: వినాయకచవితిని మండలంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా రెండోరోజు శనివారం ఉత్సవ పందిళ్లు భక్తులతో కళకళలాడాయి. స్థానిక కళానగర్‌లో ఏర్పాటుచేసిన సిద్ధివినాయక, మార్కెట్‌లో వ్యాపారులు ఏర్పాటుచేసిన మహాగణపతి, ఆర్యవైశ్యులు, పొట్టిశ్రీరాములు వీధిలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకులు, పాతరామాలయం వీధిలో ఏర్పాటుచేసిన లక్ష్మీగణపతి, సంతోష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సిద్ధివినాయక పందిళ్లు భక్తులతో కళకళలాడుతున్నాయి. సాయంత్రం విద్యుద్దీపాలతో వినాయకుడిని భక్తులు భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. పలు భజనా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.



కొత్తపేటలో ఉత్సవ వినాయకుడు

వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ



వెంకన్న ఆలయంలో పోటెత్తిన భక్తజనం

ఆత్రేయపురం:గోవింద నామస్మరణతో వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయం మార్మోగింది. శనివారం స్వామివారికి సుప్రభాతసేవ, నీరాజన మంత్రపుష్పం, పుణ్యాహవచనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు స్వామివారికి మొక్కుబడులు చెల్లించారు. వేలాదిమంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించారు. ఎస్‌ఐ జేమ్స్ రత్నప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ప్రసిద్ధిగాంచిన ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ఈవో వై.వెంకటేశ్వరరావు ఏర్పాట్లు చేశారు.



● ఆత్రేయపురం

కాపుల నిరసనలు

ఆలమూరు: ముద్రగడ పద్మనాభం ఆందోళనకు మద్దతుగా ఆలమూరులో నెలరోజులుగా నిరసనలు కొనసాగుతున్నాయి. శనివారం ఆలమూరు మెయిన్‌రోడ్డులో కాపు సంఘం మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో కాపు నాయకులు టిఫిన్ సెంటర్‌లో అల్పాహారం అమ్మి నిరసన వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు హామీలను నిలుపుకోవాలని నినాదాలు చేశారు. ముద్రగడను గృహనిర్బంధం నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.





శనీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

శనీశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

కొత్త పేట: మందపల్లి మందేశ్వర శనీశ్వర ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి ప్రాతఃకాల అర్చన అనంతరం తెల్లవారుజామున నాలుగు గంటలనుంచి సర్వదర్శనానికి భక్తులు క్యూకట్టారు. ఆలయ ప్రాంగణంలో శనీశ్వరునికి ప్రత్యేక పూజలు, తైలాభిషేకాలు నిర్వహించారు. టిక్కెట్ల రూపంలో ఆలయానికి రూ.56,828లు ఆదాయం లభించినట్టు ఆలయ సహాయ కమిషనర్ వీవీవీఎస్‌ఎన్ మూర్తి తెలిపారు.



ఊబలంకల్లో మదర్‌థెరిస్సా విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్మన్ సురేశ్వరరెడ్డి

మదర్‌థెరిస్సా సేవలు ప్రశంసనీయం

రావులపాలెం రూరల్:మదర్‌థెరిస్సా సేవలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఊబలంక పీహెచ్‌సీ చైర్మన్ ఎం.సురేశ్వరరెడ్డి అన్నారు. మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా స్థానిక పీహెచ్‌సీవద మదర్‌థెరిస్సా విగ్రహానికి సురేశ్వరరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు సేవ చేయడంలో మదర్‌థెరిస్సాను వైద్యులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.శైలజారాణి, నంబూరి రవి, గుత్తుల కృష్ణమూర్తి, ఇళ్ల వాసంతి, కన్నాంబ, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా మదర్‌థెరీస్సా జయంతి

ఆలమూరు మదర్‌థెరీస్సా జయంతి వేడుకలు మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సంధిపూడిలో మదర్‌థెరీసా విగ్ర హం వద్ద యూత్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. థెరీస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అన్నారు. ప్రతి ఒక్కరూ మదర్‌థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సూరపురెడ్డి సతీష్, బొగడ సత్యనారాయణమూర్తి, సూరపురెడ్డి రాంబాబు, సిద్దిరెడ్డి వెంకటేష్ అందజేసిన నగదు పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిరెడ్డి రాంబాబు, తోట వెంకటేశ్వర్లు, పోలాబత్తుల రామకృష్ణరాజు పలువురు యువకులు పాల్గొన్నారు.

వరిచేలకు వేపపిండి వినియోగం మంచిది

కొత్త పేట: రైతులు వరిచేలలో వేపపిండిని వినియోగించడం వల్ల మేలు జరుగుతుందని వ్యవసాయాధికారి వై.మధుబాబు తెలిపారు. వేపపిండి ఎరువును వరిచేలో వేయడం ద్వారా మొక్కకు కావాల్సిన నత్రజని అం దిస్తుందని, పొటాషియం, భాస్వరం, జింక్, సల్ఫర్, మెగ్నీషియం, ఇనుము మొదలగునవి వేపపిండిలో ఉండడం వల్ల వరిమొక్కకు సమతుల్య పోషకాలు అందుతాయన్నారు. భూమిలో ఉండే బ్యాక్టీరియాను అదుపులో ఉంచడం వల్ల నత్రజనిత ఘనపదార్థాలు వాయు రూపంలోకి మార్చకుండా భూమిలోనే నత్రజని నిల్వలు ఉంటాయని తెలియజేశారు. చీడపీడలు నివారించే గుణం వేపపిండిలో ఉందన్నారు. అనంతరం పలివెల సర్పంచ్ సరిపెల్ల ఆనంద్ చేతుల మీదుగా రైతులకు రాయితీపై వేపపిండిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈవో జి.కృష్ణమోహన్, ఎంపీఈవోలు ఎ.సురేష్, సీహెచ్ వెంకటరమణ, ఎం.దుర్గ పాల్గొన్నారు.



పలివెలలో రైతులకు వేపపిండిని పంపిణీ చేస్తున్న దృశ్యం

ముగిసిన మీజిల్స్ రూబెల్లా కార్యక్రమం

రావులపాలెం రూరల్:
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ విజయవంతంగా ముగిసినట్టు ఊబలంక పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ఎం.శైలజారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 83 బృందాలు నెలరోజులపాటు వ్యాక్సిన్ కార్యక్రమాన్ని అందించి విజయవంతంగా లక్ష్యాన్ని అధిగమించినట్టు ఆమె తెలిపారు.

● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	అర్జున్ రెడ్డి
అక్షర-2	వివేకం
పద్మశ్రీ	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

భక్తులతో కిక్కిరిసిన వెంకన్న ఆలయం



కపిలేశ్వరపురం: మండలంలోని అంగర శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. అర్చకులు కె. బాలబాలజీ స్వామిని ప్రత్యే కంగా అలంకరించి అభిషేకాలు, విశేష పూజలు జరిపారు. స్వామిని దర్శించుకుని భక్తులు పూజలు చేశారు. దాతలు అందించిన విరాళాలతో ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

ఏకదంతుడికి ఘనంగా పూజలు






మండపేటలో కొలువైన గణనాథులు

కపిలేశ్వరపురం/మండపేట/రాయవరం: వినాయక చవితిని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువజామునే తలస్నానమాచరించి పండ్లు, కాయలతో పాలవెల్లులను ఏర్పాటు చేసి మండపంలో విఘ్నేశ్వరుని నెలకొల్పి పూలు, పత్రులు, పసుపు, కుంకుమ, అక్షింతలతో, గణనాధునికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. విద్యార్థులు చదువుల్లో రాణించాలంటూ ఆది గణపతిని వేడుకున్నారు. వినాయక నవరాత్రుల వేడుకల్లో భాగంగా పలు గ్రామాల్లోని ఆలయాలు, ప్రధాన కూడళ్ళ వద్ద గణేష్ విగ్రహాలను నెలకొల్పి ప్రత్యేక పూజలు చేశారు. మండపేటలోని బూరుగుంట చెరువు వద్ద మట్టి విగ్రహం అందరినీ ఆకట్టుకుంది. స్వామికి గరిక పూజ చేశారు. కొండపల్లి వారివీధిలో వేగుళ్లవారి దొడ్డిలో 20 అడుగుల వేంకటేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామి వివిధ రూపాల దేవతామూర్తులు విగ్రహాలు ఆకట్టుకున్నాయి. తర్వాణీపేటలో సాయిబాబా ఆలయం వద్ద, నాయుళ్లగుడి వీధిలో బీటెక్ విద్యార్థులు పెండ్యాల శివకూమార్, సీహెచ్. శ్రావణ సుధీర్, డిగ్రీ విద్యార్థి ఎం.లక్ష్మీతేజా తయారు చేసిన ప్రకృతి వినాయకుడు ఆకట్టుకుంది. విగ్రహం తయారీకి 60 కిలోల పేపరు, 20 కిలోల బియ్యం, రెండున్నర కిలోల పశుపు, 5 కిలోల మైదాను వినియోగించామని వారు తెలిపారు. 8అడుగుల మేర తయారు చేసిన పేపరుతో తయారు చేసి విగ్రహానికి అంక్షితలు అతికించారు. నీటిలో కరిగిపోయేలా తయారుచేశారు. పసుపు కలిపిన బియ్యం, 5 కిలోల మైదాను వాడామని వారు తెలిపారు. 20 కిలోల బియాన్ని అంక్షితలుగా వాడామన్నారు. ఈ విగ్రహానికి రూ. ఐదువేల వరకు ఖర్చు అయినట్టు తెలిపారు. రాయవరం, వెదురుపాక, వి.సావరం, లొల్ల, సోమేశ్వరం, చెల్లూరు, తదితర గ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మండపాలను ఏర్పాటు చేసి గణపతి నవరాత్రులను వైభవంగా నిర్వహించనారంభించారు. వివిధ రూపాలలో, వివిధ పరిమాణాలలో గణనాధులు మండపాల్లో కొలువుతీరారు. వెదురుపాక విజయదుర్గాపీఠంలో కొలువైయున్న గణపతికి పీఆర్వో బాబి ఆధ్వర్యంలో చవితి పూజలు చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గాడ్ వినాయక చవితి వ్రత మహాత్మ్యాన్ని భక్తులకు వివరించారు.







రాయవరం, కపిలేశ్వరపురంలో కొలువైన గణనాథులు

ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి

రాయవరం: రాయవరం దళిత పేటలో మదర్‌థెరిస్సా 107వ జయంతి వేడుకను థెరిస్సా యూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. యూత్ అధ్యక్షుడు సీహెచ్ సంజయ్‌రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పాలింగి చినబాబు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ టి. దుర్గాప్రసాద్, ఎస్‌ఐ వి. సురేష్, జిల్లా బ్లెడ్‌డోనర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు వెలగల ఫణికృష్ణారెడ్డి మాట్లాడుతూ మదర్‌థెరిస్సా సేవలను కొనియాడారు. తొలుత మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఫణికృష్ణారెడ్డి వితరణతో పాఠశాల విద్యార్థులకు పలు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు కె. సునీల్‌కుమార్, ఐ. సౌదాగర్, కె. చిన్నబ్బులు, సీహెచ్ వీరబాబు, సీహెచ్ నవీన్, కె. చరణ్, తదితరులు పాల్గొన్నారు.





రాయవరంలో మదర్‌థెరిస్సా విగ్రహానికి నివాళులర్పిస్తున్న చిత్రం

● సినిమా గైడ్

మండపేట	
సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా
కపిలేశ్వరపురం	
అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

ఏడిద(మండపేట): మండలంలోని ఏడిద జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులకు మినరల్‌వాటర్ అందించేందుకు గ్రామానికి చెందిన బీఎస్‌ఆర్ ట్రస్టు సభ్యులు ఆర్వోప్లాంట్‌ను అందించారు. ట్రస్టు సభ్యులు బలుసు వెంకట్రావు చిన్నబ్బు ప్లాంట్‌ను శనివారం పాఠశాలలో ప్రారంభించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పల్లెటి రాజ్‌కూమార్, హెచ్‌ఎం భాస్కర్, మేకా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న చిన్నబ్బు



శ్రీవారి పాదుకలను పంపిణీ చేస్తున్న చిత్రం

భక్తులకు శ్రీవారి పాదుకల పంపిణీ

కపిలేశ్వరపురం: మండలంలోని అంగర శ్రీవైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారి పాదుకలను భక్తులకు పంపిణీ చేశారు. కాకినాడకు చెందిన శ్రీ షిరిడీ సాయి ఆయుర్వేదిక్ ఫార్మసీ సంస్థ వీటిని భక్తులకు అందజేసింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు దాసర లక్ష్మణమూర్తి, పెద్దింశెట్టి రామస్వామి, కమిటీ సభ్యులు, తదితరులు, భక్తులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

కపిలేశ్వరపురం: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సీడెప్-ఈజీఎం ద్వారా 10వ తరగతి, ఆపై చదివిన 19 నుంచి 28 ఏళ్లలోపు గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ ఇస్తామని మండలపరిషత్ సూపరింటెండెంట్ ప్రతాప్ తెలిపారు. ఈ ప్రోగ్రాం ద్వారా ఇంగ్లిషు, కంప్యూటర్స్, రిటైల్ నందు ఉచిత భోజన, వసతి సదుపాయాలతో శిక్షణ ఇస్తారన్నారు. ఈ నెల 30 నుంచి కొత్తబ్యాచ్‌లు ప్రారంభమవుతాయని శిక్షణకు 10వ తరగతి మార్కులిస్ట్, ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, కుల ధ్రువీకరణ పత్రం, డ్వాక్రా సంఘం పేరు గల ధ్రువపత్రాల నకళ్లను అందించాల్సి ఉంటుందన్నారు. రాజమహేంద్రవరం- ధవళేశ్వరం రోడ్డు పక్కన ఉన్న కాయిర్‌బోర్డ్ ట్రైనింగ్ సెంటర్, సామర్లకోట, విమల్‌కూల్ డ్రింక్స్ దగ్గర టీటీడీసీ, అమలాపురం బాలయోగిఘాట్ దగ్గర ఉన్న టీటీడీసీలోని శిక్షణా కేంద్రాల్లో అర్హత కలిగిన యువతీయువకులకు ఉచిత శిక్షణ ఇస్తారని ఆయన తెలిపారు.



టీకా వేస్తున్న జేడీ వెంకటేశ్వర్రావు

పశువులకు 'గాలికుంటు వ్యాధి' టీకాలు

రాయవరం: జిల్లాలో ఉన్న 8.25 లక్షల పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయనున్న పశుసంవర్ధకశాఖ జేడీ వి. వెంకటేశ్వర్రావు తెలిపారు. శనివారం ఆయన మండలంలోని పసలపూడి వైద్యశాల వద్ద టీకాలు వేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. సందర్భంగా జేడీ మాట్లాడుతూ 24వ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని ఈనెల 26 నుంచి వచ్చే నెల 25 వరకు నెలరోజుల పాటు వేయనున్నట్టు తెలిపారు. జిల్లాలో కాకినాడ, రామచంద్రపురం, రావులపాలెం, అమలాపురం, రంపచోడవరం, నెల్లిపాక, చింతూరు. ప్రత్తిపాడు, జగ్గంపేట, అనపర్తిలలో వేక్సిన్ స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్‌ఎండీసీపీ యాప్ ద్వారా వ్యాధి నిరోధక టీకాల వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆన్‌లైన్ చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రం గాలికుంటు రహిత రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. దీనివలన విదేశాలలో మాంసం, పాలు, పాల ఉత్పత్తులు ఎగుమతికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. జిల్లాలో కొత్తగా ఏర్పడిన 31 ఏరియా ఆసుపత్రులకు కంప్యూటర్లు, స్కానర్లు, ప్రింటర్లు అందజేసినట్టు జేడీ తెలిపారు. కార్యక్రమంలో ఏడీ ఎం. రామకోటేశ్వర్రావు పాల్గొన్నారు.

వైభవోపేతంగా వేద పండిత సత్కారాలు

తాళ్లరేవు: ఇంజరంలో 30ఏళ్ల నుంచి ఋషిపంచమి పురస్కరించుకుని సేవా సమితి అధ్యక్షుడు తాతపూడి రామకృష్ణావధానులు ఆధ్వర్యంలో అత్యంత వైభోవోపేతంగా వేదసభ, పండిత సత్కారములు నిర్వహించారు. శనివారం పిల్లంక గ్రామంలో గురువర్యులు బ్రహ్మశ్రీ భళ్ళమూడి సత్యనారాయణవదాన్యులు జ్ఞాపకార్థం నిర్వహించారు. బ్రహ్మశ్రీ చిర్రావూరి రామశర్మ, రామకృష్ణావధానులు సింహతలాట బహూకరణ సత్కారము చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద మాణిక్య ఘనాపాఠి, ఘంటి సుబ్రహ్మణ్యగణపతి, ఈముని పురుషోత్తమవధానులు, సేవాసమితి సభ్యులు, గ్రామసర్పంచ్, పెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా వినాయక చవితి వేడుకలు

కాట్రేనికోన: మండలంలోని ప్రతి గ్రామంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన వినాయక వ్రత మండపాల్లో చవితి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి మండపం వద్ద చలువ పందిళ్లు వేసి వాటిలో వినాయక మండపాలు ఏర్పాటుచేశారు. పందిళ్లను విద్యుత్‌దీపాలతో అలంకరించారు. దీనిలో భాగంగా ఉప్పూడి గ్రామంలో భక్తులు సామూహికంగా ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో ప్రముఖ వేదపండితుడు తాతపూడి సుబ్రహ్మణ్యశాస్త్రి ఆధ్వర్యంలో ర్యాలి గంగాధరవెంకటేశ్వరరావు(చిట్టిబాబు), రాణి దంపతులతో వినాయకవ్రతం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. పలు రకాల పండ్లు, పత్రాలతో అలంకరించిన పాలవెల్లిని వినాయకమండపం వద్ద ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా తొలుత విఘ్నేశ్వరుని పూజ, మండపారాధన, ప్రతిమారాధన, పంచామృతాభిషేకం, సహస్ర గరిక పూజ, నీరాజనమంత్రపుష్పాలు, కుడుములు, ఉండ్రాళ్లు, వివిధ పిండివంటలతో నైవేద్యం, ప్రసాదవితరణ, పండిత సత్కారంతో పూజావిధానం ముగిసింది. కార్యక్రమం లో పలు ఆలయాల నిర్మాత రంబాల వెంకటసూర్యగోపాలకృష్ణ మూర్తి, రంబాల సుభాష్‌చంద్రబోస్, ర్యాలి శ్రీరామ్మూర్తి, రంబాల చౌదరిబాబు, సలాది అన్నవరం, ర్యాలి శ్రీకృష్ణవెంకటానందం, సలాది బాబ్జి, ర్యాలి బద్రి, సలాది చంటిబాబు, రంబాల చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.





ఐ.పోలవరం, కాట్రేనికోనలో వినాయకుడిని దర్శించుకుంటున్న భక్తులు

గణపతి ఉత్సవాలు ప్రారంభం

ముమ్మిడివరం: మండలంలో పలు గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మార్కెట్ సెంటర్‌లోని శ్రీలక్ష్మీగణపతి ఆలయం, బళ్లగేటు సెంటర్‌లోని త్రిముఖ గణపతి ఆలయం వద్ద, పోలీస్‌స్టేషన్ శ్రీవిజయలక్ష్మీగణపతి ఆలయం వద్ద, కొండాలమ్మచింత సెంటర్, పలుగ్రామాల్లో గణపతి ఆలయాల వద్ద గణపతి ఉత్సవ విగ్రహాలు నిలిపారు. ఆలయాల వద్ద పందిళ్లు వేసి విద్యుత్‌దీపాలతో అలంకరించారు. నవరాత్రుల సందర్భంగా ఆయా ఉత్సవకమిటీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశాయి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తులు గణపతిని దర్శించుకుంటున్నారు.

వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

ఐ.పోలవరం: వినాయక చవితి పురస్కరించుకుని గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నుంచి వైభవంగా ప్రారంభమయ్యాయి. వాడవాడలా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. మండపాలను అలంకరించి స్వామికి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. వినాయకచవితి పండగను ఐలాండ్ ప్రజలు భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. పలు ప్రాంతాల్లో సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు అన్న సమారాధనలు ఏర్పాటుచేశారు. తొమ్మిదిరోజులపాటు స్వామికి ప్రత్యేక అభిషేకాలు, హోమం వంటి పూజాకార్యక్రమాలు జరిపించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.



ముమ్మిడివరంలో..



జనమైత్రి సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ ప్రభాకరరావు

ఆటో డ్రైవర్లు.. నిబంధనలు పాటించండి

ముమ్మిడివరం: ఆటో డ్రైవర్లంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ముమ్మిడివరం ఎస్ఐ బి.ప్రభాకరరావు సూచించారు. ముమ్మిడివరం వాటర్ ట్యాంకు వద్ద శనివారం ఆటోడ్రైవర్లకు నిర్వహించిన జనమైత్రి సదస్సుకు ఎస్ఐ అధ్యక్షత వహించా రు. డ్రైవర్లు ప్రతి ఒక్కరూ విధిగా లైసెన్స్‌లు కలిగివుండాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, మద్యం తాగి వాహనాలను నడపరాదన్నారు. రద్దీగా ఉన్న సెం టర్లలో రోడ్లపై ఆటోలు నిలపరాదని సూచించారు. ముమ్మిడివరం మార్కెట్ సెంటర్, విష్ణాలయం, లంకతల్లమ్మ గుడిసెంటర్‌లలో ఆటోలను నిలపడం వల్ల ట్రాఫిక్‌సమస్య ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రదేశాల్లో ఆటోలు నిలపరాదని సూచించారు. కార్యక్రమంలో ఆటోయూనియన్ గౌరవాధ్యక్షుడు యల్లమిల్లి వెంకటేశ్వరరావు, ఆటోయూనియన్‌నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ముమ్మిడివరం: విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల బాధ్యత ప్రధానమైందని వక్తలు అన్నారు. ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లి నల్లావారిపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎ.శ్రీనివాస్, డీఎస్ఆర్ఎల్ఎం మూర్తిలను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. నల్లా బాబాయి అధ్యక్షతన జరిగిన సన్మాన సభలో ఉపాధ్యాయులు అందించిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శీలం సత్యనారాయణ, ఎంపీ టీసీ గొలకోటి సాయిబాబు, విద్యాకమిటీ ఛైర్మన్ దార్ల వెంకటరమణ, సకిలే వెంకటేశ్వరరావు, గొలకోటి సత్తియ్యనాయుడు, వెన్నా శ్రీనివాసరావు, శీలం దుర్గాభవాని, నల్లా రెడ్డినాయుడు, సబ్బిత రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వంగవీటి రాధకు ఘన స్వాగతం



ముమ్మిడివరం: స్వర్గీయ వంగవీటి మోహనరంగా కుమారుడు వంగవీటి రాధకు ముమ్మిడివరంలో అభిమానులు ఘనస్వాగతం పలికారు. అయినవిల్లి సిద్ధి వినాయకుడిని, సిహెచ్ గున్నేపల్లి సత్తెమ్మతల్లిని దర్శించుకున్నారు. అభిమానులు భారీగా తరలివచ్చి ఆయనను ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకెళ్లారు. గున్నేపల్లి సెంటర్‌లో ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ తన తండ్రి రంగా ఆశయస్ఫూర్తితో కోనసీమలోని కాపులు పయనించడం అభినందనీయమన్నారు. రాధకు స్వాగతం పలికినవారిలో గణేశుల బ్రహ్మానం దం, గొలకోటి వెంకటేశ్వరరావు, గొలకోటి సాయిబాబు, మా దాల పరంకుశం, సంగీతం చిన్నారావు, ఏడిద దొరబాబు, నల్లా చిన్ని, సలాది అర్జున్, ధూళిపూడి వెంకన్న, మునుకోటి జాజి, గోదశి పుండరీష్, దామిశెట్టి అంజి, బొర్రా విష్ణు, గాలిదేవర లక్ష్మణ ఉన్నారు.

'మదర్‌థెరిసా'కు ఘననివాళులు

ముమ్మిడివరం/ఐ.పోలవరం/తాళ్లరేవు: మదర్‌థెరిసా 107వ జయంతిని ముమ్మిడివరంలో చైతన్యయూత్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మదర్‌థెరిసా చిత్రపటానికి నివాళులర్పించారు. చైతన్య యూత్ అధ్యక్షుడు జి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మదర్‌థెరిసాను ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవాకార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆర్తిగా ఉన్నవారికి కావాల్సింది పలకరింపు, ఓదార్పు అని సేవ చేయడానికి వయస్సు, కులమతాలు అడ్డుకావన్నారు. కార్యక్రమంలో చైతన్యయూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నీడి వెంకటేశ్వరరావు, రాయుడు చినలోవబాబు, ఎం.శివకుమార్, శ్రీధర్ పాల్గొన్నారు.ఐ.పోలవరం జడ్పీ పాఠశాల వద్ద మదర్‌థెరిసా విగ్రహానికి పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనాథ పిల్లలకు ఆమె అందించిన సేవలను కొనియాడారు. అటువంటి సేవామూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ పయనించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నల్లా మోహనరావు, విద్యాకమిటీ ఛైర్మన్ వాసంశెట్టి కృష్ణమూర్తి, నంబు సత్యనారాయణ, హెచ్ఎం పాపారావు, ఎస్.రామకృష్ణ, విష్ణుప్రసాద్, యువీ వెంకట్రావు, ఎ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తాళ్లరేవు ఆసుపత్రి ఆవరణలో గల మదర్‌థెరిస్సా విగ్రహానికి లయన్స్‌క్లబ్ సభ్యులు నివాళులర్పించారు. రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీఛైర్మన్ పెన్మెత్స లక్ష్మీనారాయణరాజు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు పెన్మెత్స శ్రీనివాసరాజు(శ్రీధర్), కార్యదర్శి గాదిరాజు సతీష్, రీజియన్‌ఛైర్మన్ నడింపల్లి సూర్యనారాయణరాజు, తొగరు కృష్ణమూర్తి, ఏలూరి సూర్యనారాయణ, నున్న దత్తు, బి. రామచంద్రరావు, కాళే వీర్రాజు, ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.





ఐ.పోలవరం, తాళ్లరేవులో మదర్‌థెరిసా విగ్రహానికి నివాళులర్పిస్తున్న చిత్రం

కరూర్ వైశ్యా బ్యాంకు ఏటీఎం ప్రారంభం



తాళ్లరేవు: వినియోగదార్ల సౌకర్యార్థం తాళ్లరేవులో ఏర్పాటుచేసిన కరూర్ వైశ్యా బ్యాంకు ఏటీఎం సెంటరును జనరల్‌మేనేజర్ ప్రభాకర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సర్వీసు ఇవ్వాలనే లక్ష్యంతో ఏటీఎం సెంటర్‌ను ఏర్పాటుచేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ ఖాతాదారులు కొత్త సుభాష్, నడింపల్లి సూర్యనారాయణ, సామా సూర్యప్రకాష్, నున్న దత్తు, పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ

ఐ.పోలవరం: కేశనకుర్రు జడ్పీ పాఠశాల విద్యార్థినులకు శనివారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఎంపీపీ ఇందుకూరి పద్మ ముఖ్యఅతిథిగా 21 మంది విద్యార్థినులకు సైకిళ్లు అందించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా తయారుకావాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఇందుకూరి కేశవరామరాజు, చిక్కం రాంబాబు, సుబ్బారావు, ఎంపీటీసీ గుత్తుల వెంకటస్వామి, హెచ్ఎం కేవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	లై

సారాపై దాడుల్లో వ్యక్తి అరెస్టు

పెద్దాపురం: స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ పరిధిలో శనివారం పోలీ సులు దాడులు చేసి ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. కాగా దాడుల నుంచి ఒక నిందితుడు పరారీ అయ్యాడు. సీఐ పి.నాగభూషణం కథనం ప్రకారం రంగంపేట మం డలం చంద్రేడు గ్రామానికి చెందిన చిటి బోయిన రామకృష్ణ సారా కలిగి ఉన్న అభి యోగంపై అరెస్టు చేశారు. ఇతని నుంచి పది లీటర్ల సారాని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 15రోజుల రిమాండ్ విధించారు. పరారీ అయిన నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దాడులలో ఎస్ఐలు ఎన్.కృష్ణ ప్రసాద్, పీ.నాగసుబ్రహ్మణ్యం, పీఎస్.రాంబాబు పాల్గొన్నారు.





ఆర్‌బీ పట్నంలో గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు, సామర్లకోట బీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు, సామర్లకోటలో నిర్వహించిన పూజలలోమంత్రి కొల్లు రవీంద్ర

భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు

భక్తులతో కిటకిట లాడిన ఆలయాలు

పెద్దాపురం రూరల్ : మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. పం దిర్లు వేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఆర్‌బీ పట్నంలో రాఘవమ్మ చెరువు గట్టుపై ఉన్న లక్ష్మీ గణపతి ఆలయంలో ఏఎంసీ ఛైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) ప్రత్యేక పూజలు చేశారు. గోరింటలో గణేష్ యూత్ ఆధ్వ ర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ నాయకుడు పచ్చిపాల సతీష్ గణనాథుడికి సుమారు 10కిలోల లడ్డూను అందజేశారు. గణనాథుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. దివిలి, కట్టమూరు, తిరుపతి, చదలాడ, ఆనూరు, కొండపల్లి తదితర గ్రామాల్లో వినియకచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఘనంగా నవరాత్రి వేడుకలు

సామర్లకోట: గణపతి నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుమారరామ భీమేశ్వరస్వామి ఆలయంలో గణపతి విగ్రహం వద్ద నిర్వహించిన నవ రాత్రి పూజలలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, ఈవో పులి నారాయణమూర్తి, సభ్యులు మహంకాళి వెంకటగణేష్, గొల్లపల్లి కామ రాజు, ఇమ్మంది వెంకటేశ్వరరావు, బాడి తిమాని త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు. వేదపండితులు వేమూరి సోమేశ్వరశర్మ, కొంతేటి జోగారావు ఆధ్వ ర్యంలో గణపతికి అభిషేక పూజలు, గరికపూజ, పుష్పా ర్చన నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ మూర్తిని మూషిక వాహనంపై అలంకరించి పురవీధుల మీదుగా గ్రామోత్సవం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు స్వామివారిని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. కంచి మహాసంస్థానం ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం సమీపంలోని గణపతి ఆలయంలో కంచి మహా సంస్థానం ఛైర్మన్ చంద్రా భట్ల గణపతిశాస్త్రి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. బళ్ల మార్కెట్ సెం టర్, మెహర్‌కాంప్లెక్స్ సెంటర్‌లలోని గణపతి ఆలయాలలో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. స్టేషన్ సెంటర్, లారీ స్టాండ్ అసోసియేషన్, ట్యాక్సీస్టాండ్, మణుగుల దిబ్బ, వీర్రాఘవపురంలో భారీ గణపతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. 110 కిలోల బరువు గల భారీ లడ్డూను పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహం వద్ద ఏర్పాటు చేశారు. ఉత్సవ పందిళ్ల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కుమారారామ భీమేశ్వరస్వామి ఆలయంలో సాంకేతిక విద్యాశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మధర్‌థెరిస్సా సేవలు చిరస్మరణీయం



మధర్‌థెరిస్సా విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సామర్లకోట: అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడంలో మధర్‌థెరిస్సా సేవలు నేటి తరానికి సైతం ఆదర్శప్రాయమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ సోమేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం మధర్‌థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మధర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు పిల్లాడి సత్యవతి, రావి కస్తూరి, కంచర్ల సుష్మామోహిని, రెడ్నం సునీత, పెండ్యాల వెంకటలక్ష్మి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అయోధ్య రామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో మధర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ, ఉపాధ్యాయులు ఎపి రాజేంద్రకుమార్, కేవీవీ సత్యనారాయణ, కామేశ్వరిదేవి, డివిఆర్‌ఎన్.వల్లీ, కె.అరుణ, ఎ.ఎల్.వి.కుమారి, ఎ.శ్రీవల్లీ, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక వైఆర్‌ఎల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మధర్‌థెరిస్సా విగ్రహానికి విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ట్రాఫిక్ సమస్యతో ప్రజల అవస్థ?

సామర్లకోట: సామర్లకోట పట్టణంలో కొందరు ట్రాఫిక్ పోలీసుల వ్యవహార శైలికి నిత్యం ట్రాఫిక్ స్తంభించి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. సామర్లకోట స్టేషన్ సెంటర్లో ట్రాఫిక్ నియంత్రించేందుకు ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్, పోలీస్ వ్యవస్థ ఏర్పాటు చేసినప్పటికీ కొందరు ట్రాఫిక్ పోలీసుల మామూళ్ల మాయాజాలంలో ట్రాఫిక్‌ను నిర్లక్ష్యం చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వన్ వే ట్రాఫిక్‌ను చిన్న వాహనాలకే అమలు చేస్తూ భారీ వాహనాలను స్టేషన్‌సెంటర్ రోడ్డుపై యథేచ్ఛగా అనుమతిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఓవర్ బ్రిడ్జిపై వై జంక్షన్ వద్ద కొందరు ట్రాఫిక్ పోలీసు భారీ వాహనాల నుంచి ముడుపులు వసూలు చేసుకొనేందుకు ఒక బినామీ వ్యక్తిని ఏర్పాటు చేసుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. డ్రైవింగ్ లైసెన్సు లేని వ్యక్తులు సైతం ఆటోలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.ఉన్నతాధికారులు సత్వరం స్పందించాలని పలువురు కోరుతున్నారు.

అభివృద్ధి పనుల అమలులో జాప్యం ఎందుకు?

మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ధ్వజం

సామర్లకోట:సామర్లకోట పట్టణంలో అభివృద్ధి పనులు పూర్తి చేయడంలో జాప్యం చేయడంపై వైసీపీ పక్ష సభ్యులు అధికారులను నిలదీశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మన్యం పద్మావతి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం కౌన్సిల్ హాలులో జరిగింది. జీరో అవర్‌లో ప్రతిపక్ష సభ్యులు ఆవాల లక్ష్మీనారాయణ, వూబా జాన్ మోజెస్ మాట్లాడుతూ అధు నాతన సాంకేతిక పరిజ్ఞానంలో భాగంగా ఎల్‌ఈడీ లైట్లను ఏర్పాటు చేసినప్పటికీ ఆయా వార్డులలో లైటింగ్ వ్యవస్థ అదుపు తప్పినట్టు ఆరోపించారు. లైట్ల మరమ్మతులు చేయడంలో సిబ్బంది బాధ్యతారాహితంగా వ్యవహరిస్తున్నారని, కాంట్రాక్టర్లు సకాలంలో పనులు చేపట్టడం లేదని ఆరో పించారు. కమిషనర్ సోమేశ్వరరావు మాట్లాడుతూ ఎల్‌ఈడీ లైట్ల నిర్వాహణపై మున్సిపల్ ఉన్నతాధికారులకు లేఖ పంపినట్టు చెప్పారు. కుక్కలు, పందులు నిర్మూలించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యధోరణి అవలంబించడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వైసీపీ కౌన్సిలర్ కాళ్ల లక్ష్మీనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. తన వార్డులో ఇళ్ల మధ్య పందుల పెంపకం జరుగుతు ందని, సత్వరం అధికారులు ఒక రోజు తన వార్డుకు కేటాయించాలని డిమాండు చేశారు. కమిషనర్ సోమేశ్వరరావు మాట్లాడుతూ పందులు, కుక్కలు నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారుల నుంచి అనుమతి రావాలన్నారు. నిర్లక్ష్యంగా ఉన్న కాంట్రాక్టర్లపై చర్యలు కోరుతూ కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, వూబా జాన్‌మోజెస్‌లు అధికారులను ప్రశ్నించారు. సీనియర్ కౌన్సిలర్ మన్యం చంద్రరావు ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టర్ల సమాచారాన్ని కౌన్సిలర్లకు అందజేయాలన్నారు. మున్సిపల్ కార్యాలయం నుంచి నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు. తన వార్డులో ఎస్.సీ, ఎస్.టీ. సబ్‌ప్లాన్ కింద విద్యుత్ స్తంభాలు వేసి సుమారు నాలుగు నెలలు అయినా, వీధిలైట్లు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. అన ంతరం కౌన్సిల్ అజెండాపై 20 అంశాలు ప్రవేశపెట్టి చర్చను ప్రారంభించారు. ఆర్‌అండ్‌బి శాఖకు మున్సిపల్ రోడ్లు బదలాయింపు, కోట్లమ్మ చెరువు, నీలమ్మ చెరువు అభివృద్ధి పనులపై అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య కొద్దిసేపు చర్చ జరిగింది. ఈ చర్చలో మన్యం చంద్రరావు, పి. సత్యవతి పాల్గొన్నారు.



చర్చలో పాల్గొన్న కౌన్సిలర్లు, ఛైర్‌పర్సన్, అధికారులు

పర్యావరణ పరిరరక్షణ

అందరి బాధ్యత: ఎంపీపీ

పెద్దాపురం రూరల్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ గుడాల రమేష్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పెద్దాపురం నారాయణ స్కూల్ విద్యార్థులు శనివారం గోగ్రీన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ముందుగా నారాయణ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు నారాయణ స్కూల్ విద్యార్థులు చేపట్టిన గోగ్రీన్ అభినందనీయం అన్నారు. ప్రిన్సిపాల్ పద్మజ మాట్లాడుతూ తమ పాఠ శాల విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెం చేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నారాయణ సిబ్బంది కృష్ణమూర్తి, బాలకృష్ణ, రామకృష్ణ, రాజేష్, వీరగణేష్, శైలజ, రోజారాణీ, పల్లవి, దేవి, హైమ, చైతన్య, పార్వతి, లలిత, బిందు, అనిత, పీఈటీ ఎస్‌కే గౌస్, అంజనీకుమార్, అన్నపూర్ణ, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గోగ్రీన్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జాబ్ మేళాకు 200మంది హాజరు

పెద్దాపురం: స్థానిక మహారాణి కాలేజీలో శనివారం కాకినాడ వికాస్ ఆధ్వ ర్యంలో జరిగిన పెద్దాపురం నియోజకవర్గ స్థాయి జాబ్‌మేళాలో సుమారు 200 మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు. పేటమ్, రిలయన్స్, వినినిడో సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించాయి. పేటమ్ సంస్థ 23మందిని, రిలయన్స్ ఆరుగురిని, వినినిడో 8మందిని ఉద్యోగాలకు ఎంపిక చేసింది. ఈ జాబ్‌మేళాలో మొత్తం 37మందికి ఉద్యోగాలు కల్పించినట్టు వికాస్ సంస్థ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో పేటమ్ నుంచి రవికుమార్, రిలయన్స్ నుంచి సుబ్రహ్మణ్యం, వినినిడో నుంచి గురుప్రసాద్, అహాషేక్ పాల్గొన్నారు. ఎంఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆశాలత పీటర్ సహకరించారు.



జాబ్‌మేళాలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఆనందో బ్రహ్మ
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	అర్జున్‌రెడ్డి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	వివేకం
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

తాటాకు తెగులు నివారణకు చర్యలు

అయినవిల్లి: వరిపంటలో తాటాకు తెగులు నివారణకు చర్యలు చేపట్టాలని వ్యవసాయశాఖ జేడీ కె.ప్రసాద్ అన్నారు. శనివారం విలసలో వరిచేలను ఆయన పరిశీలించారు. తాటాకు తెగులు నివారణకు ప్రొపినోఫాస్ లీటరు నీటికి 2ఎంఎల్ వంతున పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. పొటాష్ ఎరువును తప్పనిసరిగా వాడాలని, దీనిద్వారా పైరుకు తెగులు నుంచి రక్షణ ఏర్పడి అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. వారంరోజుల్లో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం చేపడుతున్నామని రైతులు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి జి.కుమార్‌బాబు, ఏఈవో శ్రీనివాస్, రైతులు, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

ఇసుకరీచ్ ప్రారంభం

మామిడికుదురు: వాతావరణ పరిస్థితుల కారణంగా మూసేసిన పాశర్లపూడి ఇసుకరీచ్‌ను శనివారం ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు పాశర్లపూడి ఇసుక కార్మికసంఘం అధ్యక్షుడు మల్లాడి పెదసత్యనారాయణ ఈ రీచ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ నాయకుడు కొండా దుర్గారావు మాట్లాడుతూ కలెక్టర్ కోనసీమలో పడవల ద్వారా ఇసుకను తీసే రీచ్‌లకు గుర్తింపునివ్వడం హర్షణీయమన్నారు. స్థానిక నిర్మాణ అవసరాలకు ఉపయోగపడేవిధంగా తక్కువ ధరకే ఈ రీచ్‌లో ఇసుక లభ్యమవుతుందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, సీహెచ్ నాగేశ్వరరావు, మల్లాడి వీర్రాజు, కొల్లు కనకరాజు, పి.ఏసుబాబు, అంగాని కనకరాజు, పెమ్మాడి రాంబాబు, మేడా ఆదినారాయణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

అంబాజీపేట: స్థానిక జడ్పీ హైస్కూల్‌లో పనిచేసి, వివిధ పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను విద్యార్థులు, సహోపాధ్యాయులు సన్మానించారు. హెచ్.ఎం బీర హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సభలో పాఠశాల అభివృద్ధికమిటీ చైర్మన్ కామిశెట్టి శ్రీనివాస్(మధు) మాట్లాడుతూ పనిచేసిన ఉపాధ్యాయులందరూ విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దారన్నారు. గతంలో పనిచేసిన ఉపాధ్యాయులందరూ పాఠశాల అభివృద్ధికి కృషిచేశారని ఆయన అన్నారు. అనంతరం బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు కె.కనకదుర్గ, ఎస్.వెంకటేశ్వర్లు, బాస్కర్, జీవీ.సత్యనారాయణ, జీఎస్‌వీ.లక్ష్మి, ఎ.సుబ్రహ్మణ్యం, పీడీ ఈశ్వరరావులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బాల శంకరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువకుడి గల్లంతు

మామిడికుదురు: బి.దొడ్డవరం గ్రామానికి చెందిన ద్వారా సతీష్(19) గోదావరిలో పడి గల్లంతయ్యాడు. సతీష్ ఇటీవల ప్రేమవివాహం చేసుకున్నాడు. అతని భార్య వరకట్నం వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉంది. ఈ నేపథ్యంలో సతీష్ గోదావరిలోకి దూకడంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు భావిస్తున్నారు. దీనిపై నగరం పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

బాలబాలాజీకి ప్రత్యేకపూజలు

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామికి శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. కొత్త, పాత ఆలయాల్లో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. శనివారం సుమారు ఆరువేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, వివిధ సేవలద్వారా రూ.1.56లక్షలు ఆదాయంగా సమకూరిందని ఆలయ సహాయకమిషనర్ పి.బాబూరావు తెలిపారు. దేవస్థానంలో నిర్వహించే నిత్యకల్యాణంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	నేనే రాజు నేనే మంత్రి
వెంకటేశ్వర	వివేకం
శ్రీనివాస	అర్జున్‌రెడ్డి

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


పి.గన్నవరంలో పూజలు చేస్తున్న ఆటోయూనియన్ సభ్యులు


అంబాజీపేట అరటిగెలలతో అలంకరించిన ఆలయం


మామిడికుదురులో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పి.గన్నవరం రూరల్: వినాయక చవితి ఉత్సవాలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని పి.గన్నవరం, లంకల గన్నవరం, మొండెపులంక, పోతవరం, నరేంద్రపురం, చాకలిపాలెం, మానేపల్లి, బెల్లంపూడి, గంటిపెదపూడి, పి.గన్నవరం ఆటోయూనియన్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి ఉత్సవాల వద్ద స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. వివిధ ఆకృతుల్లో ఉన్న గణపతి భారీవిగ్రహాలను ప్రత్యేక అలంకరణ చేసి ఏర్పాటుచేశారు. అలాగే లంకల గన్నవరం లాకులవద్ద వేంచేసియున్న శ్రీలక్ష్మీగణపతి ఆలయం వద్ద యర్రంశెట్టి కొండలరావు, దేవి దంపతులు విశేష పూజల నంతరం రూ.10వేలు విలువగల వెండి శఠగోపాన్ని స్వామివారికి అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అంబాజీపేట: గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అంబాజీపేట శివారు గంగలకుర్రు మలుపులోని యువగణపతి ఆలయాన్ని 116అరటి గెలలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అరటి గెలలను సేకరించి ఆలయంలో ఏర్పాటు చేశారు. వినాయక చవితి సందర్భంగా మండలంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. వాడవాడల చలువ పందిర్లను ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద శ్రీలక్ష్మిగణపతి ఆలయంలో వినాయకుడ్ని శనివారం పసుపుతో అలంకరించారు. భక్తులు దర్శించుకొని మొక్కుబడులను తీర్చుకొన్నారు. యువకుల ఆధ్వర్యంలో ఆయా మందిరాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

మామిడికుదురు: మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయకచవితి పర్వదినాన్ని శుక్రవారం భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని అప్పనపల్లి, నగరం, మామిడికుదురు గ్రామాల్లో భారీ గణనాథుడి విగ్రహాలను ఏర్పాటుచేశారు. ప్రత్యేకపూజలతోపాటు భజనలు చేస్తున్నారు. ఆయా కార్యక్రమాల్లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలను ఆయా కమిటీల వారు ఏర్పాటుచేశారు.

వినాయక మందిరం ప్రదేశాన్ని అప్పగించాలి

అంబాజీపేట: తొండవరం పరిధిలోని వెన్నపువారి కాలనీలో 30ఏళ్లగా వినాయకుడి మందిరాన్ని ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని, అయితే అంబేద్కర్ కమ్యూనిటీహాల్ ప్రదేశంలో ఏ దేవుడు గుడి ఉండకూడదని స్థానికులు ఆ ప్రదేశంలో మొక్కలు నాటారని స్థానికులు తహసీల్దార్ ఎ.శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేశారు. పెద్దల సమక్షంలో స్థానికులు పూజలు చేసేందుకు గుడి ప్రదేశం ఖాళీ చేసి ఇవ్వాలని కోరగా ఈ ప్రదేశం దళితులకు మాత్రమే అని, ఇతర కులాలకు ఇచ్చేందుకు వీలులేదని మర్రణకు దిగినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. గుడిప్రదేశానికి స్థలాన్ని కేటాయించి న్యాయం చేయాలని స్థానికులు తహసీల్దారును కోరారు.


అయినవిల్లి సిద్ధివినాయక ఆలయంలో వంగవీటి రాధ

అయినవిల్లి: తొలి పూజలందుకునే సిద్ధివినాయకుని పూజలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణనాథుని విగ్రహాలు గ్రామాల్లో ప్రతిష్ఠించారు. గణపతి ఆలయాలను మామిడితోరణాలతో అలంకరించి 21పత్రాలతో పూజలు చేశారు. కొండుకుదురులంక, పొట్టిలంక, మాగాం, వీరవల్లిపాలెం, మడుపల్లి, చింతనలంక, పోతుకుర్రు, తొత్తరమూడి, అయినవిల్లిలంక, క్రాప, కె.జగన్నాధపురం తదితర గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేకపూజలు చేశారు.

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న

ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి

మామిడికుదురు: ప్రతిఒక్కరూ సేవాగుణం కలిగి ఉండి మదర్‌థెరిస్సా బాటలో పయనించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రేమ, శాంతి, కరుణ, వాత్సల్యాలకు పర్యాయపదంగా మదర్‌థెరిస్సా పేరు నిలుస్తోందన్నారు. మదర్‌థెరిస్సా జయంతిని నగరం పంచాయతీ కార్యాలయంలో మదర్‌థెరిస్సా గ్రామాభివృద్ధి సంఘం, మామిడికుదురులోని దీప్తి స్కూలులో ఘనంగా నిర్వహించారు. ప్రార్థించే పెదవుల కన్నా సాయంచేసే చేతులు మిన్న అని తెలిపిన మదర్‌థెరిస్సా బాటలో ప్రతిఒక్కరూ పయనించాలని కోరారు. నగరం హైస్కూలు విద్యార్థులకు అభివృద్ధి సంఘంవారు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నగినాపాతిమా, రిటైర్డు ఎంఈవో నీతిపూడి చంద్రరావు, ముత్యాల సత్యనారాయణ, రాయుడు జనార్దన్, పిల్లి ప్రసాద్, కందాల వెంకటేశ్వరరావు, పెండ్యాల సోమయాజులు, దీప్తి కళాశాల కరస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.


నగరంలో మదర్‌థెరిస్సా విగ్రహానికి నివాళులర్పిస్తున్న మదర్‌థెరిస్సా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు

'బెల్టు' తీయడం లేదు

యథేచ్ఛగా మద్యం విక్రయాలు అమలుకు నోచుకోని ప్రభుత్వ నిర్ణయం

అయినవిల్లి: బెల్టుషాపులను నియంత్రించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ప్రజాభీష్టం మేరకు మద్యంబెల్టుషాపులను మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. క్షేత్రస్థాయిలో మద్యాన్ని బెల్టుషాపుల ద్వారా విక్రయాన్ని నిషేధించకపోగా యథేచ్ఛగా రేట్లు పెంచి మరీ విక్రయిస్తున్నారు. బెల్టుషాపులను నియంత్రించాల్సిన ఎక్సైజ్, పోలీసు అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. నెలవారీ మామూళ్ల అందడంతో విక్రయదారులకు అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నారు. మద్యనిషేధం ప్రకటించిన రెండ్రోజులు మాత్రమే అధికారులు బెల్టు షాపులు మూయించారు. తర్వాత ప్రధాన షాపుల ఆధ్వర్యంలో బేరలు కుదరడంతో బెల్టు మూడుపువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది. రహదారులు బెల్టుషాపుల వద్ద సంతలను తలపిస్తున్నాయి. అధికారులు ప్రభుత్వ నిర్ణయాన్ని అనుసరించి బెల్టుషాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ముద్రగడకు మద్దతుగా కాపుల నిరసన

ఆకులు కట్టుకొని వినూత్న ప్రదర్శన

అంబాజీపేట: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం చేపట్టే పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడాన్ని నిరసిస్తూ అంబాజీపేట కాపు నేతలు ఆకులు కట్టుకొని వినూత్నప్రదర్శన నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్‌లో కాపులు ప్రభుత్వానికి, మంత్రులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం ఆంక్షలు లేకుండా అనుమతి ఇచ్చినప్పుడు ముద్రగడ పాదయాత్ర మొదలుపెడతరన్నారు. ఉద్యమం ఆగిపోయిందని కొందరూ మంత్రులు ప్రకటనలు చేస్తున్నారని, శాంతియుతంగా పాదయాత్ర చేయాలన్నే లక్ష్యంతో ముద్రగడ ఆగుతున్నారన్నారు. కార్యక్రమంలో శిరిగినీడి వెంకటేశ్వరరావు, మైపాల తాతాజీ, రవణం హరి, అప్పన శ్రీను, అరిగెల సూరిబాబు, వంగా శ్రీరామకృష్ణ, యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, నందెపు శ్రీను పాల్గొన్నారు


అంబాజీపేటలో ఆకులు కట్టుకొన్ని వినూత్న ప్రదర్శన చేస్తున్న కాపునేతలు





ముఖ్యమంత్రి చంద్రబాబుకి సైకిల్‌ను చూపిస్తున్న కార్యకర్తలు, అభిమానులు



నగరంలోని ప్రధాన సెంటర్లలో సాగిన ముఖ్యమంత్రి ప్రచారం



మేడలు, డాబాలపై నుంచి సీఎం రోడ్ షో ను చూస్తున్న ప్రజలు

37 ఏళ్లుగా ఆదరిస్తున్నారు

బీసీలకు జన్మజన్మలకు రుణపడి ఉంటా!
టీడీపీకి బీసీలు వెన్నెముక..
రాజకీయ రిజర్వేషన్లు లేకుండా..
కాపులను బీసీ జాబితాలో చేరుస్తాం!

కాకినాడ డీమార్ట్, డైరీఫారం వద్ద సభలో సీఎం చంద్రబాబునాయుడు

కాకినాడ సిటీ



టీడీపీకి బీసీలు వెన్నుముక అని సీఎం చంద్రబాబు అన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి 37 ఏళ్లుగా ఆదరిస్తున్నారన్నారు. వారికి అన్యాయం తలపెట్టనన్నారు. కాపులకు ఇచ్చిన హామీ మేరకు వారికి రాజకీయ రిజర్వేషన్ లేకుండా బీసీ జాబితాలోకి చేర్చి హామీని నిలబెట్టుకుంటామన్నారు. కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల సందర్భంగా శనివారం కాకినాడ నగరపరిధిలోని గొడారి గుంట డీమార్ట్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో ఆయన ప్రసంగించారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటు పడుతుందన్నారు. బీసీ సబ్‌ప్లాన్ ద్వారా బడ్జెట్‌లో రూ.10వేల కోట్లు కేటాయించామన్నారు.

నడిరోడ్డుపై కాలుస్తానన్నాడు..భావితరాలకు నేర్పించే భాష ఇదేనా..

వైసీపీ అధినేత సీఎం స్థాయిలో ఉన్న తనను నడిరోడ్డుపై కాల్చుమని అన్నాడని, ఈ వివాదాస్పద వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోమని ఆదేశించినా మళ్లీ సభలో ఉరి తీయమంటాడు, రాళ్లతో కొట్టమంటాడు అంటూ జగన్ వ్యాఖ్యలపై సీఎం అభ్యంతరం తెలుపుతూ మన భావితరాల పిల్లలకు నేర్పించే భాష ఇదేనా అంటూ జగన్‌పై చంద్రబాబు విరుచుకుపడ్డారు.

అర్హులైన అందరికీ ఇళ్లు కట్టిస్తాం.. ఆస్తి విలువ పెంచుతాం..

కాకినాడలో 34,179 మంది ఇళ్లు లేని వారు ఉన్నారని, వీరందరికీ ఇళ్లు నిర్మించేందుకు ఏడీబీ రోడ్డును ఆనుకుని ఉన్న 150 ఎకరాలు స్థలం చూస్తున్నామని, కొంచెం వివాదాల్లో ఉన్నప్పటికీ సొంతింటి కలను నెరవేరుస్తామన్నారు.

భూకబ్జాదారులు, బెట్టింగ్ ముఠాలను శిక్షిస్తాం.. నగరంలో భూకబ్జాదారుల భరతం పడతామని చంద్రబాబు తెలిపారు. రూ.5కోట్లు విలువైన భూమిని ప్రభుత్వానికి ఇచ్చి రూ.50కోట్లు విలువ చేసే భూమి అక్రమంగా తీసుకోవడంపై అక్రమాలు చోటు చేసుకున్నాయని, వాటిని పైకితీసి చర్యలు చేపడతామన్నారు. మిగిలిన 66 సెంట్ల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని వాటిని సద్వినియోగం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో ఏటీఎంలలో దొంగలు పడి సొమ్ములు చేసుకున్నారని, ప్రస్తుతం క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతూ అరాచకాలకు దిగుతున్నారని, ఇటువంటి వారి పట్ల ఏ విధమైన చర్యలు చేపట్టాలో మీరే చెప్పాలంటూ ప్రజానీకానికి సూచించగా శిక్షించాలి.. శిక్షించాలి అంటూ వారి నుంచి సమాధానం రాబట్టారు. క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల భరతం పడతామని పేర్కొన్నారు.

> ### గెలిచిన వాళ్లు.. తప్పు చేస్తే ఊరుకోను!
>
> **పోర్టుసిటీ:** మీరు ఎన్నికలలో ఓటేసి గెలిపించిన ఏ అభ్యర్థి అయినా తప్పు చేసినట్లు తేలితే..కొత్తగా చట్టం తీసుకు వచ్చి వారిపై చర్యలు తీసుకుంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ వద్ద రోడ్ షోలో మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరుగా టీడీపీకి పేరుందని, పార్టీ సిద్ధాంతాలను ఎవరు ఉల్లంఘించినా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. టీడీపీ, బిజెపి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని, వారు ఏ తప్పు చేసినా ప్రత్యేకంగా చట్టం తీసుకువచ్చి వారి భరతం పట్టేలా చూస్తానన్నారు. రెబల్స్ ఉంటే పోటీ నుండి తప్పుకోవాలని, లేదంటే చర్యలు తప్పవన్నారు. వారిని పార్టీలోకి తిరిగి తీసుకునే అవకాశం ఇవ్వనన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బె ల్టు షాపుల బెల్టు తీసామని, ఇసుకాసురులకు కూడా చెప్పి చూస్తున్నామని దారికి రాకుంటే వారికి చుక్కలు చూపిస్తామన్నారు. చేసిన అవినీతి అక్రమాలకు ప్రతీ శుక్రవారం కోర్టుకు వెళ్ళే వ్యక్తి నాపై విమర్శలు చేయడం బాధగా ఉందన్నారు.
>
> **దేరాబాబాపై తీర్పు వస్తే రోడ్డెక్కి దుర్మార్గమా!..** గుర్మీత్ సింగ్‌పై 2002లో పెట్టిన కేసుపై సిబిఐ కోర్టుతీర్పు వస్తే దుర్మార్గానికి పాల్పడడంపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు హర్యానాలో 2002లో నమోదు చేసిన కేసుపై కోర్టు తీర్పు వెలువడిన వెంటనే అతని అనుచరులు దుర్మార్గంగా రోడ్లపై అల్లర్లకు దిగడం హేయమైన చర్యగా అభివర్ణించారు.

ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న కాకినాడలో అరాచకాలకు తావులేకుండా శాంతి భద్రతలు కాపాడేందుకు చర్యలు చేపడతామన్నారు. పులివెందుల్లా కాకినాడను మార్చేందుకు కొంతమంది వైసీపీ నేతలు అధికారాన్ని చేజిక్కించుకుందామని వచ్చారని ప్రజలే నిర్ణయించాలని కాకినాడను ప్రశాంతంగా మార్చేందుకు స్మార్ట్‌సిటీగా తయారు చేసేందుకు ప్రగతిపథాన నడిపించేందుకు చర్యలు చేపడుతున్న టీడీపీని ఆదరించేందుకు సమయం ఆసన్నమయ్యిందన్నారు.

సుదీర్ఘ భవిష్యత్... కాకినాడ నగరం భవిష్యత్‌లో అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. కత్తిపూడి నుంచి గుడిమెళ్లంక వరకు జాతీయ రహదారి ఏర్పాటు, పెట్రోకాంప్లెక్స్ నిర్మాణాలు, బకింగ్‌హామ్‌కెనాల్ ద్వారా జలరవాణా, కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణాలతో పాటు విశాలమైన రహదారుల ఏర్పాటు ద్వారా నగరానికి సుదీర్ఘమైన భవిష్యత్ ఉందన్నారు. కాకినాడ నగరాభివృద్ధి కాంగ్రెస్ హాయంలోనా, టీడీపీ హాయాంలోనా మీరే చెప్పాలంటూ ప్రజానీకాన్ని కోరారు. టీడీపీలోనే.. టీడీపీలోనే.. అంటూ ప్రజానీకం హర్షామోదం తెలిపారు. వైసీపీని అడ్డుకోవాలని, అరాచకాలకు ఓటు ద్వారా చరమగీతం పాడాలని కోరారు.


1100 నెంబర్‌తో సమస్యలు పరిష్కారం... ఈ నెంబరుకు ఫోన్ చేస్తే చాలు.. సంబంధిత సమస్యలు పరిష్కరించేందుకు వీలుగా ఏర్పాటు చేశామని చంద్రబాబు అన్నారు. ఈ నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించడం ద్వారా నాణ్యమైన సుపరిపాలన అందించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు.

● **24 గంటలూ కరెంట్...** రాష్ట్రంలో 24గంటలూ కరెంట్ విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. తూర్పు డిస్కం నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించడంలో ముందంజలో ఉందన్నారు.

● **మీ ఓటే నాకు ఒక పెద్ద టానిక్..** నగరపాలక సంస్థకు జరిగే ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ అభ్యర్థులను గెలిపించేందుకు కమలం, సైకిల్ గుర్తులపై ఓటు వేయడం తనకు ఓ పెద్ద టానిక్ అని తమ అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని, తద్వారా నీతి నిజాయితీ గల పరిపాలన అందిస్తామని చంద్రబాబు ఓటర్లను కోరారు. కాకినాడ, విశాఖను కలుపుతామన్నారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామన్నారు.

> ### ఇప్పుడు ఉద్యోగుల్లో టెన్షన్ లేకుండా చేశా!
>
> **గ**తంలో సీఎంగా ఉన్నపుడు స్ట్రిక్ట్‌గా ఉండేవాడ్ని. దీంతో అధికారులు, ఉద్యోగులు టెన్షన్‌తో ఉండేవాళ్లు. టెన్షన్‌గా ఉన్నపుడు సరైన ఫలితాలు రాబట్టలేం. ఫ్రీడం ఇస్తే మంచి ఫలితాలు వస్తాయి.' అని సీఎం చంద్రబాబు కాకినాడ సభలో వ్యాఖ్యానించారు. ఇపుడు అన్నీ ఆన్‌లైన్ అనుసంధానం చేయడం వల్ల పారదర్శకత పెరిగిందని, వేగవంతంగా చేయాల్సిన పనులకు రెడ్ అలెర్ట్ చేస్తున్నామని సీఎం వివరించారు.

41వ డివిజన్‌లో పురందేశ్వరి




గాంధీనగర్ (నాగమల్లితోట జంక్షన్): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో 48వ డివిజన్ బీజేపీ అభ్యర్థి గోడి సత్యవతి ప్రచారంలో బీజేపీ నాయకురాలు పురందేశ్వరి పాల్గొన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధిని చూసి కార్పొరేషన్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ చేకూర్చాలన్నారు. అనతరం 39వ డివిజన్‌లో బీజేపీ అభ్యర్థి బీర కృష్ణప్రియ ప్రచారంలోకూడా పాల్గొన్నారు. ప్రచారంలో సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, టీడీపీ నాయకులు , బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

41వ డివిజన్‌లో విజయసాయిరెడ్డి ప్రచారం

గాంధీనగర్, (నాగమల్లితోట జంక్షన్): కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో 41వ డివిజన్ వైసీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామలక్ష్మికి ఓటు వేసి గెలిపించాలని వైసీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఓటర్లను కోరారు. మూడున్నరేళ్ళలో రాష్ట్రం అభివృద్దిలో కుంటుపడిందన్నారు. రానున్న రోజుల్లో వైసీపీదే విజయం, జగన్ ద్వారానే విజయం అన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే కాకినాడ నగర అభివృద్ధి: కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు

డైరీఫారంసెంటర్ (కాకినాడ): గత పది సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ హాయంలోనే నగరంలో అభివృద్ధి జరిగిందని కేంద్ర మాజీ మంత్రి మల్లిపూడి మంగపతి పళ్లంరాజు పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా శనివారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పంతం నానాజీతో కలిసి పలు డివిజన్లలో పళ్లంరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నగరపాలక సంస్థలో కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తించాలన్నారు. రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సమస్య వంటి ఎన్నో సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. డీసీసీ అధ్యక్షుడు నానాజీ మాట్లాడుతూ 17 డివిజన్లలో అభ్యర్థులను పోటీకి నిలిపామని, ఆరు డివిజన్లలో అభ్యర్థుల విజయం ఖాయమన్నారు. మిగతా డివిజన్లలోని గణనీయంగా ఓట్లశాతం లభించనుందన్నారు. ఈ సందర్భంగా 3,13, 22, 24, 38, 50 డివిజన్లలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ నులుకుర్తి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు, రాష్ట్ర లీగల్‌సెల్ చైర్మన్ సుందరరామశర్మ, పీసీసీ అధికార ప్రతినిధి బాలేపల్లి మురళీధర్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు మార్టిన్, తూముబన్ను, నాయకులు మచ్చా అప్పాజి, ఆకుల వెంకటరమణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచార కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పళ్లంరాజు, పంతం నానాజీ

గుర్తుతెలియని వ్యక్తి మృతి

పిఠాపురం: పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తి మరణించాడు. రైల్వేస్టేషన్‌లోని రెండో ప్లాట్ ఫారమ్ సమీపంలో సుమారు 55 సంవత్సరాల వ్యక్తి మరణించి ఉండగా శనివారం సామర్లకోట రైల్వేపోలీసులు గుర్తించారు. చామనచాయ రంగులో ఉన్నాడు. అతని గడ్డం, జుట్టు తెలుపురంగులో ఉంది. తెలుపురంగు లుంగీ, బిస్కట్ కలర్ ఫుల్‌డ్రాయర్ ధరించి ఉన్నాడు. రైలు దిగేటప్పుడు జారిపోవడం లేదా అనారోగ్యానికి గురై మరణించినట్లు భావిస్తున్నారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. అతనిని గుర్తించిన వారు సామర్లకోట రైల్వేపోలీసులకు సమాచారం అందించాలని జీఆర్‌పీ హెచ్‌సీ కోరారు.

ఘనంగా ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

- పలు సెంటర్లలో కొలువుదీరిన వినాయకుడు
- ప్రత్యేక పూజలు

పిఠాపురం: వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో గణనాథులు కొలువుదీరారు. చవితిని పురస్కరించుకుని వీధుల్లో ఉన్న స్థానిక కమిటీల ఆధ్వర్యంలో విగ్రహాలను ఏర్పాటు చేశారు. తారకరామనగర్, డ్రైవర్స్‌కాలనీ, మిరపకాయల వీధి, కోటవారివీధి, అగ్రహారం, గాలిగంగాలమ్మగుడి వీధి, పాతబస్టాండు, డ్రైవర్స్‌కాలనీ, చిట్టోడితోట, వెలంపేట, మోహన్‌నగర్, మారెమ్మతల్లి గుడి, ప్రభుత్వాసుపత్రి సెంటర్, గుట్ల వీధి, జగ్గయ్యచెరువుకాలనీ, కత్తులగూడెం, సీతయ్యగారితోట సహా పట్టణంలోని అన్ని వీధుల్లోనూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిళ్లలో నిలిపిన వినాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిఠాపురం పాదగయ క్షేత్రంలోని గణనాథుడికి ప్రత్యేక పూజలు జరిగాయి. పాదగయలో జరిగిన కార్యక్రమాల్లో ఆలయకమిటీ ఛైర్మన్ కొండేపూడి ప్రకాష్, ఈవో చందక దారబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణలు

పట్టణంలోని తారకరామనగర్, అయ్యప్పస్వామి గుడి, అగ్రహారం, చిట్టోడితోట, శిష్టికరణాల వీధిలో ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహాలు, పెద్దబజారులో ఏర్పాటు చేసిన అభయగణపతికి చేసిన అలంకారాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇక్కడ వినాయకుడికి ఇరువైపులా ఏనుగులు ఆశీర్వదిస్తున్నట్లు ఏర్పాటు చేశారు. మారెమ్మతల్లి గుడి వద్ద శివపార్వతుల ఒడిలో వినాయక విగ్రహం అందరిని ఆకట్టుకుంది. కూరగాయల మార్కెట్‌లో వినాయకుని విగ్రహంపై సీతాదేవి, ఇరువైపులా హనుమంతుని రూపాలను ఉంచారు.



వినాయకుడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వర్మ

గొల్లప్రోలులో

ఈబీసీ కాలనీ, కరణంగారితోట, రాయవరం రోడ్డు, కొత్తపేట, శివాలయం వీధి, మార్కండేయపురం, దేవినగరం, కంకరరేవడ్లు, పాపయ్యచావిడి వీధి సహా పలు ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు నెలకొల్పారు. ఈబీసీ కాలనీ మండల పరిషత్ పాఠశాల వద్ద నెలకొల్పిన చాక్లెట్ గణపతి, వడ్డి వారి సెంటర్‌లో వెంకటేశ్వరస్వామి అలంకారంలోని వినాయక విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శివాలయంలోని వినాయక ఆలయంలో భక్తులు దర్శనానికి బారులు తీరారు.

శ్రీకాకుళం ఎమ్మెల్యే పూజలు

కరణంగారితోటలోని వినాయక ఆలయాన్ని శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎమ్మెల్యే గుండా లక్ష్మీదేవి సందర్శించారు. ఆలయంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను సత్కరించారు.

కొత్తపల్లిలో

కొత్తపల్లి: వినాయక చవితి సందర్భంగా కొత్తపల్లి మండలంలో పలు గ్రామాల్లో గణనాథులు కొలువుదీరారు. ఈ సారి ప్రతి గ్రామంలో ప్రధాన సెంటర్లలో మట్టి వినాయకుని ప్రతిమలను ప్రతిష్ఠించారు. వాకతిప్ప, కొత్తపల్లి, రవీంద్రపురం, ఉప్పాడ, కొండెవరం, కోనపాపాపపేట, గోర్స, కొమరగిరి తదితర గ్రామాల ప్రధాన కూడళ్ళలో భారీ గణనాథుల విగ్రహాలను ఏర్పాటుచేశారు. ఆయా గ్రామాల్లో భక్తులు శుక్రవారం తెల్లవారుజాము నుంచి వినాయకుని పందిళ్ళల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కొత్తపల్లి పోలంగుమ్మం సెంటర్లో నెలకొల్పిన భారీ గణనాథుడు

పిఠాపురం మండలంలో

పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. చిత్రాడ, కుమారపురం, ఎఫ్‌కేపాలెం, జల్లూరు, విరవ, విరవాడ, కందరాడ, బి.ప్రత్తిపాడు, భోగాపురం, రాపర్తి, రాయవరం, జములపల్లి, నరసింగపురం, గోకివాడ తదితర గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన చవితి పందిర్ల వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రసాదాలు పంపిణీ చేశారు.

వైభవంగా జైగణేష్‌స్వామి గ్రామోత్సవం

పిఠాపురం: పట్టణంలోని కోటగుమ్మం సెంటర్‌లో జైగణేష్ స్వామి గ్రామోత్సవం కన్నుల పండువగా జరిగింది. గణేష్ మాల ధరించిన భక్తులు గ్రామోత్సవంలో పాల్గొన్నారు. వినాయకచవితి సందర్భంగా తెల్లవారుజామున స్వామికి సంకల్పం, మహన్యాసపారాయణ, విఘ్నేశ్వర పూజ, 11 ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ స్వామిని దర్శించుకుని పూజలు జరిపారు. అన్నవరం దేవస్థానం తరపునే కాకుండా విశ్వవిజ్ఞానవిద్యా ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్‌ఆలీషా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకుడు మైలవరపు రామకృష్ణ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించగా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ ఛైర్మన్ కోడిగుడ్డు మాణిక్యాలరావు, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు రామోజు సత్యనారాయణమూర్తి, నల్లా గోవిందు, కొత్త నాగేశ్వరరావు, రేపాక దత్తు, శీరం రామజోగి, నంది గ్రామం పద్మజ, ఈవో సీహెచ్‌వీ రమణమూరి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపాదవల్లభుని జయంతి

పిఠాపురం: శ్రీపాదవల్లభుని జయంతి ఘనంగా జరిగింది. శ్రీపాదశ్రీవల్లభ మహా సంస్థానంలో జయంతిని పురస్కరించుకుని స్వామిని పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు, పూలంగి సేవ, అభిషేకాలు జరిగాయి. మహాన్నదానం నిర్వహించారు. అనంతరం శ్రీపాదశ్రీవల్లభుల గ్రామోత్సవం, ఊయలసేవ వైభవంగా జరిగింది. సంస్థానం పీఠాధిపతి సజ్జనగడ రామస్వామి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో శ్రీపాదశ్రీవల్లభ సంస్థానం ఛైర్మన్ రెడ్డెం శేషారావు, సేవా సంఘం ఛైర్మన్ చక్కా చలపతిరావు(బాబి), కమిటీల ప్రతినిధులు తోట ఏడుకొండలు, చక్కా దత్తచలపతిరావు, రేపాక సుబ్బారావు, కొరుప్రోలు శ్రీనివాస్, పెనుమల్లు వెంకటరెడ్డి, నామా దొరబాబు, రెడ్డెం రామరావు, గ్రంధి సూర్యనారాయణమూర్తి, రెడ్డెం సూర్యకామేశ్వరరావు, సోము సత్యనారాయణ, రావుల మాధవరావు, కొండేపూడి రాంబాబు పాల్గొన్నారు.



స్వామిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే వర్మ

వస్త్ర దుకాణంలో అగ్నిప్రమాదం: రూ.4 లక్షలు నష్టం

పిఠాపురం: పట్టణంలోని మునిసిపల్ కార్యాలయ సమీపంలో దుస్తుల షాపులో అగ్నిప్రమాదం జరిగింది. రూ.4 లక్షల ఆస్తినష్టం సంభవించింది. చెరుకుల కాలువ చెంతనే ఉన్న దుర్గా క్లాత్‌స్టోర్సు యజమాని దొడ్డి నాగేంద్ర వినాయక చవితి సందర్భంగా పూజ నిర్వహించిన అనంతరం షాపునకు తాళం వేసి ఇంటికి వెళ్లిపోయాడు. దేవుని వద్ద ఉంచిన దీపం నుంచి మంటలు అంటుకుని చెలరేగాయి. షాపు నుంచి పొగలు వస్తుండడంతో అక్కడ ఉన్న ప్రజలు తాళాలు బద్దలు కొట్టారు. సమాచారం అందుకున్న పిఠాపురం అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో షాపులోని దుస్తులు దగ్ధమయ్యాయి.



దగ్ధమైన వస్త్రాలు

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్యా	నేనేరాజు నేనేమంత్రి

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీలో జిల్లాదే అగ్రస్థానం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి చంద్రయ్య

గొల్లప్రోలు రూరల్: మీజిల్స్-రూబెల్లా వ్యాక్సినేషన్‌లో తూర్పుగోదావరి జిల్లా రాష్ట్రంలోనే ప్రథమస్థానంలో ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ చంద్రయ్య తెలిపారు. ఇప్పటి వరకూ 11.94 లక్షల మందికి వ్యాక్సిన్ చేయడం ద్వారా 98 శాతం లక్ష్యాన్ని పూర్తి చేశామని చెప్పారు. ఆయన గొల్లప్రోలు పీహెచ్‌సీని శనివారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన తొమ్మిది పీహెచ్‌సీలతో పాటు గొల్లప్రోలు పీహెచ్‌సీని 24గంటల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. గొల్లప్రోలు పీహెచ్‌సీకి అదనంగా స్టాఫ్‌నర్స్, వైద్యుడిని నియమిస్తామన్నారు. జిల్లాలో జనవరి నుంచి ఇప్పటి వరకూ 24 డెంగ్యూ కేసులు, 14 మలేరియా కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఆస్పత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇళ్ల వద్దే జరుగుతున్న డెలీవరీలను తగ్గించి ఆసుపత్రుల్లో జరిగేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, కల్పిస్తున్న సౌకర్యాలతో పీహెచ్‌సీలు, ఆస్పత్రుల్లో డెలీవరీల సంఖ్య గతంలో కంటే పదిశాతం పెరిగిందని చెప్పారు. ఆయన వెంట గొల్లప్రోలు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రావణి ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న చంద్రయ్య

మదర్ థెరెసా జయంతి వేడుకలు

పిఠాపురం: భారతరత్న మదర్ థెరెసా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. పాతబస్టాండ్ పెట్రోల్ బంక్ వద్ద ఉన్న థెరెసా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ విజయశేఖర్ సహకారంతో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాత బస్టాండ్ మునిసిపల్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రమేష్, ఏటూజెడ్ వలంటీర్ సారా శేఖర్, వేణుం శ్రీనివాసరావు, పిండి శ్రీనివాస్, రావుల అయ్యన్న, రేలంగి సుధాకర్, సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆదర్ష్ కళాశాలలో ...

గొల్లప్రోలు రూరల్: చేబ్రోలు ఆదర్ష్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మదర్‌థెరెసా చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ధర్మరాజు, డాక్టర్ టీవీకే రామలింగేశ్వరరావు, కేఎన్‌వీ ప్రసాదరావు, ఎమ్.బ్రహ్మాజీ, లావణ్య, సీహెచ్.సూర్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల చించివేత: ఫిర్యాదు

కొండెవరం(కొత్తపల్లి): కొండెవరంలో కొందరు ఆకతాయిలు జాతీయ జెండాతో పాటు ఎమ్మెల్యే ఫ్లెక్సీని చించివేశారు. గ్రామస్థులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఆగస్టు 15 సందర్భంగా కాటన్ విగ్రహం ఎదురుగా జాతీయ జెండాను, వినాయక చవితి సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు పలువురు కార్యకర్తల ఫొటోలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు మొదట జాతీయ జెండాను, తర్వాత ఫ్లెక్సీను బ్లేడ్‌తో కోసినట్టు గ్రామస్థులు గుర్తించారు. ఎంపీటీసీ సభ్యుడు గాది రాజబాబు కొంతమంది అనుమానితుల పేర్లతో ఫిర్యాదు చేశారు. జాతీయ జెండాను చింపిన వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు.

గొల్లప్రోలు ఇన్‌చార్జి కమిషనర్‌గా రామ్మోహన్

గొల్లప్రోలు: నగర పంచాయతీ ఇన్‌చార్జి కమిషనర్‌గా పిఠాపురం కమిషనర్ ఎం.రామ్మోహన్‌ను నియమిస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ కన్నబాబు ఉత్తర్వులు జారీ చేశారు. గొల్లప్రోలు కమిషనర్‌గా పనిచేసిన సత్యనారాయణమూర్తిని కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో కాకినాడ రెవెన్యూ అధికారిగా బదిలీ చేశారు. దీంతో ఈ నెల 11వ తేదీన నగరపంచాయతీ మేనేజరు జయకర్‌కు కమిషనరుగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అయితే రెండు వారాలు గడవకముందే ముందు ఇచ్చిన ఉత్తర్వుల్లో మార్పు చేసి పిఠాపురం కమిషనర్ రామ్మోహన్‌కు గొల్లప్రోలు నగర పంచాయతీ బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రామ్మోహన్ నగరపంచాయతీ తొలి రెగ్యులర్ కమిషనర్‌గా పనిచేశారు.

మధ్యాహ్న భోజనం పక్కాగా అమలు చేయాలి

కె.గంగవరం: పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని నిబంధనల ప్రకారం పక్కాగా అమలు చేయాలని ఎంఈవో ఏ.నాగరాజు ఉపాధ్యాయులను ఆదేశించారు. శనివారం ఊడిమూడి పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.





మోడరన్ విద్యా సంస్థల ఆవరణలో గణపతి ఉత్సవాలు





మేదర్లు ఏర్పాటు చేసిన కాణిపాకం వినాయక విగ్రహం



కె.గంగవరం యండగండిలో గణపతి వేడుకలు

ఘనంగా గణపతి నవరాత్రులు ప్రారంభం

రామచంద్రపురం: పట్టణంలో గణపతి నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. బాలభక్త సమాజం, మహేంద్ర మేదర్ల సంఘం, లక్ష్మీగణపతి రెడీమేడ్ క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, శ్రీభక్తాంజనేయ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్, పాత బస్టాండులో ఆటో యూనియన్, శ్రీత్యాగరాజ సంగీత సభ ట్రస్ట్‌తో పాటు పలు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు విశేషంగా ఆకటుకుంటున్నాయి.

మట్టి గణపతికి వెండి ఆభరణాలు: డఫేదార్ నూతి సెంటర్‌లో బాలభక్త సమాజం ఏర్పాటు చేసిన గణపతి ఆలయంలో కమిటీ సభ్యులు మట్టి గణపతిని తయారుచేసి ప్రతిష్ఠించారు. 40 మంది ఆలయ కమిటీ సభ్యులు గణపతి మాలధారణచేసి దీన్ని ప్రతిష్ఠించారు. వినాయకుడికి కిరీటంతోపాటు పలు వెండి ఆభరణాలు పెట్టడంతో భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ విగ్రహాన్ని యామన ప్రకాశరావు, యామన తిరుమల రూపకల్పన చేశారు. లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ 45 సంవత్సరాలుగా గణపతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

58 కిలోల లడ్డూ ఊరేగింపు: బాలభక్త సమాజం డఫేదార్ నూతి సెంటర్‌లో గణపతి నవరాత్రులను 58 సంవత్సరాలుగా చేస్తున్న కారణంగా 58 కిలోల లడ్డూను ప్రసాదంగా సమర్పించారు. తాపేశ్వరం సురుచి ఫుడ్స్ సంస్థ ఉచితంగా అందజేసిన ఈ లడ్డూను పట్టణంలో ఊరేగించారు. ఈ లడ్డూను తొమ్మిది రోజులపాటు స్వామి సన్నిధిలో ఉంచి ఆఖరి రోజున వేలంపాట నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.

మోడరన్‌లో నవరాత్రి వేడుకలు: మోడరన్ విద్యా సంస్థల ఆవరణలో గణపతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మోడరన్ అధినేత జీవీ రావు ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు చేశారు.

ఆకట్టుకుంటున్న రైలింజన్ ఆకారంలో పందిరి: రైలింజన్ ఆకారంలో ఉన్న వినాయక పందిరి ఆకట్టుకుంటోంది. మెయిన్ రోడ్డులో మహేంద్ర మేదర్ల సంఘం దీన్ని వేసింది. ఏటా ఈ సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితిని ఘనంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు భక్తిప్రపత్తులతో పూజలు చేస్తారు.

కె.గంగవరం:

మండలంలో శుక్రవారం గణపతి నవ రాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు పుస్తకాలను స్వామివారి పాదాల చెంత ఉంచి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.



పేదలకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న పృద్వీనారాజ్

సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

రామచంద్రపురం: మదర్‌థెరిసాను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు తనయుడు పృద్వీరాజ్ కోరారు. శనివారం చప్పిడివారి సావరంలోని మదర్‌థెరిసా విగ్రహానికి ఆయన నివాళులర్పించారు. మదర్ థెరీసా ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు, న్యాయవాది పోలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో థెరిసాకు నివాళులర్పించారు. కార్యక్రమంలో రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ నారపరెడ్డి పార్థసారధి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పసుపులేటి సత్తిబాబు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పెమ్మనబోయిన సత్యనారాయణ, సభ్యుడు పోతంశెట్టి కృష్ణ, నాయకులు నంబుల నాగు, గొల్లపల్లి కృష్ణ, కంచుమర్తి బాబూరావు తదితరులు నివాళులర్పించి వస్త్రాలు పంపిణీ చేశారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొట్టువాడ హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మదర్‌థెరీసా చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.సత్యనారాయణరాజు, పోలివెట్టి వీరబాబు, ఎన్.వెంకట్రాజు, కే.రామకృష్ణ పాల్గొన్నారు. భాష్యం స్కూల్ విద్యార్థులు ముచ్చుమిల్లి రోడ్డులోని బెతస్థ వికలాంగుల పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు, బియ్యం పంచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే.చక్రధర్, లిటిల్ ఛాంప్స్ ఇన్‌ఛార్జి బి.దుర్గాభవాని పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డ్వామా పీడీ రాజకుమారి

విధి నిర్వహణలో నిర్లిప్తత వద్దు

పీడీ రాజకుమారి

రామచంద్రపురం: ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పనికల్పించడంలో వంద శాతం టార్గెట్‌ను పూర్తి చేయాలని డ్వామా పీడీ రాజకుమారి కోరారు. శనివారం డివిజనల్ రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీవో కే.సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పీడీ రాజకుమారి మాట్లాడుతూ వందరోజులు పనికల్పించడంలో చాలా మండలాలు విఫలమయ్యాయన్నారు. ఉద్యోగులు నిర్లిప్తతతో పనిచేయడం సరికాదని ఆమె ఆగ్రహం వెలిబుచ్చారు. 2007 నుంచి ఈ రోజువరకూ అయిన పనులకు నెలాఖరులోగా జియోటాగ్ చేయాలని ఆమె ఆదేశించారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న పారిశుధ్యపనులపై కూడా ఆమె సమీక్ష నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రామచంద్రపురం: పట్టణ, మండల పరిధిలోని పలు గ్రామాలలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు డీఈ ఎస్.సురేష్ బాబు తెలిపారు. రామచంద్రపురం పట్టణం, మండల పరిధిలోని ఓదూరు, సరసాపురపుపేట, చోడవరం, యనమదల, మాలపాడు గ్రామాల పరిధిలోని విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించే నిమిత్తం కరెంట్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు.



హోమియో శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై నాగరాజు

వైద్య శిబిరంలో 295 మందికి పరీక్షలు

రామచంద్రపురం: చిలుకూరి సేవాసమితి ఏర్పాటు చేసిన హోమియో వైద్య శిబిరాన్ని ఎస్సై నాగరాజు ప్రారంభించారు. శనివారం హౌసింగ్ బోర్డులోని గోవిందక్షేత్రంలో రాజమహేంద్రవరం అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియో ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో వైద్యురాలు రోజా, సిబ్బంది 295 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిలుకూరి వీరవెంకటసత్యనారాయణ, సభ్యులు బళ్ళ సూర్యనారాయణ, అంకం గోపి, చిక్కం ఈశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, చిలుకూరి రామకృష్ణ, మధు, గౌరి తదితరులు పాల్గొన్నారు.

శ్రీను కుటుంబానికి వర్తక సంఘం చేయూత

కాజులూరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెద్దాపురప్పాడు గ్రామస్థుడు గాలిదేవర శ్రీను(45) కుటుంబాన్ని గొల్లపాలెం వర్తక సంఘ నాయకులు పరామర్శించారు. గొల్లపాలెం వర్తక సంఘంలో సభ్యుడిగా ఉన్న శ్రీనివాస్ కుటుంభానికి రూ.20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షుడు ఏ.వెంకటరమణ, వర్తక సంఘ నాయకులు వెలగా శివ, కొప్పిశెట్టి లక్ష్మీనారాయణ, బిరుదా రవి, పేకేటి అమ్మనకాపు, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఏ.అయ్యప్ప పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

రామచంద్రపురం: అమ్మా ఫౌండేషన్ వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో 30 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. శనివారం వైఎస్ఆర్ నగర్‌లో మదర్ థెరీసా జయంతి సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు చెలికాని స్టాలిన్ ముఖ్య అతిథిగా విచ్చేసి మదర్ థెరీసా సేవలను కొనియాడారు. ఓదా ప్రసాదరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు చందమామ వాసు, ఫౌండేషన్ నిర్వాహకులు జ్యోతిబాబు, విక్టర్‌పాల్, కర్విన్ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం:

అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	---
సూర్య స్క్రీన్-1	నేనే రాజు నేనే మంత్రి
సూర్య స్క్రీన్-2	ఫిదా

ద్రాక్షారామ:

శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సూర్య	లై



శ్రీను కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న వర్తక సంఘం

పారా లీగల్ వలంటీర్లకు శిక్షణ

రామచంద్రపురం: మండల న్యాయ సహకార సంస్థ ఆధ్వర్యంలో 23 మంది పారాలీగల్ వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. శనివారం జరిగిన ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి శివకిరణ్ వలంటీర్లకు హక్కులు, విధులను వివరించారు. వలంటీర్లకు రిటైనర్ కాకులవరపు రామచంద్రరావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చట్టాలపై అవగాహన కల్పించారు. అదాలత్ సభ్యుడు దొమ్మలపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గాత్రపోటీలలో విద్యార్థిని ప్రతిభ

కోరుకొండ: ఇటీవల ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 15వ గాత్ర సంగీత పోటీలలో నిడిగట్ల వికాష్‌ఫార్మశీ కళాశాలలో బీఫార్మశీ 2వ సంవత్సరం చదువుతున్న పి.సూర్యశ్రీతజ ప్రథమ బహుమతి గెలుచుకుందని కళాశాల చైర్మన్ తన్నీరు చినసుబ్బారావు తెలిపారు. ఈసందర్భంగా శ్రీతజను అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానాచార్యులు డాక్టర్ టీవీ నారాయణ, డాక్టర్ జి.సుమలత ఇతర అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కోరుకొండ: మండపాల్లో విఘ్నేశ్వరుడికి పూజలు చేస్తున్న చిన్నారులు



దివాన్ చెరువు: కరెన్సీ నోట్లతో అలంకరించిన వినాయకుడు



రాజానగరం: కోలాట కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు

గణేశ్ మారాజ్‌కీ జై

నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు

ప్రత్యేక మండపాల్లో కొలువుతీరిన గణనాథులు



రాజానగరంలోని కంచుపట్ల వారి రామాలయం వద్ద కొలువుదీరిన వరసిద్ది వినాయకుడు

రాజానగరం: వినాయక చవితి మహోత్సవాలు నియోకవర్గ కేంద్రమైన రాజానగరంతోపాటు మండలంలో పలుగ్రామాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మారుమూల గ్రామాల్లో సైతం ప్రత్యేక మండపాలు ఏర్పాటుచేసి భారీ ఎత్తులో ఉండే గణపతి విగ్రహాలను నెలకొల్పారు. రంగురంగుల విద్యుద్దీపాలంకరణల నడుమ కొలువుదీరిన గణనాథులను దర్శించుకునేందుకు ఆయా గ్రామాల్లో భక్తులు క్యూకడుతున్నారు. మండల కేంద్రమైన రాజానగరంలోని కోరుకొండ రోడ్డులోని గణపతి మందిరంవద్ద గణపతి నవరాత్రి ఉత్సవాలను కొన్నేళ్లుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. అలాగే స్థానిక కంచుపట్లవారి రామాలయ ప్రాంగణంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో దశాబ్ధకాలంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్థానిక సానావీధిలో ఏర్పాటుచేసిన మందిరం వద్ద ఏర్పాటుచేసిన కోలాటం కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకుంది. మండలంలో చక్రద్వారబంధం గ్రామంలో ఏర్పాటుచేసిన గణపతి ఉత్సవాల్లో గ్రామానికి చెందిన నల్లమిల్లి సత్యనారాయణ కుమారుడు వీరభద్రరావు, దుర్గాభవాని దంపతులుచే గ్రామపురోహితులు భవానీభట్ల సుబ్రహ్మణ్యశర్మ చేతులు మీదుగా ప్రత్యేక పూజలు గావించారు. అలాగే కానవరం, పల్లకడియం, రాధేయపాలెం, నరేంద్రపురం, వెలుగు బంద, నందరాడ, కలవచర్ల, సీతారాంపురం గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తు న్నారు. ఉత్సవాల్లో భాగంగా లంబోదరుడికి భారీ లడ్డూలను సమర్పించుకున్నారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో భాగంగా రాత్రి సమయాల్లో ఏర్పాటుచేసే పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

వాడవాడలా వినాయక చవితి వేడుకలు

కోరుకొండ: మండలంలోని 22 గ్రామాల్లో వాడవాడలా వినాయచవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అదేవిధంగా ప్రతి ఇంటా చిన్నా పెద్దా తమ తమ ఇళ్ల వద్ద విఘ్నేశ్వరుడి ప్రతిమలు, ఫొటోలు, పాలవెల్లులు అలంకరించుకుని కుటుంబ సమేతంగా బంధుమిత్రులతో వినాయకచవితి పండుగను ఆనందోత్సాహలతో జరుపుకున్నారు. జ్ఞానానికి, విద్యలకు, సూక్ష్మదృష్టికి, ప్రతీక అయిన గణపతిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అదేవిధంగా ఒక్కోగ్రామంలో సగటున 8 వరకూ వినాయక చవితి సందర్భంగా పెద్దపెద్ద గణపతి విగ్రహాలను ఏర్పాటుచేశారు. 9రోజులపాటు జరిగే గణపతి నవరాత్రులలో మొదటిరోజు శుక్రవారం, రెండో రోజు శనివారం, ఉదయం సాయంత్రం గణపతి ఉత్సవాల సందడిగా సాగాయి. ఈసందర్భంగా విద్యుత్ దీపాలంకరణ, అధ్యాత్మిక ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కోరుకొండ, జంబూపట్నం, బూరుగుపూడి, శ్రీరంగపట్నం, దోసకాయలల్లి, గాథాల సెంటర్లలో గణేష్ ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో..

సీతానగరం: మండలంలో ఘనంగా వినాయకచవితిని నిర్వహించారు. ప్రతి గ్రామంలోను వాడవాడలా గణపతిని నిలబెట్టి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. వాసవీ కన్యాకాపరమేశ్వరి ఆలయంలోను, ఆటో యూనియన్ ఆధ్వర్యంలోను ఘనంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

కరెన్సీ నోట్ల అలంకారంతో..

దివాన్‌చెరువు: శ్రీగణపతి నవరాత్రుల మహోత్సవాలు సందర్భంగా లాలాచెరువు హౌసింగ్‌బోర్డు కాలనీలోని కడలి రాఘవులు మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయకుడి ఉత్సవ విగ్రహం కరెన్సీనోట్ల అలంకారంతో భక్తులకు కనువిందు చేసింది. వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉత్సవ విగ్రహానికి ఒక రూపాయి నోట్ల దండలతో అందంగా అలంకరించారు. స్థానికులతోపాటు పరిసర కాలనీల్లోని భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వినాయక చవితి పర్వదినాన హౌసింగ్‌బోర్డు కాలనీలోని దాదాపు 3వేల కుంటుంబాలకు ప్రసాదం, అక్షింతలు, ఆహ్వానపత్రిక, ఒక పెన్నును వరసిద్ధి వినాయక కమిటీ ఇంటింటా పంపిణీ చేసింది. అలాగే వినాయక ఉత్సవ విగ్రహం వద్ద ఉంచిన 50 కిలోల లడ్డుప్రసాదాన్ని శుక్రవారం రాత్రి వేలం నిర్వహించారు. ఈ వేలంలో హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన శ్రీచక్రా కార్‌అండ్ ట్రావెల్స్ అధినేత ఎస్.చక్రధర్ దంపతులు రూ.70వేలకు లడ్డును దక్కించుకున్నారు.

గ్రామగ్రామాన కొలువుదీరిన గణనాథుడు

శ్రీగణపతి నవరాత్రుల ఉత్సవాలు సందర్భంగా గ్రామగ్రామానా వాడవాడలా గణనాథుని ఉత్సవ విగ్రహాలు కొలువుదీరాయి. దివాన్‌చెరువు, లాలాచెరువు, హౌసింగ్ బోర్డు, పాలచర్ల, శ్రీరామ్‌పురం, శ్రీకృష్ణపట్నం, పుణ్యక్షేత్రం, భూపాలపట్నం గ్రామాల్లోని వినాయకుని దేవాలయాలతోపాటు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మందిరాల్లో నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుతున్నారు. భూపాపట్నం, పుణ్యక్షేత్రం గ్రామాల్లో ఏర్పాటుచేసిన మందిరాల్లో ప్రతిష్టించిన వినాయక ఉత్సవ విగ్రహాలను భూపాలపట్నం సొసైటీ అధ్యక్షుడు పేపకాయల విష్ణుమూర్తి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈఉత్సవాల సందర్భంగా వినాయక ఆలయాలను, మండపాలను, రంగురంగల విద్యుదీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఉత్సవాలు జరిగే 9 రోజులు వినోద, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశామని ఉత్సవ కమిటీలు తెలిపారు.



దివాన్ చెరువు : లడ్డూను వేలంపాటలో దక్కించుకున్న భక్తుడు చక్రధర్



దివాన్‌చెరువు : పుణ్యక్షేత్రం గ్రామంలో కొలువుదీరిన వినాయకుని దర్శించుకుంటున్న భక్తులు

మొక్కల పెంపకం అందరి బాధ్యత

అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు

దివాన్‌చెరువు: మొక్కలు పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని, తద్వారా రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తిర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్ధా రాఘవరావు కోరారు. లాలాచెరువు సమీపంలోని గోదావరి మహా పుష్కరవనంలో శనివారం పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో కలసి వనం-మనం కార్యక్రమంలో భాగంగా 'ప్రకృతి ఒడిలో ఒక రోజు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మంత్రి రాఘవరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతనం విద్యార్థులనుద్ధేశించి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో 23శాతం ఉన్న అటవీ విస్తీర్ణాన్ని, 2029 సంవత్సరానికి 50శాతానికి పెంచాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న వనం-మనం కార్యక్రమంలో 25కోట్ల మొక్కలు నాటాలన్న లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందనిచెప్పారు. కావున ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద, పరిసరాలలోను, ఖాళీగా ఉన్న స్థలాల్లో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షి ంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు, అటవీ అధికారులచే వనం-మనం ప్రతిజ్ఞను మంత్రి రాఘవరావు చేయించారు. ఈకార్యక్రమంలో ఏపీఎఫ్‌డీసీ ప్రాంతీయ మేనేజర్ భరత్‌కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి నందినీ సలారియా, డీఎఫ్‌వోలు ప్రసూన, వెంకటేష్, పి.ప్రభాకరరావు, ప్రసాద్, డీఆర్‌బీ సాయి, విశ్వవిద్యాసంస్థల డైరెక్టర్ బర్ల విజయ్, దివ్య విద్యాసంస్థలు, గాయత్రి కళాశాల, భాష్యం, ఓక్‌ఉడ్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



వెంకటేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు

కోరుకొండ: బాధ్రపధ మాసం రుషిపంచమి, శనివారం సందర్భంగా వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుకొండ మండలం కాపవరం శ్రీభూసమేత వెంకటేశ్వరస్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు జరిగాయి. కోరుకొండ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల వెంకటేశ్వర స్వామివారి నూతన దేవాలయం నందు శ్రీభూసమేత వెంకటేశ్వరస్వామివారికి వైకానస ఆగమశాస్రం ప్రకారం ఆలయ ప్రధానార్చకులు ఫణికుమార్ ఆచార్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. ఈసందర్భంగా ఆలయ ముఖమండపం నందు విష్ణుసహస్రనామం, లలితా సహస్రనామం, గోవిందనామపారాయణ జరిగింది. అదేవిధంగా దేవును కోనేటి వద్ద గల వెంకటేశ్వరస్వామివారి సన్నిధిలోనూ, గాధరాడ ఓం శివశక్తిపీఠంలో గల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.



కాపవరంలో వెంకటేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

అరకొర నీటి సరఫరాతో అవస్థలు

• స్పిన్నింగ్ మిల్లు కాలనీ వాసుల ఆందోళన

• కొత్తబోరు పనులు వారం రోజుల్లో పూర్తి

• పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు

దివాన్‌చెరువు: గ్రామపంచాయతీ ప్రాంతంలో అరకొరగా నీటి సరఫరా చేస్తుండటంతో దీనితో తాము అనేక అవస్థలు పడుతున్నామని స్పిన్నింగ్‌మిల్ కాలనీవాసులు పలువురు వాపోయారు. లాలాచెరువు హౌసింగ్‌బోర్డు కాలనీలో పంచాయతీ పరిధిలో చేరి ఉన్న స్పిన్నింగ్ మిల్ కాలనీలో దాదాపు 1200 కుటుంబాలు నివసిస్తున్నాయి. కొద్ది నెలలుగా రోజుకు అరగంట మాత్రమే గ్రామపంచాయతీ నీటిని సరఫరా చేస్తోందని, ఆ నీటి ధార కూడా సన్నగా రావడంవల్ల తమ నీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరడం లేదని, కొందరు వాపోయారు. ఈ కారణంగా తాము తాగునీటితోపాటు వాడకానికి సైతం నీటిని కొనుగోలు చేసుకోవల్సి వస్తోందని కాలనీ వాసి రాంబాబు తెలిపారు. కుటుంబ అవసరాలను బట్టి నెలకు 2నుంచి 3ట్యాంక్‌ల నీటిని కొనుగోలు చేసుకోవల్సి వస్తోందని ఇది తమకు అదనపు భారం అవుతుందని ఆయన వాపోయారు. ఈవిషయమై పంచాయతీ అధికారులను కలిసి ఫిర్యాదు చేశామని కొత్తబోరు ఏర్పాటు చేస్తున్నాం సమస్య పరిష్కారం అవుతుందని చెబుతున్నారన్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తమకు నీటి కష్టాల నుంచి శాశ్వత పరిష్కారం లభించేందుకు చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై లాలాచెరువు హౌసింగ్‌బోర్డు పంచాయతీ కార్యదర్శి డి.వెంకటేశ్వరరావును వివరణ అడుగగా స్పిన్నింగ్‌మిల్ కాలనీలో ప్రస్తుతం 10లక్షల రూపాయల వ్యయంతో కొత్తబోరు వేస్తున్నామన్నారు. ఇంత వరకూ 600అడుగుల వరకూ బోరు తవ్వకం పనులు పూర్తయ్యాయని చెప్పారు. రానున్న వారం రోజుల్లో బోరు పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రస్తుతం రెండు బోర్ల ద్వారా నిత్యం నీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. మూడో బోర్ కూడా వినియోగంలోకి వస్తే మరింత ఎక్కువగా నీటి సరఫరా జరిపేందుకు వీలు కలుగుతుందని కార్యదర్శి తెలిపారు.

టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడి మృతి

దేవీచౌక్: ది రాజమహేంద్రవరం రూరల్ టైలరింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎస్.బి.రావు టైలర్స్ అధినేత రాసాబత్తుల సూరిబాబు శుక్రవారం మృతిచెందారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సంతాప సభలో సూరిబాబు కుటుంబానికి అసోసియేషన్ సభ్యులు, పలువురు టైలర్లు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజమహేంద్రి మహిళా కళాశాల కరెస్పాండెంట్ టీకే విశ్వేశ్వరరెడ్డి, వివిధ టైలరింగ్ అధినేతలు, టైలర్లు పాల్గొన్నారు.



సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలిస్తున్న అర్బన్ ఎస్పీ రాజకుమారి



ఎస్పీకి వినతిపత్రం అందిస్తున్న ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు జనుపల్లి సత్తిబాబు

సీసీ కెమెరాల ఏర్పాటుతో శాంతి భద్రతల పరిరక్షణ

రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ రాజకుమారి

రాజానగరం: సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపుచేయడంతోపాటు శాంతిభద్రలను పరిరక్షించవచ్చని రాజమహేంద్రవరం అర్బన్‌జిల్లా ఎస్పీ బి.రాజకుమారి పేర్కొన్నారు. రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, శాంతి భద్రల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల విధానాన్ని శనివారం ఎస్పీ ప్రారంభించారు. ఈసందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారిపై స్థానిక నరేంద్రపురం, కలవచర్ల జంక్షన్‌లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేశామన్నారు. అలాగే గ్రామంలోని ప్రధాన కూడళ్లలో మరో ఐదు కెమెరాలను ఏర్పాటుచేశామన్నారు. ఈవిధానంతో గ్రామంలో దొంగతనాలు, నేరాలను సులువుగా గుర్తించవచ్చని ఎస్పీ అభిప్రాయపడ్డారు. గతంలో జరిగిన కొన్ని కేసుల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో కేసులు వీగిపోతున్నాయని, ఈతరుణంలో సీసీ పుటేజ్ ఆధారంగా కేసులకు బలమైన ఆధారాలు లభిస్తాయన్నారు. ప్రస్తుతం పెండ్లీ పోలీస్ వ్యవస్థను తాము కోరుకుంటున్నామన్నారు. లాక్ హౌస్ మోనిటరింగ్ విధానానికి ప్రజలంతా సహకరించాలని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రజనీకాంత్‌రెడ్డి, డీఎస్పీలు కె.రమేష్‌బాబు, భరత్‌మాతాజీ, స్థానిక సీఐ కె.వరప్రసాదరావు, ఎస్ఐ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వరినాట్లు ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలకు ఎస్పీకి వినతి

మండలంలో నరేంద్రపురం గ్రామంలో దళితుల అసైన్డ్ భూముల్లో వేసుకున్న వరిపైరును నాశనం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు జనుపల్లి సత్తిబాబు శనివారం రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ బి.రాజకుమారికి విజ్ఞప్తి చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటులో భాగంగా శనివారం రాజానగరం పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఎస్పీకి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈనెల2న దళితులు వేసుకున్న వరి నాట్లను పశువులతో తొక్కించి పాడుచేసినట్లు వినతిపత్రంలో వివరించారు. ఇప్పటికైనా సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ ఎస్పీకి విన్నవించారు. నీలా సూర్యారావు, రామవరపు సత్యానందం, రొట్టె మరియమ్మ, గొడ్డు సూరమ్మ, రమణ, నీలా దుర్గారావు తదితరులు ఎస్పీని కలిసిన వారిలో ఉన్నారు.

గైట్‌లో థెరిసాకు ఘన నివాళి

రాజానగరం: నోబెల్‌శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా 107వ జయంతిని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సూర్యనారాయణరాజు, అధ్యాపకులు, విద్యార్థులు థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మదర్ థెరిసా స్ఫూర్తిని నేటి తరం విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం నిర్వహించిన యువతలో సామాజిక దృక్పథం అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

రోబోటిక్ సర్జరీలపై జీఎస్ఎల్ వైద్య విద్యార్థులకు అవగాహన



రాజానగరం: రానున్న రోజుల్లో రోబోలు కీలకపాత్ర పోషించనున్నాయని జీఎస్ఎల్ వైద్య విద్యాసంస్థల మెంటార్ డాక్టర్ గన్ని భాస్కరరావు పేర్కొన్నారు. రోబోటిక్ సర్జికల్ యూనిట్‌పై దేశవ్యాప్తంగా అవగాహన కల్పించడంలో భాగంగా డావిన్సీ సంస్థ పంపిణీదారుడు వట్టి కూటి టెక్నాలజీస్ జీఎస్ఎల్ మెడికల్ కళాశాలలోని వైద్య విద్యార్థులకు రోబోటిక్ సర్జరీలు నిర్వహించే ప్రక్రియలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ విధానంలో సర్జరీ సమయంలో అధిక రక్తస్రావం, నొప్పి లేకుండా నియంత్రించడంతోపాటు స్వల్ప వ్యవధిలోనే పేషెంట్‌ను డిశ్చార్జ్ చేయవచ్చన్నారు. రోబోటిక్ సర్జరీ పద్ధతులపై సర్జన్లు, సర్జికల్ విద్యార్థులు ఆసక్తి చూపినట్లు సంస్థ మేనేజర్ కిరణ్ కుమార్ చెప్పారు. రోబోటిక్ సర్జరీ అంటే రోబోలు సర్జరీ చేయడం కాదని, సర్జన్లు వీటి సహాయంతో సర్జరీ చేస్తారన్నారు. 70 రకాలకు పైబడి సర్జరీలు చేయగల అవకాశం ఉన్న రోబోటిక్ సర్జరీ యూనిట్లు ప్రపంచంలో నాలుగు వేలకు పైగా, ఇండియాల్లో 54మాత్రమే ఉన్నాయన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ సత్తా చాటాలి

దివాన్‌చెరువు: నన్నయ విశ్వ విద్యాలయ విద్యార్థులు క్రీడలలో సత్తా చాటాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు అన్నారు. ఈనెల 29న క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న క్రీడా పోటీలను శనివారం వీసీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతం లో నన్నయ విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో క్రీడల లో మంచి గుర్తింపు వచ్చిందన్నారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులందరూ క్రీడలలో రాణించాలని కోరారు. నేటితరం విద్యా విధానంలో విద్యార్థులు ర్యాంకుల వైపు పరుగులు పెడుతూ క్రీడా మైదానంపై దృష్టి సారించడం లేదన్నారు. ఫలితంగా శారీరక వ్యాయామం, మానసిక వికాసం లేక అనారోగ్యం పాలవుతున్నారని చెప్పారు. ఇందుకు భిన్నంగా నన్నయ విశ్వవిద్యాలయంలో క్రీడలకు ప్రత్యేక స్థానం కల్పించడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది నుంచి ఎంపీ ఈడీ కోర్సును కూడా ఏర్పాటుచేసి ప్రత్యేక విభాగాన్ని కేటాయించామని తెలిపారు. కాబట్టి విద్యార్థులు క్రీడలపై సైతం దృష్టి సారించి నన్నయ విశ్వ విద్యాలయ ప్రతిభను కనబరచాలని సూచించారు.



వాలీబాల్ సర్వీస్ చేసి క్రీడలు ప్రారంభిస్తున్న నన్నయ వీసీ ముత్యాలనాయుడు

ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో క్రికెట్, కబడ్డీ, టెన్నీక్వాయిట్, వాలీబాల్, త్రోబాల్ వంటి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విజేతలకు ఈనెల 29న బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నన్నయ విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ టి.మురళీధర్, ఫిజికల్ డైరెక్టర్లు సత్యనారాయణ, పణీంద్ర, అధ్యాపకులు గోపాలకృష్ణ, ఎలీషా బాబు, వరహాల దొర, సుమన తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

సీతానగరం:

గీతా బాలాజీ : నక్షత్రం

రామదుర్గ : పటేల్ సార్

కోరుకొండ:

రామకృష్ణ : నేనే రాజు నేనే మంత్రి, జయ జానకీ నాయక

రేపు జిల్లాలో టెలిఫోన్ వినియోగదారుల సమావేశం

దేవీచౌక్: జిల్లాలో ప్రతినెలా 4వ సోమవారం బీఎస్ఎన్ఎల్ నిర్వహించే వినియోగదారుల సమావేశాన్ని ఈ నెల 28న రాజమహేంద్రవరంలోని కోటగుమ్మం సమీపంలో టెలికాం జనరల్ మేనేజర్ కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్, కాకినాడ డీజీఎం ఆఫీస్, జిల్లాలో అన్ని డివిజనల్ ఇంజనీర్ల ప్రాంతీయ కార్యాలయాల్లో ఉదయం 11గంటల నుంచి ఒంటిగంట వరకూ నిర్వహిస్తున్నట్లు సేల్స్, మార్కెటింగ్ ఏజీఎం సీహెచ్ శివభాస్కర్ తెలిపారు. సమస్యలను సత్వరమే పరిష్కరించుకునేందుకు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై సబ్‌కలెక్టర్ సమీక్ష

వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో నిమజ్జనానికి ఏర్పాట్లు
15 అడుగులు ఎత్తు దాటితే కాతేరులో నిమజ్జనం
సమీక్షా సమావేవంలో ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో గణపతి విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లపై ఇన్‌చార్జ్ సబ్‌కలెక్టర్ విజయరామరాజు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. తన కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, అగ్నిమాపకశాఖ, ఇరిగేషన్, కార్పొరేషన్, వైద్య, మత్స్య, విద్యుత్, సమాచారశాఖ, ఎంపీడీవోలు, తహసీల్దార్‌లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ఉన్న విగ్రహాలు నిమజ్జనానికి వస్తే తప్పనిసరిగా అపరాధ రుసుం విధించాలని, వాటిని ముందుగానే గుర్తించాలని సూచించారు. రాజమహేంద్రవరంలో గోదావరి బండ్ రోడ్ మార్కండేయేశ్వరస్వామి ఆలయం, ఇసుక ర్యాంప్‌ల వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలన్నారు. వచ్చేనెల 2, 3, 4 తేదీల్లో నిమజ్జనాలు ఎక్కువగా జరుగుతాయని, ఆయా ప్రాంతాల్లో రెండు స్పీడ్ బోట్లు, రెండు పంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 15అడుగుల ఎత్తు దాటిన విగ్రహాలను కాతేరు శివారులో నిమజ్జనం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు వచ్చిన సమాచారం మేరకు 1300 విగ్రహాలు ఉన్నాయని, వాటి నిమజ్జనం కోసం గోదావరి గట్టు ఇసుక ర్యాంప్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని, అందుకు ఆర్‌అండ్‌బీ, మున్సిపల్, విద్యుత్‌శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. వైర్లు అడ్డంగా లేకుండా చూసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి తెచ్చే విగ్రహాలకు ఆయా కమిటీలు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి, త్యాగరాజు గానసభ వైపు నుంచి వచ్చే విగ్రహాల విషయంలో ట్రాఫిక్ పోలీసులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, వైద్యశిబిరం, అంబులెన్స్ ఉండాలన్నారు. నిమజ్జనం చేసిన భక్తులకు స్నానం చేసేందుకు పుష్కరఘాట్‌లో ఏర్పాటు చేశామని చెప్పారు. కోటిలింగాల ఘాట్, గౌతమీఘాట్, సరస్వతీ ఘాట్‌లలో నిమజ్జనానికి అనుమతులు ఇవ్వడం లేదని తెలిపారు. నిమజ్జనం జరిగే మూడురోజులు స్థానికంగా అన్ని మద్యం దుకాణాల అమ్మకాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్సైజ్‌శాఖ అధికారులకు సూచించారు. రాజమహేంద్రవరం రూరల్, సీతానగరం, కడియం, ఆలమూరు మండలాల్లో నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్షించారు. సమావేశంలో డీఎస్పీ కులశేఖర్, బోట్ సూపరింటెండెంట్ జి.ప్రసన్నకుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుర్జీత్ సింగ్, కార్పొరేషన్ ఎస్ఈ ఓంప్రకాష్, ఈఈ పాండురంగారావు, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ పి కోమలి, సీఐలు రవీంద్ర, కృపావరం, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో

ప్రజాస్వామ్యాన్ని దగా చేశారు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

రాజమహేంద్రవరం సిటీ: నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార, ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యం పేరిట దగా చేశాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ ఆరోపించారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలు ధనమయంగా మారాయన్నారు. ఓటును వెయ్యి రూపాయలకు ప్రతిపక్షం కొనుగోలు చేస్తే, రూ.రెండు వేలకు అధికార పక్షం కొనుగోలు చేసిందన్నారు. ఈ విధంగా ప్రతిపక్షం రూ.30 కోట్లు, అధికార పక్షం రూ.70 నుంచి వంద కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. కార్పొరేటర్, ఎంపీటీసీ, సర్పంచ్‌లను కూడా కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారని, విలువలను దిగజార్చారని దుయ్యబట్టారు. కాకినాడ ఎన్నికల్లో కూడా ఓట్లు కొనుగోలుకు పార్టీలు సిద్ధమయ్యాయని, ఒక్కో డివిజన్‌కు రూ.50లక్షలు ఖర్చు చేసేందుకు ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఇటువంటి తరుణంలో సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందా.. ఇది ఏ రకమైన ప్రజాస్వామ్యమో.. ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. రాయలసీమ జిల్లాలో కనుమరుగైందనుకున్న ఫ్యాక్షనిజాన్ని మళ్లీ ఇప్పుడు పెంచుతున్నారని ఆరోపించారు. సీపీఐ కార్యకర్త రామేశ్వర్, అతని భార్యపై ఫ్యాక్షనిష్టులు దాడి చేశారన్నారు. ఈ ఘటనలో రామేశ్వర్ మృతి చెందాడని చెప్పారు. ఒక నిందితుడ్ని కాపాడడంకోసం ప్రయత్నించడం, అదే వ్యక్తికి కేంద్రం వత్తాసు పలకడం శోచనీయమని, అదే బాబా స్వచ్ఛభారత్‌లో పాల్గొన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించడం చూస్తే పరిస్థితి దారుణంగా మారిందన్నారు. మొత్తం మీద ప్రజాస్వామ్య విలువలను పాటించే పరిస్థితి కనిపించడం లేదన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య, నాయకులు నల్లా రామారావు, వంగమూరి కొండలరావు, నల్లా భ్రమరాంబ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి రామకృష్ణ

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌ను వెంటనే నియమించాలి

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

దేవీచౌక్(రాజమహేంద్రవరం): రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పదవిని వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోందని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఆర్.పృథ్వీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్ పదవిని భర్తీ చేయకపోవడంవల్ల నాలుగేళ్లుగా రాష్ట్రంలోని గ్రంథాలయాల్లో రచయితల నుంచి పుస్తకాల కొనుగోలు ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ప్రచురించుకునే తమ రచనలు ప్రజలకు చేరువ కాకుండా వృథా అవుతున్నాయని ఆవేదన చెందారు. కోల్‌కత్తాలోని రాజారామ్‌మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ నుంచి రాష్ట్ర గ్రంథాలయ సంస్థకు విడుదల కావాల్సిన కోట్లాది రూపాయల నిధులు నిలిచిపోయాయని తెలిపారు. స్థానిక సంస్థలు పన్ను రూపంలో వసూలు చేస్తున్న గ్రంథాలయ సెస్ ఆయా గ్రంథాలయ సంస్థలకు జమ చేయకపోవడంతో ప్రజల్ని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాల్సిన గ్రంథాలయాల పరిపాలన కుంటుపడుతోందన్నారు. అందువల్ల బకాయిలను వెంటనే జమ చేసేలా చర్యలు చేపట్టి సమాజానికి నిర్దేశం చేసే రచయితలకు చేయూతనందించాల్సిందిగా స్థానికసంస్థలను అభ్యర్థిస్తున్నామన్నారు.

రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో వేర్వేరు చోట్ల జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. జాంపేట ఉప్పు వీధికి చెందిన ఫొటోగ్రాఫర్ చింత సాంబమూర్తి(చిన్ని)(50) తన ఇంట్లో వినాయక చవితి చేసుకుని శనివారం ఉదయం మట్టి విగ్రహాన్ని, పత్రిని గోదావరిలో నిమజ్జనం చేసేందుకు బైక్‌పై వెళ్లాడు. బ్రిడ్జిపై నుంచి నదిలో వేద్దామని రోడ్ కమ్ రైలు బ్రిడ్జి మీదకు వెళ్లేసరికి వెనుకనుంచి ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. రోడ్డు పక్కగా వెళ్తున్న ఒక బైక్‌ను తప్పించే ప్రయత్నంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో సాంబమూర్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి భార్య, కుమారుడు ఉన్నారు. స్థానిక వీవర్స్ కాలనీకి చెందిన కంకర వ్యాపారి కాలెపు సూరిబాబు(55) సీటీఆర్ఐలోని ఆఫీసు నుంచి వీవర్స్ కాలనీలో ఉన్న ఇంటికి బైక్‌పై ఇంటికి వస్తుండగా రాజా థియేటర్ సమీపంలో ఒక లారీ వేగంగా ఢీకొట్టి మీదనుంచి ఎక్కేసింది. ఈ ఘటనలో సూరిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు ఈ రెండు ఘటనా స్థలాలకు వన్‌టౌన్, త్రీ టౌన్ పోలీసులు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. సాంబమూర్తి మృతిపట్ల గోరక్షణపేట దేవాంగ సంఘం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు.



రోడ్ కమ్ రైలు బ్రిడ్జిపై సాంబమూర్తి మృతదేహం

రైతు బజార్లలో కూరగాయల ధరలు

26-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	36-00
వంకాయలు (నలుపు, గులాబి)	20-00
తెల్ల వంకాయలు	26-00
దొమ్మేరు వంకాయలు	28-00
పచ్చిమిర్చి	20-00
బెండకాయలు	22-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	20-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	18-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	24-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	52-00
బీన్స్ గింజలు	38-00
బొబ్బర్లు	24-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	44-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

సినిమా గైడ్

అశోక	అర్జున్ రెడ్డి
స్వామి	వివేకం
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	వీఐపీ-2
శ్రీ శివజ్యోతి	ఆనందోబ్రహ్మ
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	వివేకం
మేనక	ఆన్‌బెల్
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	అర్జున్‌రెడ్డి
సూర్యమినీ	జెంటిల్‌మెన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	వివేకం

మిల్లు కాలుష్యాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నేషనల్ ఏపీపీఎం మిల్లు కాలుష్యం వల్ల గోదావరి కలుషితమవుతోందని, వెంటనే మిల్లు కాలుష్యాన్ని నివారించాలని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం శనివారం ధర్నా నిర్వహించింది. స్థానిక పేపర్ మిల్లు గేటు ఎదుట సంఘం ప్రతినిధులు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దాస్యం ప్రసాద్ మాట్లాడుతూ పేపర్ మిల్లు కాలుష్యంవల్ల గోదావరి నదీ జలాలు కలుషితమవడమే కాకుండా వాయు కాలుష్యంవల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, దీనిపై వెంటనే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే గోదావరిలోకి పేపర్ మిల్లు ద్వారా పెట్టిన పైప్‌లను కట్ చేస్తామని హెచ్చరించారు. బీసీ యువజన సంఘం నాయకులు విత్తనాల శివ వెంకటేష్, అర్బన్ ఇన్‌చార్జి ఉల్లూరి రాజేష్, యర్నంశెట్టి హనుమంత్, మైచర్ల సంతోష్, రాజేష్, నక్కా ఆనంద్, చంద్రశేఖర్, డి.సంజయ్, పేపర్ మిల్లు పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.



పేపరుమిల్లు వద్ద ధర్నా చేస్తున్న బీసీ యువజన సంఘం

టైలరింగ్ అసోసియేషన్ అధ్యక్షుడి మృతి


రాసాబత్తుల సూరిబాబు

దేవీచౌక్: ది రాజమహేంద్రవరం రూరల్ టైలరింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎస్.బి.రావు టైలర్స్ అధినేత రాసాబత్తుల సూరిబాబు శుక్రవారం మృతిచెందారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన సంతాప సభలో సూరిబాబు కుటుంబానికి అసోసియేషన్ సభ్యులు, పలువురు టైలర్లు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాజమహేంద్రి మహిళా కళాశాల కరెస్పాండెంట్ టీకే విశ్వేశ్వరరెడ్డి, వివిధ టైలరింగ్ అధినేతలు, టైలర్లు పాల్గొన్నారు.

విగ్రహం బాగుంటే లడ్డూ బహుమతి

● **నవరాత్రులు 9 రోజులూ రెడ్‌ఎఫ్‌ఎం బహుమతులు**


లడ్డూ బహుకరిస్తున్న దృశ్యం

గోదావరి సిటీ: వినాయక చవితికి పర్యావరణానికి హానిచేయని మట్టి వినాయక మండపాలను నవరాత్రులు 9రోజులూ రోజుకో గణపతిని ఎంపిక చేసి 25కిలోల రెడ్‌గణేశా భారీ లడ్డూను బహుకరించే వినూత్న కార్యక్రమానికి 93.5 రెడ్‌ఎఫ్‌ఎమ్ శ్రీకారం చుట్టింది. ఉభయగోదావరి జిల్లాల్లో నెలకొల్పిన ఎకో ఫ్రెండ్లీ వినాయక మండపాలకు సురుచి ఫుడ్స్ తాపేశ్వరం వారి సహకారంతో సింగంశెట్టి ఇంటీరియర్స్ శ్రీకార్తికేయ ట్రేడింగ్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రెడ్‌ఎఫ్‌ఎం స్టేషన్ హెడ్ శ్రీనివాస్‌నిహార్ అన్నారు. మొదటి రోజు శుక్రవారం బిక్కవోలులో వెలిసిన స్వయంభూ శ్రీలక్ష్మీగణపతి దేవాలయానికి మొదటి లడ్డూను, రెండోరోజు శనివారం టౌన్‌హాల్ రోడ్డులో ఎకోఫ్రెండ్లీ వినాయకుడికి రెండో లడ్డూను అందించామన్నారు. మట్టి వినాయకుడిని ప్రతిష్టించి మండపాలు నిర్మిస్తే 99858 44668 నెంబర్‌కు వాట్సాప్ చేయాలని, ఆయా మండపాలకు లడ్డూను అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్.జె.మురళీ, శ్రీను, మామాగ్రూప్ హెడ్ బుచ్చిబాబు, మార్కెటింగ్ మేనేజర్ వంశీ, రెడ్ ఎఫ్‌ఎమ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి


మదర్ థెరెస్సా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థినులు

దేవీచౌక్: రాజమహేంద్రి మహిళా కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ పీఓ వై.రామారావు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాళం రజనీ మదర్‌థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ నేటి యువత మదర్‌థెరిస్సా జీవిత చరిత్రను చదివి ఆకళింపు చేసుకుని సేవా భావం, దయ, ప్రేమ, కరుణ, స్నేహం వంటి తత్వాలను అలవరచుకోవాలన్నారు. ట్రైనీ ప్రిన్సిపాల్ టీ.సత్య సౌందర్య మాట్లాడుతూ మదర్‌థెరిస్సా మానవసేవయే మాధవ సేవని త్రికరణ శుద్ధిగా నమ్మి తన జీవితాన్నంతా అణగారిన ప్రజలను, రోగులకు అంకితం చేసిన మహోన్నత వ్యక్తని కొనియాడారు.

● **మదర్‌థెరిస్సా సేవా సంఘం ఆధ్వర్యంలో..**

సుబ్బారావుపేట ఆనంద నిలయం సాంఘిక సంక్షేమ వసతిగృహంలో మదర్ థెరిస్సా జన్మదినాన్ని మదర్‌థెరిస్సా సేవా సమితి అధ్యక్షుడు నక్కా వెంకటరత్నరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బద్ది ఆంతోని జార్జి అలతోని, అర్దాల కుమార్ బాబు, కె.రత్న వరహాల రాజు, దారా యేసురత్నం, ఇసుకపట్ల రాజేశ్ పాల్గొన్నారు.

● **చెగువేరా స్టూడెంట్స్ యూనియన్**

చెగువేరా స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బిల్డర్ బాబి ఆధ్వర్యంలో ట్రైనింగ్ కళాశాలలో మదర్ థెరిస్సా జయంతిని జరిపారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ పువ్వు పుట్టగానే పరిమళిస్తుందనేది మదర్ థెరిస్సా విషయంలో నూరుశాతం సత్యమన్నారు. కోల్‌కత్తా మురికివాడల స్వరూపం మార్చిన ఘనత ఆమెకే సొంతమన్నారు. సమాజానికి ఆమె చేసిన అవిశ్రాంత సేవలకుగాను 1979లో నోబెల్ శాంతి అవార్డు, 1980లో భారతరత్న పురస్కారం అందుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో అత్తిలి రాజు, రేలంగి శేఖర్, డి.నాగేశ్వర రావు, మోర్త అమర్, నందుపల్లి రాజు, దాసరి అఖిల్, తలారి నవీన్ కుమార్, తల్లోజు మహేష్ బాబు పాల్గొన్నారు.

ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి ఉత్సవాలు


గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పూజలు చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

గోదావరి సిటీ: స్థానిక టీ.నగర్‌లోని ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారు. ప్రతి ఏడాది మాదిరిగానే వైభవోపేతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. శుక్ర, శనివారాల్లో మహా గణపతికి ధూప, దీప, నైవేద్యాలతోపాటుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజాధి కార్యక్రమాల్లో చల్లా శంకర్రావు, అనుశ్రీ సత్యనారాయణ, హరిబాబు చౌదరి, గీతా ఫిలిమ్స్ సీహెచ్ వీ రామశాస్త్రి, వెంకటేశ్వరరావు, వింటేజ్ క్రియేషన్స్ జేకె.రామకృష్ణ, ప్రసాద్, ఏఎస్ఎన్ మూర్తి, వానపల్లి గౌరీ శంకర్, గద్దే వెంకట కృష్ణ చౌదరి, శిరిగినీడి బాబు, రమేష్, ఇష్టా ఫిలిమ్స్ రాజు, ఇతర డిస్ట్రిబ్యూటర్ సభ్యులు పాల్గొన్నారు.

గోదావరి ఉత్సవాల్లో ఆంధ్రనాట్యానికి అవకాశం: మేయర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మేయర్ రజనీశేషసాయి

గోదావరి సిటీ: నగరపాలక సంస్థ నిర్వహించే గోదావరి ఉత్సవాల్లో ఆంధ్రనాట్యానికి అవకాశం ఇస్తామని మేయర్ పంతం రజనీశేషసాయి అన్నారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కళాప్రియ నృత్య కళాక్షేత్రం, రామకృష్ణ నృత్య కళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో రెండురోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం శనివారం ఉదయం 11 గంటలకు ఆనంకళాకేంద్రంలో ప్రారంభమైంది. తొలుతగా కుంభహారతితో మేయర్ పంతం రజనీశేషసాయిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మేయర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ త్వరలో కళల అభివృద్ధి విభాగాన్ని ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్‌ఫైన్ ఆర్ట్స్‌గా ఏర్పాటు చేసి అందులో శిల్ప కళ, నాట్యకళ తదితర అంశాలు ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రితో చర్చిస్తానని మేయర్ అన్నారు. కళలకు పుట్టినిల్లు రాజమహేంద్రవరం అని, ఎంతోమంది కళాకారులు ఇక్కడ పుట్టారని, ఆంధ్రనాట్యానికి 2000ఏళ్ల చరిత్ర ఉందని ఆమె అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు వివిధ కళలపై ఆసక్తి పెరిగే విధంగా పిల్లలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎక్కువ ఉండాలన్నారు. చరిత్ర, సంస్కృతి కలిగిన మన దేశంలో ఎన్నో కళలు ఉన్నాయని, వాటన్నింటినీ ప్రపంచానికి చాటాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 2000 ఏళ్ల చరిత్ర గల ఆంధ్రనాట్యం, 500 ఏళ్ల గల కూచిపూడికి దీటుగా అభివృద్ధి చెందలేకపోవడం శోచనీయమన్నారు. శ్రీకళాకృష్ణ మాట్లాడుతూ కళాకారులకు ప్రాంతీయ భేదం లేదని, ప్రతిఒక్కరూ ఈ కళల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఉభయరాష్ట్రాలనుంచి వచ్చిన గురువులు, వారి బృందాలు పలు విభాగాల్లో ఆంధ్రనాట్యాన్ని రాత్రి 8గంటల వరకూ ప్రదర్శించి ఆహుతులను అలరించారు.

పోలీసుల పిల్లలకు ప్రతిభ పురస్కారాలు


మెడిసిన్‌లో సీటు సాధించిన ఆకాంక్షను అభినందిస్తున్న సీఐ

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం త్రీటౌన్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్స్ పిల్లలకు సీఐ మారుతీరావు ఆధ్వర్యంలో నగదు పురస్కారాలను అందజేశారు. పోలీస్‌స్టేషన్‌లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ పితాని రాంప్రసాద్ కుమార్తె ఆకాంక్ష, అప్పారావు కుమార్తె రజిత, రైటర్ కుమార్తెలు ఉన్నత చదువుల్లో రాణించి పోలీసులకు మంచి పేరు తెచ్చినందుకు నగదు బహుమతులను ఆరుగురికి సీఐ అందించి అభినందించారు.


ప్రతిభా పురస్కారాలు అందుకున్న పోలీసుల పిల్లలు

రేపు జిల్లాలో టెలిఫోన్ వినియోగదారుల సమావేశం

దేవీచౌక్: జిల్లాలో ప్రతినెలా 4వ సోమవారం బీఎస్ఎన్ఎల్ నిర్వహించే వినియోగదారుల సమావేశాన్ని ఈ నెల 28న రాజమహేంద్రవరంలోని కోటగుమ్మం సమీపంలో టెలికాం జనరల్ మేనేజర్ కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్, కాకినాడ డీజీఎం ఆఫీస్, జిల్లాలో అన్ని డివిజనల్ ఇంజనీర్ల ప్రాంతీయ కార్యాలయాల్లో ఉదయం 11గంటల నుంచి ఒంటిగంట వరకూ నిర్వహిస్తున్నట్లు సేల్స్, మార్కెటింగ్ ఏజీఎం సీహెచ్ శివభాస్కర్ తెలిపారు. సమస్యలను సత్వరమే పరిష్కరించుకునేందుకు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై సబ్‌కలెక్టర్ సమీక్ష

వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో నిమజ్జనానికి ఏర్పాట్లు
15 అడుగులు ఎత్తు దాటితే కాతేరులో నిమజ్జనం
సమీక్షా సమావేవంలో ఇన్‌చార్జి సబ్‌కలెక్టర్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో గణపతి విగ్రహాల నిమజ్జనం ఏర్పాట్లపై ఇన్‌చార్జ్ సబ్‌కలెక్టర్ విజయరామరాజు శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. తన కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, అగ్నిమాపకశాఖ, ఇరిగేషన్, కార్పొరేషన్, వైద్య, మత్స్య, విద్యుత్, సమాచారశాఖ, ఎంపీడీవోలు, తహసీల్దార్‌లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో ఉన్న విగ్రహాలు నిమజ్జనానికి వస్తే తప్పనిసరిగా అపరాధ రుసుం విధించాలని, వాటిని ముందుగానే గుర్తించాలని సూచించారు. రాజమహేంద్రవరంలో గోదావరి బండ్ రోడ్ మార్కండేయేశ్వరస్వామి ఆలయం, ఇసుక ర్యాంప్‌ల వద్ద నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలన్నారు. వచ్చేనెల 2, 3, 4 తేదీల్లో నిమజ్జనాలు ఎక్కువగా జరుగుతాయని, ఆయా ప్రాంతాల్లో రెండు స్పీడ్ బోట్లు, రెండు పంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 15అడుగుల ఎత్తు దాటిన విగ్రహాలను కాతేరు శివారులో నిమజ్జనం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు వచ్చిన సమాచారం మేరకు 1300 విగ్రహాలు ఉన్నాయని, వాటి నిమజ్జనం కోసం గోదావరి గట్టు ఇసుక ర్యాంప్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని, అందుకు ఆర్అండ్‌బీ, మున్సిపల్, విద్యుత్‌శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. వైర్లు అడ్డంగా లేకుండా చూసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి తెచ్చే విగ్రహాలకు ఆయా కమిటీలు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి, త్యాగరాజు గానసభ వైపు నుంచి వచ్చే విగ్రహాల విషయంలో ట్రాఫిక్ పోలీసులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లు, వైద్యశిబిరం, అంబులెన్స్ ఉండాలన్నారు. నిమజ్జనం చేసిన భక్తులకు స్నానం చేసేందుకు పుష్కరఘాట్‌లో ఏర్పాటు చేశామని చెప్పారు. కోటిలింగాల ఘాట్, గౌతమీఘాట్, సరస్వతీ ఘాట్‌లలో నిమజ్జనానికి అనుమతులు ఇవ్వడం లేదని తెలిపారు. నిమజ్జనం జరిగే మూడురోజులు స్థానికంగా అన్ని మద్యం దుకాణాల అమ్మకాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎక్సైజ్‌శాఖ అధికారులకు సూచించారు. రాజమహేంద్రవరం రూరల్, సీతానగరం, కడియం, ఆలమూరు మండలాల్లో నిమజ్జనం ఏర్పాట్లపై సమీక్షించారు. సమావేశంలో డీఎస్పీ కులశేఖర్, బోట్ సూపరింటెండెంట్ జి.ప్రసన్నకుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుర్జీత్ సింగ్, కార్పొరేషన్ ఎస్ఈ ఓంప్రకాష్, ఈఈ పాండురంగారావు, డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ పి కోమలి, సీఐలు రవీంద్ర, కృపావరం, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

నంద్యాల ఉప ఎన్నికల్లో
ప్రజాస్వామ్యాన్ని దగా చేశారు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

రాజమహేంద్రవరం సిటీ: నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార, ప్రతిపక్షాలు ప్రజాస్వామ్యం పేరిట దగా చేశాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ ఆరోపించారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికలు ధనమయంగా మారాయన్నారు. ఓటును వెయ్యి రూపాయలకు ప్రతిపక్షం కొనుగోలు చేస్తే, రూ.రెండు వేలకు అధికార పక్షం కొనుగోలు చేసిందన్నారు. ఈ విధంగా ప్రతిపక్షం రూ.30 కోట్లు, అధికార పక్షం రూ.70 నుంచి వంద కోట్లు ఖర్చు చేసిందని ఆరోపించారు. కార్పొరేటర్, ఎంపీటీసీ, సర్పంచ్‌లను కూడా కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారని, విలువలను దిగజార్చారని దుయ్యబట్టారు. కాకినాడ ఎన్నికల్లో కూడా ఓట్లు కొనుగోలుకు పార్టీలు సిద్ధమయ్యాయని, ఒక్కో డివిజన్‌కు రూ.50లక్షలు ఖర్చు చేసేందుకు ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఇటువంటి తరుణంలో సామాన్యుడు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉందా.. ఇది ఏ రకమైన ప్రజాస్వామ్యమో.. ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. రాయలసీమ జిల్లాలో కనుమరుగైందనుకున్న ఫ్యాక్షనిజాన్ని మళ్లీ ఇప్పుడు పెంచుతున్నారని ఆరోపించారు. సీపీఐ కార్యకర్త రామేశ్వర్, అతని భార్యపై ఫ్యాక్షనిష్టులు దాడి చేశారన్నారు. ఈ ఘటనలో రామేశ్వర్ మృతి చెందాడని చెప్పారు. ఒక నిందితుడ్ని కాపాడడంకోసం ప్రయత్నించడం, అదే వ్యక్తికి కేంద్రం వత్తాసు పలకడం శోచనీయమని, అదే బాబా స్వచ్ఛభారత్‌లో పాల్గొన్నందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించడం చూస్తే పరిస్థితి దారుణంగా మారిందన్నారు. మొత్తం మీద ప్రజాస్వామ్య విలువలను పాటించే పరిస్థితి కనిపించడం లేదన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య, నాయకులు నల్లా రామారావు, వంగమూరి కొండలరావు, నల్లా భ్రమరాంబ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి రామకృష్ణ

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌ను వెంటనే నియమించాలి

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం

దేవీచౌక్(రాజమహేంద్రవరం): రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ పదవిని వెంటనే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోందని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.ఆర్.పృథ్వి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైర్మన్ పదవిని భర్తీ చేయకపోవడంవల్ల నాలుగేళ్లుగా రాష్ట్రంలోని గ్రంథాలయాల్లో రచయితల నుంచి పుస్తకాల కొనుగోలు ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ప్రచురించుకునే తమ రచనలు ప్రజలకు చేరువ కాకుండా వృథా అవుతున్నాయని ఆవేదన చెందారు. కోల్‌కత్తాలోని రాజారామ్‌మోహన్ రాయ్ లైబ్రరీ ఫౌండేషన్ నుంచి రాష్ట్ర గ్రంథాలయ సంసధకు విడుదల కావాల్సిన కోట్లాది రూపాయల నిధులు నిలిచిపోయాయని తెలిపారు. స్థానిక సంస్థలు పన్ను రూపంలో వసూలు చేస్తున్న గ్రంథాలయ సెస్ ఆయా గ్రంథాలయ సంస్థలకు జమ చేయకపోవడంతో ప్రజల్ని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దాల్సిన గ్రంథాలయాల పరిపాలన కుంటుపడుతోందన్నారు. అందువల్ల బకాయిలను వెంటనే జమ చేసేలా చర్యలు చేపట్టి సమాజానికి నిర్దేశం చేసే రచయితలకు చేయూతనందించాల్సిందిగా స్థానికసంస్థలను అభ్యర్థిస్తున్నామన్నారు.

రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి



రోడ్ కమ్ రైలు బ్రిడ్జిపై సాంబమూర్తి మృతదేహం

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో వేర్వేరు చోట్ల జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. జాంపేట ఉప్పు వీధికి చెందిన ఫొటోగ్రాఫర్ చింత సాంబమూర్తి(చిన్ని)(50) తన ఇంట్లో వినాయక చవితి చేసుకుని శనివారం ఉదయం మట్టి విగ్రహాన్ని, పత్రిని గోదావరిలో నిమజ్జనం చేసేందుకు బైక్‌పై వెళ్లాడు. బ్రిడ్జిపై నుంచి నదిలో వేద్దామని రోడ్ కమ్ రైలు బ్రిడ్జి మీదకు వెళ్లేసరికి వెనుకనుంచి ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. రోడ్డు పక్కగా వెళ్తున్న ఒక బైక్‌ను తప్పించే ప్రయత్నంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో సాంబమూర్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి భార్య, కుమారుడు ఉన్నారు. స్థానిక వీవర్స్ కాలనీకి చెందిన కంకర వ్యాపారి కాలెపు సూరిబాబు(55) సీటీఆర్ఐలోని ఆఫీసు నుంచి వీవర్స్ కాలనీలో ఉన్న ఇంటికి బైక్‌పై ఇంటికి వస్తుండగా రాజా థియేటర్ సమీపంలో ఒక లారీ వేగంగా ఢీకొట్టి మీదనుంచి ఎక్కేసింది. ఈ ఘటనలో సూరిబాబు అక్కడికక్కడే మృతి చెందాడు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు ఈ రెండు ఘటనా స్థలాలకు వన్‌టౌన్, త్రీ టౌన్ పోలీసులు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు. సాంబమూర్తి మృతిపట్ల గోరక్షణపేట దేవాంగ సంఘం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ సంతాపం ప్రకటించారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

26-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	21-00
టమాట	36-00
వంకాయలు (నలుపు, గులాబి)	20-00
తెల్ల వంకాయలు	26-00
దొమ్మేరు వంకాయలు	28-00
పచ్చిమిర్చి	20-00
బెండకాయలు	22-00
కాకరకాయలు	22-00
బీరకాయలు	16-00
క్యాబేజీ	20-00
క్యారెట్	28-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	24-00
దోసకాయలు	12-00
ఆనబకాయ	12-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	68-00
చేమదుంపలు	28-00
చిలకడదుంపలు	32-00
పెండలం	22 --00
కంద	18-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	24-00
కీర దోస	24-00
బీన్స్ కాయలు	52-00
బీన్స్ గింజలు	38-00
బొబ్బర్లు	24-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	44-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

● సినిమా గైడ్

అశోక	అర్జున్ రెడ్డి
స్వామి	వివేకం
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	వీఐపీ-2
శ్రీ శివజ్యోతి	ఆనందోబ్రహ్మ
రంభ	ఆనందోబ్రహ్మ
ఊర్వశి	వివేకం
మేనక	ఆన్‌బెల్
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	అర్జున్‌రెడ్డి
సూర్యమినీ	జెంటిల్‌మెన్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	వివేకం

మిల్లు కాలుష్యాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం నేషనల్ ఏపీపీఎం మిల్లు కాలుష్యం వల్ల గోదావరి కలుషితమవుతోందని, వెంటనే మిల్లు కాలుష్యాన్ని నివారించాలని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం శనివారం ధర్నా నిర్వహించింది. స్థానిక పేపర్ మిల్లు గేటు ఎదుట సంఘం ప్రతినిధులు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దాస్యం ప్రసాద్ మాట్లాడుతూ పేపర్ మిల్లు కాలుష్యంవల్ల గోదావరి నదీ జలాలు కలుషితమవడమే కాకుండా వాయు కాలుష్యంవల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, దీనిపై వెంటనే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే గోదావరిలోకి పేపర్ మిల్లు ద్వారా పెట్టిన పైప్‌లను కట్ చేస్తామని హెచ్చరించారు. బీసీ యువజన సంఘం నాయకులు విత్తనాల శివ వెంకటేష్, అర్బన్ ఇన్‌చార్జి ఉల్లూరి రాజేష్, యర్నంశెట్టి హనుమంత్, మైచర్ల సంతోష్, రాజేష్, నక్కా ఆనంద్, చంద్రశేఖర్, డి.సంజయ్, పేపర్ మిల్లు పరిసర ప్రాంతాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.



పేపరుమిల్లు వద్ద ధర్నా చేస్తున్న బీసీ యువజన సంఘం

పుస్తకాల పంపిణీ



మలికిపురం: మదర్‌థెరిసా జయంతి సందర్భంగా మలికిపురం చొప్ప లవారి గ్రూపులో పిల్లలకు పుస్తకాలు, పెన్నులు శనివారం సేవా సమితి అందజేసింది. కార్యక్రమంలో చొప్పల వెంకయ్యదాసు, భగవాన్‌దాసు, రాపాక కృష్ణమూర్తి, కలగత కుమార్, కొల్లాబత్తుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మలికిపురం మండలం గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా గణపతి నవరాత్రులు ప్రారంభం

మలికిపురం: మండలంలో గణపతి నవ రాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. మోరి మహాలక్ష్మి అమ్మవారి ప్రాంగణంలోని వినాయక ఆలయం వద్ద జరిగిన కలశస్థాప నలో ముప్పర్తి మోహన సత్తిరాజు, శ్రీసుధా దంపతులతో కలశస్థాపన జరిగింది. గ్రామాల్లో గణపతి నవరాత్రులను పురస్కరిం చుకుని పలుచోట్ల సాంస్కృతిక కార్య క్రమాలను ఏర్పాటు చేశారు.

రాజోలు: మండలంలో శుక్రవారం గణ పతి నవరాత్రులు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఉదయం నుంచే పలు ఆలయాల వద్ద అధిక సంఖ్యలో భక్తులు వినాయకుడిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు ఆల యాల్లో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూ జలు చేశారు. రాజోలు, శివకోడు, తాటిపాక, వేగివారిపాలెం, కడలి, పొన్నమండ గ్రామాల్లో పలు ఆలయాలు కిటకిటలాడాయి.

అంతర్వేదిలో: సఖినేటిపల్లి మండలంలో శుక్రవారం గణపతి నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. సఖినేటిపల్లి, రామే శ్వరం, అంతర్వేది తదితర గ్రామాల్లో భక్తులు, యువకులు స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. కేశవదాసుపాలెం ఉండపల్లివారి మెరకలో ఉండపల్లి పండు దంపతులతో వినాయక చవితిని నిర్వహించారు.




స్వామివారి ఆలయంలో హైకోర్టు జడ్జి శివశంకర్‌కు, ఆర్థికశాఖా మంత్రి పీఎస్ కె.శ్రీనివాసరెడ్డికి స్వాగతం పలుకుతున్న అర్చకస్వాములు

అంతర్వేదిలో పలువురు ప్రముఖుల సందడి

అంతర్వేది: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆల యానికి శనివారం హైదరాబాద్ హైకోర్టు జడ్జి శివశంకర్ విచ్చేశారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకస్వాములు స్వాగతం పలికారు. అంతరాలయంలో దర్శనం నిర్వహించి వేదపండితులతో మహాదాశీర్వ చనం జరిపించారు.

ఆర్థికశాఖ మంత్రి పీఎస్ పూజలు: అంత ర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆర్థి కశాఖా మంత్రి పీఎస్ కె.శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులతో విచ్చేశారు. వారికి ఆలయ అర్చకస్వాములు, అధికారులు స్వా గతం పలికారు. అనంతరం ఆలయంలో దర్శనం నిర్వహించి వేదపండితులతో మహ దాశీర్వచనం జరిపించారు. అన్నప్రసాదం స్వీక రించిన అనంతరం సాగర సంగమ ప్రదేశాల్లో పర్యటించారు. కార్యక్రమంలో ఆలయ అధికా రులు, ఆర్ఐ విష్ణుమూర్తి, వీఆర్వో బాబులు తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష విరాళం: శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనానంతరం బెంగ ళూరుకు చెందిన వీవీ శ్రీనివాసన్ స్వామివారి నిత్య సుదర్శన హోమానికి రూ.లక్ష విరాళంగా అందించినట్టు ఆలయ ఏఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. ఆలయ అధికా రులు దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

ఆకట్టుకున్న హరికథ: శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కళారాధనలో భాగంగా రావులపాలెం వాస్తవ్యులచే వీరాభిమన్యు బుర్ర కథను ఆలపించారు. ప్రతి శనివారం పేద కళాకారులను ప్రోత్సహించే విధంగా సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు.



వ్యాధులు రాకుండా రైతులు చర్యలు తీసుకోవాలి

అంతర్వేది: ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ నిర్వహించిన 24వ రౌండ్ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మోరి గ్రామంలో శనివారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పప్పుల లక్ష్మీస రస్వతి, మోరి సర్పంచ్ కొల్లాబత్తుల యూన్సీలక్ష్మీబాయి గాలికుంటు వ్యాధి టీకాలను వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశువులకు సీజ నల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎప్పటికప్పుడు అప్ర మత్తంగా ఉంటూ గాలికుంటు వ్యాధి టీకాలను వేయాలన్నారు. కార్యక్ర మంలో మలికిపురం ఏడీహెచ్ ఏడీ గొల్ల జేసురత్నం, అంతర్వేదిపాలెం పశువైద్యాధికారి ఎస్‌వీపీ చిట్టి, మోరి పశువైద్యాధికారి నాగరాజు, సఖినే టిపల్లి పశువైద్యాధికారి బి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.



గాలికుంటు వ్యాధి టీకాలు వేస్తున్న ఎంపీపీ లక్ష్మీసరస్వతి



ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణలో మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న దృశ్యం

న్యాయ అవగాహన సదస్సు

అంతర్వేది: సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెంలో రాజోలు మండల న్యాయ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సద స్సుకు రాజోలు సీనియర్ సివిల్ జడ్జి ఐ.కరుణకుమార్ ముఖ్య అ తిథిగా విచ్చేసి మాట్లాడారు. న్యాయపరమైన విషయాల్లో ప్రజలం దరూ అవగాహన కలిగి యుండాలన్నారు. పలు అంశాలపై ప్రజ లకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో పీపీ మైఖేల్, ఏపీపీ ఆనంద్, న్యాయవాదులు పొన్నాడ సూర్యారావు, ఏడుకొండలు, పద్మ, సర్పంచ్ మట్టపర్తి గంగాభవాని, ఎంపీటీసీ సభ్యులు చిట్టూరి సాలా గౌరి, శంకరగుప్తం సుబ్బలక్ష్మి, ఉపసర్పంచ్ బెల్లంకొండ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలునాటి పర్యావరణానికి బాటలు వేద్దాం

రాజోలు: ప్రతి ఒక్కరూ మొక్కలునాటి పర్యావరణానికి బాటలు వేయాలని రాజోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ వీవీ సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. డీఆర్‌డీఏ వెలుగుశాఖ అందజేసిన 200 మొక్క లను రాజోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం 200 మొక్కలను ప్రిన్సి పాల్ నాటారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది ఎం.రామమూర్తి, శ్రీరామరాజు, జె.రా జబాబు, పి.సుబ్రహ్మణ్యం, కె.శిరీష్, పి.మంగ తాయారు, ఎన్.శాంతిశ్రీ, జి.సత్యవాణి, ఎన్ఎ ఎస్ వీవో పి.భాస్కరరావు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

సర్పంచ్ విజయకుమారికి మదర్‌థెరిసా అవార్డు

మలికిపురం: ఉయ్యూరివారిమెరక సర్పంచ్ చొప్పల విజయకుమారికి మదర్‌థెరిసా సేవా పురస్కార్‌ను అమరావతిలో జరిగిన కార్యక్రమంలో బి.పట్టాభిరామ్ అందజేశారు. ఫిలాంత్రఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయభాస్కరరెడ్డి, శశికుమార్, ఎంపీ టీసీ సభ్యులు నాగబాబు, జయసూర్యబాబు, జాన పార్వతీశం, తాడి సత్యనారాయణ తది తరులు పాల్గొన్నారు.



• సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఏపీ వీఐపీ 2
శంకర్	అర్జున్‌రెడ్డి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	ఫిదా

లక్కవరం:

వేణుగోపాల	వివేకం

వాహనాలకు దారి మళ్లింపు

రాజోలు: ములికిపల్లి-కూనవరం బ్రిడ్జి మీదుగా ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతిస్తున్నామని ఆర్‌అండ్‌బీ జేఈ కె.రవీంద్ర తెలిపారు. ఇటీవల ములికిపల్లి-కూనవరం బ్రిడ్జి కుంగిపోయిన నేపథ్యంలో భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా దారి మళ్లించామన్నారు. ములికిపల్లి గ్రామ పంచాయతీ నుంచి బ్రిడ్జికి సమీపంలో కొత్తగా నిర్మిం చిన బ్రిడ్జి మీదుగా భారీ వాహనాలకు దారి మళ్లించామని తెలిపారు. కూనవరం-ములికిపల్లి బ్రిడ్జికి రూ.1.25 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. వచ్చేనెల నుంచి బ్రిడ్జి పనులు ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. నూతన బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

బాలబాలాజీ స్వామికి ప్రత్యేక పూజలు

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామికి శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. కొత్త, పాత ఆలయాల్లో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. శనివారం సుమారు ఆరువేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని, వివిధ సేవలద్వారా రూ.1.56లక్షలు ఆదాయంగా సమకూరిందని ఆలయ సహాయకమిషనర్ పి.బాబూరావు తెలిపారు.

ఎస్.అన్నవరంలో కాపుల కొవ్వొత్తుల ర్యాలీ



ఎస్.అన్నవరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న కాపులు

తునిరూరల్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన బీసీ రిజర్వేషన్ సాధనకు మద్దతుగా ఎస్.అన్నవరంలో కాపు జేఏసీ సభ్యులు మద్దతు ప్రకటిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. దీంట్లో భాగంగా శనివారం కాపు జేఏసీ నాయకులు సకురు నాగేంద్రనెహ్రూ, నరిశే శివాజీ ఆధ్వర్యంలో ఎస్.అన్నవరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడళ్లో పలువురు కాపు జేఏసీ నాయకులు ప్రసంగిస్తూ కాపులను బీసీల్లో ముఖ్యమంత్రి చంద్రాబు హామీని నిలబెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో కుసనం దొరబాబు, కోలా రాము, వంగలపూడి గోవిందుబాబు, అత్తిలి మురళికృష్ణ, చోడిశెట్టి గణేష్, వంగలపూడి సూర్యనారాయణ, వేముల శివ, గరగ సూర్యరావు, పోలిశెట్టి భాస్కరరావు తదితరులున్నారు.

● మినీ ఇంటర్వ్యూ



పారిశుధ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

ఐవీ గోపాలకృష్ణ, గ్రామకార్యదర్శి, బిళ్లనందూరు

● పారిశుధ్య పరిరక్షణకు ఏం చర్యలు తీసుకున్నారు?

వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే ప్రమాదమున్నందున ముందస్తు చర్యలో భాగంగా రోడ్లు, డ్రైన్లు శుభ్రపర్చడంతో పాటు వాటర్ ట్యాంకులు క్లోరినేషన్ చేస్తున్నాం.

● సంక్షేమ కార్యక్రమాల పరిస్థితి ఏమిటి?

గ్రామంలో అర్హులైన వారందరికి సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. రాని వారికి ఈఏడాది అందిస్తాం.

● త్రాగునీటి సమస్య ఏమైనా ఉందా?

బిళ్ళనందూరు పరిధిలోని బంగారయ్యపేటలో కొంతమేర త్రాగునీటి సమస్య ఉంది. దీనిపై జిల్లా అధికారులు తెలియజేస్తాం.

● కోటనందూరు

శివారు ప్రాంతాలకు నీరు-రైతుల హర్షం

● రిజర్వాయర్ ఏర్పాటు చేసిన తర్వాత నీరు అందటం ఇదే ప్రథమం ● కోటి రూపాయలతో అభివృద్ధి పనులు



తాండవ రిజర్వాయర్ శివారు కాలువలకు నీరు అందుతున్న దృశ్యం

కోటనందూరు: తాండవ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టిన తర్వాత భీమవరపుకోట మేజర్ కాలువకు సంబంధించి శివారు ప్రాంతాలకు మొట్టమొదటి సారిగా నీరు అందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. ఈ కాలువ పరిధిలో బిళ్ళనందూరు, ఇండుగపల్లి గ్రామాలు మెరక గ్రామాలుగా ఉన్నాయి. రిజర్వాయర్ ఎప్పుడు విడుదల చేసినా ఈ రెండు గ్రామాలకు నీరు అందదు. దీంతో వారు వాణిజ్య పంటలపై ఆధారపడతారు. అలాంటిది రిజర్వాయర్ చరిత్రలో శివారు ప్రాంతాలకు నీరు అందడంతో రైతులు చురుకుగా వరినాట్లు వేస్తున్నారు. రిజర్వాయ ర్ ఈ నెల 16న విడుదల చేశారు. ఈ ఏడాది సుమారు రూ.80లక్షల రూపాయలు ఖర్చుచేసి కాలువలను అభివృద్ధి చేశారు. నీరు వృథాగా పోకుండా ఉండడంతో సాగునీరు త్వరగా అందుతోంది. ప్రభుత్వం ఈ ఏడాది సాగునీటిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో రైతుల అవసరాలు తీర్చేం దుకు ఎంతో ఉపయోగపడిందన్నారు. రెండు గ్రామాల రైతులు ప్రభుత్వానికి, అధికారులకు నీటి సంఘం సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నారు. రిజర్వాయర్ పరిధిలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రైతులకు ఆసరాగా నిలవాలని కోరుతున్నారు.

కొండబాబుకు శివరామకృష్ణన్ పరామర్శ



తొండంగి రూరల్: టీడీపీ కార్యకర్త యాదాల కొండబాబును తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు శివరామకృష్ణన్ పరామర్శించారు. కొండబాబు మాతృమూర్తి వెంకయమ్మ ఇటీవల మృతి చెందారు. శనివారం శివరామకృష్ణన్ వెంకయమ్మ మృతికి సంతాపం తెలిపారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ కాలిబోయిన చంద్రరావు, లోవదేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్ యాదాల సింహాచలం, చవల రాజేంద్రప్రసాద్, కొండబాబు, నాగేశ్వరరావు, శేషారావు, అడివయ్య, టి.సత్యనారాయణ ఉన్నారు.

బీచ్ రోడ్ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ



పెరుమాళ్లపురంలో ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న స్థానికులు

తొండ ంగి రూరల్: కలకల్తా చెన్నై పారిశ్రామిక కారిడార్ అభివృద్ధిలో భాగంగా కాకినాడ, అన్నవరం రహదారి విస్తరణపై శనివారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. పెరుమాళ్ళపురం పం చాయతీ కార్యాలయం వద్ద రహదారులు భవనాలశాఖ డీఈ వై.రాజేందర్ కన్సెల్టింగ్ ఏజెన్సీ ప్రతినిధులు రహదారి విస్తరణా అంశాలను వివరించారు. రహదారికి ఇరువైపులా 35మీటర్ల వెడల్పుతో రహదారి నిర్మాణం జరుగుతుందని దీనికి ప్రజలంతా సహకరిం చాలన్నారు. ఇళ్ల, షాపులు, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు జరిగే నష్టాల్ని లెక్కించి నివేదిక రూపొందిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధన మేరకు నష్టపరిహారం చెల్లిస్తారన్నారు. ఈ రహదారి అభివృద్ధి ద్వారా తీరప్రాంతం ఎంతో అభివృద్ధి సాధిస్తుందని దీనికి సహకారం అందించాలని కోరారు. దీనిపై పలువురు మాట్లాడుతూ పెరుమాళ్ళపురానికి బైపాస్ రోడ్డు ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. రహదారికి ఇరు వైపులా అనేక మంది వ్యాపారాలు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నార ని, రహదారి విస్తరణ వల్ల తామంతా ఉపాధిని కోల్పోతామన్నారు. బైపాస్ రహదారి నిర్మిస్తే ఎటువంటి ఇబ్బంది ఉండేదన్నారు. దీనిపై ప్రజల అభిప్రాయాన్ని ఉన్నతాధికార్లకు తెలుపుతామని అధికార్లు తెలి పారు. వైస్ ఎంపీపీ కాలిబోయిన చంద్రరావు, సర్పంచ్ చవల లలితకుమారి, రాజేంద్రప్రసాద్, నాగేశ్వరరావు, కొండబాబు, అప్పారావు తదితరులు ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్నారు.

కొట్లాట కేసులో ఆరుగురికి జరిమానా

తొండంగి అర్బన్: కొట్లాట కేసులో ఆరుగురిపై అభియోగాలు నిజమని రుజువు కావడంతో తుని కోర్టు న్యాయమూర్తి గౌరీ శంకర్ ఒక్కొక్కరికి 1500రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చినట్లు తొండంగి పోలీసులు తెలిపారు. 2011లో ఆనూరు గ్రామానికి చెందిన రాయపురెడ్డి జోగయ్య, రాయపురెడ్డి శ్రీను భూతగాదాలో కొట్లాటకు దిగారు. ఒకరిపైఒకరు పోలీసు కేసులు పెట్టుకున్నారు. అప్పటి తొండంగి ఎస్సై ఎస్‌జి వల్లీ ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి కోర్టుకు నివేదించారు. దీనిపై విచారించిన కోర్టు రాయపురెడ్డి జోగయ్య వర్గానికి చెందిన ఐదుగురికి 1500 రూపాయల చొప్పున జరిమానా విధించారని పోలీసులు చెప్పారు. మరో వర్గంపై పెట్టిన కేసును కొట్టివేశారు

మదర్‌థెరిస్సా సేవలు చిరస్మరణీయం



అన్నవరంలో థెరిస్సా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిబ్బంది



తునిలో థెరిస్సా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

అన్నవరం: ప్రముఖ సంఘ సేవకురాలు, నోబెల్ అవార్డు గ్రహీత మదర్‌థెరిసా జన్మదిన వేడుకలు శనివారం స్థానిక సత్యదేవా డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నిశాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ వై.అప్పారావు మాట్లాడుతూ మదర్ థెరిస్సా సేవాభావాన్ని, త్యాగ గుణాన్ని విద్యార్థులు అలవర్చుకుని సమాజ సేవకు పాటు పడాలన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు దాసరి త్రిమూర్తులు, ఆర్.వెంకటరమణ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తుని: విద్యార్థులంత మధర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని రాజా హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు బీవీ సత్యశాస్త్రి అన్నారు. స్థానిక రాజా హై స్కూల్‌లో మధర్‌థెరిస్సా జయంతి వేడుకలను ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధర్‌థెరిస్సా రోగులకు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆమె ఆదర్శాలను ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మధర్‌థెరిస్సా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ నాయకులు డి.ఆనంద్‌కుమార్, శ్రీనివాస్, జి.లక్ష్మణ్, దుర్గారావు, లీలాకుమార్, మణికంఠ పాల్గొన్నారు.

'చంద్రబాబును అడిగే హక్కు ముద్రగడకు లేదు'

తొండంగి అర్బన్: రిజ్వేషన్లు కావాలని చంద్రబాబును అడిగే హక్కుకూడా ముద్రగడకు లేదని తొండంగి కాపు జేఏసీ నాయకులు మురాలశెట్టి సత్యనారాయణ, చీకట్ల చక్రరావు విమర్శించారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ముద్రగడ కాపులకు మద్దతిచ్చేవాడే అయితే కాపులను బీసీల్లో చేరుస్తామని చంద్రబాబు మ్యానిఫెస్టోలో పెట్టినపుడు చంద్రబాబుకు ఎందుకు మద్దతివ్వలేదని ప్రశ్నించారు. వైసీపీలోకి వెళ్లినపుడు బీసీల్లో చేర్చాలని జగన్‌ను ఎందుకు కోరలేదన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో కాపుల కోసం టీడీపీ వద్దగానీ , కాంగ్రెస్ వద్దగానీ నోరు మెదపలేదని విమర్శించారు. ఇకనైనా దొంగ దీక్షలు మానాలని హితవు పలికారు. ముద్రగడకు పదవి తీసుకోవాలన్న తాపత్రయం తప్ప కాపులకు న్యాయం చేసే ఉద్దేశం లేదన్నారు. కార్యక్రమంలో కామిరెడ్డి సింహాద్రి, యన్నా మురళీ, పోసిన నందిబాబు, నరహరిశెట్టి సూర్యప్రకాశరావు, ఆదం బాబ్జి, కోట్ని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తుని:

వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం

పాయకరావుపేట:

గౌతమ్	దర్శకుడు
సాయిమహల్	గౌతమ్
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

ఆంధ్రజ్యోతి
5
మెట్టసీమ
ఆదివారం 27/8/2017
ఆంధ్రజ్యోతి ప్రాంతీయం



చిన్న వివాదాలను గ్రామాల్లోనే పరిష్కరించుకోవాలి

తుని మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి గౌరీశంకర్



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి గౌరీ శంకర్

తొండంగి అర్బన్: గ్రామాల్లో జరిగే చిన్నచిన్న వివాదాలను పెద్దల సమక్షంలోనే పరిష్కరించుకునేందుకు అందరూ ప్రాధాన్యమివ్వాలని తుని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి గౌరీశంకర్ అన్నారు. శనివారం ఆయన దానవాయిపేటలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞానసద స్సులో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చిన్న చిన్న తగాదాలతో కోర్టులకెక్కి విలువైన కోర్టు సమయాన్ని వృథా చేయరాదన్నారు. పెద్దల సమక్షంలో ఇరువర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. మరో న్యాయమూర్తి ప్రమీల మాట్లాడుతూ కక్షిదారులు సత్వర న్యాయంకోసం లోక్ అదాలత్‌లను ఆశ్రయించాలన్నారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా సమయం, డబ్బును ఆదా చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చొక్కా హరిబాబు, సూరాడ రమణ, కాతా గోపాలకృష్ణ, బోణం చినబాబు, ఎన్.సాంబశివరావు, చేదులూరి వెంకటరమణ పాల్గొన్నారు.

పాముకాటు మంత్ర వైద్యుడు గంటా కిట్టయ్య మృతి

అన్నవరం: అన్నవరం పరిసర ప్రాంతాల్లో 1980వ దశకం నుంచి సుమారు రెండున్నర దశాబ్దాలు పాముకాటుకు గురైన వారికి మంత్ర వైద్యం చేసి పలువురికి ప్రాణదానం చేసిన గంటా కిట్టయ్య శనివారం మృతిచెందాడు. దేవస్థానం ఉద్యోగిగా పనిచేసి పదవీవిరమణ చేసి పలురకాల వ్యాధులకు ఉచితంగా మంత్రం వేస్తూ వారిని అస్వస్థత నుంచి బయట పడేసేవారని గ్రామస్థులు ఇప్పటికీ పాతజ్ఞాపకాలు నెమరువేసుకుంటున్నారు. సుమారు 30 గ్రామాలు నుంచి ఆయన మంత్రవైద్యం కోసం విచ్చేసే వారంటే దానిపై నమ్మకం ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురు ప్రముఖులు ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు.

నేడు అన్నవరం దేవస్థానం ఉద్యోగుల సంఘ సమావేశం

అన్నవరం: రత్నగిరిపై నేడు అన్నవరం దేవస్థానం ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు వైఎస్సార్ మూర్తి తెలిపారు. ఉద్యోగులంతా సమావేశానికి హాజరై వారికున్న ఉద్యోగపరమైన సమస్యలు విన్నవించుకోవచ్చునని, సాయంత్రం 4గంటలకు తప్పని సరిగా హాజరు కావాలన్నారు.

వాడవాడలా వినాయక చవితి వేడుకలు



తొండంగిలో ప్రత్యేక పూజలల్లో పాల్గొన్న మంత్రి యనమల



గణనాథునికి గ్రామసేవ నిర్వహిస్తున్న భక్తులు



అన్నవరంలో రత్నగిరిపై అనివేటి మండపంలో మట్టిగణపతి

తుని: పట్టణంలో వాడవాడల వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ యినుగంటి సత్యనారాయణ నేతృత్వంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులంత స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుచ్చర్లపాటి జగన్నాథరాజు, కమిషనర్ వెంకట్రావు, డీఈ శ్రీనివాస ప్రసాద్, కౌన్సిలర్లు మళ్ల గణేష్, జల్లు వాసు, గురజాపు సత్యదేవ్, అల్లు రాజు, రాపేటి సూరిబాబు, ఆడారి కోటేశ్వరరావు, చందక భాస్కరరావు, కర్రి శివ, సప్పా సత్యనారాయణ పాల్గొన్నారు. రామకృష్ణ కాలనీలో వినాయక ఆలయంలో చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి స్థానికుడు వరదా అప్పలరాజు 120కిలోల లడ్డును అందించారు. కార్యక్రమంలో సిద్దాంతపు సత్తిబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వీరవరపుపేటలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దిబ్బ శ్రీను, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాజీవ్‌గృహకల్పలో చవితి వేడుకలను అధ్యక్షుడు శిల్పరశెట్టి జగన్మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు స్వామివారి విగ్రహాన్ని స్థానిక మినీవ్యాన్ ఓనర్స్ అండ్ వర్కర్స్ సంఘం అందించారు. గవరపేటలో మున్సిపల్ చైర్మన్ ఇంటి సమీపంలో క్రేజీయూత్ ఆధ్వర్యంలో చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 156 అడుగుల వినాయక మట్టి విగ్రహాన్ని నెలకొల్పి ప్రత్యేక పూజలు చేశారు.

తొండంగి రూరల్: నవ్యాంధ్ర అభివృద్ధికి ఉన్న అన్ని విఘ్నాలను గణపతి తొలగించి రాష్ట్రం సుభిక్షంగా ఉండే విధంగా చూడాలని ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. ఏవీ నగరంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వరుని ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశుని విగ్రహం వద్ద శుక్రవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాధిపతియైన వినాయకుని తలచి ప్రారంభించే ప్రతి పని విజయవంతమవుతుందన్నారు. ఔషధ గుణాలున్న 21రకాల పత్రులతో స్వామిని పూజించడం, మట్టి గణపతి విగ్రహాలను వినియోగించి నిమజ్జనం చేయడం వంటివి ప్రకృతిని కాపాడవలసిన బాధ్యత గుర్తు చేస్తాయన్నారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రజల్ని సమైక్యపరిచేందుకు బాలగంగాధర్ తిలక్ వినాయ ఉత్సవాలను వినియోగించుకొన్నారన్నారు. ఆయన వెంట తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి యనమల శివరామకృష్ణన్, ఆలయ కమిటీ చైర్మన్ యనమల నాగేశ్వరరావు, అన్నవర దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్ యనమల రాజేష్, సర్పంచ్ వెంకట రమణ తదితరులు ఉన్నారు.

అన్నవరం: వినాయక చవితి పర్వదినం పురష్కరించుకుని శుక్రవారం వాడవాడలా గణనాథుల విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రత్నగిరిపై అనివేటి మండపంలో మట్టి గణపతిని ఏర్పాటు చేసి విశేష అర్చనలు నిర్వహించారు. పలు విభాగాలలో కూడా గణపయ్యలు కొలువుదీరారు. గ్రామంలో వాసవీ ఆర్యవైశ్య సమాజం, సత్యగణపతి వర్తక సంఘం రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న నల్ల వినాయకుడు సహా సుమారు 100 ప్రాంతాల్లో వివిధ రూపాలలో ఉన్న విఘ్ననాయకులు పూజలందుకున్నారు.

తొండంగి రూరల్: వినాయక చవితి వేడుకల్ని ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకొన్నారు. వీధి వీధిన మంటపాలు ఏర్పాటుచేసి భారీ విగ్రహాలను ప్రతిష్టించారు. స్వామికి వివిధ పత్రి, పుష్పాలు సమర్పించి వివిధ పిండివంటలను, పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఎ.కొత్తపల్లి, బెండపూడి, గోపాలపట్నం, పెరుమాళ్లపురం, రావికంపాడు, ఏవీ నగరం గ్రామాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంటపాలను విద్యుత్ దీపాలు, వివిధ సామగ్రితో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. బెండపూడి తమరాల కాపుల రామాలయం వద్ద ఏర్పాటు చేసిన విగ్రహం పలువురిని ఆకర్షిస్తోంది. త్రిశూలం మధ్యలో పార్వతి పరమేశ్వరులు, నంది, భృంగిపై ఉండగా మధ్య గణపతి కొలువైన విగ్రహం చూపరులను ఆకట్టుకొంటోంది.

తునిరూరల్: ఆదిదేవుడిగా పూజలందుకునే లంబోదరుడికి వాడవాడల చవితి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. డి.పోలవరం, తేటగుంట, వి.కొత్తూరు, ప్రధాన కూడల్లో కొలువుదీరిన మట్టితో చేసిన గణనాథులు మండపాలు వద్ద భారీ ఎత్తున విద్యుత్ దీపాలు, సెట్టింగ్‌లతో సుందరంగా అలంకరించిన నవరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక పీఠ తపోవనం సచ్చిదానంద స్వామిజీ తపోవనం పీఠంలో వినాయకచవితిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు వ్రతాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజల్లో పాల్గొన్నారు.



తునిలో వినాయకుని పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



తపోవనం పీఠంలో పూజలు నిర్వహిస్తున్న స్వామిజీ



బెండపూడిలో ఏర్పాటుచేసి వినాయకుని విగ్రహం

ఉపాధి పనులపై పీడీ సమీక్ష



రికార్డులను పరిశీలిస్తున్న ఉపాధిహామీ పీడీ రాజాకుమారి

తునిరూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఉపాధిహామీ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్‌కుమారి అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ ఏపీవో రాజుగోపాల్, సిబ్బందితో సమావేశమయ్యారు. పనులు నిర్వహణపై రికార్డులు పరిశీలించిన ఆమె పనుల పురోగతిపై అధికారులను ఆరాదీశారు.

జాబ్‌మేళాలో 38మంది ఎంపిక



తునిరూరల్: యనమల ఫౌండేషన్, వికాస ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మినీ జాబ్‌మేళాకు విశేషమైన స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి నిరుద్యోగ యువతి యువకులు హాజరయ్యారు. మిడియుకాన్, పేఏటీఎం యాడిల్సి టెక్నాలజి వంటి సంస్థలు 122 మంది అభ్యర్థులకు ముఖాముఖి నిర్వహించి 38మంది అభ్యర్థులను ఎంపికచేశారు. ఎంపికైన అభ్యర్థులకు వికాస ప్రతినిధులు నియామక పత్రాలు అందజేశారు.

శ్రీప్రకాష్‌లో పూర్వవిద్యార్థుల కలయిక

తుని: స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థలో విద్యనభ్యసించిన పూర్వవిద్యార్థులంతా శనివారం కలుసుకున్నారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాల మొదటి మూడు బ్యాచ్‌లు 1993-96,1994-97, 1995-98 సంవత్సరాల విద్యార్థులు కలుసుకున్నారు. వీరికి కళాశాల ప్రిన్సిపాల్ కె.వీర్రాజు స్వాగతం పలికారు. రోజంతా ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు. ఒకప్పుడు కలిసి చదువుకుని ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన వారంత ఆనాటి మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. ఇతర రాష్ట్రాల, ప్రాంతాల నుంచి సుమారు 60మంది విద్యార్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పెనుగొండ సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



డిజిటల్ విధానంతో విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం

కడియం: ప్రభుత్వం విద్యావ్యవస్థలో ప్రవేశపెట్టిన డిజిటల్ విధానం ద్వారా విద్యార్థులకు మరింత సాంకేతిక పరిజ్ఞానం పెంపొందుతుందని మురమండ పాఠశాల హెచ్‌ఎం బీఆర్ కమలదాసు తెలిపారు. మురమండ ఉన్నతపాఠశాలలో డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేశారు. డిజిటల్ విధానం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.



డిజిటల్ క్లాసులను పరిశీలిస్తున్న హెచ్‌ఎం కమలదాసు

● మినీ ఇంటర్వ్యూ



పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం

పి.ఫణికుమార్, ఇన్‌చార్జి కార్యదర్శి, తొర్రేడు

● గ్రామంలో విద్యుత్ సమస్య ఉందా?

తొర్రేడులో వీధిలైట్లు సమస్య ఉంది. కొన్ని ప్రాంతాల్లో లైట్లు వెలగడంలేదు. రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తాం.

● పారిశుధ్యం ఎలా ఉంది?

గ్రామంలో పారిశుధ్యం, హెల్త్ సబ్‌సెంటర్ ప్రాంతం, దళితవాడల్లో కొన్ని ప్రాంతాల్లోను పారిశుధ్యం సమస్య ఉంది. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. గ్రామాల్లో ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు సరిగాలేకపోవడం, డంపింగ్ యార్డు లేకపోవడంతో సమస్యగా ఉంది.

● ఇంటి పన్నుల వసూళ్ళు ఎలా ఉన్నాయి?

గ్రామంలో గృహాలకు సంబంధించి చాలా వరకు వసూలు చేశాం. పొగాకు బోర్డు, కలువ కాలేజీ, తదితర వాణిజ్య సంస్థల నుంచి వసూలు కాలేదు. పొగాకు బోర్డు అయితే లైబ్రరీ పన్ను మినహాయించాలని కోరుతున్నారు. ఇక కలువ కాలేజీ విషయానికి వస్తే కొంతభాగం సీతానగరం మండలం బొబ్బిలంకకు సంబంధించిందని చెబుతున్నారు. పార్టీషన్ చేసి పన్నులు వసూలు చేయాల్సి ఉంది.

● రాజమహేంద్రవరం రూరల్

విద్యుత్‌శాఖ విస్తృత దాడులు

● 19 మందిపై కేసులు నమోదు

రాజమహేంద్రవరం సిటీ: జిల్లాలో విద్యుత్‌శాఖ పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. ఏపీఈపీడీసీఎల్, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ, ఏపీ ట్రాన్స్‌కో ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఎస్‌ఈ వైఎస్‌ఎన్ ప్రసాద్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్‌ల పర్యవేక్షణలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం దాడులు నిర్వహించారు. రాజమహేంద్రవరం, అమలాపురం, జగ్గంపేట, రామచంద్రాపురం డివిజన్‌ల పరిధిలో నలుగురు డీఈలు, నలుగురు ఏడీఈలు, 22మంది ఏఈలు ఆయా ప్రాంతాల్లో మొత్తం 701 సర్వీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ చౌర్యం చేస్తున్న 9మంది పైనా, అక్రమ విద్యుత్ వినియోగిస్తున్న 10మందిపైనా కేసులు నమోదు చేసినట్లు ఏపీఈపీడీసీఎల్ రాజమహేంద్రవరం ఆపరేషన్ సర్కిల్ ఎస్‌ఈ వైఎస్‌ఎన్‌ప్రసాద్ తెలిపారు.

● సినిమా గైడ్

వీఎస్ మహాల్	జయ జానకి నాయక
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	వివేకం
మురళీకృష్ణ	అర్జున్‌రెడ్డి

మదర్ థెరిస్సా సేవలు మరువలేనివి

● ఘనంగా మదర్ థెరిస్సా జయంతి



కడియపుసావరంలో..



ధవళేశ్వరంలో మథర్‌థెరిస్సా జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలంలో శాటిలైట్ సిటీ బి బ్లాక్ గణేష్ సెంటర్‌లో మదర్ థెరిస్సా 107వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా కమిటీ అధ్యక్షుడు పెంకే కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మార్ని వాసుదేవరావు పాల్గొని మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ముసిని శ్రీను, కుడుపూడి సత్యనారాయణ, దారా అన్నవరం, అయినం బుజ్జి, బి. సత్తిబాబు, ఎన్. సత్తిబా బు, పి.రాంబాబు, ప్రసాద్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● రూరల్ మండలం బొమ్మూరులోగల భాష్యం ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఈ సందర్భంగా పాఠశాల లిటిల్ చాంప్స్ ప్రిన్సిపల్ షఫీ ఉన్నీసా బేగం మాట్లాడుతూ చిన్ననాటి నుండే ప్రతిఒక్కరూ సేవా భావాన్ని కలిగి ఉండాలన్నారు. అనంతరం జియోన్ అంధుల పాఠశాల, స్వర్ణాంధ్ర వృద్ధుల ఆశ్రమవాసులు, పలుకు, మూగ, చెవిటి పాఠశాలల విద్యార్థులకు టూత్ పేస్టులు, సబ్బులు, షాంపులు, బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి సత్యనారాయణ, ప్రిన్సిపల్ నందకిషోర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాతృమూర్తి మదర్‌థెరిస్సా

కడియం: ఎక్కడో పరాయిదేశంలో పుట్టి మనదేశ ప్రజలకు ఎన్నో సేవలందించిన మాతృమూర్తి మదర్‌థెరిస్సా అని పలువురు వక్తలు తెలిపారు. ఆమె సేవలకు గుర్తింపుగా అత్యున్నత పురస్కారం భారతరత్న బిరుదును పొందిన మహామనిషి మదర్ థెరిస్సా అన్నారు. తోటి వారి పట్ల జాలి, దయ, ప్రేమ వంటి గుణాలు కలిగి ఉంటూ ప్రతిఒక్కరు మదర్‌థెరిస్సా సేవా స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు.

● దుళ్ళలో మదర్‌థెరిస్సా సేవాసమితి అధ్యక్షుడు చందన వీరవెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ, ఎంపీటీసీ టేకి శ్రీనివాసరావు, నెం-1 పాఠశాల హెచ్‌ఎం ఆవుల పద్మజ, మదర్‌థెరిస్సా సేవాసమితి అధ్యక్షుడు చందన వీరవెంకట సత్యనారాయణ, సభ్యులు తొట్టా సత్తిబాబు, కవిలి సతీష్, నారుబోయిన అన్నవరం, శంకరం, సుందరబాబు, మాజు వీరబాబు, పంచాయతీ సిబ్బంది సుధీర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



బొమ్మూరులో మదర్ థెరిస్సా జయంతి నిర్వహిస్తున్న విద్యార్థులు



దుళ్ళలో మదర్‌థెరిస్సా జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

ధవళేశ్వరం: మథర్‌థెరిస్సా జన్మధిన వేడుకలు ధవళేశ్వరం ఆదరణ సమాజ సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక జీడీఎం స్కూల్‌లో నిర్వహించారు. మదర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెల్లిమి రాజేష్‌గాంధీ , గునిపే కిరణ్‌కుమార్, గాలి రాధాకృష్ణ, ఎజిఆర్.నాయుడు, ఎన్.రామకృష్ణ, తాడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

● రాజవోలులో పశు వైద్యశిబిరం ప్రారంభం

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం రాజవోలులో సామూహిక గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పశువైద్య శిబిరం శనివారం నిర్వహించారు. రూరల్ మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎల్.విజయ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కడియం ఏరియా పశు వైద్య సహాయ సంచాలకుడు డాక్టర్ కే.సత్యనారాయణ, రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు మార్ని వాసుదేవరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ నిధులు రూ.2 లక్షలతో నిర్మించిన స్టోర్ రూమ్‌ను ప్రారంభించారు. గాలికుంటు వ్యాధి పశువుల్లో అతిత్వరగా వ్యాప్తిచెంది ప్రాణాంతకంగా తయారవుతుందన్నారు. జబ్బు సోకకముందే వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. మార్ని వాసుదేవరావు మాట్లాడుతూ పాడి రైతుల కోసం ప్రభు త్వం అనేక పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. క్షీర సాగర పథకం, ఊరూర పశుగ్రాస క్షేత్రాలు, తదితర పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. పశుగ్రాస పథకం ద్వారా ఎకరం పొలంలో పశుగ్రాసం పెంచుకొనేందుకు రూ.20 వేల రూపాయలు కౌలుతో పాటు ఉపాధి హామీ పథకంద్వారా విడతల వారీగా రూ.60వేలు వరకు పశు సంవర్ధక శాఖ తరుపున అందజేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో నిమ్మలపూడి రామకృష్ణ, గాలి వెంకటేశ్వరరావు, పశు వైద్య సిబ్బంది ఎస్.వీర్రాజు, చుండ్రు సుబ్బారావు, ఎన్ శ్రీనివాసు, రాజు పాల్గొన్నారు.



పశువులకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్న దృశ్యం

పీఎంపీల సేవలు అభినందనీయం

రాజమహేంద్రవరంరూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పీఎంపీలు చేసే సేవలు అభినందనీయమని మదు కంటి హాస్పటల్ వైద్యుడు వీ రవికుమార్ అన్నారు. రాజమహేంద్రవరంరూరల్ మండలం హుకుంపేటలో మదర్ థెరిస్సా 107వ జయంతి సందర్భంగా పెండ్యాల సూరిబాబు కాంప్లెక్స్ వద్ద పీఎంపీ అసోసియేషన్ రాజమహేంద్రవరంశాఖ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. పీఎంపీ సభ్యులు కోట ప్రసాద్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ వీ.రవికుమార్ వైద్య సేవలందించారు. సుమారు 200 మందికి శుక్లాలు, గ్లోకోమా కంటిపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పాస్టర్ శ్యామ్‌సన్ రాజు, పీఎంపీ జిల్లా కార్యదర్శి బళ్లా శ్రీనివాసరావు, అబ్దుల్ రెహ్మాన్, ఎం.బీపూజీ, అప్పలరెడ్డి, బొప్పన నానాజీ, ఏడుకొండలు, నాగబాబు, కే సురేష్‌కుమార్, సంతోష్, భాస్కర్ పాల్గొన్నారు.



హుకుంపేటలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ఐఎన్‌ఏ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యంకు జాతీయ అవార్డు

కడియం: ఆలిండియా నర్సరీ సంఘం అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం ప్రతిష్టాత్మకమైన జాతీయ అవార్డు అందుకున్నారు. నర్సరీల అభివృద్ధికి కృషి చేయడంతోపాటు నర్సరీ రంగానికి గూడ్స్ సర్వీస్‌టాక్స్ (జీఎస్‌టీ విధానం) లేకుండా చేయడంలోను, నర్సరీ రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారంలోను ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యం కృషి చేశారు. ఈ మేరకు సుబ్రహ్మణ్యంకు ఈ అవార్డు దక్కింది. న్యూఢిల్లీలో జాతీయ, అంతర్జాతీయ, వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు హాజరైన 'నేషనల్ అగ్రి ప్రెన్యూర్స్ సమ్మిట్ 2017' సభలో నెదర్లాండ్ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు ఆనంద్ క్రిష్ణన్ ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యంకు ఈ అవార్డును అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయరంగలో విశిష్టసేవలందించిన పలువురికి దేశవ్యాప్తంగా అవార్డులు అందజేసినట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు. సుబ్రహ్మణ్యంను నర్సరీ రైతులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.



ఐఎన్‌ఏ అధ్యక్షుడు పల్ల సుబ్రహ్మణ్యంకు అవార్డు అందజేస్తున్న నెదర్లాండ్ ప్రభుత్వ వ్యవసాయశాఖ సలహాదారు ఆనంద్ క్రిష్ణన్

బోయస్స్ హైస్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ కేంద్రం ప్రారంభం

ధవళేశ్వరం: ధవళేశ్వరంలోని సర్ ఆర్థర్‌కాటన్ జిల్లా ప్రజాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఓపెన్‌స్కూల్ అధ్యయనా కేంద్రం ప్రారంభమైనట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయులు పి.మధుసూదనరావు తెలిపారు. ఈ ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదవాలనుకునే విద్యార్థులు స్వయంగా పాఠశాలలో సంప్రదించాలన్నారు. వివరాల కోసం 99890 75715లో సంప్రదించాలని కోరారు.

రోడ్డు ప్రమాదాలలో ముగ్గురికి గాయాలు

రాజమహేంద్రవరంసిటీ: రాజమహేంద్రవరంలో రెండు వేర్వేరుచోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాలలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వివరాలలోకి వెళితే దేవీపట్నం మండలం భింపల్లికి చెందిన రమణ, వరలక్ష్మిదంపతులు శనివారం బైక్‌పై రాజమహేంద్రవరం వచ్చి వెళుతుండగా మార్గం మధ్యలో క్వారిసెంటర్ వద్దకు వచ్చేసరికి ఒక ఆటో అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ సంఘటనలో భార్యాభర్తలు ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అదేవిధంగా రంపచోడవరానికి చెందిన జగల్‌సింగ్ అనే వ్యక్తి బైక్‌పై నగరానికి వచ్చి వెళ్తూండగా కొంతమూరు-రాజమహేంద్రవరం మధ్యలో ఒక సైకిలిస్ట్‌ను తప్పించబోయి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టాడు. దీంతో అతను తీవ్రంగా గాయపడ్డారు. స్దానికులు వీరిని చికిత్సనిమిత్త ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

మండపాలలో కొలువుదీరిన గణనాథులు

● పూజలు నిర్వహించిన

మాజీ ఎమ్మెల్సీ కందుల దుర్గేష్

ధవళేశ్వరం: ధవళేశ్వరం గ్రామంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటైన చవితి మండపాల్లో భారీ గణనాథులు కొలువై పూజలందుకుంటున్నారు. బస్టాండ్ సెంటర్‌వద్ద విఘ్నేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ గణనాధుణ్ని ఏర్పాటుచేసి పూజలు నిర్వహించారు. రథంవీధి ఫ్రెండ్‌సర్కిల్ ఆధ్వర్యంలో రథంవీధిలో, అత్తిలివారి వీధిలో వినాయక మందిరంవద్ద సర్ ఆర్థర్ కాటన్ ఆటోయూనియన్ బ్యారేజ్ సెంటర్‌వద్ద, గొల్లపేట యూత్ ఆధ్వర్యంలో గొల్లపేట రామాలయం వద్ద, మెండావారి వీధిలో రామాలయంవద్ద, ఇండస్ట్రీయల్ కాలనీ, కొత్తపేట, ఎర్రకొండ తదితర ప్రాంతాల్లో ఏర్పాటైన గణనాథుల దర్శనానికి ప్రజలు బారులు తీరారు.

ఆయా మండపాలను విద్యుత్ దీపాలతో సోభాయమానంగా అలకరించారు. మాజీ ఎమ్మెల్సీ వైసీపీ నాయకుడు కందుల దుర్గేష్ రథం వీధిలో ఏర్పాటైన వినాయకుడిని దర్శించి పూజలు నిర్వహించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ శీలంశెట్టి శ్రీనివాసరావు, టీడీపీ నాయకుడు సావాడ శ్రీనివాసరెడ్డ, వైసీపీనాయకుడు సాధనాల చంద్రశేఖర్, గరగ శ్రీనివాసరావు వివిధ మండపాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



విఘ్నేశ్వర ఆటోయూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు

అభివృద్ధి పనులు

నిరంతరం కొనసాగాలి

● సబ్‌కలెక్టర్ విజయరామరాజు

రాజమహేంద్రవరం సిటీ: డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగాలని రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ విజయరామరాజు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్తికేయ మిశ్రా వీడియో కాన్ఫరెన్స్ తర్వాత ఆయన డివిజన్ పరిధిలోని తహసీల్దార్‌లు, మండల అభివృద్ధి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాలకు ఇసుక కొరత లేకుండా నగరంలో మూసివేసిన ర్యాంపుల స్థానంలో కోటిలింగాలపేటలో కొత్తర్యాంపును ప్రారంభించామన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో అభివృద్ధి పనులు ఎక్కడా నిలుపుదల కాకుండా ఇసుక సరఫరా అవుతుందని, అందుకోసం అర్బన్ తహసీల్దార్‌ను సంప్రదించాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ప్రోత్సహించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని, వారు చొరవ చూపాలన్నారు. గ్రామీణప్రాంతాల్లో అందరికీ మరుగుదొడ్లు ఉండాలని, వాటికోసం అవసరమైతే ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్‌ల ద్వారా రుణాలు మంజూరు చేయాలన్నారు. విద్యావ్యవస్థలో నూతన అధ్యాయానికి చొరవ చూపాలని, అధికారులు విద్యాసంస్థలను సందర్శించి బోధనా మెళకులను పరిశీలించాలన్నారు. సమావేశంలో తహసీల్దార్లు, మండలఅభివృద్ధి అధికారుల పాల్గొన్నారు.

'రైతుల సంక్షేమానికి టీడీపీ కృషి'



వేమగిరిలో పశువైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ హరిప్రసాద్

కడియం: వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వేమగిరి సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్ అన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో వేమగిరిలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు 24వ దఫా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన హరిప్రసాద్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏహెచ్ డా. కె సత్యనారాయణ, పశువైద్యులు డా. కె.సతీష్‌కుమార్, డా సాయికృష్ణ, వైద్యసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలువేసి
నివాళులర్పిస్తున్న చెగువేరా స్టూడెంట్స్ యూనియన్ నాయకులు

ఆదిత్య ఆధ్వర్యంలో

దుస్తులు, పండ్లు పంపిణీ

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): మదర్ థెరెసా జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు గౌతమీ జీవకారుణ్య వృద్ధాశ్రమంలోని వృద్ధు లకు దుస్తులు, పండ్లు వితరణ చేశారని ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ జీవీఎస్. నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌పీ. గంగిరెడ్డి మా ట్లాడుతూ తుమ్మిడి బ్రదర్స్ సహకారంతో 2003 నుండి క్రమం తప్పకుండా ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. సేవకు ఆకారాన్ని ఇస్తే మదర్ థెరిస్సా అవుతుందని, నిరుపేద రోగులకు సేవలు చేయడం ద్వారా దేవదూత స్థాయికి చేరుకుందన్నారు. ముఖ్యఅతిథి, తుమ్మిడి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి తుమ్మిడి విజయ్‌కుమార్ మాట్లాడుతూ మదర్ థెరెస్సా సేవలు నిరుపమానమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీహెచ్. ప్రసాద్, ఎన్.కళ్యాణి, బీవీ.రమాదేవి, ప్రిన్సిపాల్స్ కెసీ.సాగర్, సిహెచ్.ఫణికుమార్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



పండ్లు, వస్త్రాలు పంపిణీ చేస్తున్న తుమ్మిడి విజయ్ కుమార్

బ్రిలియంట్ స్కూల్ ఆధ్వర్యంలో 'వనం-మనం'

దేవీచౌక్: పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంపై అవగాహన కల్పించడానికి మహా పుష్కర వనంలోని వనం-మనంలో తమ విద్యార్థులు పాల్గొన్నారని నారాయణపురంలోని బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి త్యాగరాజు తెలిపారు.

ముఖ్యఅతిథిగా హాజరైన అటవీశాఖామంత్రి శిద్ధా రాఘవరావు మొక్కలు నాటి, విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యత, అడవుల పెంపకం, సంరక్షణ, బాధ్యతలపై వివరించారని తెలిపారు. కార్యక్రమంలో నానిబాబు, మణికుమార్, ఉమా, సుభాషిణి పాల్గొన్నారు.



మంత్రి శిద్ధా రాఘవరావుతో బ్రిలియంట్ విద్యార్థులు

సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్నా చర్యలేవి?

● మేం అడ్డుకుంటాం: ఏబీవీపీ

దేవీచౌక్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేటు విద్యా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తరగతులు నిర్వహిస్తున్నా చర్యలు ఏవని ఏబీవీపీ నగర కార్యదర్శి సుంకర బాలు ప్రశ్నించారు. స్థానిక కార్యాలయంలో శనివారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్క్కులవేటలో పడి ఆదివారాలు, పండుగ సెలవుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. సెలవుదినాల్లో తరగతులు నిర్వహిస్తే సహించేది లేదన్నారు. పెద్దఎత్తున ఆందోళనలు జరుపుతామని చెప్పా రు. ప్రభుత్వం, విద్యాశాఖ ఈ విషయంలో చర్యలు చేపట్టి, స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు కె.వేదవ్యాసు, ఆశిష్‌కుమార్, సాయిమణి, కె.కార్తీక్, అరవింద్, సుశీల, శాంతి పాల్గొన్నారు.

చిలుకూరికి చెళ్ళపిళ్ళ కళాసేవాసమితి సత్కారం

కడియం: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన ఉపాధ్యాయుడు చిలుకూరి శ్రీనివాసరావును శనివారం చెళ్ళపిళ్ళ కళాసేవాసమితి సభ్యులు ఘనంగా సత్కరించారు. చిలుకూరి శ్రీనివాసరావుకు పూలమాలలువేసి దుశ్శాలువా కప్పి సత్కారం చేశారు. కార్యక్రమంలో విశ్రాంత తెలుగుపండిట్ డి.నీలకంఠరావు, చెళ్ళపిళ్ళ కళాసేవాసమితి సభ్యులు అడపా సుబ్రహ్మణ్యం, బడిగంటి బూసియ్య, ఆకుల రామకృష్ణ, కొత్తూరి కృష్ణ, ఉంగరాల వీరభద్రరావు, తామెళ్ళ వేంకటేశ్వరరావు, బొర్రా రామకృష్ణ, ఉపాధ్యాయసంఘ నేతలు కె.లక్ష్మణకుమార్, జేఏ రాము, డీటీవీఎస్ నాగేంద్ర, జేఏ రాము తదితరులు ఉన్నారు.



జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన
చిలుకూరిని సత్కరిస్తున్న చెళ్ళపిళ్ళ కళాసేవాసమితి సభ్యులు